శ్రీః
ఆళ్వార్ తిరువడిగళే శరణమ్
ఎమ్బెరుమానార్ తిరువడిగళే శరణమ్.
జీయర్ తిరువడిగళే శరణమ్.

**శ్రీమతే అప్పలార్యాయ నమః**

# శారీరక కారికావళి

## నాలుగవ అధ్యాయం

## శ్రీభాష్యానికి సులభమైన సంక్షిప్తవివరణం.

శ్రీమాన్ కోయిల్ కన్డాడై శ్రీనివాసాచార్యులవారి కారికావళికి పుత్తూర్ స్వామి శ్రీమాన్ S. కృష్ణస్వామిఅయ్యంగార్ సాయించిన ఎళియ తమిళ్ వివరణానికి తెలుగు సేత.

మహామహోపాధ్యాయ శ్రీమాన్ శ్రీభాష్యం అప్పలాచార్యస్వామివారి శిష్యుడు
భాగవతదాసుడు శ్రీభాష్యం శ్రీనివాసరామానుజదాసునిచేత
రచింపబడినది.
2008

శ్రీః
శ్రీమతే రామానుజాయనమః
శ్రీమతే అప్పలార్యాయనమః

## ముందుమాట

విశిష్టాద్వైత శ్రీవైష్ణవదర్శనస్థాపకులైన భగవద్రామానుజులు కటాక్షించిన గ్రంథాలు నవరత్నాల్లాగ తొమ్మిది. వాటిలో బాదరాయణులు అనబడే వేదవ్యాసులవారు రచించినబ్రహ్మసూత్రాలకి వ్యాఖ్యానంగా ఉన్నవి శ్రీభాష్యం, వేదాంతదీపం, వేదాంతసారం. ఉపనిషత్తుల అర్థాన్ని వివరించడానికి వేదార్థసంగ్రహం అనే ఒకే గ్రంథమూ, గీతార్థాన్ని వివరించడానికి గీతాభాష్యమనే ఒక గ్రంథమూ సాయించినప్పుడు బ్రహ్మసూత్రాలని వివరించడానికి శ్రీభాష్యమనే విస్తారమైన వ్యాఖ్యానాన్ని, దీపసారాలనే సంగ్రహమైన రెండు వ్యాఖ్యానాలనీ భగవద్రామానుజులు కటాక్షించడాన్నిబట్టే బ్రహ్మసూత్రాలకి వారు ఎంత ముఖ్యత్వాన్ని చూపించేరో తెలుస్తోంది.

ఆబ్రహ్మసూత్రాలు ఎంబెరుమానార్ దర్శనానికే బాగా అమిరిఉన్నాయి అన్నవిషయాన్ని జర్మనీ దేశస్థుడూ, పండితుడూ అయిన జార్జ్ తిబౌత్ అనే ఆయన శంకర రామానుజభాష్యాలని మధ్యస్థుడుగా పరిశీలించి నిశ్చయించేసేడు. బ్రహ్మాన్ని తెలుసుకోవాలని మొదటిసూత్రంతో ప్రారంభించి మొదటి అధ్యాయంలో బ్రహ్మమనేది చేతనులకంటే అచేతనాలకంటే వేరైనది అని నిర్ణయించి, రెండో అధ్యాయంలో దీనిమీదవచ్చే ఆక్షేపాలని ఖండించి, మూడో అధ్యాయంలో బ్రహ్మాన్ని పొందడానికి సాధనమైన భక్తినీ దానికి అంగమైన కర్మనీ విరివిగా పరిశీలించి, నాలుగో అధ్యాయంలో "అర్చిరాదిగతి మార్గంలో వెళ్ళి పరమపదంలో బ్రహ్మాన్ని అనుభవించడమే ఫలం; ఆఅనుభవంకూడా భోగమాత్రంలోనే బ్రహ్మానుభవానికి సాటియైనది; బ్రహ్మానికున్న జగద్వ్యాపారం ముక్తుడికి లభించదు; ముక్తాత్మ మళ్ళీ పరమపదాన్ని వదిలి ఈప్రపంచానికి తిరిగి రావడం అనేది ఉండదు" అని ఘోషించి పూర్తిచేసిన ఈశారీరక శాస్త్రమనేది విశిష్టాద్వైత శ్రీవైష్ణవదర్శనానికే బాగా తగిఉన్నదని మధ్యస్థులకి చక్కగా తెలిసింది, తెలుస్తుందికూడాను..

ఉత్తరమీమాంస అని వ్యవహరించబడే ఈబ్రహ్మసూత్రాలకి శ్రీభగవద్రామానుజుల భాష్యాన్ని అనుసరించిన అర్థాలని తమిళసుజనలోకం తెలుసుకుందికని తమిళవ్యాఖ్యానంతోనున్న "శారీరక కారికావళి" అనే ఈగ్రంథం "శ్రీవైష్ణవ సుదర్శనం"పత్రికలో ముప్పై సంవత్సరాలముందు ప్రారంభించబడి 1992లో నాలుగవఅధ్యాయాన్ని వివరించే నాలుగవ భాగంతో పూర్తైంది. బ్రహ్మసూత్రాల్లో ఒక్కసూత్రాన్నికూడా వదలకుండా, శ్రీభాష్యాన్ననుసరించి శ్లోకరూపంగా శారీరకకారికావళిని రచించినవారు శ్రీ ఉ.వే. కోళ్ళియాలం శ్రీనివాసాచార్యస్వామి. వారిగొప్పదనం, ఆగ్రంథం గొప్పదనం, ఈగ్రంథం మొదటి రెండుభాగాల ముందుమాటల్లో విద్వద్వరిష్ఠులైన ఉత్తమూర్ వీరరాఘవాచార్యస్వామి, D.T.తాతాచార్యస్వామి వంటి పెద్దలచేతనూ, Dr. P.నాగరాజరావు అనే మధ్వసిద్ధాంతానికి చెందిన విద్వాంసులవల్లనూ వివరించబడి ఉన్నది. ఈనాలుగో భాగంలోకూడా విద్వద్వరేణ్యులైన శ్రీ ఉ.వే. తిరుమలాచార్యస్వామివారిచేతనూ తమ ముందుమాటలో వివరించబడిఉన్నది. ఈగ్రంథానికి శ్రీమాన్ S.కృష్ణస్వామిఅయ్యంగారు రచించిన తమిళ వ్యాఖ్యానాన్ని శ్రీవైష్ణవలోకం ఆదరించబడిందన్నది మొదటిభాగం 1987లో రెండోముద్రణం జరగడంవల్లనే ప్రకటితం. ఇప్పుడు ఈనాలుగు భాగాలూలభిస్తున్నాయి. కనుక, బ్రహ్మసూత్రంతాలూకు అర్థాన్ని మధురమైన శ్లోకాలద్వారా కూడా

సులభమైన తమిళభాషలోనూ తెలుసుకోవాలనుకున్నవారు ఇప్పుడే నాలుగుభాగాలనీ పొంది ఉపయోగించుకోవాలని ప్రార్థిస్తున్నాను.

ఆంగిరస సం. శ్రీవైష్ణవదాసుడు
చిత్రా పౌర్ణమి శ్రీ కృష్ణస్వామి అయ్యంగార్
17-4-1992. "శ్రీవైష్ణవ సుదర్శనమ్" పత్రికా సంపాదకుడు.

శ్రీః

శ్రీమతే భాష్యకారాయ నమః

ఉపోద్ఘాతం.

(శ్రీ ఉ.వే. మా. తిరుమలాచార్యస్వామి, వ్యాకరణ విద్వాన్, వేదాంత జ్యోతిష విద్వాన్, శ్రీ దేశికన్ తిరుమాళిగై. 116, వడక్కు ఉత్తరవీధి, శ్రీరంగం, తిరుచ్చి - 620006)

శ్రీమల్లక్ష్మణయోగివర్య కరుణాసంవృద్ధసద్దర్శనం
తత్పూర్వాపరసంభవైర్గురువరైః సన్త్రాతమార్గోజ్జ్వలమ్।
శ్రీమచ్ఛ్రీయుగదివ్యదమ్పతిదయాదృష్ట్యాప్తభద్రావహం
తచ్చైతత్ శుభమాతనోతు జగతామద్వైతకం దర్శనం॥ 1 ॥

శ్రీభగవద్రామానుజమునివరుల కరుణవల్ల వృద్ధిచెందిన మంచి మతమైనదీ, వారికి ముందర, వెనక అవతరించిన ఆచార్యశ్రేష్ఠులచేత రక్షింపబడ్డ మార్గాలద్వారాప్రకాశిస్తున్నదీ, శ్రియఃపతి, శ్రీదేవి అయిన దివ్యదంపతుల కరుణాకటాక్షంవల్ల మంగళాన్ని పొంది ప్రకాశిస్తున్నదై, "చేతనాచేతనాలతో కూడిన పరమాత్మ ఒక్కడే" అని చెప్పే విశిష్టాద్వైతదర్శనం అందరికీ మంగళాలని కలిగించుగాక! 1.

వేదాన్తాన్న పరం హి శాస్త్రమపరం లోకే బుధైః కీర్తితం
తస్మాత్ సుప్రస్థితం పరం హి కథితం తత్సూత్రసారాత్మకమ్।
శ్రీభాష్యం సరలైశ్చ శబ్దనివహైః సిద్ధం సుఖార్థప్రదం
సర్వోజ్జీవనదం హ్యతీవ విదుషాం సచ్చిత్తతుష్టిప్రదమ్॥ 2 ॥

"వేదాంతంకంటే గొప్పదైన శాస్త్రం వేరొకటి ఈలోకంలో లేదు" అని జ్ఞానులవల్ల చెప్పబడుతోంది. ఆవేదాంతార్థాన్ని వివరించే బ్రహ్మసూత్రార్థసారమై ప్రకాశించేదీ సరళమైన శబ్దాలతోనున్నదీ, సుఖార్థాన్ని ఇచ్చేదీ అందరినీ ఉజ్జీవింపజేయగలదీ, జ్ఞానులమంచిమనస్సుకి ఆనందాన్ని కలిగించేదీ, ప్రసిద్ధమైన వ్యాఖ్యానంగా ప్రకాశించే శ్రీభాష్యం ఆవేదాంతంకంటే విశేషమైనదిగా చెప్పబడుతోంది.
2.

తత్రాద్వైతం తదేకం తత్త్వమూచుర్హి కేచిత్
లోకేశైక్యప్రధానాచ్చాద్వితీయశ్రుతేశ్చ
పరేఽద్వైతం విశిష్టం హ్యూచిరే సప్రమాణం
సారస్యాదైకకణ్ఠ్యాత్ సర్వవాక్యార్థసామ్యాత్॥ 3 ॥

ఆవేదాంతంలో లోకం, బ్రహ్మమూ ఒకటి అని చెప్పడంవల్లనూ, రెండులేనిది అని చెప్తున్నందువల్లనూ తత్వం ఒకటే ఉన్నదని కొంతమంది (అద్వైతులు) చెప్తున్నారు. వేదవాక్యాల స్వారస్యతతోనూ, శ్రుతిస్మృతులు ఒకే అర్థాన్ని చెప్పడంవల్లనూ, బ్రహ్మంతో జీవులనికూడా ఒకటిగా చెప్పడంలాగ అచేతనపదార్థాలనీ ఒకటిగా చెప్పే వాక్యాలు తగి ఉండవలసినా, మీదివాళ్ళు "చేతనాచేతనాలతో కూడి ఉన్న పరతత్త్వం ఒకటే" అని ఆధారంతో స్థాపించేరు.

తామేతాం కృతిముత్తమాం గుణవతీం శారీరకాఖ్యాదిమాం
శ్రుత్యన్తోజ్జ్వలకారికావలిమయౌ శ్రీవాసనామా సుధీః।
భారద్వాజకులాబ్ధిపూర్ణశశభృద్వజ్గీశదృష్టయాన్వితః
చక్రం రజ్గసులక్ష్మణార్యయమినాం దృష్టయాప్తసద్దర్శనః॥ 4.

మంచిగుణాలతో నిండైనదీ, విశేషమైనదీ, వేదాంతార్థాలని ప్రకాశింపజేసేదీ అయిన ఈ"శారీరకకారికావళి" అనే గ్రంథాన్ని భారద్వాజగోత్రమనే సముద్రానికి పూర్ణచంద్రుడైన వంగిపురం నంబికటాక్షం పొందినవారు, శ్రీరంగరామానుజమునివరులనే కోయాలం స్వామి కటాక్షంచేత దర్శనార్థాలని పొందినవారై, జ్ఞానియైన (కోళియాలం) శ్రీనివాసాచార్యస్వామి రచించేరు. 4.

## శ్రీః

# శారీరక కారికావళి

## నాలుగవ అధ్యాయం

## నాలుగో అధ్యాయానికి అధికరణార్థసంగ్రహం

### ఉపోద్ఘాతం.

ఈశారీరకశాస్త్రం మొదటి రెండు అధ్యాయాల్లో బ్రహ్మమే జగత్కారణం అని నిస్సందేహంగా నిరూపించబడింది. మూడో అధ్యాయంలో బ్రహ్మాన్ని పొందడానికి సాధనమైన విద్యారూపమైన ఉపాసనం విచారించబడింది. ఈనాలుగవ అధ్యాయంలో ఆవిద్యతాలూకు స్వరూపాన్ని శోధించి విద్యాఫలం విచారించబడుతోంది. అందువల్ల ఇది ఫలాధ్యాయం అనబడుతోంది. అందులో *"ఆవృత్తి పాదం"* అనబడే మొదటిపాదంలో భక్తియోగాన్ని మోక్షసాధనంగా అనుష్ఠించే ఉపాసకుడికి ఆతనిచివరి దేహంలోనే పూర్వపుణ్యపాపాలునశిస్తున్నాయి అనిన్నీ, ముందువచ్చే పుణ్యపాపాలు వాడికి అంటకుండా పోతాయనీ నిరూపించబడుతోంది. సాధనమైన భక్తి ముక్తిలో స్వయంప్రయోజనమై ఫలరూపంగానూ, ఉండడంవల్ల ఈపాదంలో భక్తినిగురించీ పరిశీలింపబడుతోంది. *"ఉత్క్రాన్తి పాదం"* అనబడే రెండోపాదంలో ముక్తిపొందే ఉపాసకుడు శరీరంలోంచి బయలుదేరే విధం విచారించబడింది. *"గతి పాదం"* అనబడే మూడోపాదంలో మూర్ధన్యనాడిద్వారా శరీరాన్ని వదిలి బయలుదేరే ఉపాసకుడు ఆతివాహకులవలన పరమపదానికి పిలుచుకుపోబడివెళ్ళడం అనే విద్యాఫలం నిరూపించబడుతోంది. *"ముక్తిపాదం"* అనబడే నాలుగోపాదంలో పరబ్రహ్మాన్ని పొందినతర్వాత ముక్తుడు పొందే ఐశ్వర్యమనే ఫలం నిరూపించబడుతోంది.

## *//అధికరణార్థసంగ్రహః//*

## *//చతుర్థోऽధ్యాయః// (ఫలాధ్యాయః)*

## *// విద్యాస్వరూప-విశోధనపూర్వకం విద్యాఫలం చిన్త్యతే //*

## *// ప్రథమ పాదః // (ఆవృత్తిపాదః)*

### *భక్తియోగనిష్ఠస్య తస్మిన్నేవ దేహే పుణ్యపాపయోరశ్లేషవినాశౌ ఇతి నిరూపణమ్//*

ఈఅధికరణాల్లో ఉపాసనం ఎలా అనుష్ఠించబడాలి అన్నదీ, పుణ్యపాపాలు తొలగేపద్ధతీ, నిత్యనైమిత్తిక కర్మలు అనుష్ఠించతగినవే అన్నదీ నిరూపించబడుతున్నాయి. ఇక ఒక్కొక్క అధికరణం సంగ్రహంగా చూద్దాం.

***1. ఆవృత్త్యధికరణం. (2 సూత్రాలు) తైత్తిరీయ ఆనందవల్లి. కఠ. 3-15. ఉపాసనాన్ని ఆయుస్సున్నంతవరకూ తిరిగి తిరిగి ఎన్నో సార్లు అనుష్ఠించాలి.***

2. ఆత్మత్వోపాసనాధికరణం. (1 సూత్రం.) బృహ. 3-4-10. ఉపాసకుడు తన ఆత్మగానే బ్రహ్మాన్ని ఉపాసించాలి.

3. ప్రతీకాధికరణం. (2 సూత్రాలు) ఛాం. 3-18, 7-1-5. నికృష్టమైన మనస్సు మొదలైనవాటినే ఉత్కృష్టమైన దేవత అనే దృష్టితో ఉపాసించవలెను.

4. ఆదిత్యాదిమత్యధికరణం. (1 సూత్రం.) ఛాం. 1-3-1. నికృష్టాలైన ఉద్గీథం మొదలైనవాటిలో ఉత్కృష్టులైన ఆదిత్యుడు మొదలైనవాళ్ళ దృష్టిని కలిగిఉండవలెను.

5. ఆసీనాధికరణం. (5 సూత్రాలు) కూర్చుని ఉండే ఉపాసనని అనుష్ఠించాలి.

6. ఆప్రయాణాధికరణం. (1 సూత్రం.) ఛాం. 8-15-1. ఉపాసకుడు ఉపాసనని మరణించేవరకూ అనుష్ఠించాలి.

7. తదధిగమాధికరణం. (1 సూత్రం) ఛాం. 4-14, 5-14. పూర్వం చేసిన పాపాలు, తరువాత వచ్చే పాపాలూ క్రమంగా నశిస్తాయి, అంటకుండా పోతాయి.

8. ఇతరాధికరణం. ( 1 సూత్రం) ఛాం. 8-14. కౌషీ. 1-4. పూర్వంచేసినపుణ్యాలు, తరువాత వచ్చే పుణ్యాలూక్రమంగా నశిస్తున్నాయి, అంటకుండా పోతున్నాయి.

9. అనారబ్ధకార్యాధికరణం. (1 సూత్రం) ఛాం. 5-24-3. ఫలం ఇవ్వలేని పుణ్.పాపాలే నశిస్తున్నాయి.

10. అగ్నిహోత్రాధికరణం. ( 3 సూత్రాలు) బృహ 6-4-22. ఫలాన్ని కోరనివాళ్ళుకూడా అగ్నిహోత్రం వంటి నిత్యనైమిత్తిక కర్మలని అనుష్ఠించితీరాలి.

11. ఇతరక్షపణాధికరణం (1 సూత్రం) ప్రారబ్ధకర్మం ఒక శరీరంలోనే పూర్తి అవుతుంది అనే నియమం లేదు.

మొదటి పాదం సంపూర్ణం.

## // ద్వితీయః పాదః // (ఉత్క్రాన్తిపాదః)

// విదుషో గతిప్రకారః //

"ఉత్క్రాన్తిపాదం" అనబడే ఈరెండో పాదంలో మోక్షసాధనాన్ని అనుష్ఠించడానికి ఉపాసకుడు శరీరంలోంచి బయలుదేరే ప్రకారం వివరింపబడుతోంది. ఈపాదంలో మొదటి ఏడు అధికరణాలు మోక్షసాధనం అనుష్ఠించేవాళ్ళకీ మిగతావాళ్ళకీ సామాన్యమైనఉత్క్రాన్తిని చెప్తున్నాయి. 8 నించి 11వరకూ ఉన్న అధికరణాలు మోక్షంపొందేవాడికే తగిన ఉత్క్రాన్తిని చెప్తున్నాయి. ఇక ఒక్కొక్క

అధికరణం సంగ్రహాన్ని చూద్దాం.

1. వాగధికరణం. (2 సూత్రాలు) ఛాం. 8-6-3. మరణించే జీవుడి వాగింద్రియం మనస్సుతో చేరుతుంది.

2. మనోధికరణం. (1 సూత్రం) ఛాం. 6-8-6, 6-6-5. మనస్సు ప్రాణంతో కలవడం పొందుతోంది.

3. అధ్యక్షాధికరణం. (1 సూత్రం) బృహ. 6-3-38, 6-4-2. ప్రాణం జీవుడితో చేరుతోంది.

4. భూతాధికరణం. (2 సూత్రాలు) ఛాం. 6-8-6. జీవుడితోనున్న ప్రాణం మిగతా భూతాలతో కలిసిన తేజస్సుతో చేరుతోంది.

5. ఆసృత్యుపక్రమాధికరణం. (7 సూత్రాలు) కఠ. 2-6-14,16. ఈఉత్క్రాంతి అనేది మోక్షంపొందేవాడికీ మిగతావాళ్ళకీ మూర్ధన్యనాడిలో ప్రవేశించడానికి ముందు సామాన్యం.

6. పరసంపత్త్యధికరణం. (1 సూత్రం) ఛాం. 6-8-6. జీవుడితోనున్న తేజస్సు మొదలైన భూతాలు పరమాత్మతో చేరుతున్నాయి.

7. అవిభాగాధికరణం. (1 సూత్రం) వెనక చెప్పినవన్నీ పరమాత్మతో కలవడం పొందుతున్నవే తప్ప లయం కావడంలేదు.

8. తదోకోధికరణం. (1 సూత్రం) బహిర్గతంఅయే మార్గంగల మూర్ధన్యనాడివల్లనే ముక్తిపొందేవాడు శరీరాన్ని వదిలి బైటపడుతున్నాడు.

9. రశ్మ్యనుసారాధికరణం. (1 సూత్రం) ఛాం. 8-6-5. సూర్యుడికిరణాలద్వారానే ఉపాసకుడు మీదికి వెళ్తున్నాడు.

10. నిశాధికరణం. (1సూత్రం) రాత్రి మరణంపొందినా, ఉపాసకుడికి బ్రహ్మప్రాప్తి ఉన్నది.

11. దక్షిణాయనాధికరణం. (2 సూత్రాలు) తై. నా. 5-2, ఛాం. 5-10-5. ఉపాసకుడు దక్షిణాయనంలో మరణించినా వాడికి బ్రహ్మప్రాప్తి ఉన్నది.

రెండోపాదం సంపూర్ణం.

## // తృతీయః పాదః // (గతిపాదః)

మూర్ధన్యనాడ్యా ప్రస్థితస్య ఆతివాహికైః భగవతో నిజరాజధానీం ప్రతి అతివహనరూపం

విద్యాఫలం నిరూప్యతే ॥

"గతిపాదం" అనబడే ఈమూడోపాదంలో మూర్ధన్యనాడిద్వారా శరీరాన్ని వదిలి బయలుదేరిన ముక్తపురుషుడిని సర్వలోకచక్రవర్తైన సర్వేశ్వరుడు తన రాజధానియైన వైకుంఠమహానగరానికి ఆతివాహకులచేత పిలిపించి తీసుకువెళ్ళడంఅనే విద్యాఫలం నిరూపిస్తున్నది. ఇక, ఒక్కొక్క అధికరణం సంగ్రహాన్నీ చూద్దాం.

1. అర్చిరాద్యధికరణం. (1సూత్రం) సమస్తవిద్యానిష్ఠులూ అర్చిరాదిగతి అనే ఒకే మార్గంలోనే మోక్షానికి వెళ్తున్నారు.

2. వాయ్వధికరణం. (1 సూత్రం) బృహ 8-1-15. కౌషీ. 1-3. ముక్తపురుషుడు అర్చిరాదిగతిలో సంవత్సరాన్ని పొందిన తర్వాత ఆదిత్యుడిని పొందడానికి ముందు వాయువుని పొందుతున్నాడు.

3. వరుణాధికరణం. (1 సూత్రం) కౌషీ. 1-3. బృహ 8-2-15. ముక్తుడు వెళ్ళే అర్చిరాదిగతిలో "తటిత్" అనబడే మెరుపు తర్వాత వరుణుడు, ఇంద్రుడు మొదలైనవాళ్ళని పొందుతున్నాడు.

4. ఆతివాహికాధికరణం. (2 సూత్రాలు) ఛాం. 4-15-5. కౌషీ. 1-3. అర్చిస్సు మొదలైనవాళ్ళు బ్రహ్మజ్ఞానిని పిలుచుకొని వెళ్ళే దేవతలే అవుతారు.

5. కార్యాధికరణం. (10 సూత్రాలు) ఛాం. 4-15-5. బ్రహ్మ అవయవాలైన చేతనాచేతనాలనే ప్రతీకాలని ఉపాసించేవాళ్ళుతప్ప మిగతా బ్రహ్మోపాసకులనీ, బ్రహ్మాత్మకంగా తమఆత్మని ఉపాసించేవాళ్ళనీమాత్రమే ఆతివాహికులు అర్చిరాదిగతిమార్గంలో బ్రహ్మదగ్గరికి పిలుచుకు వెళ్తారు.

మూడోపాదం సంపూర్ణం.

## ॥ చతుర్థః పాదః ॥ (ముక్తిపాదః)

పరబ్రహ్మప్రాప్త్యనన్తరభావి ముక్తైశ్వర్యం నిరూప్యతే॥

"ముక్తిపాదం" అనబడే ఈనాలుగవపాదంలో పరబ్రహ్మాన్ని పొందినతర్వాత ముక్తపురుషుడు పొందే ఐశ్వర్యం నిరూపించబడుతోంది. ఇక ఒక్కొక్క అధికరణం సంగ్రహాన్ని చూద్దాం.

1. సంపద్యావిర్భావాధికరణం. (3 సూత్రాలు) ఛాం. 8-15-2. ముక్తిస్థితిలో ముక్తుడు తన సహజమైన స్వరూపప్రకాశాన్ని పొందుతున్నాడు.

2. అవిభాగేనదృష్టత్వాధికరణం. (1 సూత్రం) తై. ఆన.1, ఛాం. 8-12-2. ముక్తుడు తన ఆత్మని పరబ్రహ్మాన్ని వదిలి ఉండలేనిదిగా అనుభవిస్తున్నాడు.

3. బ్రాహ్మాధికరణం. (3 సూత్రాలు) బృహ 6-5-13, ఛాం. 8-1-5. ముక్తుడు ముక్తిస్థితిలో తన జ్ఞానస్వరూపవికాసాన్ని పొందడమేకాకుండా అపహతపాప్మత్వం మొదలైన బ్రహ్మయొక్క అష్టగుణాలనీ కలిగినవాడుగాఅవుతున్నాడు.

4. సంకల్పాధికరణం. (2 సూత్రాలు) ఛాం. 8-12-2, 8-2-1. ఎటువంటి ప్రయత్నాన్నీ ఎ◌ురుచూడకుండా, తన సంకల్పంవల్లనే ముక్తుడు ముక్తిస్థితిలో తన కోరికలని పొందుతున్నాడు.

5. అబావాధికరణం. (7 సూత్రాలు) ఛాం. 2-12-2, 7-26-2. ముక్తుడు కొన్ని సమయాల్లో శరీరంకలవాడిగానూ, కొన్ని సమయాల్లో శరీరం లేనివాడిగానూ ఉంటున్నాడు.

6. జగద్వ్యాపారవర్జాధికరణం. (6సూత్రాలు) ఛాం. 8-15-1. ముక్తుడికి జగత్సృష్టి మొదలైన బ్రహ్మవ్యాపారాలు లేవు. బ్రహ్మతోకూడాభోగమాత్రంలోనే సామ్యం ఉన్నది. ముక్తుడు ఎప్పుడూ ఏవిధంగానూ సంసారానికి తిరిగి రావడం లేదు.

నాలుగవ పాదం సంపూర్ణం.

అధికరణార్థసంగ్రహం సంపూర్ణం.

శ్రీః

శ్రీమతే రామానుజాయ నమః

# శారీరకకారికావళి.

## చతుర్థాధ్యాయే ప్రథమః పాదః

### // ఆవృత్త్యధికరణమ్ // (4-1-1)

*సి.సూ. //ఆవృత్తిరసకృదుపదేశాత్ // (4-1-1) (470)*

**అసకృత్ ఆవృత్తిః = (మోక్ష**సాధనమైన ) భగవానుడినిగురించినజ్ఞానం అనేకసార్లు చెప్పడం అనే ధ్యానం అయి ఉంటుంది. ఉపదేశాత్ = (ఉపనిషత్తులు ఆవిధంగా) ఉపదేశించడంవల్ల.

*1.* *పూర్వాధ్యాయే బ్రహ్మవిద్యా సాధనైస్సహ చిన్తితా।*
*అధ్యాయేఽస్మిన్ తత్స్వరూపవిశోధనపురస్సరమ్॥*

*2.* *విద్యాఫలం చిన్త్యతేఽస్మిన్ పాద ఆవృత్తినామకే।*
*ఏకాదశాధికరణైః విద్యావృత్త్యాది చిన్త్యతే॥*

*3.* *న్యాయేఽత్రాసకృదావృత్తా విద్యా కార్యేతి కథ్యతే।*
*"బ్రహ్మవిత బ్రహ్మవేదా"ద్యైర్విహితం వేదనం కిము॥*

**4.* *సకృత్కృతం వై శాస్త్రార్థేఽసకృదావృత్తమేవ కిమ్।*

***1-*4.*** వెనకటి మూడవ అధ్యాయంలో మోక్షసాధనమైన బ్రహ్మవిద్య దానిని సాధించి ఇచ్చే అంగాలతో విచారించబడింది. ***ఈఅధ్యాయంలో*** ఆవిద్యాస్వరూపం స్పష్టమయేటట్టు పరిశీలించి విద్యా-ఫలం విచారింపబడుతోంది. ఇందులో "***ఆవృత్తిపాదం***" అనబడే మొదటి పాదంలో "***బ్రహ్మవిద్య అనేది ఫలంలభించేవరకూ ఆవృత్తి చెయ్యబడాలి***" వంటి అనేక విషయాలు పదకొండు అధికరణాల్లో విచారించబడి నిర్ణయింపబడుతున్నాయి. అందులో ఈ మొదటి అధికరణంలో "***బ్రహ్మచింతనం అనే విద్య తిరిగి తిరిగి చెయ్యబడవలెను***" అని నిర్ణయింపబడుతోంది. "*బ్రహ్మవిదాప్నోతి పరం*" అని (తై. ఆన. 1) (బ్రహ్మన్ని తెలుసుకున్నవాడు బ్రహ్మంలాగనే అవుతాడు) వంటి వేదవాక్యాల్లో విధింపబడే బ్రహ్మజ్ఞానం ఒకసారి అనుష్ఠిస్తే సరిపోతుందా? అనే ప్రశ్నవస్తే, పూర్వపక్షసిద్ధాంతాలు ఈక్రిందివిధంగా ఉంటాయి.

*పూ.4*.* *విశయేఽత్ర "బ్రహ్మవేద బ్రహ్మైవ భవతీ"తి చ॥*

*5.* *వేదనస్యైవాత్ర విధేరావృత్తౌ మానశూన్యతః।*
*సకృత్కృతేపి శాస్త్రార్థనిర్వృత్తేశ్చ సకృత్కృతమ్॥*

*4*-5. పూర్వపక్షం:* *"బ్రహ్మవేద బ్రహ్మైవ భవతి"* వంటి వేదవాక్యాల్లో బ్రహ్మజ్ఞానమాత్రమే విధింపబడుతోంది. దాన్ని ఎన్నోసార్లు చెయ్యాలి అనడానికి ఏ ప్రమాణమూ లేదు. ఒక శాస్త్రవిధిని ఒకసారి అనుష్ఠిస్తేనే ఆశాస్త్రార్థం పూర్తవుతోంది. కనుక, బ్రహ్మజ్ఞానాన్ని ఒకసారి పొందితే అది ఉత్తమమైన ఫలాన్ని సాధించడానికి సరిపోతుంది.

| | |
|---|---|
| సి.6. | *తన్మాత్రాసకృదావృత్తం వేదనం శాస్త్రచోదితమ్।* |
| | *ధ్యానోపాసనపర్యాయరూపాద్వేదనశబ్దతః॥* |
| 7. | *ఉపదేశాన్మనో బ్రహ్మేత్యుపక్రాన్త ఉపాసినా।* |
| | *ఏవం వేదేతి విదినా చోపసంహ్రియతే తథా॥* |
| 8. | *విద్యుపాస్త్యోర్వ్యతికరస్సమానార్థేషు దృశ్యతే।* |
| | *ధ్యానం చ తైలధారావదవిచ్ఛిన్నా తతిః స్మృతేః॥* |
| 9. | *స్మృతిమాత్రం తు న భవేత్ తదేకార్థ ఉపాసనమ్।* |
| | *తస్మాదసకృదావృత్తం శాస్త్రార్థో వేదనం స్ఫుటమ్॥* |

*6-9. సిద్ధాంతం.* ఈపూర్వపక్షం సరిగాదు. మోక్షసాధనంగా శాస్త్రాల్లో విధింపబడే బ్రహ్మజ్ఞానం ఎన్నోసార్లు అనుష్ఠించవలసినదే అవుతుంది. ధ్యానం, ఉపాసనం అనేవాటితో పర్యాయమైన (ఒకే అర్థం గలది) వేదనశబ్దంచేత ఆమోక్షసాధనం ఉపదేశింపబడుతోందిగదా! వీటిని పర్యాయం అనడం ఎక్కడ చూసేం? అంటే, *"మనో బ్రహ్మేత్యుపాసీత"* (ఛాం. 3-18-1) (మనస్సుని బ్రహ్మంగా ఉపాసించవలెను) అని ఉపాసనశబ్దంతో మొదలుబెట్టిన అర్థం *"భాతి చ తపతి చకీర్త్యా యశసా బ్రహ్మ వర్చసేన య ఏవం వేద"* (ఎవడు ఈవిధంగా తెలుసుకున్నాడో, అతను పరతత్త్వకీర్తిచేతనూ సౌలభ్యకీర్తిచేతనూ ప్రకాశిస్తూ బ్రహ్మ- తేజస్సువల్ల ప్రకాశిస్తున్నాడు.) అని వేదనశబ్దంవల్ల సంపూర్తిని పొందుతోంది. *యస్తద్వేద యత్ స వేద, సమయైతదుక్తః"* (ఛాం. 4-1-4) (ఆరైక్వులు దేన్ని తెలుసుకున్నారో, దాన్నే మిగతవారెవరు తెలుసుకుంటున్నారో, ఈవిధంగా అందరూ దాన్ని తెలిసుకోవడం తన జ్ఞానంలో ఉన్న ఆ రైక్వులు నావలన ఇప్పుడు చెప్పబడ్డారు) అని వేదనశబ్దంతో మొదలైన రైక్వులజ్ఞానం *"అనుమ ఏతామ్ భగవో దేవతాం శాధి యాం దేవతాం ఉపాస్సే"*(గొప్పవాడా! ఏదేవతని మీరు ఉపాసిస్తున్నారో, ఆదేవతనే నాకుకూడా ఉపదేశించవలెను.) అని ఉపాసక శబ్దంవల్ల పూర్తి చెందుతోంది. ఈవిధంగా, ఎన్నో వేదవాక్యాల్లో వేదనశబ్దం ఉపాసనశబ్దం, ధ్యానశబ్దం, ఒకే అర్థంగలవిగా కనబడుతున్నాయి. ధ్యానమనేది తైలధారవలె విచ్ఛేదం లేకుండా ఉండే తలంపులసంఘాతమేతప్ప కేవలం తల్చుకోవడంకాదు. ఉపాసనమనేదికూడా అదే అర్థం గలది. కనుక, వేదనం అని శాస్త్రాల్లో చెప్పబడే బ్రహ్మవిద్య ఎన్నోసార్లు చెయ్యవలసినదే అని స్పష్టమౌతోంది.

*సి.సూ. ॥ లిఙ్గాచ్చ ॥ (4-1-2) (471)*

*లిఙ్గాత్ చ* = స్మృతినుండికూడా (ఈవిషయం స్పష్టమౌతోంది.)

| | |
|---|---|
| 10. | *అయమర్థః స్మృతేశ్చాపి జ్ఞాయతే స్మృతిరీదృశీ।* |
| | *"తద్రూపప్రత్యయే చైకా సన్తతిశ్చేతి దృశ్యతే" ॥* |

*॥ ఇత్యావృత్త్యధికరణమ్ ॥*

*10. సిద్ధాంతం:* బ్రహ్మవిద్యఅనేది ఎన్నోసార్లు చెయ్యవలసినదే అనే ఈవిషయం స్మృతివల్లకూడా

తేల్తోంది. ఆస్మృతి ఏది అంటే,

"తద్రూపప్రత్యయే చైకా సన్తతిశ్చాన్యనిస్పృహా।
తత్ ధ్యానం ప్రథమైః షడ్భిః అఙ్గైర్నిష్పాద్యతే తథా॥" (వి.పు. 6-7-91)

(ధారణవల్ల సిద్ధించే దివ్యమంగళవిగ్రహవిషయమైన జ్ఞానవిషయంలో సాటిలేనిదై వేరువిధమైన జ్ఞానాలవల్ల కలతచెందనిదిగా ఏప్రవాహం ఉన్నదో, అది ధ్యానమనబడుతుంది. అది దానికి ముందున్న యమం, నియమం, ఆసనం, ప్రాణాయామం, ప్రత్యాహారం, ధారణ అనే ఆరు అంగాలతో కలుగుతోంది.) అనే శ్రీవిష్ణు పురాణశ్లోకమే ఆస్మృతి. ఈవిధంగా ఉపాసనమనేది సాక్షాత్తూ కనబడినట్లుగానున్న స్థితి వచ్చేదాకా ఎన్నోసార్లు చెయ్యబడవలసినదేతప్ప ఒకసారితో ఆపగలిగినదికాదు అని స్పష్టం.

ఆవృత్త్యధికరణం సంపూర్ణం.

## ॥ ఆత్మత్వోపాసనాధికరణమ్ ॥ (4-1-2)

### సి.సూ. ॥ ఆత్మేతి తూపగచ్ఛన్తి గ్రాహయన్తి చ ॥ (4-1-3) (472)

**ఆత్మా ఇతి తు** = ఆత్మ అనే (బ్రహ్మం ఉపాసింపబడవలెను) (ఎందుకంటే,) **ఉపగచ్ఛన్తి** = (ఉపాసింపబడేవాళ్ళు ఆవిధంగానే) తెలుస్తున్నారుగదా; గ్రాహయన్తి చ = (శాస్త్రాలుకూడా ఆవిధంగానే) తెలియజేస్తున్నాయిగదా!

11. విద్యా చాసకృదావృత్తా కర్తవ్యేతి పురేరితమ్।
న్యాయేఽత్రోపాసనాకారనిర్ణయః క్రియతే నయైః॥

12. కిముపాసితురన్యత్వేనోపాస్యం బ్రహ్మ కేవలమ్।
ఉతోపాసితురాత్మత్వేనేతి ప్రాప్తేఽత్ర సంశయే॥

*11-12. అవతారిక:* వెనకటధికరణంలో బ్రహ్మవిద్యనేది ఎన్నోసార్లు చెయ్యబడాలని నిర్ణయించబడింది. ఈఅధికరణంలో ఉపాసనం ఎలాచెయ్యబడాలన్నది న్యాయాలతో నిర్ణయింపబడుతోంది. బ్రహ్మం అనేది ఉపాసించేవాడికంటే, వేరైన ఒక ప్రత్యేకమైనదని ఉపాసింపతగినదా లేక ఉపాసించేవాడి ఆత్మ అని ఉపాసించతగినదా అని సందేహంవచ్చినప్పుడు పూర్వపక్ష సిద్ధాంతాలు ఈక్రిందివిధంగా ఉన్నాయి.

పూ.13. ఉపాస్యమన్యత్వేనైవోపాసితుః ప్రత్యగాత్మనః।
బ్రహ్మణోఽర్థాన్తరత్వాత్తదుక్తం పూర్వమనేకధా॥

*14. యథావస్థితరూపం హి బ్రహ్మోపాస్యం ముముక్షుణా।

*13-*14. పూర్వపక్షం.* ఉపాసించేవాడైన జీవాత్మకంటే వేరైనదిగానే బ్రహ్మం ఉపాసించబడాలి. బ్రహ్మంకంటే ఉపాసించేవాడైన జీవుడు యథార్థంగా వేరైనవాడేగదా! ఈవిషయం "అధిగన్తు భేదనిర్దేశాత్" (2-1-22), "అధికోపదేశాత్"(3-4-8), "నేతరోఽనుపపత్తేః" (1-1-17)వంటి సూత్రాల్లో ఎన్నోచోట్ల స్థాపించబడింది. *"బ్రహ్మాన్ని ఉపాసించేటప్పుడు (ఉన్నట్టుగానే (ఎలా ఉన్నదో అలాగనే) ఉపాసించాలి. విపరీతంగా (మరోవిధంగా ఉన్నట్లు) ఉపాసిస్తే యథార్థమైన బ్రహ్మప్రాప్తికూడా లభించదు"* అన్నది ఛాందోగ్యం 3-14-1 లో చెప్పబడిన తత్క్రతున్యాయంవల్ల సిద్ధిస్తోంది. కనుక, ఉపాసించేవాడు తనకంటే వేరైనదిగానే బ్రహ్మాన్ని ఉపాసించాలి.

సి.14*. నైవం బ్రహ్మోపాస్యమాత్మత్వేవోపాసితురాత్మనః॥

15. *పూర్వే "త్వమహమస్మీతి" హ్యుపగచ్ఛన్త్యుపాసకాః।*
*శాస్త్రాణి బోధయన్తీమం ధ్యాతృణానర్థమబాధితమ్॥*

16. *"య ఆత్మని", "తథైవైతదాత్మ్య"మిత్యాదికాన్యపి।*
*యథా చ స్వశరీరం ప్రత్యాత్మత్వాత్ప్రత్యగాత్మనః॥*

17. *జాయతే చానుసన్ధానం "దేవో మర్త్యోऽహమి"త్యపి।*
*తథాస్యాప్యన్తరాత్మత్వాత్ బ్రహ్మణస్తస్య చాప్యహమ్॥*

18. *బ్రహ్మాస్మీత్యనుసన్ధానం ఉపపద్యత ఏవహి।*
*అతోऽప్యుపాసితుర్బ్రహ్మోపాస్యమాత్మతయా సదా॥*

*॥ ఇతి ఆత్మత్వోపాసనాధికరణమ్ ॥*

14*-18. **సిద్ధాంతం.** ఈపూర్వపక్షం తప్పు. ఉపాసించేవాడైన ఆత్మకి ఆత్మగా ఉంటుందనే బ్రహ్మం ఉపాసింపతగినది. ఉపాసించేవాడైన జీవాత్మ తనశరీరానికి తాను ఏవిధంగా ఆత్మగా ఉంటున్నాడో, అదేవిధంగా, తన ఆత్మకి పరమాత్మవస్తువు ఆత్మగా ఉండడంచేతనే "ఆత్మ" అనే అది ఉపాసింపతగినది. ఎందుకంటే, *"త్వం వా అహమస్మి భగవో దేవతే! అహం వై త్వమసి"* (భగవానుడివైన ఓ దేవతా! నువ్వే నేను అవుతున్నాను. నేనే నువ్వవుతున్నావు) అని పూర్వంనుంచీ ఉపాసిస్తున్నవాళ్ళు ఉపాసిస్తున్నారుగదా! ఉపాసిస్తున్నవాడికంటే, వేరైన బ్రహ్మాన్ని ఉపాసించేవాళ్ళు తామే అని ఎలా ఉపాసిస్తున్నారు? అంటే, ఈవిషయాన్ని శాస్త్రాలు వైరుధ్యంలేకుండా, ఇలా ఉపాసకులనిగురించి చెప్తున్నాయి - *"య ఆత్మని తిష్ఠన్ ఆత్మనోऽన్తరః, యమాత్మా న వేద, యస్య ఆత్మా శరీరం య ఆత్మానమన్తరో యమయతి, స త ఆత్మా అన్తర్యామ్యమృతః"* (బృహ. మాధ్యందిన 6-7) (ఎవడు ఆత్మకి బైట, లోపల వ్యాపించి ఉన్నాడో, ఎవనిని ఆత్మతెలుసుకోలేదో, ఎవనికి ఆత్మ శరీరమో, ఎవడు ఆత్మని లోపలప్రవేశించి నియమిస్తున్నాడో, నాశం లేనివాడైన అతనే నీకు ఆత్మగానుండే అంతర్యామి.) *"సన్మూలాః సోమ్యేమాః సర్వాః ప్రజాః సదాయతనాః సత్ప్రతిష్ఠాః। ఐతదాత్మ్యమిదం సర్వం"* (ఛాం. 6-8-4) (అబ్బాయీ! ఈకార్యవస్తువులన్నీ "సత్" అనబడే బ్రహ్మవద్దనే ఉద్భవించి, ఆబ్రహ్మవలనే జీవించి, ఆబ్రహ్మవద్దనే లయమౌతున్నాయి, ఇవన్నీ బ్రహ్మాత్మకం గానే ఉన్నాయి.) *"సర్వం ఖల్విదం బ్రహ్మ తజ్జలాన్"* (ఛాం. 3-14-1) (ఆబ్రహ్మనించే, పుట్టి, దానిలోనే లయమవడంవల్లనూ, దానివల్లనే నియమింపబడడంవల్లనూ, ఇవన్నీ కూడా బ్రహ్మమే)వంటి వేదవాక్యాలు ***'జీవాత్మ తనశరీరానికి ఆత్మగా ఉండడంవల్ల 'నేను దేవతని', 'నేను మనుష్యుడిని' అని తనని దేహంతో ఒకటిగా ఎలా అనుసంధించు కుంటున్నాడో, అలాగే ఈజీవాత్మకీ ఆత్మ అయిన పరమాత్మే జీవాత్మ అని అనుసంధించడం తగినదే"*** అని చూపిస్తున్నాయిగదా, ఇలాగే అన్ని జ్ఞానాలూ బ్రహ్మవద్దకే చేరిపోవడంవల్ల అన్ని శబ్దాలూ బ్రహ్మన్నే చెప్తున్నాయని శాస్త్రాల్లోంచి తెలుసుకున్న పూర్వులైన ఉపాసకులే ***"భగవానుడైన ఓ దేవతా! నువ్వే నేనైనాను, నేనే నువ్వు అయినావు"*** అని అనుసంధించి ఉపాసించేరు. కనుక, ఉపాసకులు బ్రహ్మాన్ని ఆత్మ అనే ఎప్పుడూ ఉపాసించవలెను.

*ఆత్మత్వోపాసనాధికరణం సంపూర్ణం.*

## *॥ ప్రతీకాధికరణమ్ ॥ (4-1-3)*

### సి.సూ. // న ప్రతీకే న హి సః // (4-1-4) (473)

***ప్రతీకే*** = ప్రతీకోపాసనంలో ***న*** = (ఆత్మత్వానుసంధానం) చెయ్యతగ్గదిగాదు. ***హి*** = ఎందుకంటే, ***సః*** = ప్రతీకమైనది ***న*** = (ఉపాసకుడి ఆత్మ) కాదు.

(ప్రతీకమంటే (బ్రహ్మయొక్క) అవయవమైన మనస్సు మొదలైనవి)

***19.*** *ఉపాసిత్రా స్వాత్మతయా బ్రహ్మోపాస్యమితీరితమ్।*
*ప్రతీకోపాసనేప్యేవమస్త్విత్యేతన్నివార్యతే॥*

19. ***అవతారిక:*** వెనకటి అధికరణంలో "ఉపాసకుడిచేత బ్రహ్మమనేది తన ఆత్మగా ఉపాసింపబడవలెను" అని నిర్ణయించబడింది. "మనస్సుని బ్రహ్మంగా ఉపాసించాలి" మొదలైన వాక్యాల్లో విధింపబడే ప్రతీకోపాసనల్లోకూడా ఉపాసింపబడే మనస్సు మొదలైన ప్రతీకాలని ఆత్మగానే ఉపాసించాలా? అనే సందేహం ఈఅధికరణంలో తీర్చబడుతోంది.

***పూ.20.*** *"మనో బ్రహ్మే"త్యాదినోక్తప్రతీకోపాసనేష్వపి।*
*బ్రహ్మోపాసనతాసామ్యాత్తస్యాత్మత్వాదుపాసితుః॥*

****21.*** *ఆత్మేత్యేవోపాసనం తత్కార్యమత్రేతి చేన్న తత్।*

***20-*21. పూర్వపక్షం.*** *"మనో బ్రహ్మేత్యుపాసీత"* (ఛాం. 3-8-1) (మనస్సుని బ్రహ్మంగా ఉపాసించవలెను) *"స యో నామ బ్రహ్మేత్యుపాస్తే"* (ఛాం. 7-1-5) (ఎవడు నామాన్ని బ్రహ్మం అని ఉపాసిస్తున్నాడో) వంటిప్రతీకోపాసనలు కూడా బ్రహ్మోపాసనాలే గనుక, బ్రహ్మమనేది ఉపాసకుడికి ఆత్మేగనుకనూ ప్రతీకోపాసనల్లోకూడా, ఉపాసకుడు ఆత్మ అనే ఉపాసనం చెయ్యాలి.

***సి.21**** *న చాత్మత్వానుసన్ధానం ప్రతీకే కార్యమత్ర హి॥*

***22.*** *నోపాసితుర్భవత్యాత్మా ప్రతీకో మన ఆదికః।*
*ఉపాస్యోఽత్ర ప్రతీకో వై బ్రహ్మేదముపాసనమ్॥*

****23.*** *అబ్రహ్మణి బ్రహ్మదృష్ట్యాఽనుసన్ధానాత్మకం ఖలు।*

*21-*23. ***సిద్ధాంతం:*** ఈపూర్వపక్షం తప్పు. మనస్సు, నామం మొదలైన ప్రతీకాలలో ఆత్మ అనే అనుసంధానం చెయ్యదగినదిగాదు. ఆప్రతీకాలు ఉపాసకుడికి ఆత్మకావు. ఆఉపాసనల్లో ఉపాసించబడేది ప్రతీకమేతప్ప బ్రహ్మం కాదు. ప్రతీకోపాసనం అనేది, బ్రహ్మంకాని మనస్సు మొదలైనవాటిలో బ్రహ్మం అనే దృష్టితో అనుసంధించడమేకదా! అందుచేత, ప్రతీకోపాసనంలో ఆత్మ అని ఉపాసించకూడదు.

### సి.సూ.// బ్రహ్మదృష్టిరుత్కర్షాత్ // (4-1-5) (474)

***23**** *బ్రహ్మైవ స్యాన్మనోదృష్ట్యోపాస్యమిత్యేతదస్యతే॥*

***23**** *అవతారిక. "ప్రతీకోపాసనాల్లోకూడా బ్రహ్మమే ఉపాసింపబడుతుందే తప్ప మనస్సు మొదలైనవి ఉపాసింపబడవు. బ్రహ్మం ఉపాసింపతగినదిగానున్నప్పుడు, జ్ఞానంలేనివి, అల్పశక్తిమంతాలు అయిన మనస్సు మొదలైనవాటిని ఉపాసించతగినవిగా తలంచడం, కుదరనిది. కనుక, ప్రతీకోపాసనాల్లో బ్రహ్మమే మనస్సు మొదలైనవిగా అనుసంధించి ఉపాసింపబడుతోంది అని గ్రహించాలి"* అనే ఆక్షేపం ఈసూత్రంలో నిరసింపబడుతోంది.

***24.*** *మనఆదౌ బ్రహ్మదృష్టిస్యాన్న తద్దృష్టిరీశ్వరే।*
*బ్రహ్మణో మన ఆదిభ్యః ఉత్కర్షాత్ శ్రేష్ఠభూపతౌ॥*

*25.* *భృత్యత్వదృష్టిః ప్రత్యవాయకరీ భృత్యేత తద్దృశిః।*
*శ్రేయ సేఽతః ప్రతీకేఽత్ర నాత్మత్వోపాసనం మతమ్॥*

*॥ ఇతి ప్రతీకాధికరణమ్ ॥*

***24-25. సిద్ధాంతం.*** బ్రహ్మం మనస్సు మొదలైనవాటికంటే, గొప్పదికనుక, మనస్సు మొదలైనవాటిలో బ్రహ్మదృష్టి తగినదేతప్ప, బ్రహ్మలో మనస్సు మొదలైనవాటిదృష్టి అంటే బ్రహ్మాన్ని మనస్సు మొదలైనవిగా అనుసంధించడం కుదరనిది. ఉదాహరణంగా పనివాడిని రాజుగా అనుసంధించి కీర్తిస్తే, వాడివల్ల జరగగల కార్యాలు నెరవేరుతాయి. గొప్పవాడైన రాజుని పనివాడుగా మాట్లాడితే దండనే లభిస్తుంది. కనుక, ప్రతీకోపాసనాల్లో మనస్సు మొదలైన ప్రతీకాలని ఆత్మ అని అనుసంధించి ఉపాసించడం కూడదు.

*ప్రతీకాధికరణం సంపూర్ణం.*

## *॥ ఆదిత్యాదిమత్యధికరణమ్ ॥ (4-1-4)*

### *సి.సూ. ॥ ఆదిత్యాదిమతయశ్చాఙ్గ ఉపపత్తేః ॥ (4-1-6) (475)*

***అఙ్గే=*** యాగాంగమైన ఉద్గీథం మొదలైనవాటిలో, ***ఆదిత్యాదిమతయః చ =*** ఆదిత్యుడు మొదలైన దృష్టి పెట్టబడాలి. (ఎందుకంటే,) ***ఉపపత్తేః=*** (ఆదిత్యుడు మొదలైనవాళ్ళకే ఉద్గీథం మొదలైనవాటికంటే ఔన్నత్యం) కుదురుతుందిగనుక.

*26.* *ఉత్కృష్టత్వాద్దేవతాయా నికృష్టమనఆదిషు।*
*దేవతాత్మనీషైవ కర్తవ్యేతి పురేరితమ్॥*

*27.* *తన్నోపపద్యత ఇతి వాదోఽత్ర వినివార్యతే।*
*"య ఏవ తపతీ"త్యత్ర కర్మాఙ్గాశ్రయవేదనే॥*

**28.* *ఆదిత్యత్వదృష్టిరుద్గీథే కార్యా కిమథవా రవౌ।*

***26-*28. అవతారిక.*** వెనకటి అధికరణంలో దేవత అయిన పరమాత్మవస్తువు మనస్సు మొదలైన నికృష్టవస్తువులకంటే, ఉత్కృష్టతని పొందినదిగనుక, ఆమనస్సు మొదలైనవాటిలో దేవతాదృష్టిపెట్టవలెనని నిర్ణయించబడింది. అది కుదరదు అనే వాదం ఈఅధికరణంలో నిరసింపబడుతోంది. *"య ఏవాసౌ తపతి తముద్గీథముపాసీత"* (ఛాం. 1-3-1) మొదలైన వాక్యాల్లో యాగానికి అంగమైన ఉద్గీథవిషయమైన ఉపాసనం చెప్పబడుతోంది. అందులో ***"ఉద్గీథంలో ఆదిత్యదృష్టి పెట్టబడవలెనని చెప్పబడుతోందా లేక ఆదిత్యుడిలో ఉద్గీథదృష్టిపెట్టబడాలని చెప్పబడుతోందా"*** అనే సందేహం వచ్చినప్పుడు పూర్వపక్షసిద్ధాంతాలు ఈక్రిందివిధంగా ఉన్నాయి.

*పూ.28*.* *ఉద్గీథదృష్టిరితి చ సంశయే భాస్కరేఽత్ర వై॥*

*29.* *ఉద్గీథదృష్టిః కర్తవ్యాఽఫలాదాదిత్యతోఽస్య చ।*
*ఫలసాధనకర్మాఙ్గతయోత్కృష్టత్వమస్తి హి॥*

***28*-29. పూర్వపక్షం:*** సూర్యుడిలోనే ఉద్గీథదృష్టి చెయ్యబడాలి. ఉద్గీథం మొదలైనవి ఫలానికి సాధనమైన కర్మకి అంగంగా ఉన్నవి. ఆదిత్యుడు మొదలైనవాళ్ళు ఫలానికి సాధనం కాలేరు. కనుక *"యదేవ విద్యయా కరోతి తదేవ వీర్యవత్తరం భవతి"* (ఛాం. 1-1-10) (ఉద్గీథోపాసనంతో చెయ్యబడే కర్మమే వీర్యం గలదై తొందరగా ఫలాన్నిస్తుంది.) అని ఉద్గీథవిద్యకి ఫలసాధనత్వం శ్రుతిలో చెప్పబడి

ఉండడంవల్ల ఫలసాధనంకాలేని ఆదిత్యుడు మొదలైనవాళ్ళకంటే ఉద్గీథమే గొప్పది. కనుక, గొప్పదైన ఉద్గీథంలోనే ఆదిత్యుడు మొదలైనవాళ్లదృష్టి పెట్టబడాలని వెనకటి అధికరణంలో నిర్ణయింపబడ్డ న్యాయంవల్ల స్పష్టమౌతోంది.

సి.30. నైవం క్రత్వఙ్గ ఉద్గీథే కార్యాస్సూర్యాదిబుద్ధయః।
సూర్యాదిదేవతానామేవోత్కృష్టత్వోపపత్తితః॥
31. తత్పూజనద్వారతో హి కర్మణాం ఫలహేతుతా।
తస్మాదిత్యాదిదృష్టిః కార్యోద్గీథ ఇతి స్థితమ్॥

॥ ఇతి ఆదిత్యాదిమత్యధికరణమ్ ॥

**30-31. సిద్ధాంతం:** ఈపూర్వపక్షం తప్పు. యాగాంగమైన ఉద్గీథం మొదలైనవాటినే సూర్యుడు మొదలైనవిగా అనుసంధించాలి. ఎందుకంటే, సూర్యుడు మొదలైన దేవతలు ఉద్గీథం మొదలైనవాటికంటే ఉత్కృష్టమైనవాళ్ళు అని సిద్ధించడంవల్ల, అంటే, ఆదిత్యుడు మొదలైన దేవతలని ఆరాధించవల్లగదా కర్మలు ఫలసాధనాలవుతున్నాయి. కనుక, నికృష్టమైన ఉద్గీథం మొదలైనవాటిలోనే ఉత్కృష్టులైన ఆదిత్యుడు మొదలైనవాళ్ళ దృష్టిపెట్టాలి.

ఆదిత్యాదిమత్యధికరణం సంపూర్ణం.

## ॥ ఆసీనాధికరణమ్ ॥ (4-1-5)

### సి.సూ. ॥ ఆసీనః సమ్భవాత్ ॥ (4-1-7) (476)

**ఆసీనః** = (గొప్పదైన ఆసనంలో) కూర్చొని (ఉపాసనం చెయ్యవలెను) **సమ్భవాత్** = (కూర్చొని ధ్యానించినవాడికే ఏకాగ్రత)కలుగుతుందిగనుక.

32. ధ్యానాత్వముపాస్తేః ప్రాక్ సాధితం తదనుష్ఠితౌ।
నియమేనాసనాపేక్షా నాస్తీత్యేతన్నివార్యతే॥
33. ఇదం బ్రహ్మోపాసనం చ కుర్యాదాసీన ఏవ కిమ్।
ఉతాసీనశ్శయానో వా తిష్ఠన్వేత్యత్ర సంశయే॥

**32- 33. అవతారిక:** ఈపాదంలో మొదటిదైన ఆవృత్త్యధికరణంలో "**ఉపాసనమనేది అనేకసారులు చెయ్యబడడంవల్ల ధ్యానరూపమై ఉన్నది**" అని నిర్ణయించబడింది. ఆధ్యానాన్ని చేసేటప్పుడు "**కూర్చునే చెయ్యాలి**" అనే నియమం లేదనేవాదం ఈఅధికరణంలో నిరాకరింపబడుతోంది. ఈబ్రహ్మోపాసనని కూర్చునే చెయ్యాలా లేక కూర్చునో, నిలబడో, పడుక్కునో ఎలా కావాలంటే అలాగ చెయ్యవచ్చా అనే సందేహం వచ్చినప్పుడు పూర్వపక్షసిద్ధాంతాలు ఈక్రిందివిధంగా ఉన్నాయి.

పూ. *34. విశేషాశ్రవణాదత్రానియమేనేతి చేన్న తత్।

*34. **పూర్వపక్షం.** ఎలాగ ఉపాసనం చెయ్యాలి అన్నది సూచించి, వేదాంతాల్లో చెప్పకపోవడంవల్ల కూర్చునో, పడుక్కునో లేక నించోనో, ఎలా కావాలంటే అలా ఉపాసనం చెయ్యవచ్చు అనే గ్రహించాలి.

సి.34*. ఆసీన ఏవ తత్ కుర్యాత్ తస్యైవైకాగ్ర్యసంభవాత్॥
35. ధ్యానం చిత్తైకాగ్ర్యసాధ్యం స్థితిగత్యోర్న తద్భవేత్।
నిద్రాప్రసక్తిశ్శయనే కుర్యాదాసీన ఏవ తత్॥

***34*-35. సిద్ధాంతం.*** ఈపూర్వపక్షం తప్పు. కూర్చునే ఉపాసనం చెయ్యాలి. మనస్సుకి ఏకాగ్రత అప్పుడుమాత్రమే సిద్ధిస్తుంది, మనస్సుకి ఏకాగ్రత ఉంటేనే ధ్యానం చెయ్యడం సాధ్యం. నిలబడో, నడుస్తూనో ఉంటే, శరీరానికి ఆయాసం కలగుతుందిగనుక మనస్సుకి ఏకాగ్రత కలగదు. పడుక్కునిఉంటే, నిద్రవస్తుంది. కనుక, కూర్చునే ఉపాసనం చెయ్యాలి.

*సి.సూ. ॥ ధ్యానాచ్చ ॥ (4-1-8) (477)*

***ధ్యానాత్ చ*** = (ఉపాసనం) ధ్యానరూపంగా ఉండడంచేతనూ (దానికి ఏకాగ్రత కావాలి).

*36. ఉపాస్తేర్ధ్యానరూపత్వాత్ చిత్తైకాగ్ర్యమపేక్షితమ్।*
*ధ్యానం చ తైలధారావదవచ్ఛిన్నస్మృతేస్తతిః॥*

***36. సిద్ధాంతం.*** ఉపాసనం ధ్యానరూపమైనదిగనుక దీనికి మనస్సుకి ఏకాగ్రత ఆవశ్యకం. తైలధారలాగ ఉన్న విచ్ఛేదంలేని స్మృతిప్రవాహమే ధ్యానమనబడుతోంది. అది మనస్సుకి ఏకాగ్రత లేకపోయినట్లైతే సిద్ధించదు.

*సి.సూ. ॥ అచలత్వం చాపేక్ష్య ॥ (4-1-9) (478)*

***అచలత్వం చ అపేక్ష్య*** = చలనం లేకపోవడం అనే మనస్సుకి ఏకాగ్రతతో (భూమి మొదలైనవాటిలో ధ్యానశబ్దం ఉపయోగించబడుతోంది).

*37. పృథివ్యాదేర్నిశ్చలత్వమపేక్ష్యైవ ప్రయోగతః।*
*"పృథివీ ధ్యాయతీవే"తి పృథివీపర్వతాదివత్॥*

**38. ఆసీనస్యైవ మనసః నిశ్చలత్వం స్ఫుటం భవేత్।*

***37-*38. సిద్ధాంతం.*** అవిచ్ఛిన్నస్మృతిప్రవాహం ధ్యానం అనబడుతోంది అని వెనకటి సూత్రంలో చెప్పబడింది. చలనం లేకుండా ఉండడం అనే బాహ్యలక్షణంతో ధ్యానశబ్దం వ్యవహరించబడుతోంది అని ఇక్కడ చూపబడుతోంది. *"ధ్యాయతీవ పృథివీ, ధ్యాయతీవాన్తరిక్షం, ధ్యాయతీవ ద్యౌః, ధ్యాయన్తీవాపః, ధ్యాయన్తీవ పర్వతాః"* (ఛాం. 7-6-1) (భూమి, అంతరిక్షం, ద్యులోకం, నీరు, పర్వతాలు అనేవి ధ్యానించడంలాగ కదలకుండా ఉన్నాయి.) అనే ఉపనిషద్వాక్యంలో చలనంలేకుండాఉండడమే ధ్యానలక్షణంగా చెప్పబడడంబట్టి, ధ్యానం చేసేవాడుచలనం లేకుండా ఉండాలి అని తెలుస్తోంది. శరీరం కదలకుండా ఉన్నవాడికే మనస్సు చెదరకుండా ఉంటుందన్నది స్పష్టం. కూర్చుని ఉపాసనం చేసినవాడే కదలకుండా ఉండడం సాధ్యంగనుక, కూర్చునే ఉపాసనం చెయ్యాలి అని దీనివల్లకూడా తెలుస్తోంది.

*సి.సూ. ॥ స్మరన్తి చ ॥ (4-1-10) (479)*

***స్మరన్తి చ*** = (ఈవిషయం గీత అనే )స్మృతిలోకూడా చెప్పబడ్డది.

*38*. "ఉపావిశ్యాసనే యుఞ్జ్యాత్ యోగమాత్మవిశుద్ధయే॥*

**39. ఇతి స్మరన్తి ధ్యానం తత్ ఆసీనస్యైవ చాసనే।*

***38*-*39. సిద్ధాంతం.*** కూర్చునే ఉపాసనం చెయ్యాలి అని గీత అనే స్మృతికూడా చెప్తోంది.

*శుచౌదేశే ప్రతిష్ఠాప్య స్థిరమాసనమాత్మనః। నాత్యుచ్ఛ్రితం నాతినీచం చేలాజినకుశోత్తరమ్॥*

*తత్రైకాగ్రంమనఃకృత్వా యతచిత్తేన్ద్రియక్రియః। ఉపవిశ్యాసనే యుఞ్జ్యాత్ యోగమాత్మవిశుద్ధయే॥*

(గీ. 6-11,12)

(పరిశుద్ధమైన స్థలంలో తనకి స్థానమైఉండి, మిక్కిలి ఎత్తుకాకుండానూ, మిక్కిలి క్రిందుగాగాకుండానూ, దర్భ, లేడి చర్మం, పట్టువస్త్రం మొదలైనవాటితో మీదుమీదుగా పరవబడ్డ ఆసనాన్ని స్థిరంగా చేసికొని ఆఆసనంమీద కూర్చొని, మనస్సుని ఏకాగ్రంగా చేసి, చిత్తక్రియలనీ ఇంద్రియక్రియలనీ యథేచ్ఛగా విహరించకుండా నియమనంచేసినవాడై, సంసారబంధం పోగొట్టుకోవడానికి ఆత్మదర్శనం చెయ్యాలి.) అన్న శ్లోకాలు చూడాలి.

**సి.సూ. ॥యత్రైకాగ్రతా తత్రావిశేషాత్ ॥ (4-1-11) (480)**

***యత్ర*** = ఎక్కడ, ***ఏకాగ్రతా*** = మనస్సుకి ఏకాగ్రత కలుగునో, ***తత్ర*** = అక్కడ (ఆసమయంలో ఉపాసన చెయ్యాలి) ***అవిశేషాత్*** = (దేశకాలాలని) విశేషించి చెప్పకపోవడంవల్ల.

*39*. ఐకాగ్ర్యాదన్యదేశాదివిశేషాశ్రవణాదిహ॥*

*40. ఏకాగ్రతానుకూలో యో దేశః కాలశ్చ యోగినః।*
*స ఏవోపాసనస్య స్యాత్ దేశః కాలశ్చ తద్వచః॥*

*41. "సమే శుచౌ దేశ"ఇతి వక్ష్యుపాసితురస్య చ।*
*ఏకాగ్రతైకాన్తదేశం న తు దేశం నిగచ్ఛతి॥*

*42. "మనోనుకూల" ఇతి చ వాక్యశేషాదతశ్చ తత్।*
*కుర్యాదుపాసనం విద్వాన్ ఉపవిష్ట ఇతి స్థితమ్॥*

*॥ ఇత్యాసీనాధికరణమ్ ॥*

***39*-42. సిద్ధాంతం.*** మనస్సు ఏకాగ్రంగా ఉండడానికి అంగంగా ఉండే దేశకాలాలు అనేది తప్ప వేరు దేశకాలాలని సూచించి చెప్పకపోవడంవల్ల మనస్సు ఏకాగ్రంగా ఉండడానికి తగిన దేశకాలాల్లోనే ఉపాసకుడు ఉపాసనని చెయ్యాలి అని తెలుస్తున్నది. ఈవిషయం *"సమే శుచౌ శర్కరావహ్నివాలుకావివర్జితే శబ్దజలాశయాదిభిః।"* (శ్వే. 2-10) (ఎత్తుపల్లాలు లేనిదీ, పరిశుద్ధమైనదై, ఇసుక, నిప్పు, చిన్నరాళ్ళువంటివి లేనిది, శబ్దం, (ఎంతోమందిరాగల)జలస్థానాలు మొదలైనవి లేని దేశంలో ఉపాసనం (చెయ్యాలి)) అని ఉపనిషత్తులోకూడా చెప్పబడింది. మరోవిధంగా ఉపాసనకి తగిన దేశకాలాలని సూచించి చెప్పే వాక్యంలేదు. ఈవాక్యంలో కూడా తరువాతనున్న వాక్యశేషం "మనోనుకూలే" అని మనస్సుకి ఏకాగ్రతకలగడానికి అనుకూలమైన ప్రదేశంలో ఉపాసనం చెయ్యాలని చెప్పిఉండడంవల్ల, మరోవిధమైన దేశకాలనియమనాలు లేవని తెలుస్తోంది. ఈవిధంగా, ఆసనానికి అంగంగా చెప్పబడిన దేశం, మొదలైనవే మనస్సుకి ఏకాగ్రతకి అనుకూలంగా ఉండాలని స్పష్టమౌతున్నప్పుడు మనస్సు ఏకాగ్రతకి అనుకూలంగా కూర్చునే ఉపాసనం చెయ్యాలన్నది దానంతట అదే స్పష్టం.

ఆసీనాధికరణం సంపూర్ణం.

## ॥ ఆప్రయాణాధికరణమ్ ॥ (4-1-6)

**సి.సూ. ॥ ఆప్రయాణాత్ తత్రాపి హి దృష్టమ్ ॥ (4-1-12)**

***ఆప్రయాణాత్*** = మరణకాలంవరకూ (ఉపాసనాన్ని అనుష్ఠించవలెను) ***హి*** = ఎందుకంటే, ***తత్రాపి దృష్టమ్*** = మరణంవరకూ ఉపాసనం చెయ్యాలి అని శ్రుతి చెప్తోంది.

*43. ఉపాసనమిదం నానువర్తనీయం ముముక్షుభిః।*
*ఆదేహపాతాదిత్యేషా శఙ్కాऽత్ర వినివార్యతే॥*

*44.* *ఏకాహ ఏవ సంపాద్యముపాసనమిదం కిము।*
*ఆప్రయాణాదనుష్ఠేయం ప్రత్యహం వేతి సంశయే॥*

***43-44. అవతారిక:*** వెనకటి అధికరణం చివరిసూత్రంలో ఉపాసనం చెయ్యడానికి దేశకాలనియమం లేదని నిర్ణయించబడింది. "అదేవిధంగా, ముముక్షువులు ఈఉపాసనని మరణించేంతవరకూ అనుష్ఠించాలి అనే నియమంకూడా ఉన్నదా?" అనే సందేహం ఈఅధికరణంలో తీర్చబడుతోంది. "ఈఉపాసనని దర్శనసమాకారదశ (ప్రత్యక్షంగా కనబడుతున్నట్టుగా ఉన్న స్థితి) వచ్చేంతవరకూ చేస్తే సరిపోతుందా? లేక మరణించేవరకూ ప్రతిరోజూ అనుష్ఠించాలా?" అనే సందేహం వచ్చినప్పుడు పూర్వపక్షసిద్ధాంతాలు ఈక్రిందివిధంగా ఉన్నాయి.

*పూ. *45.* *ఏకస్మిన్నేవ దివసే శాస్త్రార్థస్య కృతత్వతః।*

*45. **పూర్వపక్షం.** దర్శనసమానాకారదశ వచ్చేనాటివరకూఅనుష్ఠించడంవల్లనే, శాస్త్రార్థం నెరవేరుతుందిగనుక, అంతవరకూ అనుష్ఠించి ఉపాసనాన్ని ఉపాసకుడు ఆపవచ్చును అని తెలుస్తోంది.

" *సి.45*.* *సమాపనీయం విదుషా తావతైవేతి చేన్న తత్॥*

*46.* *ఆదేహపాతం నిత్యానువర్తనీయముపాసనం।*
*ఉపాసనారమ్భదినప్రభృత్యామరమాదపి॥*

*47.* *మధ్యే సర్వత్రకాలేఽపి దృష్టం హ్యేతదుపాసనమ్।*
*"స ఖల్వేవ వర్తయ"న్నిత్యతః కార్యం తదామృతేః॥*

*॥ ఇత్యాప్రయాణాధికరణమ్ ॥*

***45*-47. సిద్ధాంతం.*** ఈపూర్వపక్షం తప్పు. మరణంవరకూ ఉపాసనం ప్రతిదినమూ అనుష్ఠించవలసినదే. ఉపాసన మొదలుబెట్టినరోజుకీ, మరణానికీ మధ్యనున్న కాలం అంతా ఉపాసనని అనుష్ఠించవలసినదే అని, *"స ఖల్వేవం వర్తయన్ యావదాయుషం బ్రహ్మలోకమభిసమ్పద్యతే న చ పునరావర్తతే న చ పునరావర్తతే"* (ఛాం. 8-15-1) (అతను ఈవిధంగా వర్ణాశ్రమధర్మాలనీ తన ఆయుస్సు పూర్తయ్యే వరకూ అనుష్ఠించి బ్రహ్మలోకాన్ని పొందుతున్నాడు. (అక్కడినుంచి) అతను తిరిగి రావడం లేదు.) అని శ్రుతి చెప్పిందిగదా. కనుక, ఉపాసనం మరణంవరకూ అనుష్ఠింపబడవలసినదే.

*ఆప్రయాణాధికరణం సంపూర్ణం.*

## *॥ తదధిగమాధికరమమ్ ॥ (4-1-7)*

### *సి.సూ. ॥ తదధిగమ ఉత్తరపూర్వాఘయోరశ్లేషవినాశౌ తద్వ్యపదేశాత్ ॥ (4-1-13)*

***తదధిగమే*** = బ్రహ్మవిద్యని పొందగానే, ***ఉత్తరపూర్వాఘయోః అశ్లేషవినాశౌ*** = ఇక వచ్చేపాపాల అంటకపోవడం, ఇదివరకే చేసినపాపాల నాశమూ (విద్యామాహాత్మ్యంవల్ల పెరుగుతున్నాయి) ***తద్వ్యపదేశాత్*** = వేదవాక్యాలు ఆవిధంగా చెప్పడంవల్ల.

*48.* *విద్యాస్వరూపమియతా గ్రన్థేనాత్ర నిరూపితమ్।*
*వద్యాఫలమితః పశ్చాత్ చిన్త్యతే, పరమాత్మనః॥*

*49.* *నిర్గతాతిశయానన్దరూపత్వాత్ తత్స్మృతేరపి।*
*తాదృగ్రూపతయా తస్యాః ఫలత్వస్యాపి సంభవాత్॥*

*50.* *ఫలాధ్యాయేప్యత్ర తస్యానిరూపణమిదం కృతమ్।*

*విదుషశ్చ బ్రహ్మవిద్యాప్రాప్తావుత్తరపూర్వయోః॥*

51. *అశ్లేషనాశావఘయోః "కర్మ న శ్లిష్యతే"తథా।*

*"ఏవం హ సర్వే పాప్మానః ప్రదూయన్త" ఇతి స్ఫుటమ్॥*

*52. *శ్రూయతే కిం సంభవతోఽశ్లేషనాశావుపాసితుః।*

***48-*52. అవతారిక.*** ఇంతవరకూ బ్రహ్మవిద్యాస్వరూపం నిరూపించబడింది. ఈఅధికరణంతో మొదలుబెట్టి, బ్రహ్మవిద్యాఫలం విచారింపబడుతోంది. "ఫలాధ్యాయమైన ఈనాలుగవ అధ్యాయంలో బ్రహ్మవిద్యాఫలాన్నే విచారించవలసి ఉండగా, వెనకటి అధికరణంవలకూ సాధనమైన బ్రహ్మవిద్యనిగురించి విచారించడానికి కారణం ఏమిటి? సాధనాధ్యాయమైన మూడో అధ్యాయంలోగదా సాధనమైన బ్రహ్మవిద్యనిగురించి విచారించి పూర్తి చెయ్యవలసినది" అనే ప్రశ్న ఇక్కడ వస్తోంది. దీనికి సమాధానం ఇలా ఉన్నది - పరమాత్మ సాటిలేనంత గొప్పదైన ఆనందరూపుడుగా ఉండడంవల్ల, అతనినిగురించిన తలంపుకూడా అటువంటిదిగానే ఉన్నది. అందువల్ల అది స్వయంప్రయోజనమైన ఫలంగాకూడా ఉన్నది. దీన్ని తెలపడమే సూత్రకారుల ఉపాసననిరూపణానికి ఒక భాగాన్ని ఫలాధ్యాయంలో ఏర్పరచేరు అన్నది సమాధానం. *"తద్యథా పుష్కరపలాశ ఆపో న శ్లిష్యన్తే ఏవం ఏవంవిధి పాపం కర్మ న శ్లిష్యతే"* (ఛాం. 4-14-3) (తామరాకులోనున్న నీరు దానికి ఎలా అంటడంలేదో, అలాగే బ్రహ్మోపాసకుడికి పాపకర్మం అంటదు) అని బ్రహ్మవిద్యని పొందిన తరువాత వచ్చే పాపం అంటదు అనిన్నీ, *"తద్యథా ఇషీకాతూలం అగ్నౌ ప్రోతం ప్రదూయేతే ఏవం హాస్యసర్వే పాప్మానః ప్రదూయన్తే"* (ఛాం. 5-14-3) (ఇషీకమనే గడ్డిచివరలనున్న పత్తివంటి భాగం నిప్పులో పడినట్లైతే, ఎలా నశించిపోతుందో, ఈఉపాసకుడి సమస్తపాపాలూ నశిస్తున్నాయి.) అని బ్రహ్మవిద్యపొందడానికి పూర్వం చేసినపాపాలు నశిస్తాయన్న వేదవాక్యాలు స్పష్టంగా చెప్తున్నాయి. ఆగాములైన పాపాలంటకపోవడం, చేసినపాపాలు నశించడం ఉపాసకుడికి యథార్థంగా కలుగుతున్నాయా లేదా? అనే విచారం చేస్తున్నప్పుడు పూర్వపక్ష సిద్ధాంతాలు ఈక్రిందివిధంగా ఉన్నాయి.

పూ.52* *ఉత నేత్యత్ర విశయే న సంభవత ఏవ తౌ॥*

53. *"నాభుక్తం క్షీయతే కర్మే"త్యాదిశాస్త్రవిరోధతః।*

*సా చాశ్లేషవినాశోక్తిర్విద్యాస్తుతిపరా భవేత్॥*

***52*-53. పూర్వపక్షం.*** *"నా భుక్తం క్షీయతే కర్మ కల్పకోటిశతైరపి"* (బ్రహ్మవైవర్తపురాణం. ప్రకృతిఖండం - 26-10)( నూరుకోటికల్పాలైనప్పటికీ, కర్మం అనుభవించకుండా నశించదు.) అనే శాస్త్రవచనానికి విరుద్ధంగా "ఉపాసకుడికి కర్మలు నశిస్తాయి" అనీ, "అంటవు" అనిన్నీ చెప్పడం కుదరదు. (అవతారికలో ఎత్తుకున్న)వేదవాక్యాలుకూడా బ్రహ్మవిదాయవిధికి శేషమైన అర్థవాదవాక్యాలే అవుతాయి. కనుక, ఈవాక్యాలు విద్యని ప్రశంసించడానికే వచ్చినవనే గ్రహించాలి. కనుక, ఉపాసకుడికి చెప్పబడే కర్మల అశ్లేషవినాశాలు కుదరవు అని తేరుతోంది.

సి.54. *నైవమస్య బ్రహ్మవిద్యాసంప్రాప్తౌ తదనన్తరమ్।*

*అశ్లేషశ్చ కృతాఘానాం నాశః పూర్వకృతైనసామ్॥*

55. *భవతః, శ్రుతిషు స్పష్టం తథైవ వ్యపదేశతః।*

*"నాభుక్త"మితి శాస్త్రంతత్ దృఢయత్యేవ కర్మణామ్॥*

***54-61. సిద్ధాంతం.*** ఈపూర్వపక్షం కుదరదు. ఉపాసకుడికి ఉపాసనమనేది ప్రత్యక్షంగా కనబడే దర్శనంలాగ సిద్ధించినప్పుడు, చెయ్యబడే పాపాలకి అశ్లేషత్వం, చేసినపాపాలకి నాశమున్నూ, కలుగుతున్నాయని వెనక చెప్పిన వేదవాక్యాలు చాలా స్పష్టంగా చెప్తున్నాయి. "నూరుకోటి కల్పాలైనా అనుభవించకుండా పాపం నశించదు" అనే పురాణవచనానికీ, ఈవేదవాక్యాలకీ విరోధం లేదు. ఆపురాణవచనం "కర్మలకి ఫలాన్ని ఇచ్చే శక్తి కలుగుతుంది" అని నిశ్చయించబడుతోంది. "యథేషీక" అని మొదలుబెట్టి, చేసినపాపాలకి నాశాన్ని చెప్పే వేదవాక్యం "బ్రహ్మవిద్యామహిమచేతనే, ఆశక్తి నశించిపోతుంది" అని చూపుతోంది. "యథా పుష్కరపలాశే"అని తరువాత వచ్చే పాపాలు అంటకపోవడాన్ని చెప్పే వేదవాక్యం "ఆబ్రహ్మవిద్యామహిమవల్లనే కర్మలకున్న ఆశక్తి కలుగకుండా అడ్డుపడుతోందని చెప్తోంది. ఇలాగ పురాణవచనమున్నూ, వేదవాక్యాలున్నూ వేరువేరు విషయాలని గురించినవిగనుక, వాటిమధ్యని విరోధంలేదు. "నిప్పు వస్తువులని కాలుస్తుంది" అనే వాక్యానికీ, "నీరు నిప్పుని అడ్డుకుంటుంది" అనే వాక్యానికీ ఎలా విరోధం లేదో, అలాగే ఇక్కడ కూడా పురాణవచనానికీ వేదవాక్యాలకీ విరోధం ఏమాత్రమూ లేదు. ఇక్కడ తరువాతవచ్చే పాపాలకి అంటకపోవడాన్ని చెప్పడం బుద్ధిపూర్వకంగాకాకుండాగమనించకుండా చేసిన ఆగామిపాపాలనిగురించినదే అని తీసుకోవాలి. ఎందుకంటే, *"నావిరతో దుశ్చరితాత్ ... ప్రజ్ఞానేనైనమాప్నుయాత్"* (కఠ.2-24)(శాస్త్రవిరోధవ్యవహారంనించి తప్పించుకోనివాడు ఉపాసనవల్లకూడా ఈపరమాత్మని పొందడంకుదరదు.) అని శాస్త్రాల్లో ఉపాసకుడికి శాస్త్రవిరుద్ధమైన క్రియలు నిషేధించబడ్డాయి. ఈవచనాల్లో శాస్త్రవిరుద్ధమైన పాపకర్మలనించి విడుదలైతేనే బ్రహ్మవిద్య పూర్తిఅవుతుందనిగదా చెప్పబడుతోంది. ఇలా ఈఅధికరణంలో బ్రహ్మవిద్యని అనుష్ఠించినవాడికి పూర్వాఘాలు నశిస్తాయనీ, (తెలియకుండా చేసిన)ఉత్తరాఘాలు అంటవనిన్నీ వేదవాక్యాల్లో చెప్పబడింది బ్రహ్మవిద్యాప్రభావాన్ని చూసినప్పుడు ఇది తగినదే అని నిరూపించబడ్డది

*తదధిగమాధికరణం సంపూర్ణం.*

## *// ఇతరాధికరణమ్ // (4-1-8)*

### *సి.సూ. // ఇతరస్యాప్యేవమసంశ్లేషః పాతే తు // (4-1-14)*

***ఇతరస్య అపి*** = పాపంకంటే వేరైన పుణ్యకర్మకిన్నీ ***ఏవం అసంశ్లేషః***= వెనక చెప్పిన రీతిలో అశ్లేషవినాశాలు (కలుగుతాయి), ***పాతే తు*** = శరీరం నశించే సమయంలోనే (పుణ్యాలు నశిస్తాయి.)

*62. పూర్వోత్తరాఘయోః పూర్వం నాశాశ్లేషావుదీరితౌ।*
*తాదృక్సుకృతయోరత్ర కథ్యేతే తౌ చ విద్యయా॥*

***62. అవతారిక.*** వెనకటి అధికరణంలో పూర్వం చేసిన పాపాలవినాశం, ఉత్తరాఘాల అశ్లేషం విద్యామాహాత్మ్యంవల్ల కలుగుతున్నాయి అని చెప్పబడింది. అదేవిధంగా, పుణ్యాలవినాశం, అశ్లేషం ఆవిద్యామాహాత్మ్యంవల్లనే కలుగుతున్నాయనిఈఅధికరణంలో చెప్పబడుతోంది.

*63. అనిష్టరూపఫలకత్వాభావాత్ పుణ్యకర్మణోః।*
*పాపస్యైవాశ్లేషవనాశకథనాచ్ఛ్రుతౌ తయోః॥*

**64. నాశాశ్లేషౌ న భవత ఇతి చేత్తన్న యుజ్యతే।*

***63-*64. పూర్వపక్షం.*** *"పాప్మానః ప్రదూయన్తే", "పాపమ్ కర్మ న శ్లిష్యతే"* అనీవెనకటి

అధికరణంలో చూపబడిన వేదవాక్యాలు పాపానికే వినాశం, అశ్లేషం చెప్తున్నాయి. పుణ్యకర్మలు పాపకర్మలలాగ చేతనులకి అనిష్టమైన (కోరదగని)ఫలాలని ఇవ్వడం లేదు. కనుక, పుణ్యాలకి వినాశమూ అశ్లేషమూ కలగవనే తీసుకోవాలి.

*64*.* *సుకృతస్యాపి తద్విద్యాపూర్వోత్తరకృతస్య చ॥*

*65.* *విద్యాఫలవిరోధిత్వాత్ నాశాశ్లేషౌ స్త ఏవహి।*
*ముముక్షోః సుకృతస్యాపి విద్యానిష్టఫలత్వతః॥*

*66.* *"సర్వే పాప్మానోత"ఇతి పాప్మశబ్దోక్తిరస్య హి।*
*విద్యానుగుణవృష్ట్యన్నారోగ్యముఖ్యఫలస్య తు॥*

*67.* *దేహపాతాదూర్ధ్వమసంశ్లేషోఽనిష్టతక్తో భవేత్।*
*తతోఽస్య పుణ్యం నష్టం ప్రాక్ అశ్లిష్టం స్యాత్తదుత్తరమ్॥*

*॥ ఇతీతరాధికరణమ్ ॥*

***64*-67.*** **సిద్ధాంతం.** ఈపూర్వపక్షం కుదకరదు. బ్రహ్మవిద్యకి పూర్వం తరువాత చెయ్యబడ్డ పుణ్యకర్మకూడా బ్రహ్మవిద్యాఫలమైన బ్రహ్మప్రాప్తికి ఆటంకమేగనుక, పాపానికిలాగే దానికీ వినాశం, అశ్లేషం కలుగుతాయనే చెప్పుకోవాలి. మోక్షంపొందాలని కోరుకొనేవాడికి ఇహలోకఫలాలని కలిగించే పుణ్యం విద్యకి ఆటంకాలుగా ఉండే ఫలాలనే ఇస్తుందిగనుక, *"సర్వే పాప్మానోఽతో నివర్తన్తే"* (ఛా. 8-4-1) (బ్రహ్మప్రాప్తికి ఆటంకంగా ఉన్నందున పాపమనే చెప్పదగ్గ పుణ్యపాపకర్మలన్నీకూడా ఉపాసకుడిని వదిలి పోతున్నాయి) అనివేదవాక్యం పుణ్యాన్నికూడా పాపశబ్దంతోనే సూచిస్తోంది. *"తత్సుకృతదుష్కృతే ధూనుతే"* (కౌషీతకీ 1-4) (ఉపాసకుడు ఆపుణ్యపాపాలని దులుపుకుంటున్నాడు) అని మరోవేదవాక్యం పుణ్యపాపాలు రెండూ నశించడాన్ని చెప్పడంకూడా దీన్నే బలపరుస్తోంది. "ఉపాసకుడు ఉపాసనని పూర్తి చెయ్యడానికి వర్షం, అన్నం, ఆరోగ్యం, వంటి పుణ్యఫలాలు అవసరమైతే వాటిని అనిష్టమని ఎలా చెప్పగలడు?" అంటే, -విద్యపూర్తి అయేవరకూ అవి అనిష్టాలైనప్పటికీ, శరీరం పోయేటప్పుడు పొందే బ్రహ్మప్రాప్తికి ఆటంకంగా ఉండడంవల్ల శరీరం నశించేటప్పుడే వాటికి మనం నాశాన్ని అంగీకరిస్తున్నాం. కనుకనే పూర్వంచేసిన పుణ్యాలు నశిస్తున్నాయి, తరువాత వచ్చే పుణ్యాలు అంటకుండాపోతున్నాయని చెప్పడంలో దోషం లేదు.

ఇతరాధికరణం సంపూర్ణం.

## ॥ అనారబ్ధకార్యాధికరణమ్ ॥ (4-1-9)

### సి.సూ. ॥ అనారబ్ధకార్యే ఏవ తు పూర్వే తదవధేః ॥ (4-1-15)

**పూర్వే అనారబ్ధకార్యే ఏవ తు** = పూర్వంచేసిన పుణ్యపాపాలే (నశిస్తున్నాయి); **తదవధేః** = ప్రారబ్ధకర్మం నశించే శరీరం చివరివరకూ (బ్రహ్మప్రాప్తికి) కాలవిలంబాన్ని (వేదవాక్యం) చెప్పడంచేత.

*68.* *విద్యోత్పత్తేః పూర్వకృతపుణ్యదుష్కృతకర్మణోః।*
*ప్రాజ్నాశః కథితస్తత్ర విశేషాశ్రవణాచ్ఛ్రుతౌ॥*

*69.* *సర్వేషాం కర్మణాం నాశః ఇతి వాదోఽత్ర వార్యతే।*
*నిఃశేషతో వినాశః కిం పూర్వపుణ్యాఘయోరథ॥*

**70.* *ఫలదానాయాప్రవృత్తకర్మణోరితి సంశయే।*

***68- *70. అవతారిక.*** వెనకటి రెండు అధికరణాల్లో బ్రహ్మవిద్య కలగడానికి ముందు చేసిన పుణ్యపాపకర్మలు నశిస్తున్నాయని చెప్పబడింది. "అందులో 'ఫలాన పుణ్యపాపకర్మలు' అని సూచించి శ్రుతిచెప్పకపోవడంవల్ల పూర్వపుణ్యపాపాలన్నీ నశిస్తున్నాయా? లేక (పూర్వంచేసిన కర్మల్లో) ఫలాన్నివ్వడం ఇంకా మొదలుబెట్టనికర్మలు మాత్రం నశిస్తాయా?" అనే సందేహం వచ్చినప్పుడు, ఈఅధికరణంలో పూర్వపక్షసిద్ధాంతాలు ఈవిధంగా ఉన్నాయి.

*పూ.70*.* *సర్వే ప్రదూయన్త ఇతి విశేషాశ్రవణాత్ శ్రుతౌ॥*

**71.* *నిఃశేషేణ వినాశస్తత్కర్మణోరితి చేన్న తత్।*

***70*-*71. పూర్వపక్షం.*** *"సర్వే పాప్మానః ప్రదూయన్తే"* (ఛాం. 5-2-13)(అన్నిపాపాలూ నశిస్తున్నాయి) అని బ్రహ్మవిద్యాఫలంగా ఫలాన పాపాలు నశిస్తున్నాయి అని సూచించకుండా అన్నిపుణ్యపాపాలూ నశిస్తాయని చెప్పడంవల్ల 'అన్ని కర్మలూ నశిస్తాయి' అనే తీసుకోవాలి. "బ్రహ్మవిద్యపూర్తినిపొందినతర్వాతకూడా శరీరం ఉండడంవల్ల, దానికి కారణమైన కొన్ని పుణ్యపాపాలు మిగిలిపోయుండాలే' అంటే, వేగంగా తిరిగే కుమ్మరిసారె, తిప్పడం ఆపేసినా ఇంకా కొంతసేపు తిరుగుతూన్నట్లుగా, శరీరంకూడా పూర్వసంస్కారంవల్ల కొంతకాలం కర్మలేకుండానే ఉంటుందని చెప్పుకోవచ్చు. కనుక, అన్నికర్మలూ నశిస్తున్నాయి అనే తీసుకోవాలి.

*71*.* *ఫలదానాయాప్రవృత్తే కర్మణి ఏవ నశ్యతః॥*

*72.* *న కర్మ తత్ప్రవృత్తం తు "తస్య తావ"దితి శ్రుతౌ।*

*శరీరమోక్షపర్యన్తవిలమ్బశ్రవణాత్తథా॥*

***71*-73. సిద్ధాంతం.*** ఈపూర్వపక్షం తప్పు. బ్రహ్మవిద్య కలగడానికి ముందు చేసిన పుణ్యపాపాల ఫలం ఇవ్వడానికి మొదలుబెట్టని పుణ్యపాపాలే నశిస్తున్నాయి. ఫలం ఇవ్వడానికి మొదలుబెట్టిన ప్రారబ్ధకర్మం నశించడంలేదు. *"తస్య తావదేవ చిరం యావన్న విమోక్ష్యే అథ సమ్పత్స్యే"* (ఛాం. 6-14-2) (ఉపాసకుడికి ప్రారబ్ధకర్మం నశించే శరీరావసానంవరకే బ్రహ్మప్రాప్తికి కాలవిలంబం కలుగుతోంది. దానితర్వాత బ్రహ్మప్రాప్తి కలుగుతోంది)అనే వేదవాక్యం 'ప్రారబ్ధకర్మం పూర్తిగా తొలగిపోయే శరీరం నశించేదాకా ఉపాసకుడికి బ్రహ్మప్రాప్తి కలగదు' అని చెప్తోందిగదా! పుణ్యపాపాలవల్లకలిగే సర్వేశ్వరుడి ప్రీత్యప్రీతులే తప్ప శరీరం నిలిచి ఉండడానికి కారణమైన సంస్కారం ఒకటి పూర్వపక్షంలో చెప్పినట్టుగా ఉన్నదని చూపడానికి ప్రమాణం ఏమీ లేదు. కనుక, అన్నికర్మలూ నశించేయి అని తీసుకుంటే బ్రహ్మవిద్య పూర్తిఅయిన తర్వాత ఉపాసకుడి శరీరం నిలిచి ఉండడం కుదరకుండాపోతుంది. కనుక, ఫలాన్నివ్వడం మొదలుబెట్టని పుణ్యపాపాలే నశిస్తున్నాయనిన్నీ, ఫలం ఇవ్వడం మొదలుబెట్టిన ప్రారబ్ధకర్మలని ఉపాసకుడుకూడా అనుభవించే పోగొట్టుకోవాలి అనిన్నీ స్పష్టమౌతోంది. (మరణమానాల్ వైగుణ్ఠమ్ పొందే ప్రపన్నుడుకూడా ఈశరీరానికి తగిన ప్రారబ్ధకర్మని అనుభవించే తీరాలి అనిన్నీ, వాడివిషయంలో పైశరీరాలకి తగిన ప్రారబ్ధకర్మలుకూడా నశిస్తున్నాయి అనికూడా తెలుసుకోదగినది)

అనారబ్ధకార్యాధికరణం సంపూర్ణం.

## *॥ అగ్నిహోత్రాద్యధికరణమ్ ॥ (4-1-10)*

*సి.సూ. ॥ అగ్నిహోత్రాది తు తత్కార్యాయైవ తద్దర్శనాత్ ॥ (4-1-16)*

***అగ్నిహోత్రాది తు*** = అగ్నిహోత్రం మొదలైన ఆశ్రమధర్మాలో అంటే, (వాటి ఫలం అంటకపోవడం

కుదరదుగనుక) అనుష్ఠించతగినవే. ***తత్కార్యాయైవ***= బ్రహ్మవిద్యఅనే కార్యంకోసమేగదా (వాటిని అనుష్ఠించడం); ***తద్దర్శనాత్*** = ఆవిధంగా వేదం చెప్తోందిగనుక.

*74.* *ప్రాగ్విద్యోత్తరపుణ్యానామశ్లేషః కథితస్తతః।*
*పుణ్యకర్మఫలేచ్ఛాయా అభావే నిత్యకర్మణామ్॥*
**75.* *అననుష్ఠేయతాశఙ్కా వార్యతేఽధికృతావిహ।*

***74-*75. అవతారిక.*** ఇతరాధికరణంలో (4-1-8)లో బ్రహ్మవిద్యకలిగినతర్వాత చేసిన పుణ్యకర్మలు కూడా అంటకుండాపోతాయని చెప్పబడింది. అగ్నిహోత్రంమొదలైన నిత్యనైమిత్తికకర్మలవల్ల కలిగే పుణ్య-ఫలాల్లో సంగం(కోరిక)లేకపోతే వాటిని అనుష్ఠించాలా? అనే సందేహం ఈఅధికరణంలో తీర్చబడుతోంది.

*75** *పుణ్యత్వసామ్యేనైవాగ్నిహోత్రాద్యాశ్రమకర్మణామ్॥*
**76.* *కార్యాశ్లేషాదకార్యాణి తానీత్యేతన్న యుజ్యతే।*

***75*-*76. పూర్వపక్షం.*** అగ్నిహోత్రం మొదలైన నిత్యనైమిత్తిక కర్మలుకూడా పుణ్యాలేగనుక, ఇతరాధికరణం ప్రకారం వాటి ఫలాలుకూడా అంటకుండా పోయున్నాయి. ప్రయోజనం లేని కర్మలని చెయ్యడానికి ఎవళ్ళకీ ఇష్టం ఉండదు. కనుక, ఇష్టం లేనివాళ్ళు అగ్నిహోత్రం మొదలైన ఆశ్రమకర్మలని అనుష్ఠించాల్సిన అవసరం లేదు.

*76*.* *అగ్నిహోత్రాది కర్మైతత్ నిత్యనైమిత్తికాత్మకమ్॥*

***76*-79. సిద్ధాంతం.*** ఈపూర్వపక్షం తప్పు. అగ్నిహోత్రం మొదలైన నిత్యనైమిత్తికకర్మలకి మిగతా పుణ్యాలకంటే ఒక గొప్పతనం ఉండడంవల్ల వాటిఫలం అశ్లేషంగా ఉండదు.కనుక, వాటిని అనుష్ఠించే తీరాలి. వాటికి ఏమి గొప్పతనం? అంటే, మిగతా పుణ్యాల్లాకాకుండా, అగ్నిహోత్రం మొదలైనవి విద్యని సాధించడం అనే కార్యంకోసమే ప్రతిరోజూ అనుష్ఠించవలసినవి. ఇది ఏప్రమాణంవల్ల సిద్ధిస్తోంది? అంటే, *"తమేతం వేదానువచనేన బ్రాహ్మణా వివిదిషన్తి యజ్ఞేన దానేన తపసాऽనాశకేన"* (బృహ. 6-4-22) (వేదాధ్యయనంవల్లనూ, యజ్ఞంవల్లనూ, దానంవల్లనూ, ఫలంలో కోరికలేని తపస్సుచేతనూ, బ్రహ్మజ్ఞానులు ఆపరమాత్మని ఉపాసించాలని కోరుకుంటున్నారు) అనే వేదవాక్యం యజ్ఞం మొదలైనవాటిని విద్యకి అంగంగా చెప్పడంవల్ల, ఇది సిద్ధిస్తోంది. విద్యమాత్రం శరీరం నశించేదాకా ప్రతీరోజూ అనుష్ఠించబడాలి. ఈకర్మలని అనుష్ఠించకపోతే, దానివల్ల వచ్చే పాపం మనస్థిమితాన్ని పాడుచేస్తుందిగనుక, ఉపాసనం చెయ్యసాధ్యంకాకుండా పోతుంది. అందుచేత మనస్సుకి ఉండవలసిన శుద్ధి కలగడానికి అగ్నిహోత్రం మొదలైనవాటిని శరీరం నశించేదాకా ప్రతిరోజూ అనుష్ఠించే ఉండాలి. ఈవిషయం, *"స ఖల్వేవం వర్తయన్ యావదాయుషం బ్రహ్మలోక మభిసంపద్యతే"* (ఛాం. 8-15-1) (ఉపాసకుడు ఈవిధంగా ఆయుస్సు పూర్తయ్యేదాకా కర్మలని అనుష్ఠిస్తూండడంవల్ల బ్రహ్మన్ని పొందుతున్నాడు) అని శ్రుతిలోకూడా చెప్పబడింది. కనుక, బ్రహ్మవిద్యని సాధించడానికి అగ్నిహోత్రం మొదలైన ఆశ్రమకర్మలని అనుష్ఠించాలి అని స్పష్టం.

*అవ.80.* *అగ్నిహోత్రాదికృత్యాస్తాః విద్యోత్పత్తిఫలాయది।*
*ప్రాచీనం సుకృతం చాపి వినిష్టముపభోగతః।*
*81.* *భుక్తశిష్టం తదారబ్ధఫలం వాక్యస్య కో భవేత్।*
*విషయః "సుహృదస్సాధుకృత్యా"మిత్యత్ర కథ్యతే॥*

**80-81. అవతారిక.** 'అగ్నిహోత్రం మొదలైనకర్మలు బ్రహ్మవిద్యోత్పత్తికోసం చెయ్యబడేవి" అని వెనకటిసూత్రంలో నిర్ణయించబడింది. అనాదికాలంగా చెయ్యబడ్డ పుణ్యాలుకూడా స్వర్గం మొదలైనవాటి అనుభవంవల్ల నశించిపోతాయి. అలా అనుభవించగా మిగిలిన ప్రారబ్ధపుణ్యంకూడా ముక్తినిపొందేలోపుగా అనుభవించి పోగొట్టుకోవలసినదిగా ఉన్నది. ఇలా ఉండగా, *"తస్య పుత్రా దాయముపయన్తి సుహృద స్సాధుకృత్యామ్"* (శాట్యాయన) ( ముక్తిపొందేజ్ఞానితాలూకు పుత్రులు వాడి సంపదని పొందుతారు. వానికి అనుకూలంగా ఉన్నవాళ్ళు వాడి పుణ్యాన్ని పొందుతారు) అనే వాక్యంలోఅనుకూలుల పొందవలసినదిగా చెప్పబడ్డ పుణ్యాలు ఏవీ ఉన్నట్టుగా చెప్పబడలేదుగదా, *"ద్విషన్తః పాపకృత్యామ్"* (శాట్యాయన) (వాడికి ప్రతికూలులు వాడి పాపాలని పొందుతారు)అని ఆవాక్యంలో చెప్పబడ్డ పాపాలకి, విద్యోత్పత్తి జరగడానికి ముందే చెయ్యబడ్డ పాపాలనీ, విద్యోత్పత్తి జరిగిన తర్వాత బుద్ధిపూర్వకంగా చెయ్యబడ్డ పాపాలనీ, విషయంగా తీసుకోవచ్చు. అటువంటి పుణ్యాలు విద్యోత్పత్తి జరిగి, నిలిచి ఉండడానికి కారణం అవడంవల్ల "సుహృదః సాధుకృత్యామ్"అన్నదానికి విషయమైన పుణ్యం ఏదీలేదే' అనే ప్రశ్న వస్తే దానికి తరువాతి సూత్రం సమాధానం చెప్తోంది.

***సి.సూ. // అతోऽన్యాऽపి హ్యేకేషాముభయోః // (4-1-17)***

**అతః** = అగ్నిహోత్రం మొదలైన పుణ్యాలకంటే, **అన్యా అపి** = (ప్రబలకర్మలవల్ల అడ్డుకోబడ్డ) వేరు పుణ్యాలున్నా, **ఉభయోః** = విద్యోత్పత్తికి ముందరా, తర్వాతా వచ్చినటువంటిపుణ్యాల్లో (ఉన్న) **ఏకేషాం హి** = "సుహృదః సాధుకృత్యామ్"అన్న శాట్యాయనవాక్యం వీటిని విషయంగా కలిగినదికదా!

*82. అగ్నిహోత్రాద్యాశ్రమీయసాధుకృత్యేతరాపి హి।*
*విద్యాప్తేః ప్రాగుత్తరయోరుభయోః పుణ్యకర్మణోః॥*
*83. బలిష్ఠకర్మసంరుద్ధఫలా కామనయా కృతా।*
*అనన్తా సంభవేత్ సాధుకృత్యా తద్విషయం వచః॥*

**82-84. సిద్ధాంతం.** ఆయా ఆశ్రమాల్లోఉన్నవాళ్ళు అనుష్ఠించే అగ్నిహోత్రం మొదలైన పుణ్యాల కంటే, వేరైన పుణ్యాలు "సుహృదః సాధుకృత్యామ్"అనే వాక్యానికి విషయంగా ఉన్నాయి. బ్రహ్మవిద్యోత్పత్తికి ముందూ వెనకా ఫలాపేక్షతో చెయ్యబడ్డ రెండువిధాలైన పుణ్యకర్మలలో బలిష్ఠమైన పాపకర్మలవల్ల అడ్డుకోబడిన లెక్కకిమించిన పుణ్యాలుకూడా ఉండగలవు. *"తస్య పుత్రా దాయముపయన్తి సుహృదస్సాధుకృత్యామ్"* అనే శాట్యాయనవచనం ఈపుణ్యాలనిగురించినదే అవుతుంది. ఈపాదంలో ఏడవదైన తదధిగమాధికరణంలో నశించేవిగా చెప్పబడ్డ పూర్వపుణ్యాలూ, అంటకుండా పోయేవిగా చెప్ప బడ్డ ఉత్తరపుణ్యాలూ, ఇవే అవుతాయి. ప్రారబ్ధపుణ్యాలకంటే వేరైనవీ, బలిష్ఠాలైనపాపాలవల్ల అడ్డుకోబడ్డ ఫలాలుగల పూర్వపుణ్యాలైన సంచితపుణ్యాలు నశిస్తున్నాయి అనీ, బ్రహ్మవిద్యాప్రాప్తిఅయిన తర్వాత బుద్ధిపూర్వకంగా చెయ్యబడ్డ ఉత్తరపుణ్యాలఫలం ఇవ్వకుండా అడ్డుకున్నపుణ్యాలు అంటకుండా పోతా యనిన్నీ, ఈరెండురకాల పుణ్యాలూ ఆజ్ఞానికి అనుకూలులైనవాళ్ళని చేరుతాయనిన్నీ చెప్పడం జరిగింది.

*అవ.85. కర్మణోऽనుష్ఠితస్యాపి ఫలసంరోధసంభవాత్।*
*స్మారయత్యత్ర పూర్వోక్తం "యదేవే"త్యాదిసూత్రతః॥*

**85. అవతారిక.** మూడో అధ్యాయంలో మూడో పాదంలో తన్నిర్ధారణాధికరణంలో (3-3-41) సూత్రంలో "అనుష్ఠించబడ్డ పుణ్యకర్మలు బలిష్ఠతరమైన ఆటంకాలైన పాపకర్మలవల్ల ఫలం ఇవ్వకుండా

ఉంటాయి" అని చెప్పబడ్డదాన్ని తరువాతిసూత్రంలో స్మరణకి తెస్తున్నారు.

*సి.సూ. ॥ యదేవ విద్యయేతి హి ॥ (4-1-18)*

***యదేవ విద్యయా ఇతి హి*** = *"యదేవ విద్యయా కరోతి తదేవ వీర్యవత్తరమ్"* అని ***"ఉద్గీథవిద్యతో కలిపి అనుష్ఠింపబడిన కర్మతాలూకు ఫలం ఆటంకంలేనిది అవుతుంది"*** అని చెప్పినదానివల్ల "కొన్ని కర్మల ఫలం ఆటంకాలవల్ల అడ్డుపెట్టబడి ఉంటుంది" అని తెలియజెయ్యబడుతోందిగదా!

***86.*** *"యదేవ విద్యయే"త్యుక్తముద్గీథోపాసనస్య హి।*
*ఫలం క్రతుఫలోత్పత్తిశైఘ్ర్యమఙ్గనివర్తనమ్॥*

***87.*** *అతస్సంరుద్ధఫలకపుణ్యస్యైవాప్తసంక్రమః।*
*తస్మాదాశ్రమధర్మాస్తే కర్తవ్యా విదుషాఽఽదరాత్॥*

*॥ ఇత్యగ్నిహోత్రాద్యధికరణమ్ ॥*

***86-87. సిద్ధాంతం .*** *"యదేవ విద్యయా కరోతి ... తదేవ వీర్యవత్తరం"* (ఛాం. 1-1-10)(ఏకర్మని ఉద్గీథవిద్యతో కలసినదిగా చేస్తున్నాడో, అదే అడ్డులేకుండా ఫలాన్ని సాధించి ఇస్తుంది) అనే వేదవాక్యం పుణ్యకర్మల ఫలం తొందరగా కలగకుండా కొన్ని పాపకర్మలు అడ్డుకుంటున్నాయి అనినీ, ఉద్గీథవిద్య ఆఆటంకాన్ని పోగొడుతుందనీ చెప్తోంది. దీన్నిబట్టి వెనకటి సూత్రంలో చెప్పినప్రకారం ప్రతిరోధింపబడ్డ పుణ్యకర్మలూ ఉన్నాయి అని తెలుస్తోంది. ఆపుణ్యకర్మలే ఉపాసకుడు ముక్తిపొందినతర్వాత వాడి అనుకూలులదగ్గరకి చేరుతున్నాయి. ఇలా అగ్నిహోత్రంమొదలైన ఆశ్రమధర్మాలు ఉపాసకుడిచేత శ్రద్ధతో అనుష్ఠించబడాలని స్పష్టం అయింది.

*అగ్నిహోత్రాద్యధికరణం సంపూర్ణం.*

## *॥ ఇతరక్షపణాధికరణమ్ ॥ (4-1-11)*

*సి.సూ. ॥ భోగేన త్వితరే క్షపయిత్వాఽథ సంపద్యతే ॥*

***ఇతరే*** = (సంచితకర్మంకంటే) వేరైనప్రారబ్ధపుణ్యపాపాలని, ***భోగేన*** = సుఖదుఃఖానుభవంవల్ల, ***క్షపయిత్వా*** = పోయేటట్టు చేసి, ***అథ*** = వాటి ఫలాలని అనుభవించినతరువాత, ***సంపద్యతే*** = (ఉపాసకుడు బ్రహ్మాన్ని) పొందుతున్నాడు.

***88.*** *ప్రాక్ పుణ్యపాపయోర్నాశః ఉక్తోఽనారబ్ధకార్యయోః।*
*ఆరబ్ధకార్యయోర్నాశే విశేషోఽత్ర ప్రదర్శ్యతే॥*

***89.*** *ఫలదానప్రవృత్తే కిం పుణ్యపాపే వినశ్యతః।*
*విద్యాయోనిశరీరావసానేఽత్రానియమోఽథవా॥*

****90.*** *తద్దేహాన్తేఽన్యదేహాన్తే వేతి ప్రాప్తేఽత్ర సంశయే।*

***88- *90. అవతారిక.*** వెనకటి అధికరణంవరకూ ఫలాన్నివ్వడం మొదలుపెట్టని సంచితకర్మలు నశిస్తున్నాయని చెప్పబడింది. ఫలం ఇవ్వడం మొదలుబెట్టిన ప్రారబ్ధకర్మలు ఎప్పుడు నశిస్తాయన్న దాన్నిగురించి ఈఅధికరణంలో వివరించబడుతోంది. "ఫలంఇవ్వడం మొదలుబెట్టిన పుణ్యపాపాలు బ్రహ్మవిద్యాప్రాప్తి పొందిన శరీరావసానంలో నశిస్తుందా, లేక మరోదేహంతాలూకు అవసానంలో నశిస్తుందా? అనే సందేహం వచ్చినప్పుడు పూర్వపక్షసిద్ధాంతాలు ఈక్రిందవిధంగా ఉన్నాయి.

***90*.*** *"తస్య తావ"దితి శ్రుత్యాం బ్రహ్మప్రాప్తావుపాసితుః॥*

*91. తద్దేహపాతావధికవిలమ్బ్యస్యైవ సంశ్రుతేః।

**90*-*91. పూర్వపక్షం.** "తస్య తావదేవ చిరం యావన్న విమోక్ష్యే అథ సమ్పత్స్యే" (ఛాం. 6-14-3) అనే వేదవాక్యం ఉపాసకుడు బ్రహ్మప్రాప్తికి ఉపాసనం చేసిన ఆదేహం అవసానంవరకే ఆలస్యం అని చెప్పి ఉండడంవల్ల, ఉపాసనం చేసిన శరీరం తాలూకు అవసానంలో ప్రారబ్ధకర్మలు నశిస్తున్నాయి అని చెప్పుకోవాలి.

సి.91*. తచ్ఛరీరావసానే వై తన్నాశ ఇతి చేన్న తత్॥

92. ఫలదానప్రవృత్తే తే భోగేనైవ వినాశ్య చ।
అథ సంపద్యతే బ్రహ్మ నాశాసంభవతస్తయోః॥

93. ఫలభోగం వినారబ్ధఫలయోరేకదేహతః।
ఫలానుభవ ఇత్యత్రానియమాత్ యేన వర్ష్మణా॥

94. ఫలభోగసమాప్తిః స్యాత్ తదన్తే నాశ ఏతయోః।
"తస్య తావ"చ్ఛ్రుతిరభిప్రైతి కర్మవిమోక్షణమ్॥

95. అతశ్చానియమో నాశో ప్రారబ్ధఫలయోస్తయోః।
ఏవం చానారబ్ధఫలమభుక్తం ప్రాగనుష్ఠితమ్॥

96. అనన్తం చానాదికాలసఞ్చితం ద్వివిధం చ తత్।
విద్యామహిమతో నశ్యత్యనన్తరకృతం చ తత్॥

97. ప్రామాదికం దుష్కృతం తు న శ్లిష్యతి విదుష్యథ।
నష్టం తదీయపుణ్యం చ పాపం నిత్రారిసజ్గతమ్॥

98. ఫలమస్మై న దాస్యామి పుణ్యదుష్కృతకర్మణోః।
ఏవం పలస్య సఙ్కల్పస్తయోర్నాశ ఇతీర్యతే॥

99. మిత్రారిసఙ్క్రమశ్చాపి సుహృదే విదుషోఽస్య చ।
దాస్యే పుణ్యఫలం పాపఫలం చాస్యైవ శత్రవే॥

100. ఏవం పరాత్మసఙ్కల్పః దేహే తిష్ఠతి యోగినః।
విద్యామాహాత్మ్యసంభూతం ఫలం పాదేఽత్ర చిన్తితమ్॥

॥ ఇతి ఇతరక్షపణాధికరణమ్ ॥

॥ ఇతి చతుర్థాఽధ్యాయే ప్రథమః పాదః ॥

**91*-100. సిద్ధాంతం.** ఈపూర్వపక్షం తప్పు. ఫలాన్నివ్వడంమొదలుబెట్టిన ఆప్రారబ్ధపుణ్యపాపాలు ఫలానుభవంవల్లనేతప్ప నశించవుగనుక, వాటిని అనుభవించడంవల్లనే తొలగి నశించినతర్వాతనే బ్రహ్మప్రాప్తి లభిస్తుందనే తీసుకోవాలి. ప్రారబ్ధపుణ్యపాపాల ఫలాలు ఒకదేహంలోనే అనుభవించి నశింపజేసుకుంటాడని చెప్పడానికి సాధ్యంగాదు. కొంతమందికి అలా ఒకదేహంతో నశించినా, చాలామందికి ఎన్నో దేహాలు స్వీకరించి అనుభవించి పూర్తి చేసుకోవలసి ఉంటుంది. కనుక, ఏదేహంలో ప్రారబ్ధకర్మలఅనుభవం పూర్తి అవుతుందో ఆదేహాతంలోనే ప్రారబ్ధకర్మలకి నాశం కలుగుతుంది. "తస్య తావదేవ చిరమ్" **అనే**వాక్యంలో "యావన్నవిమోక్ష్యే" **అనే** ఖండం పూర్వపక్షంలో చెప్పినట్లుగా

శరీరమోక్షాన్నిగురించి చెప్పినదిగాదు. ప్రారబ్ధకర్మలనించి విడిపోవడాన్నే చెప్తోంది. కనుక, ఫలం ఇవ్వడానికి మొదలుబెట్టిన పాపాలు ఏదన్మలో నశిస్తున్నాయన్నది నిశ్చయం లేదనే చెప్పుకోవాలి. ఇంతవరకూ తేలిన విషయాలేమిటంటే 1. ఉపాసకుడు పూర్వంచేసిన పుణ్యపాపాలనే రెండురకాలైన కర్మలలో ఫలం ఇవ్వడం మొదలుబెట్టినప్రారబ్ధంకంటే వేరైనవై, వీడు ఇదివరకే అనుభవించి పోగొట్టుకొననివిగానున్న లెక్కకుమించిన కర్మలకి 'సంచితం' అని పేరు. ఇవి అనాదికాలంగా వీడికి చెంది, వీడిని అంటిపెట్టుకొని ఉన్నవి. ఇవన్నీ బ్రహ్మవిద్యామాహాత్మ్యంవల్ల బ్రహ్మవిద్యాప్రాప్తితో నశిస్తున్నాయి. 2. బ్రహ్మవిద్యాప్రాప్తితర్వాత అతను చేసే కర్మలు ఉత్తరాఘాలు అనబడుతాయి. వీటిలో గమనించకుండా (బుద్ధిపూర్వకంగా కాకుండా) పూర్వవాసన వల్ల చేసిన పాపకర్మలు ఉపాసకుడిని అంటవు. యథార్థంగా ఇవి సర్వేశ్వరుడికి కోపాన్ని కలిగించే పాపాలే కావు. 3. బుద్ధిపూర్వకంగా ఫలంలో కోరికతో విద్యాప్రాప్తి కలిగినతర్వాత ఉపాసకుడివల్ల చెయ్యబడ్డ ప్రబలపాపాలవల్ల అడ్డుకోబడి, ఫలాన్నివ్వకుండా ఉన్న పుణ్యాలూ, ప్రారబ్ధకర్మం పూర్తిఅయినప్పుడు తొలగిపోతున్నాయి. సంచిత పుణ్యాలతోబాటు ఇవికూడా వీడి అనుకూలులని వెళ్ళి చేరుతున్నాయి. 4. విద్యాప్రాప్తి కలిగినతర్వాత ఉపాసకుడికి బుద్ధిపూర్వకంగా కలిగిన పాపాలలో వీడు అనుభవించినవిపోగా మిగిలినవికూడా ప్రారబ్ధకర్మావసానంలో తొలగిపోతున్నాయి. పూర్వంచేసిన సంచితపాపాలతోబాటు ఇవికూడా వీడి ప్రతికూలులని వెళ్ళి చేరుతున్నాయి. పరమాత్మ "వీడి పుణ్యపాపకర్మలకి ఫలాన్ని నేను వీడికి ఇవ్వలేను" అని సంకల్పించడమే వాటికి నాశం అనబడుతోంది. "వీడు చేసిన పుణ్యఫలాన్ని వీడి అనుకూలులకి ఇస్తున్నాను." అని సర్వేశ్వరుడు సంకల్పించడం మిత్రసంక్రమం (అనుకూలులని పోయి చేరడం) అనబడుతోంది. "వీడు చేసిన పాపాలకి ఫలాన్ని వీడి ప్రతికూలులకి ఇస్తున్నాను" అని సర్వేశ్వరుడు సంకల్పించడం "అరిసంక్రమం" (ప్రతికూలులని పోయి చేరడం) అనబడుతోంది. ిలా ఈవిధంగా, ఉపాసకుడు ప్రాకృతదేహంతో ఈలోకంలో ఉండేటప్పుడు విద్యామాహాత్మ్యంవల్ల వాడికి కలిగే ఫలం ఈపాదంలో పరిశీలించబడి నిర్ణయించబడింది.

ఇతరక్షపణాధికరణం సంపూర్ణం.

నాలుగవ అధ్యాయంలో మొదటి పాదం సంపూర్ణం.

## చతుర్థాధ్యాయే ద్వితీయః పాదః

### *// వాగధికరణమ్ // (4-2-1)*

*సి.సూ // వాఙ్మనసి దర్శనాచ్ఛబ్దాచ్చ // (4-2-1)*

***వాక్*** = (మరణం పొందే జీవుడి) వాగింద్రియం, **మనసి** = మనస్సులో (చేరుతుంది); ***దర్శనాత్*** = (వాక్కు విధేయమైఉన్నప్పుడు మనస్సు క్రియని చెయ్యడం) కనబడుటచేతను, ***శబ్దాత్ చ*** = వేదం అలా చెప్పడం వల్లనూ.

*101. అనుష్ఠితోపాసనస్య విదుషః పుణ్యపాపయోః।*
*నాశరూపం పూర్వపాదే విద్యాఫలముదీరితమ్॥*

102. ముమూర్షోర్విదుషో ముక్తిలోకాధ్వోపక్రమాత్మకః।
నాడీప్రవేశోఽత్ర పాదే విద్యాఫలముదీర్యతే॥
103. ఆదౌ శరీరాదుత్క్రాన్తిప్రకారః ప్రతిపాద్యతే।
ఆమ్నాయతే "వాఙ్మనసి సంపద్యత" ఇతీహ కిమ్॥
104. సంపద్యయే వాక్స్వరూపం మనసీతి నిగద్యతే।
అథవా వాగ్వృత్తిరేవేత్యేవం ప్రాప్తేఽత్ర సంశయే॥

***101-104. అవతారిక.*** ఉపాసకుడు పొందే ఫలాన్ని చెప్పే ఈ నాలుగవ అధ్యాయంలో ఉపాసనం పూర్తైనతర్వాత వాడి పుణ్యపాపాలు నశించడం అనే బ్రహ్మవిద్యాఫలం మొదటి పాదంలో చెప్పబడింది. మరణాన్నిపొందే ఆఉపాసకుడు మోక్షలోకానికి వెళ్ళే మార్గమైన అర్చిరాదిగతికూడా ఫలరూపమై (స్వయంప్రయోజనమై) ఉండడంవల్ల అది తరువాతి పాదంలో వివరించబడబోతోంది. ఆఉపాసకుడి ముక్తిలోకప్రయాణానికి ప్రారంభంగా ఉన్నదై, తానుకూడా బ్రహ్మవిద్యకి ఫలంగా ఉన్నటువంటి సుషుమ్న అనే ఊర్ధ్వనాడిలో ప్రవేశించడం ఈపాదంలో వివరించబడుతోంది. అందులో మొదట శరీరంలోంచి వీడు బయలుదేరే ప్రకారం చెప్పబడుతోంది. ఛాందోగ్యంలో *"అస్య సోమ్య పురుషస్య ప్రయతః వాఙ్మనసి సమ్పద్యతే"* (6-8-6) ( అబ్బాయీ, దేహాన్ని వదిలి బయలుదేరే ఈఉపాసకుడి వాక్కు మనస్సులో సంపత్తిని పొందుతోంది) అని చెప్పబడింది. ఈవాక్యంలో "వాగింద్రియమే మనస్సుతో సంపత్తి పొందుతోందా/ లేక వాక్యుతాలూకు క్రియ సంపత్తి పొందుతోందా? సంపత్తి అన్నది లయమా? లేక కలవడమా?" అని ప్రశ్న వచ్చినప్పుడు పూర్వపక్షసిద్ధాంతాలు ఈక్రిందివిధంగా ఉన్నాయి.

పూ.105. వాగిన్ద్రియస్య మనసి లయో న ప్రతిపాద్యతే।
ఇన్ద్రియస్యైతస్య మనఃకార్యత్వానావతోఽపి తు॥
*106. వాగ్వ్యాపారస్య మనసి లయః ప్రోచ్యత ఇత్యసత్।

***105-*106, పూర్వపక్షం.*** "సంపత్తి" అనేపదం లయంపొందటాన్నే ముఖ్యంగా సూచిస్తుంది. కార్యవస్తువు కారణంలోనే లయంపొందడానికి తగినది. వాగింద్రియానికి మనస్సు కారణం కాలేదు. కనుక వాక్కు మనస్సులో లయం పొందుతోంది అన్నది కుదరదు. దానివల్ల ఇక్కడ "వాక్"శబ్దం వాక్కుతాలూకు వ్యాపారమనే క్రియని సూచించేదిగానే చెప్పుకోవాలి. వాక్కుతాలూకు వ్యాపారానికి మనస్సు కారణం అవడం చూస్తున్నాం. కనుక "వాక్కు తాలూకు వ్యాపారం దానికి కారణమైన మనస్సులో లయం పొందుతోంది" అనే ఈవాక్యానికి అర్థం చెప్పుకోవాలి.

106*. వాగిన్ద్రియం వై మనసి సంయుజ్యత ఇతీర్యతే॥
107. వాగిన్ద్రియేఽస్మిన్ శాన్తేఽపి మనోవ్యాపారదర్శనాత్।
శబ్దస్య వాక్స్వరూపస్య సంపత్తావేవ దృశ్యతే॥
108. అకారణే లయాభావాత్ సంపత్తిపదమత్ర హి।
సంయోగరూపార్థమాహ న లయార్థమసంభవాత్॥

***106*-108. సిద్ధాంతం.*** ఈపూర్వపక్షం తప్పు. వాగింద్రియమే మనస్సుతో చేరుతుందని వెనక చెప్పిన వేదవాక్యంలో చెప్పబడుతోంది. పూర్వపక్షంలో చెప్పినట్లుగా "వాక్" అనే పదానికి లక్షణగా వాగ్వ్యాపారాన్ని అర్థంగా తీసుకున్నా ఆవాగ్వ్యాపారానికి మనస్సు ఉపాదానకారణం కారణం

కాలేదుగనుక, అది మనస్సులో లయం అవుతోంది అని పూర్వపక్షిచేత చెప్పబడడానికి సాధ్యంగాదు. కనుక, పూర్వపక్షికూడా "సంపత్తి" శబ్దానికి సంయోగం అని లక్షణచేతనే అర్థంతీసుకొని, "వాగ్వ్యాపారం మనస్సుతో చేరుతోంది" అనే అర్థం చెప్పుకోవాలి. ఇలా సంపత్తి శబ్దానికి లక్షణవల్ల సంయోగం (చేరిక)అని అర్థం చెప్పుకోవలసిన నిర్బంధం ఇద్దరికీ ఉన్నది. పూర్వపక్షి "వాక్"పదానికి వాగ్వ్యాపారం అని లక్షణవల్ల అర్థం చెప్పడం అధికమైన దోషాన్ని తెస్తోంది. కనుక, "వాక్"పదం వాగింద్రియాన్ని సూచిస్తోంది అనే చెప్పుకోవాలి.పైగా, వాగింద్రియం వ్యాపారంలేకుండా ఉన్నప్పుడు మనస్సు కార్యం చేస్తూండడం చూస్తున్నాం. *"వాఙ్మనసి సంపద్యతే"* (అనే వెనక చెప్పిన వేదవాక్యంలోకూడా వాగింద్రియమే మనస్సులో చేరేదిగా చెప్పబడుతోంది. ఈరెండు కారణాలవల్లా కార్యరహితమైన వాగింద్రియమనేది వ్యాపారంతోనున్న మనస్సుతో చేరుతోంది అనే చెప్పుకోవాలి.

*సి.సూ. ॥ అత ఏవ సర్వాణ్యను ॥ (4-2-2)*

***అత ఏవ*** = వెనక చెప్పిన కారణంవల్లనే, ***అను*** = (వాక్యాన్ని) అనుసరించి, ***సర్వాణి*** = అన్ని ఇంద్రియాలూ (మనస్సుతో చేరుతాయని చెప్పడం తగి ఉన్నది).

*109. యతో మనసి సంయోగమాత్రం వాచో లయో నతు।*
*అత ఏవ తదా వాచమను సర్వేన్ద్రియాణి చ॥*

*110. హృది సంపద్యన్త ఇతి తస్మాదిత్యేవమాదికా।*
*శ్రుతిర్యుక్తా న హి హృది సర్వేన్ద్రియలయో భవేత్॥*

*॥ ఇతి వాగధికరణమ్ ॥*

***109-110. సిద్ధాంతం. వాగింద్రియానికి*** మనస్సుతో చేరడమేతప్ప లయం లేదు అని నిర్ణయించిన కారణంవల్లనే ప్రశ్నోపనిషత్తులో *"తస్మాదుపశాన్తతేజాః పునర్భవం ఇన్ద్రియైర్మనసిసంపద్యమానైః యచ్చిత్తః తేనైషప్రాణమాయాతి"* (3-9,10) (ఆకారణంవల్లనే మరణించేటప్పుడు"ఉష్ణమ్ తగ్గినవాడై మనస్సుతో చేరిన ఇంద్రియాలతో ఏఫలాన్ని కోరేనో, అది కారణంగా మళ్ళీ పునర్జన్మ పొందడానికి జీవుడు ప్రాణవాయువుని పొందుతున్నాడు) అని చెప్పే వేదవాక్యం కుదురుతోంది. అన్ని ఇంద్రియాలకీ మనస్సు కారణంకాకపోవడంవల్ల ఇంద్రియాలకి మనస్సులో లయాన్ని చెప్పడం కుదరదుగదా.

*వాగధికరణం సంపూర్ణం.*

*॥ మనోధికరణమ్ ॥ (4-2-2)*

*సి.సూ ॥ తన్మనః ప్రాణ ఉత్తరాత్ ॥ (4-2-3)*

***తత్ మనః*** = (అన్ని ఇంద్రియాలతోనున్న) ఆమనస్సు, ***ప్రాణే*** = ప్రాణంతో (చేరుతోంది), ***ఉత్తరాత్*** = *"మనః ప్రాణే"* అనే మీదివాక్యంవల్ల.

*111. మనస్సర్వేన్ద్రియైర్యుక్తం భవేత్ ప్రాణేన సంయుతమ్।*
*ఉత్తరాచ్చ "మనః ప్రాణ" ఇతి సామని వాక్యతః॥*

***111. సూత్రార్థం.*** అన్ని ఇంద్రియాలతో కలిసి ఆమనస్సు ప్రాణంతో చేరుతోంది. *"మనఃప్రాణే"* (ఛాం. 6-8-6) అని ముందటి అధికరణంలో ఎత్తుకున్న ఛాందోగ్యవాక్యం ఉత్తరఖండంనించి ఇది సిద్ధిస్తోంది.

*పూ.112. మనసోऽ"న్నమయం సోమ్య మనః" ఇత్యాదివాక్యతః।*

పృథ్వీప్రకృతికాన్నోపాదానకారణకత్వతః॥

113. ప్రాణస్యఽఽ"పోమయ'ఇతి శ్రుత్యాఽప్ప్రకృతితత్వతః।

మనసః పృథివీద్వారా ప్రాణోపాదానవారిషు॥

**112-113. పూర్వపక్షం.** *"అన్నమయం హి సోమ్య మనః"* (ఛాం. 6-6-5) అనే వాక్యంనించి మనస్సు అన్నాన్ని ఉపాదానకారణంగా గలది అని తెలుస్తోంది. అన్నం పృథ్వీతత్త్వంతాలూకు వికారమే అవుతుంది. *"తా అన్నమసృజన్త"* (ఛాం. 6-2-4) అనే వాక్యం జలతత్త్వం అన్నమనబడే పృథ్విని సృష్టించింది అని చెప్తోంది. కనుక పృథ్వికి జలతత్త్వం ఉపాదానకారవమయింది. *"ఆపోమయ, ప్రాణః"* (6-6-5) అనే వాక్యం ప్రాణం జలతత్త్వంనుంచి సృష్టింపబడిందనిచెప్తోంది. కనుక, "మనస్సు ప్రాణంలో సంపత్తిని పొందుతోంది" అని చెప్పే వాక్యానికి "మనస్సనేదితన ఉపాదానకారణంఅయిన పృథ్వీతత్త్వానికి మూలంగా ప్రాణానికి ఉపాదానమైన జలతత్త్వంలో లయిస్తోంది" అనే అర్థం చెప్పుకోవాలి.

సి.114. లయః స్యాదిత్యత్ర శఙ్కా, తస్య ఏవ సమాహితిః।

మనోఽన్నాప్యాయితమవాప్యాయితః ప్రాణ ఈరితః॥

115. ఆప్యాయనం చాత్ర కార్యక్షమతాపాదనాత్మకమ్।

న మనఃప్రాణయోరన్నాబ్వికృతిత్వమిహోచ్యతే॥

116. మనః ప్రాణో హ్యహఙ్కారాకాశయోర్వికృతీ ఇతి।

తస్మాత్ప్రాణేన మనసః సంయోగః శ్రుతిసంమతః॥

॥ ఇతి మనోధికరణమ్ ॥

**114-116. సిద్ధాంతం. ఈపూర్వపక్షం సరిగాదు.** "అన్నమయం హి సోమ్యమనః ఆపోమయః ప్రాణః" అనే వాక్యం మనస్సు అన్నంవలన పోషింపబడుతోందనీ, ప్రాణం జలంవల్ల పోషింపబడుతోందనిమాత్రమే చెప్తోంది. పోషింపబడడం అంటే కార్యం చెయ్యడానికి తగినదిగా చెయ్యడమే. పూర్వపక్షంలో చెప్పినట్లుగా ఈవాక్యంలో మనస్సు అన్నవికారం అనీ, ప్రాణం జలవికారమనీ చెప్పబడలేదు. యథార్థంగా మనస్సు సాత్వికాహంకారవికారం అని, ప్రమాణాలవల్ల సిద్ధిస్తోంది. కనుక, ఇంద్రియాలతో కూడిన మనస్సు ప్రాణంతో చేర్తిని పొందుతోంది అనే వేదాంతసిద్ధమైన అర్థం.

మనోధికరణం సంపూర్ణం.

## ॥ అధ్యక్షాధికరణమ్ ॥ (4-2-3)

### సి.సూ. ॥ సోఽధ్యక్షే తదుపగమాదిభ్యః ॥ (4-2-4)

**సః** = (అన్ని ఇంద్రియాలతోనున్న మనస్సుతో నున్న)ప్రాణం, **అధ్యక్షే** = ఇంద్రియాలకి అధిపతియైన జీవుడివద్దకి (చేరుతోంది). **తదుపగమాదిభ్యః** = (ప్రాణానికి ) జీవసంబంధం మొదలైనవి చెప్పబడడంవల్ల.

అవ.*117. ప్రాణః సంయుజ్యతే తేజస్యత జీవేఽత్ర సంశయే।

***117. అవ.** వెనకటి అధికరణాల్లో ఎత్తుకోబడిన ఛాందోగ్య (6-6-5)వాక్యంలో *"మనః ప్రాణే ప్రాణస్తేజసి"* అని మనస్సు ప్రాణంలోనూ, తర్వాత ప్రాణం తేజస్సులోనూ చేరుపోతోందని చెప్పబడుతోంది. ప్రాణం సాక్షాత్తూ తేజస్సులో చేరుతోందా? లేక జీవుడితో చేరినతర్వాత తేజస్సులో చేరుతోందా అనే సందేహం కలిగినప్పుడు పూర్వపక్షసిద్ధాంతాలు ఈక్రిందివిధంగా ఉన్నాయి.

పూ.117*	శ్రుతేః "ప్రాణ స్తేజసి'తి తేజస్యేవేతి చేన్న తత్॥

**117*. పూర్వపక్షం.** *"ప్రాణ స్తేజసి"* అనే వేదవాక్యం స్పష్టంగా ప్రాణం తేజస్సులో చేరుతోంది అని చెప్పడంవల్ల ప్రాణం సాక్షాత్తూ తేజస్సులో చేరుతోంది అనే చెప్పుకోవాలి.

సి.118.	ప్రాణస్సకరణాధ్యక్షే జీవాత్మన్యేవ యుజ్యతే।
ఉత్క్రాన్తౌ తస్య జీవోపగమాదీనాం శ్రుతేరిహ॥

119.	ఏవమేవేత్యుపగమః ప్రాణోఽనూత్క్రామతీతి చ।
ఉత్క్రోత్క్రాన్తిః ప్రతిష్ఠాచ కస్మిన్నుత్క్రాన్త ఇత్యపి॥

120.	జీవే సంయుజ్యాఽథతద్యుక్తాప్రాణ స్తేజసి యుజ్యతే।
ఇతి ప్రాణ స్తేజసీతి శ్రుతిరాహ యథైవ చ॥

121.	యమునాయా గఙ్గయా సంయుజ్యాఽబ్ధిగమనేఽపి చ।
యమునాఽబ్ధిం గచ్ఛతీతి వచస్సాధు తథాఽత్ర చ॥

॥ ఇత్యధ్యక్షాధికరణమ్ ॥

**118-121.సిద్ధాంతం.** ఈపూర్వపక్షం తప్పు. ఇంద్రియాలతోనున్న మనస్సుతో చేరిన ఆప్రాణం "కరణాధిపుడు" అని శ్వేతాశ్వతరోపనిషత్తులో చెప్పబడేఇంద్రియాలకి అధిపతియైన జీవాత్మవద్దకి సాక్షాత్తూ చేరుతోంది. ఎందుకంటే, ప్రాణం జీవుడితో చేరుతోంది అని వేరువేదవాక్యంలో చెప్పబడుతోంది. *"ఏవమేవ ఇమమాత్మానం అన్తకాలే సర్వేప్రాణా అభిసమాయాన్తి"* (బృహ. 6-3-38) (రాజునిఅతనిపనిమనుషులు అనుసరించినట్లుగా మరణసమయంలో అన్నిప్రాణాలూ ఈజీవాత్మని అనుసరిస్తున్నాయి.) అనే వాక్యంలో దీన్ని చూస్తున్నాం. పైగా, *"తముత్క్రామన్తం ప్రాణోఽనూత్క్రామతి"* "(బృహ 6-4-2) (మరణించేటప్పుడు బహిర్గతమయ్యే జీవాత్మని అనుసరించి ప్రాణంకూడా బైటికి వెళ్తోంది) అనే వాక్యంలో జీవుడితోబాటు ప్రాణానికికూడా ఉత్క్రాన్తి చెప్పబడుతోంది. దానితోబాటు *"కస్మిన్ ఉత్క్రాన్తే ఉత్క్రాన్తో భవిష్యామి కస్మిన్ వా ప్రతిష్ఠితే ప్రతిష్ఠాస్యామి"* (ప్రశ్నో. 6-3) (ఏది బహిర్గతమౌతున్నప్పుడు నేను బహిర్గతం అవుతున్నాను? ఏది నిల్చి ఉంటే నేను నిల్చి ఉంటున్నాను?) అనే వాక్యంలో ప్రాణం నిల్చి ఉండడంకూడా జీవుడితోకూడానే అని చెప్పబడింది. కనుక, ప్రాణం జీవుడితో చేరి, వాడితోబాటుగానే తేజస్సులో చేరుతోంది అనే విషయమే *"ప్రాణా స్తేజసి"* అన్న ఛాందోగ్యవాక్యంలో చెప్పబడుతోంది అనే తీసుకోవాలి. యమునానది అనేది గంగానదితో ఒకటిగానే సముద్రాన్ని చేరుతున్నప్పటికీ, "యమున సముద్రాన్ని చేరుతోంది" అనేవాక్యం సరైనదేనని ఎలా చెప్తున్నామో, అదేవిధంగానే "ప్రాణం తేజస్సులో చేరుతోంది" అనే ఈవాక్యంకూడా సరైనదే అవుతోంది.

అధ్యక్షాధికరణం సంపూర్ణం.

## ॥ భూతాధికరణమ్ ॥ (4-2-4)

### సి.సూ. ॥ భూతేషు తచ్ఛ్రుతేః ॥ (4-2-5)

**భూతేషు** = అన్నిభూతాల్లోనూ (ప్రాణం చేరుతోంది) **తచ్ఛ్రుతేః** = ఆవిధంగా శ్రుతి చెప్పటచేత.

అవ.122.	ప్రాణస్య జీవయుక్తస్య సంపత్తిస్తేజసీరితా।
తేజోమాత్రేఽథ మిళితభూతేష్వేవేతి సంశయే॥

***122. అవతారిక.*** వెనుక ఎత్తుకోబడ్డ ఛాందోగ్య (6-8-6)శ్రుతి పూర్వఖండంలో *"ప్రాణ స్తేజసి"* అని ప్రాణం తేజస్సులో సంపత్తిని పొందుతున్నట్టుగా చెప్పబడింది. వెనకటి అధికరణంలో నిర్ణయింపబడ్డట్టుగా జీవుడితోనున్న ప్రాణం పంచభూతాల్లో ఒకటైన తేజస్సులో మాత్రం చేరడాన్ని ఈవాక్యం చెప్తోందా? లేక పంచభూతాలసంఘాతంలో చేరడాన్ని చెప్తోందా అనే ప్రశ్న వచ్చినప్పుడు పూర్వపక్షసిద్ధాంతాలు ఈక్రిందివిధంగా ఉన్నాయి.

**123. పూ. తేజోమాత్రశ్రుతేస్తేజస్యేవేతి వచనం న సత్।*

****123. పూర్వపక్షం.*** అని తేజస్సనే ఒకభూతంలోనే చేరుతున్నట్లు శ్రుతి స్పష్టంగా చెప్తోందిగనుక, ప్రాణం తేజస్సులోనే చేరుతోందని తీసుకోవాలి.

*సి.123*. పృథివీమయ ఇత్యాదిశ్రుతేర్భూతేషుయుజ్యతే॥*

**124. సర్వభూతమయత్వం హి గన్తుర్జీవస్య కథ్యతే।*

***123*-*124. సిద్ధాంతం.*** *"పృథివీమయః ఆపోమయః తేజోమయః"* **(బృహ.** 6-4-5) అన్న మరోవాక్యంలో దేహాన్నించి బైటికివెళ్ళేజీవుడిని పంచభూతమయుడుగా చెప్పడంవల్ల జీవుడితోనున్న ప్రాణం పంచబూతాలసంఘాతంలో చేరుతోంది అనే తీసుకోవాలి.

*అవ.124*. ఏకైకస్మిన్ తేజఆదౌ సంపత్తావపి చ క్రమాత్॥*

**125. ఉదాహృతశ్రుతిర్యుక్తా భవేదిత్యత్ర కథ్యతే।*

***124*-*125. అవతారిక.*** "వెనుక చెప్పిన శ్రుతి "తేజస్ మొదలైన భూతాలు ఒక్కొక్కదాన్లోనూ వరసక్రమంగా ప్రాణం చేరడాన్ని పొందుతోంది"అని అర్థం చెప్పుకున్నా కుదురుతోంది. కనుక, "ప్రాణం మొదట తేజస్సనే భూతంలో మాత్రం చేరుతోంది" అనే *"ప్రాణ స్తేజసి"* అనే వాక్యానికి అర్థం చెప్పుకోవాలి" అనే ఆక్షేపానికి తరువాతి సూత్రం సమాదానం చెప్తోంది.

*సి.సూ. ॥ నైకస్మిన్ దర్శయతో హి ॥ (4-2-6)*

***న ఏకస్మిన్*** = ఒక్కొక్క భూతంలోనూ (వరుసగా ప్రాణం చేరుతోంది) అని చెప్పకూడదు. ***దర్శయతః హి*** = (భూతాలు వేరువేరుగా కార్యం చెయ్యలేవు అన్నది) శ్రుతి, స్మృతికూడా చెప్తోందిగదా!

125*. *కార్యాక్షమత్వాదేకైకభూతస్యైకత్ర తేజసి॥*

*126. నైవ సంయుజ్యతే కార్యాక్షమత్వం చ శ్రుతిస్మృతీ।*

*స్పష్టం దర్శయత "స్తాసాం త్రివృతం త్రివృతం" శ్రుతిః॥*

***125*-127. సిద్ధాంతం. ఈఆక్షేపం తప్పు. పంచభూతాలలో*** ఒక్కొక్కటీ వేరువేరుగా కార్యం చెయ్యడానికి తగిన శక్తిగలవిగావుగనుక, ప్రాణం తేజస్సులోమాత్రం చేరుతోంది అన్నది కుదరదు. ఈవిషయాన్ని శ్రుతీ, స్మృతీకూడా స్పష్టంగా చూపుతున్నాయి. *"అనేన జీవేనాత్మనాऽనుప్రవిశ్య నామరూపే వ్యాకరవాణి, తాసాం త్రివృతం త్రివృతమేకైకాం కరవాణి"* (ఛాం. 6-3-23) అనే శ్రుతిలో జీవుడిని శరీరంగా గల పరమాత్మచేత ఆయా అచేతనపదార్థాలలో లోపల ప్రవేశించి వాటికి నామరూపాలు ఇవ్వబడుతున్నాయి అనీన్నీ, తేజస్సు మొదలైన భూతాలు త్రివృత్కరణ (లేక పంచీకరణ)ప్రక్రియచేత దానికోసం ఒక్కటిగాచేర్చబడుతున్నాయి అనీన్నీ చెప్పబడింది. *"నానావీర్యాః పృథగ్భూతాః తతస్తే సంహతిమ్ వినా। నాశక్నువన్ ప్రజాః స్రష్టుం అసమాగమ్య కృత్స్నశః॥ సమేత్యాన్యోన్యసంయోగం పరస్పరసమాశ్రయాః। మహదాద్యా విశేషాన్ తాహ్యణ్డముత్పాదయన్తి తే॥"* (వి.పు. 1-2.52,53)

(మిక్కిలి మృదువుగా ఉండడం, మిక్కిలి కఠినంగా ఉండడం మొదలైన వేరువేరు స్వభావాలున్నవిగనుక, ఆమహాన్ మొదలైనవి ఒకదానితోనొకటి చేరకుండా వేరువేరుగా బ్రహ్మాండాన్నీ, దాన్లోనున్న జీవరాసులనీ సృష్టించడానికి తగిన శక్తిలేనివి. ఒక్కొక్కదాన్నీ ఆశ్రయించి ఉండే మహాన్ మొదలైన తత్వాలు ఒకదానితోనొకటి కలిసి అండాన్ని సృష్టిస్తున్నాయి) అని ఉపబృంహణమైన (వేదాన్ని వివరించేదైన) శ్రీవిష్ణుపురాణంలో చెప్పబడింది. కనుక, "ప్రాణ స్తేజసి" అన్నప్పుడు తేజశ్శబ్దం ఇతరభూతాలతోకూడిన త్రివృత్కరణం చెయ్యబడిన తేజస్సునే చెప్తోంది. కనుక, ప్రాణం అన్ని భూతసూక్ష్మాలతోనే చేరుతోంది అనే చెప్పుకోవాలి.

భూతాధికరణం సంపూర్ణం.

## // ఆసృత్యుపక్రమాధికరణమ్ // (4-2-5)

### సి.సూ. // సమానా చాసృత్యుపక్రమాదమృతత్వం చానుపోష్య // (4-2-7) (495)

**ఆసృత్యుపక్రమాత్** = బ్రహ్మనాడిలో ప్రవేశించడానికి ముందువరకూ, **సమానా చ** = (బ్రహ్మోపాసకుడికీ ఇతరులకీ ఉత్క్రాన్తి) సమానమైనదే. **అమృతత్వం** = (అతనికి చెప్పబడే) అమృతత్వంకూడా **అనుపోష్య చ** = (శరీరేంద్రియాలు)నశించకుండా ఉన్నప్పుడు కలిగేదే అవుతుంది.

*128. విద్వత్తదన్యయోశ్చేయముత్క్రాన్తిః కిం సమా భవేత్।

*128. **అవతారిక.** వెనకటి అధికరణాల్లో చెప్పబడ్డ ఉత్క్రాన్తి బ్రహ్మోపాసకుడికీ, మిగతావాళ్ళకీ ఒక్కలాంటిదేనా? లేక బ్రహ్మజ్ఞానంలేనివడికే తగినదా అనే ప్రశ్న వచ్చినప్పుడు పూర్వపక్షసిద్ధాంతాలు ఈక్రిందివిధంగా ఉన్నాయి.

పూ.128*. ఉతావిదుష ఏవేతి విశయే విదుషోఽత్ర వై॥

*129. "యదా సర్వే ప్రముచ్యన్తే" ఇత్యత్రామృతతాశ్రుతేః।

128*-*129. **పూర్వపక్షం.** బ్రహ్మజ్ఞానికానివాడికే ఉత్క్రాన్తి ఉంటుంది. "యదా సర్వే ప్రముచ్యన్తే కామా యేఽస్య హృది స్థితాః। అథ మర్త్యోఽమృతో భవతి అత్ర బ్రహ్మసమశ్నుతే॥" (కఠ. 2-6-14; బృహ. 6-4-7) (ఎప్పుడు వీని మనస్సులోనున్న అన్నికోరికలూ నశిస్తాయో, అప్పుడే మనుష్యుడు మోక్షాన్ని పొందుతున్నాడు. ఇక్కడనే బ్రహ్మాన్ని పొందుతున్నాడు)అని బ్రహ్మజ్ఞానికి ఈశరీరంతోబాటు ఉన్నప్పుడే మోక్షం, బ్రహ్మప్రాప్తికూడా స్పష్టంగా చెప్పియుండడంచేత, ఆతనికి శరీరంనించి ఉత్క్రాన్తి (బహిర్గతం అవడం) లభించదు. కనుక, ఉత్క్రాన్తిని చెప్పే వేదవాక్యాలు బ్రహ్మజ్ఞానులు కానివాళ్ళ విషయమైనవి అనే చెప్పుకోవాలి.

సి.129*. ఉత్క్రాన్త్యభావాదన్యస్యాఽవిదుషస్సేతి చేన్న తత్॥

130. ఆగత్యుపక్రమాత్తుల్యా సోత్క్రాన్తిర్విదుషోఽపి చ।

నాడ్యోత్క్రమ్య గతిర్హ్యస్య "శతం చైకే"తి కథ్యతే॥

129*-132. **సిద్ధాంతం.** ఈపూర్వపక్షం తప్పు. బ్రహ్మనాడిలో ప్రవేశించడానికి ముందువరకూ బ్రహ్మోపాసకుడికీ, మిగతావాళ్లకీ ఉత్క్రాన్తి సమానమైనదే. "శతం చైకాచ హృదయస్య నాడ్యః తాసాం మూర్ధానమభినిస్సృతైకా। తయోర్ధ్వమాయన్ అమృతత్వమేతి విష్వఙ్జన్యా ఉత్క్రమణే భవన్తి॥" (కఠ 2-6-16) (హృదయానికి నూటొక్కనాడులున్నాయి. వాటిలో (సుషుమ్న) అనే ఒకనాడి తలవైపు వెళ్తోంది. దానిద్వారా మీదికి వెళ్తున్నవాడు మోక్షాన్ని పొందుతున్నాడు. మిగతా నాడులు ఎన్నోవిధాలుగా

సూక్ష్మంగా పోయే సంసారమార్గాలకి ఉపయోగపడుతున్నాయి) అనే వేదవాక్యం బ్రహ్మజ్ఞానికూడా మీదికివెళ్ళే నాడిద్వారానే వెళ్ళి మోక్షాన్ని పొందుతున్నాడని చెప్పడంవల్ల అతనికీ ఉత్క్రాంతి ఉన్నది. *"యథా సర్వే ప్రముచ్యన్తే"* అని పూర్వపక్షంలో ఎత్తుకున్న ఉపనిషద్వాక్యంలో *"అమృతో భవతి"* అని ఇక్కడ మోక్షం పొందుతున్నట్లు చెప్పడం ఈశరీరేంద్రియాలు నశించకుండాఉన్నప్పుడే వీడు పొందే పుణ్యపాపాల అశ్లేషాన్నీ, నాశాన్నీ భావించేనని చెప్పుకోవాలి. *"అత్ర బ్రహ్మసమశ్నుతే"* అని అతను ఈలోకంలో ఉన్నప్పుడే బ్రహ్మన్ని పొందుతున్నాడు అని చెప్పడంకూడా అతను ఉపాసనం చేస్తున్నప్పుడుపొందే బ్రహ్మానుభవాన్ని భావించే అని చెప్పుకోవాలి. *"తయోర్ధ్వమాయన్ అమృతత్వమేతి"* అనే కఠవాక్యంలో మోక్షంపొందేవాడికి స్పష్టంగా ఉత్క్రాంతి చెప్పబడడంవల్ల దానికి వ్యతిరేకతలేదుగనుక మిగతావాక్యాలకి వెనక చెప్పినట్లుగా అర్థం చెప్పుకోవాలి.

సి.సూ. *॥ తదాపీతేస్సంసారవ్యపదేశాత్॥ (4-2-8)*

***తత్*** = (ఈలోకంలో లభించేదిగా చెప్పబడ్డ) ఆమోక్షం (శరీరంతోసంసారంలో ఉండేవాడికి చెప్పబడినదిగానే చెప్పుకోవాలి) (ఎందుకంటే) **ఆ అపీతే** = బ్రహ్మన్ని పొందేవరకూ, **సంసారవ్యపదేశాత్** = (దేహసంబంధంతో ఉండడం అనే) సంసారం (అతడికి) చెప్పబడడంవల్ల.

*133. తచ్చామృతత్వం పూర్వోక్తరూపమేవోపపద్యతే।*
*ఆబ్రహ్మప్తిదశాప్రాప్తేః సంసారవ్యపదేశాత్॥*
*134. అర్చిర్ముఖేన మార్గేణగత్వా దేశం విలక్షణం।*
*యావత్ బ్రహ్మప్యతే తావత్ "దేహయోగాఖ్యసంసృతిః॥*
**135. "తావదేవ చిరం యావన్నే"త్యాద్యైర్వ్యపదిశతే।*

***133-*135. సిద్ధాంతం. వెనకటి సూత్రంలో*** ఎత్తుకోబడిన *"అథ మర్త్యోఽమృతో భవతి"* (కఠ.2-6-1) అనే వేదవాక్యంలో జీవుడికి చెప్పబడిన మోక్షం శరీరంతో సంసారంలో ఉండేవాడికి చెప్పబడినదిగా చెప్పుకోవడమే సరిపోతుంది. ఎందుకంటే, బ్రహ్మన్ని పొందేవరకూ దేహంతోసంబంధంకలిగి ఉండడం అనే సంసారాన్ని వాడికి వేదవాక్యం చెప్తోంది. *"తస్య తావదేవ చిరం యావన్న విమోక్ష్యే అథ సంపత్స్యే"* (ఛాం. 8-13-21) (ఆఉపాసకుడికి ప్రారబ్ధకర్మం పూర్తిఅయే శరీరవసానంవరకే మోక్షానికి ఆలస్యం కలుగుతుంది. ప్రారబ్ధకర్మ పూర్తి అయిపోగానే అతను బ్రహ్మను పొందుతున్నాడు) అనే వేదవాక్యం ఉపాసనం పూర్ణంఅవగానే అతడికి మోక్షం దగ్గరవలేదనిన్నీ, బ్రహ్మన్ని పొందేవరకూ ఇతడికి దేహసంబంధంతో ఉండడం అనే సంసారం ఉన్నదనిన్నీ చెప్తోందిగదా! ఈబ్రహ్మప్రాప్తికూడా అర్చిరాదిమార్గంవల్ల అప్రాకృతమైన పరమపదాన్ని చేరిన తర్వాతనే కలుగుతుందని *"అత్ర బ్రహ్మసమశ్నుతే"* (బృహ. 6-4-7) అనే వెనకటి సూత్రంలో ఎత్తుకోబడ్డవేదవాక్యానికి తరువాతివాక్యంలో *"అణుః పన్థా వితతః పురాణః ... తేన ధీరా అభియన్తి బ్రహ్మవిదః స్వర్గం లోకం ఇత ఊర్ధ్వం విముక్తాః"* (సూక్ష్మ మైన, పొడవైన, పురాతనమైన అర్చిరాదిగతిద్వారా వెళ్ళి బ్రహ్మజ్ఞానులు ఈలోకంనుండి విడివడి, దీనికంటె మీదనున్న పరమపదాన్ని పొందుతున్నారు.?) అని చెప్పబడింది. తరువాతి పాదంలో సూత్రకారులుకూడా దీన్ని వివరించబోతున్నారు. కనుక, ఈలోకంలో లభించేదిగా చెప్పబడ్డ మోక్షం పుణ్యపాపాల అశ్లేషం, నాశమే అని చెప్పుకోవాలి.

సి.సూ. *॥సూక్ష్మం ప్రమాణతశ్చ తథోపలబ్ధేః ॥ (4-2-9) (497)*

సూక్ష్మం = (అర్చిరాదిగతి పూర్తయ్యేదాకా) సూక్ష్మశరీరం (అనుసరించడంవల్ల)అంతవరకూ ఉపాసకుడికి సంసారబంధం (తొలగిపోవడం లేదు), ప్రమా**ణతశ్చ** = వేదవాక్యంవల్లకూడా ***తథా*** = ఆవిధంగానే ***ఉపలబ్ధేః*** = తెలియుటచేత.

*135*.* *అనుయాతి యతస్సూక్ష్మం శరీరం విదుషోఽస్య చ॥*

*136.* *అతో బన్ధో నాత్ర దగ్ధః తథా మానేన గృహ్యతే।*
*గచ్ఛతో దేవయానేన సంవాదవచసేన్దునా॥*

*137.* *"తం ప్రతీత్యాదినా సూక్ష్మదేహవత్తోపలంభనాత్।*
*స చానువర్తతే తస్మాత్ బన్ధో దగ్ధోఽత్ర నైవ హి॥*

***135*-137.సిద్ధాంతం.*** మరొకకారణంవల్లకూడా వెనకటిసూత్రంలో చెప్పబడ్డ అర్థం బలపరచబడుతోంది. ***ఈఉపాసకుడికి అర్చిరాదిగతి*** పూర్తయ్యేదాకా సూక్ష్మశరీరం ఉండడంవల్ల ఈలోకపు సంసారబంధం తొలగలేదు.ఈవిషయం కౌషీతకీ ఉపనిషత్తులో ఉన్న ఈక్రింది సంవాదంనించి తెలుస్తుంది. ఉపాసకుడు అర్చిరాదిగతిద్వారా వెళ్తున్నప్పుడు, ఆమార్గంలో నున్న చంద్రుడు అతనిని ***"కోఽసి"***(నువ్వు ఎవరు?) అని అడుగుతున్నాడనీ, *"తం ప్రతిబ్రూయాత్"* అని ఉపాసకుడు అతనికి సమాధానం చెప్తున్నాడనిన్నీ, చెప్పబడడంవల్ల ఉపాసకుడికి సూక్ష్మశరీరం ఉన్నదని తెలుస్తోంది. శరీరంలేనివాడు మాటాడలేడుగనుక, స్థూలశరీరాన్ని పోగొట్టుకొన్న వీడికి సూక్ష్మశరీరం ఉన్నదనే చెప్పుకోవాలి. కనుక, అర్చిరాదిగతి పూర్తయ్యేదాకా వీడికి సంసారబంధం ఉంటూనే ఉంటుందనిన్నీ, ఈలోకంలోనే మోక్షం కలగలేదనిన్నీ తెలుస్తున్నది.

### *సి.సూ. ॥ నోపమర్దేనాతః (4-2-10) (498)*

***అతః = వెనక చెప్పిన కారణాలవల్ల, న ఉపమర్దేన =*** (యదా సర్వే అని మొదలయ్యే వేదవాక్యం) సంసారబంధం తొలగినతర్వాత కలిగే మోక్షాన్ని చెప్పలేదు.

*138.* *అతః సర్వే ప్రముచ్యన్తే కామా యే స్యా"దికా శ్రుతిః।*
*నాస్య బన్ధోపమర్దేనామృతత్వం ప్రబ్రవీతి హి॥*

138.***సిద్ధాంతం.*** వెనకచెప్పిన కారణాలవల్ల *"యదా సర్వే ప్రముచ్యన్తే"*(కఠ. 2-6-14., బృహ. 6-4-7) అని మొదలయ్యే వెనకటి సూత్రాల్లో ఎత్తుకోబడ్డ ఉపనిషద్వాక్యం కర్మబంధం, దానివల్ల కలిగే దేహబంధమూ తొలగినతర్వాత కలిగే మోక్షాన్ని చెప్పలేదని తెలుస్తోంది.

### *సి.సూ.॥అస్యైవ చోపపత్తేరూష్మా ॥(4-2-11) (499)*

***అస్య ఏవ ఉపపత్తేః చ =*** ఈసూక్ష్మశరీరం (స్థూలశరీరంలో ఒకచోట ఉన్నది) కుదరాలిగనుకనూ, (దేహసంబంధం తొలగినతర్వాత కలిగే మోక్షాన్ని చెప్పలేదు) ***ఊష్మా =*** (ఉపాసకుడు మరణించేటప్పుడు స్థూలదేహంలో ఒకచోట ఉండే సూక్ష్మదేహం ఉన్నచోటనే) ఉష్ణం (కనబడుతోందిగదా).

(ఈసూత్రం ***జీవన్ముక్తి***ని ఖండిస్తోందని రామానుజులవారు చెప్తుతున్నారు. శ్రుతప్రకాశికాచార్యులవారు నాలుగు కారణాలని ఈఖండనకి చూపిస్తున్నారు. 1. మరణంపొందేదాకా ఉపాసన చేస్తూనే ఉండాలని చెప్పే శ్రుతివాక్యం. 2. ఉపాసకుడి ఉత్క్రాన్తి సుషుమ్నానాడిద్వారా జరుగుతుందనీ, దేవయానమార్గాన్నీ, స్వర్గంలో బ్రహ్మప్రాప్తినీ వివరించే శ్రుతివాక్యాలు, 3. అనుభవానికి విరోధం, 4. ఆపస్తంబధర్మసూత్రాల్లో జీవన్ముక్తిఖండనం.)

*139.* *విద్యమానత్వోపపత్తేసూక్ష్మదేహస్యం కుత్రచిత్।*

*మృతేః ప్రాగ్విదుషః స్థూలే క్వచిదూష్మోపలభ్యతే॥*

*140. న చాయం స్థూలదేహేయోఽన్యత్రాస్యానుపలంభనాత్।*

*తత ఊష్మోపలబ్ధిస్సా తస్యోత్క్రాన్తినిబన్ధనా॥*

**141. విదుషోపి సమోత్క్రాన్తిరాగతిప్రక్రమాదతః।*

***139-*141. సిద్ధాంతం.*** ఉపాసతుడు ప్రాణంతో ఉన్నప్పుడు శరీరం అంతా ఒకేవిధంగా ఉండే ఉష్ణం అతను మరణించేటప్పుడు శరీరంలో ఒకచోటమాత్రమే ఉంటుందనీ, మిగతా చోట్ల చల్లగా ఉంటుందనీ కనబడుతోంది. దీనివల్ల ఉష్ణం కనబడ్డచోటనే సూక్ష్మదేహం జీవుడితోకూడా బైటికి వెళ్తోందని తెలుస్తోంది. ఈవిధంగా సూక్ష్మదేహం స్థూలశరీరంలో ఒకచోట ఉండడం కుదరాలిగనుక వెనకటి సూత్రంలో ఎత్తుకోబడ్డ శ్రుతివాక్యం దేహసంబంధం తొలగినతర్వాత కలిగే మోక్షాన్ని చెప్పలేదని తెలుస్తోంది. సూత్రంలోనున్న 'చ'కారంవల్ల వెనకటిసూత్రంలో నిరూపించబడ్డ విషయానికి ఈసూత్రం మరో కారణాన్ని చూపుతోందని తెలుస్తోంది. సూత్రంలోనున్న 'ఏవ"కారం ఈవేడి సూక్ష్మదేహానికి చెందినదేతప్ప స్థూలదేహానికి చెందినది కాదనిచూపుతోంది. స్థూలదేహంలో మిగతా చోట్ల కనబడకపోవడంవల్ల ఈవేడి బైటికివెళిపోయే సూక్ష్మదేహానికి చెందినదే అని తెలుస్తోంది. కనుక, మరణించేటప్పుడు ఒకచోట వేడి కనబడడంవల్ల, ఉపాసకుడికికూడా ఉత్క్రాన్తి ఉంటుందని స్పష్టమౌతోంది. కనుక, మూర్ధన్యనాడీప్రవేశానికి ముందువరకూ ఉపాసకుడికీ మిగతావాళ్ళకీ కూడా ఉత్క్రాన్తి సమానమే.

*సి.సూ. ॥ ప్రతిషేధాదితి చేన్న శారీరాత్స్పష్టో హ్యేకేషామ్ ॥ (4-2-12) (500)*

***ప్రతిషేధాత్*** = (ఉపాసకుడికి) ఉత్క్రాన్తి లేదని చెప్పిఉండడంవల్ల (అతనికికూడా ఉత్క్రాన్తి ఉంటుంది అని చెప్పడం తప్పు) ***ఇతి చేత్*** = అన్నట్లైతే, ***న*** = ఇది సరిగాదు. (ఎందుకంటే,) ***శారీరాత్*** = (అక్కడ)జీవుడినించి (ప్రాణం బైటికి పోవడం లేదు అనే చెప్పబడింది) ***ఏకేషామ్*** = మాధ్యందినశాఖలో ***స్పష్టః హి*** = (జీవుడినుండే ప్రాణం బైటికి పోవడంలేదన్నది) స్పష్టంగా తెలుస్తోందిగదా!

*పూ. 141*. విదుషశ్చ సమోత్క్రాన్తిరిత్యుక్తిర్నోపపద్యతే॥*

**142. శ్రుతౌ "న తస్య ప్రాణా" ఇత్యుత్క్రాన్తిప్రతిషేధతః।*

***141*-*142. పూర్వపక్షం.*** మూర్ధన్యనాడీప్రవేశానికి ముందువరకూ బ్రహ్మజ్ఞానులకీ, మిగతావాళ్ళకీ ఉత్క్రాన్తి సమానం అనిచెప్పడం కుదరదు. *"న తస్య ప్రాణా ఉత్క్రామన్తి"* (బృహ. 6-4-6) (ఉపాసకుడి ప్రాణం (దేహాన్ని వదిలి) బైటికి వెళ్ళడం లేదు.) అని ఉపాసకుడికి ఉత్క్రాన్తి లేదని ఉపనిషత్తులో స్పష్టంగా చెప్పబడిందికదా!

*సి. 142*. "నైవం జీవాదవిశ్లేషః ప్రాణానామత్ర కథ్యతే॥*

*143. న శరీరస్య దేహాదుత్క్రాన్తిరత్ర నిషిధ్యతే।*

*తస్యాఽకామయమానస్య ప్రాణాః స్వస్మాదుపాసితుః॥*

***142*-145. సిద్ధాంతం.*** ఈపూర్వపక్షం తప్పు. *"న తస్య ప్రాణా ఉత్క్రామన్తి"* అనే ఉపనిషద్వాక్యంలో ప్రాణం జీవుడినించి బైటికి వెళ్ళడంలేదనే చెప్పబడుతోంది. శరీరంలోంచి ప్రాణం బైటికి వెళ్ళడంగురించిన మాట ఇక్కడ లేదు. ఈఉపనిషద్వాక్యం పూర్వార్థంలో ***"అథ అకామయమానః యోఽకామో నిష్కామః ఆప్తకామః ఆత్మకామః"*** ((ఇక ఇతరఫలాలమీద ఆశలేని ఉపాసకులనిగురించి చెప్పబడుతోంది. అతను ఇతరఫలాలమీద ఆశలేనివాడుగనుక అకామనుడు అయినాడు. ఆత్మలోనే

ఆశపెట్టుకున్నవాడుగనుక అన్ని ఆశలనీ పొందినవాడైనాడు) అని జీవుడిగురించిన మాటవచ్చిందే తప్ప శరీరాన్నిగురించినమాట రాలేదే. ఇక *"తస్య ప్రాణాః"* అని జీవుడి ప్రాణం అనే చెప్పబడుతోంది.*"తస్మాత్ ప్రాణాః ఉత్క్రామన్తి"* (జీవుడినించి ప్రాణం బైటికి వెళ్తోంది) అని ఇక్కడ శ్రుతివాక్యం లేదు. కనుక *"న తస్య ప్రాణా ఉత్క్రామన్తి"* అనే శ్రుతివాక్యానికి జీవుడిప్రాణం (శరీరంనించి) బైటికి వెళ్ళడం లేదు"అనే అర్థం చెప్పుకోవాలి. కనుక, ఉపాసకుడివిషయంలో అతనికి శరీరంనుండి ఉత్క్రాన్తి లభించదు అనే సిద్ధిస్తుంది" అంటే, ఇది సరిగాదు, దేన్నించి ప్రాణం ఉత్క్రాన్తిని పొందుతోంది అనే ప్రశ్న వచ్చినప్పుడు ఆప్రకరణంలో చెప్పబడని శరీరంనించి అని చెప్పుకోవడమే సరిపోతుంది. కనుక, ఉపనిషద్వాక్యంలో జీవుడు దేహంనించి బైటికి వెళ్ళడం నిరాకరించబడలేదు.పైగా, ప్రాణం జీవుడితోబాటుగానే ఉన్నదన్నది అందరికీ తెలిసినదేగనుక, *"తస్య ప్రాణాః"* అన్నదాన్ని "జీవుడి ప్రాణం" అనే అర్థంలో ఉపయోగించడాన్ని తెలపడమే చెప్తోంది. కనుక, ఏసంబంధాన్నైనా చెప్పే 'తస్య" అనే షష్ఠీవిభక్తికి "దేన్లోంచి బైటికి వెళ్తోంది" అని చూపించే "తస్మాత్" అనే పంచమీవిభక్త్యర్థాన్నే ఇక్కడ తీసుకోవాలి అని తెలుస్తోంది. "నటుడినించి వింటున్నాడు" అనే అర్థంగల "నటాత్ శృణోతి" అనే వాక్యానికి బదులుగా 'నటస్య శృణోతి" అనే వ్యవహారంలాంటిది ఇది. పైగా, "ఇతరఫలాలమీద కోరికలేనివాడై, పరమాత్మని పొందడంకోసం అర్చిరాదిమార్గంద్వారా వెళ్ళే వీడికి అలావెళ్ళడానికి ప్రాణం వీడితో కూడా ఉన్నది. వీడిని వదిలి వెళ్ళడంలేదు" అని చెప్పవలసిన ఆవశ్యకతకూడా ఇక్కడ ఉన్నది. దీన్నంతటినీ భావించే ఈఉపనిషత్తు మాధ్యందినశాఖాపాఠంలో వేదపురుషుడు . *"న తస్మాత్ ప్రాణాః ఉత్క్రామన్తి"* (ఆఉపాసకుడినించి ప్రాణం బైటికి వెళ్ళడం లేదు) అని స్పష్టంగా వాక్యాన్ని అమర్చేరు. కనుక, "అర్చిరాదిగతిమార్గంలో వెళ్ళి ఉపాసకుడు బ్రహ్మాన్ని పొందేవరకూ వాడిదగ్గరనుండి ప్రాణం బైటకి వెళ్ళడం లేదు" అన్నదే ఈఉపనిషద్వాక్యానికి అర్థం అని తేల్తోంది.

### సి.సూ.// స్మర్యతే చ // (4-2-13) (501)

**స్మర్యతే చ** = (ఈవిషయం స్మృతిలోకూడా చెప్పబడుతోంది.

***146.*** *మూర్ధన్యనాడ్యోత్క్రమణం స్మర్యతే విదుషోऽపి చ।*
*"ఊర్ధ్వమేకః స్థితస్తేషాం యో భిత్త్వే"త్యాదినా స్ఫుటమ్॥*

**146. సిద్ధాంతం.** జ్ఞానికి కూడా దేహంలోంచి ఉత్క్రాన్తి ఉంటుంది అనే ఈవిషయం *"ఊర్ధ్వమేకః స్థితస్తేషాం యో భిత్వా సూర్యమణ్డలం। బ్రహ్మలోకమతిక్రమ్య తేన యాతి పరాం గతిమ్॥* (యాజ్ఞ్యవల్క్య స్మృతి 3-167) (నాడులలో ఏనాడి మీదికి వెళ్తోందో, దానిమూలంగా సూర్యమండలాన్ని ఛేదించుకొని వెళ్ళి బ్రహ్మలోకాన్ని దాటి పరమపదాన్ని పొందుతున్నాడు) అని శ్రుతిలోకూడా చెప్పబడింది. అందుచేత జ్ఞానికీ ఉత్క్రాన్తి ఉన్నదని స్పష్టమైంది.

(స్మృతిలోంచి ఉదహరింపబడ్డశ్లోకానికి ముందరిశ్లోకంలో జీవుడి లెక్కలేనన్ని "కిరణాల"ని ఉటంకించడం జరిగింది. ఈవెలుగు హృదయంలో తేజస్సులా ఉంటుంది. ఈకిరణాలని రక్తనాళాలని కూడా చెప్పుకోవచ్చని మితాక్షరం చెప్తోంది. ఏది ఎలా ఉన్నా, ఈశ్లోకాన్ని ఇలా అర్థం చేసుకోవచ్చు - కిరణాల్లో ఒకటి అన్నింటికీ మీదని ఉంటుంది. అది సూర్యమండలాన్ని ఛేదించుకొని బ్రహ్మలోకాన్ని దాటుతుంది. దానివల్ల జీవుడు పరమపదాన్నిచేరుతాడు)

ఆస్సృత్యధికరణం సంపూర్ణం.

## // పరసమ్పత్త్యధికరణమ్ // (4-2-6)

### సి.సూ. // తానిపరే తథాహ్యాహ // (4-2-14) (502)

***తాని*** = (జీవుడితో చేరిన) ఆభూతసూక్ష్మాలు ***పరే*** = పరమాత్మలో (చేరుతున్నాయి), ***తథా ఆహ హి*** = (శ్రుతి) అలాగ చెప్తోందిగదా!

*147. భూతసూక్ష్మాణీన్ద్రియౌఘప్రాణజీవయుతాని కిమ్।*
*యథాకర్మ యథావిద్యం స్వకార్యాయ ప్రయాన్త్యథ॥*

**148. పరమాత్మని యుజ్యన్త ఇతి ప్రాప్తేఽత్ర సంశయే।*

***147-*148. అవతారిక.*** ఇంద్రియాలతోటీ, ప్రాణంతోటీ జీవుడితోటీ, వెనకటి సూత్రంలో చెప్పినట్టుగా చేరిన భూతసూక్ష్మాలు అజ్ఞానివిషయంలో వాడి కర్మననుసరించిన్నీ, జ్ఞాని విషయంలో వాడి విద్యననుసరించిన్నీ క్రమంగా స్వర్గం మొదలైన లోకాలనో పరమపదాన్నో పొందడానికి వెళ్తున్నాయా లేక పరమాత్మని చేరుతున్నాయా? అనే ప్రశ్న వచ్చినప్పుడు, పూర్వపక్షసిద్ధాంతాలు ఈక్రిందివిధంగా ఉన్నాయి.

*పూ.148*. మధ్యే సుఖాదిభోగస్యాదర్శనాత్పరమాత్మని॥*

**149. అసంయుజ్యైవగచ్ఛన్తి యథాకర్మేతి చేన్న తత్।*

***148*-*149. పూర్వపక్షం.*** నాడీప్రవేశానికీ, భూతసూక్ష్మాలతో చేరడానికీ, మధ్యని హృదయంలో అంతర్యామిగా ఉండే పరమాత్మని పొంది, జీవుడు అనుభవించాల్సిన సుఖదుఃఖాలేమీ లేకపోవడంవల్ల, భూతసూక్ష్మాలు అంతర్యామియైన పరమాత్మని చేరకుండానే వాడివాడి కర్మననుసరించో, విద్యననుసరించో ఆజీవుడికి తగిన ప్రాప్తిని పొందడానికి వెళ్తున్నాయి అనే చెప్పుకోవాలి.

*సి.149*. తాదృంశి భూతసూక్ష్మాని సంపద్యన్తే పరాత్మని॥*

*150. "తేజః పరస్యా"మితి హి శ్రుతిరాహ యథాశ్రుతి।*
*కార్యం కల్ప్యం యుషుప్త్యాదౌ బ్రహ్మయోగేన విశ్రమః॥*

*151. యథా తద్వదిహాపి స్యాత్ విశ్రమస్థానమీశ్వరః।*
*భూతసూక్ష్మాణ్యతో హార్దే సంపద్యన్త ఇతి స్థితమ్॥*

// ఇతి పరసంపత్త్యధికరణమ్ //

***149*-151. సిద్ధాంతం.*** ఈపూర్వపక్షం తప్పు. వెనకచెప్పిన భూతసూక్ష్మాలు పరమాత్మనే చేరుతున్నాయి. *"తేజః పరస్యామ్ దేవతాయామ్"* (ఛాం. 6-8-6) అనే వేదవాక్యం ఆభూతసూక్ష్మాలు హృదయంలో ఉండే అంతర్యామియైన పరమాత్మని పరమాత్మవద్దకి చేరుతున్నాయి అనిగదా చెప్తోంది! భూతాలతో చేరినతర్వాత నాడీప్రవేశానికి ముందు, మధ్యని పరమాత్మతో చేరి, జీవుడు అనుభవించవలసిన సుఖదుఃఖాలనే ఫలం లేదని పూర్వపక్షంలో చెప్పినది సరిగాదు. శ్రుతికి అనుగుణంగా మనం ఫలాన్ని కల్పించాలి. ఏమి ఫలం అంటే, పడిపోయేటప్పుడు అనుభవించిన సుఖదుఃఖాలవల్ల వచ్చిన అలసట తీరడానికి నిద్రించేటప్పుడు పరమాత్మవద్దకి చేరినట్లుగా, సృష్టికాలంలో అనుభవించిన సుఖదుఃఖాలవల్ల వచ్చిన శ్రమతీరడంకోసం ప్రళయకాలంలో పరమాత్మని చేరడంలాగనూ, మరణకాలంలో వెన్నుపూసనిదాటి భూతసూక్ష్మాలని పొందేటప్పుడు కలిగే అలసటని తీర్చుకోవడంకోసం, ఉత్క్రాన్తికి పూర్వం భూత సూక్ష్మాలతో చేరినతర్వాత నాడీప్రవేశానికి ముందు జీవుడు పరమాత్మని చేరుతున్నాడని చెప్పుకుంటున్నాం గనుక అలసట తీరడమే ఫలం. కనుక, జీవుడితోకూడినభూతసూక్ష్మాలు హృదయంలో

నున్న పరమాత్మతో చేరుతున్నాయి అనే చెప్పుకోవాలి.

(ఇంద్రియాలతోటీ, భూతసూక్ష్మాలతోటీ కూడిఉన్న జీవుడు మరణించేటప్పుడు పడే శ్రమని తీర్చుకుందికి అంతర్యామియైన పరమాత్మవద్ద కొంచెసేపు విశ్రాంతి తీసుకుని తరువాత ఉత్క్రాన్తిని పొందుతాడు పరమాత్మతో ఈ చేరడం సుషుప్తిలోగాని, ప్రళయంలోగాని, లేదా మోక్షంలోగాని పరమాత్మని చేరడంలాంటిది గాదు. సుషుప్తిలో పరమాత్మని చేరడం బరువుమోస్తున్నవాడు ఒక స్తంభానికి చేరబడి కాస్తంత శ్రమని తీర్చుకున్నట్టూ, ప్రళయంలో పరమాత్మని చేరడం బరువుని దించేసుకున్నట్టూనన్నమాట.)

## *|| అవిభాగాధికరణమ్ || (4-2-7)*

### *సి.సూ. || అవిభాగో వచనాత్ || (4-2-15) (503)*

***అవిభాగః =*** (పరమాత్మతో సంపత్తి అంటే) విడదీసి చెప్పడానికి సాధ్యంగాని కలయికే. ***వచనాత్ =*** (***సంపద్యతే*** అనే) వచనంవల్ల.

**152. సా కిం హార్దేऽత్ర సంపత్తిరుపాదానే లయాత్మికా।*

**152. అవతారిక. హృదయంలోనున్న పరమాత్మతో చెప్పబడే సంపత్తి* - ఉపాదానకారణమైన ఆయనలో లయం చెందడమా లేక విడదీసిచెప్పడానికి సాధ్యంగాని చేర్తియా? అనే సందేహం వచ్చినప్పుడు పూర్వపక్షసిద్ధాంతాలు ఇలా ఉంటాయి.

*పూ. 152*. ఉతా విభాగరూపేతి చిన్తాయాం పరమాత్మనః॥*

**153. కారణత్వాచ్చ సంపత్తివచనాచ్చ పరాత్మని।*

***152*-*153. పూర్వపక్షం.*** పరమాత్మ వెనక చెప్పిన భూతసూక్ష్మాలకి ఉపాదానకారణంగనుకనూ, సంపత్తిని పొందినట్లుగా శ్రుతి చెప్పడానికి ఇక్కడ "లయం" అనే అర్థం సరిపోతుందిగనుకనూ, భూతసూక్ష్మాలు పరమాత్మవద్ద లయాన్ని పొందుతున్నాయనే చెప్పుకోవాలి.

*సి. 153*. కారణాపత్తిరేవేతి చేన్న "వాఙ్మనసీ"త్యతః॥*

*154. సంపత్తివచనస్యైవ సర్వత్రాప్యనుషఙ్గతః।*
*అనుషక్తస్యాభిధానవైరూప్యాసంభవాదపి॥*

*155. అత్రాప్యవిశ్లేష ఏవ యుక్తోర్థతస్తదా భృశమ్।*
*శ్రాన్తస్య విశ్రమాయైవ హార్దసంపత్తిరుచ్యతే॥*

***స 153*-155. సిద్ధాంతం.*** ఈపూర్వపక్షం తప్పు. *"వాఙ్మనసి సంపద్యతే"* (అన్న వాక్యంలో ఉన్న "సంపద్యతే" అనే పదాన్నే *"తేజః పరస్యాం దేవతాయామ్"* (ఛాం. 6-8-6) అనే వాక్యంలోకూడా చేర్చుకొని అర్థం చెప్పుకోవాలి. అక్కడ ఆపదానికి "విడిగా తీసి చెప్పుకోడానికి సాధ్యంగానివిధంగా చేరుతోంది" అనే అర్థం ఉన్నది. ఇక్కడకూడా అదే అర్థం చెప్పుకోవడమే న్యాయం. చేర్చుకోబడ్డ ఒకే పదానికి అక్కడ "చేరుతోంది" అనే అర్థాన్నీ, ఇక్కడ "లయం పొందుతోంది" అన్న అర్థాన్నీ తీసుకుందికి ప్రమాణం లేదు. కనుక, ఇక్కడకూడా 'విడదీసి వేరుగా చెప్పడానికి సాధ్యంగాకుండా చేరుతోంది" అనే అర్థమే తగినది. కనుక, వెనకటి అధికరణంలో చెప్పినట్టుగా, మరణకాలంలో భూతసూక్ష్మాలని దాటి ఎత్తుకునేటప్పుడు కలిగే శ్రమని తీర్చుకుందికి, ఉత్క్రాంతి మధ్యని భూతసూక్ష్మాలతో చేరినతర్వాత నాడీప్రవేశానికి ముందు, జీవుడు అంతర్యామియైన సర్వేశ్వరుడితో విడదీయడానికి సాధ్యంగాకుండా చేరుతున్నాడు అనే అర్థం చెప్పుకోవాలి.

*అవిభాగాధికరణం సంపూర్ణం.*

## ॥తదోకోధికరణమ్ ॥ (4-2-8)

**సి.సూ. ॥ తదోకోగ్రజ్వలనం తత్ప్రకాశితద్వారో విద్యాసామర్థ్యాత్ తచ్ఛేషగత్యనుస్మృతియోగాచ్చ హార్దానుగృహీతశ్శతాధికయా॥ (4-2-16) (504)**

**(బ్రహ్మజ్ఞానియైనవాడు) విద్యాసామర్థ్యాత్** = పరవిద్యయొక్క (సర్వేశ్వరుడి సాటిలేని ప్రీతిగలవాడవడంవల్ల) సామర్థ్యంవల్లనూ, **తచ్ఛేషగత్యనుస్మృతియోగాత్ చ** = ఆవిద్యకి అంగమైన అర్చిరాది మార్గచింతనరూపమైన యోగంవల్లనూ, హార్దానుగృహీత = (సంతోషాన్ని పొందిన) హృదయపుణ్డరీకంలోనున్న సర్వేశ్వరుడిచేత కటాక్షించబడినాడు. (ఆకటాక్షంచేత అతనికి) తత్ ఓకః = (అంతర్యామియొక్క) స్థానమైన ఆహృదయం, **అగ్రజ్వలనమ్** = ఎదురుప్రకాశాన్ని గలదైనది. **తత్ప్రకాశితద్వారా** = దానివలన బహిర్గతమైన నాడీప్రవేశమార్గంగలవాడై, **శతాధికయా** = నూటఒకటోదైన నాడియైన సుషుమ్నానాడివల్ల (బైటకు వెళుతున్నాడు)

*156.* *విదుషోऽవిదుషశ్చైవం తుల్యోత్క్రాన్తిర్నిరూపితా।*
*విద్యాధీనో విశేషోऽత్ర తస్యాం విదుష ఉచ్యతే॥*

*157.* *"శతం చైకా చే"తివాక్యశ్రుతా మూర్ధన్యయా తదా।*
*నాడీశతాధికయా "నాడ్యైవ" విదుషో గతిః॥*

**158.* *అన్యాభిరేవావిదుషః ఇత్యయం నియమోऽత్ర కిమ్।*

**156-158. అవతారిక.** ఇంతవరకూ బ్రహ్మజ్ఞానంగలవాడికీ, అది లేనివాడికీ మరణించేటప్పుడు సామాన్యమైన ఉత్క్రాన్తి నిరూపించబడింది. ఈఅధికరణంలో స్థూలదేహంలోంచి బైటికి వెళ్ళేటప్పుడు బ్రహ్మజ్ఞానికి విద్యాఫలంగా కలిగే విశిష్టమైన ఉత్క్రాన్తి చెప్పబడుతోంది. ***"శతంచైకా చ హృదయస్య నాడ్యః తాసానం మూర్ధానంఅభినిస్సృతైకా । తయోర్ధ్వమాయన్ అమృతత్వమేతివిష్వఙ్ఙన్యా ఉత్క్రమణే భవన్తి"*** (కఠ. 2-6-16) అన్న ఉపనిషద్వాక్యంలో "తలవేపు వెళ్లే మూటొకటో సుషుమ్నానాడి మూలంగానే బ్రహ్మజ్ఞాని బైటికి వెళ్ళడంచేస్తున్నాడు. మిగతావాళ్ళు ఇతరనాడిమూలంగా బైటికి వెళ్ళ ప్రారంభిస్తున్నారు" అనే నియమం చెప్పబడుతున్నదని చెప్పుకోవడం తగినదేనా అటువంటి నియమంలేదు అని చెప్పుకోవచ్చా అనే సందేహం వచ్చినప్పుడు పూర్వపక్షసిద్ధాంతాలు ఈ క్రిందివిధంగా ఉంటున్నాయి.

*పూ.158*.* *యుక్తో నవేతి విశయే నియమస్య న యుజ్యతే॥*

*159.* *నాడీనామతిసూక్ష్మత్వాత్ దుర్వివేచతయా భృశమ్।*
*ఉపాదాతుమశక్యత్వాత్ పుంసా భూయస్త్వతోऽపి చ॥*

**160.* *"శతం చైకే"తి వాక్యం తూత్క్రాన్తిం యాదృచ్ఛికీం తథా।*

**158*-*160. పూర్వపక్షం.** వెనకచెప్పిన నియమం ఆవాక్యంలో చెప్పబడ్డదిగా చెప్పుకోవడం కుదరదు. ఎందుకంటే, నాడులు నూటికంటే ఎక్కువగానున్నందువల్ల చాలా ఎక్కువగాఉన్నాయి. పైగా నూటొక్కనాడులు చాలా సూక్ష్మమైనవి . అందువల్ల ఆనాడుల్లో భేదం తెలుసుకోవడం పూర్తిగా సాధ్యంగాదు. కనుక, అంధకారంచుట్టియున్న హృదయగుహలో సుషుమ్నానాడిని వేరుచేసి బ్రహ్మజ్ఞాని దానిద్వారా వెళ్తున్నాడనడం కుదరదు. "శతం చైకాచ" అనే ఉపనిషద్వాక్యం ఆసుషుమ్నానాడివల్ల బ్రహ్మజ్ఞాని ఎదురుచూడకుండా వెళ్ళేటట్టు చెయ్యవచ్చుఅనేదే అనువదించడమౌతోందని చెప్పుకోవడమే

సరిపోతుంది. కనుక, వెనక చెప్పిన నియమాన్ని చెప్పసాధ్యంగాదు.

160*. *అనువక్తీతి చేన్నైవం హార్దేశాऽऽరాధనాత్మకాత్॥*

161. *విద్యాసామర్థ్యతశ్చైతదజ్గత్యనుచిన్తనాత్।*
*ప్రీతేనానుగృహీతోऽసౌ హార్దేన భవతి క్షణాత్॥*

162. *తతోऽస్య స్థానభూతం హృత్ భవత్యగ్రే ప్రకాశవత్।*
*ఏవం ప్రకాశితో హార్దేన పరమాత్మనా॥*

163. *శతాధికయా నాడ్యా విద్వాన్నిష్క్రామతి స్వయమ్।*
*నారాయణో హార్ద ఇతి తైత్తిరీయాదిషు స్ఫుటమ్॥*

*॥ ఇతి తదోకోధికరణమ్ ॥*

**160*-163. సిద్ధాంతం.** ఈపూర్వపక్షం తప్పు.ఉపాసకుడు ఉపాసనం చేస్తున్నప్పుడే "తలవైపు వెళ్ళే మూర్ధన్యనాడిద్వారానే ఈస్థూలశరీరంలోంచి బైటికి వచ్చి అర్చిరాదిమార్గంలో వెళ్ళి పరమాత్మని పొందడానికి వెళ్తున్నాను" అని ప్రతిదినమూ అనుసంధిస్తున్నాడు. ఈఉపాసకుడు పరమపురుషారాధనమై ఉండే అతి ప్రీతిపూర్వకమైన పరవిద్యామహిమచేతనూ ఉపాసనకి అంగంగా తాను ప్రతినిత్యమూ అనుసంధించే వెనక చెప్పిన గతిచింతనవల్లనూ సంతోషించిన అంతర్యామి భగవానుడిచేత అనుగ్రహించబడినవాడౌతున్నాడు. అందువల్ల ఆఉపాసకజీవుడికి స్థానమైన హృదయం ఎదురుగా నాడీద్వారం ఉన్నప్పుడు చీకటిపోయి, వెంటనే ప్రకాశిస్తున్నది. ఈవిధంగా, సర్వేశ్వరుడి కటాక్షంవల్ల ప్రకాశించే ద్వారాన్నిచూసి, బ్రహ్మజ్ఞానియైనవాడు చాలాసూక్ష్మ మైన నాడులమధ్యని నూటొకటోదైన ఆసుషుమ్న నాడిని తెలుసుకొని దానిమూలంగా తానే బైటికి వెళ్తున్నాడనే చెప్పుకోవాలి. "తయోర్ధ్వమాయన్" అనే ఉపనిషద్వాక్యం ఈనియమాన్నే చెప్తోంది. అంతర్యామియైన సర్వేశ్వరుడు నారాయణుడే అన్నది తైత్తిరీయ నారాయణవల్లి పదకొండో అనువాకం మొదలైనచోట్ల చాలా స్పష్టంగా చూపబడింది.

*తదోకోధికరణం సంపూర్ణం.*

## ॥ రశ్మ్యనుసారాధికరణమ్ ॥ (4-2-9)

### సి.సూ. ॥ రశ్మ్యనుసారీ ॥ (4-217) (505)

***రశ్మ్యనుసారీ*** = (ఉపాసకుడు శరీరాన్ని వదిలి బైటికి రాగానే) సూర్యకిరణాలద్వారానే (మీదికి) వెళ్తున్నాడు.

164. *"అథైతైరేవే"తి వాక్య ఆదిత్యకిరణానసౌ।*
*అనుసృత్యైవోర్ధ్వదేశం యాతి విద్వానితీర్యతే॥*

*165. *యుజ్యతే నియమోయం కిమథ నేత్యత్ర సంశయే।*

**164-*165. అవతారిక.** "మోక్షంపొందే ఉపాసకుడు హృదయాన్నించిమూర్ధన్యనాడిద్వారా బైటికి వెళ్తున్నాడు" అని వెనకటి అధికరణంలో చెప్పబడింది. ఈఅధికరణంలో ***"అథయత్రైతదస్మాచ్ఛరీరాత్ సముత్క్రామతి, అథ ఏతైరేవ రశ్మిభిః ఊర్ధ్వమాక్రమతే"*** (ఛాం. 8-6-5) (ఉపాసకుడు ఈశరీరంలోంచి బైటికి వెళ్ళేటప్పుడు ఈసూర్యకిరణాలద్వారానే మీదికి వెళ్తున్నాడు) అనే వేదవాక్యాన్ననుసరించి "శరీరంలోంచి బైటికి వచ్చినతర్వాత సూర్యకిరణాలమార్గంలోనే మీదికి వెళ్తున్నాడు" అని

నిరూపించబడుతోంది. ఈవేదవాక్యంలో రాత్రి పగలు అనే అన్నికాలాల్లోనూ ఉపాసకుడు సూర్యకిరణాలద్వారానే వెళ్తున్నాడని చెప్పబడుతోందా? లేక సూర్యకిరణాలు కంటికి కనబడే పగలు మాత్రమే దానిద్వారా వెళ్తున్నాడని చెప్పబడుతోందా? అనే సందేహం వచ్చినప్పుడు పూర్వపక్షం, సిద్ధాంతం ఈక్రిందివిధంగా ఉన్నాయి.

*పూ. 165*. రాత్రౌ మృతస్య విదుషో రశ్మిసంప్రాప్త్యసమ్భవాత్॥*

**166. నయుక్తో నియమస్తత్తు పక్షప్రాప్తపరం వచః।*

***165*-*166. పూర్వపక్షం.*** రాత్రి ఉపాసకుడు మరణించేడంటే, ఆసమయంలో సూర్యకిరణంలేకపోవడంవల్ల ఉపాసకుడు సూర్యకిరణాలద్వారా మీదికి వెళ్తున్నాడు అని చెప్పడానికి సాధ్యంగాదు. కనుక, "అథ యత్ర" అని మొదలయ్యే వేదవాక్యం పగటిపూట మరణించేఉపాసకుడి విషయమైనదేననిన్నీ, రాత్రిమరణించే ఉపాసకుడు మరోదారంటనే మీదికి వెళ్తున్నాడనిన్నీ చెప్పుకోవాలి.

*166*. నైవం రశ్మ్యనుసార్యేవ యాత్యూర్ధ్వం బ్రహ్మవిత్తదా॥*

*167. "ఏతైరేవే"త్యవధృతేః పాక్షికత్వేఽవధారణమ్।*

*వ్యర్థం రాత్రావపి రవేః కిరణానుసృతిర్భవేత్॥*

***166*-169. సిద్ధాంతం.*** ఈపూర్వపక్షం తప్పు. బ్రహ్మజ్ఞానియైన ఉపాసకుడు రాత్రి పగలు అన్నికాలాల్లోనూ సూర్యకిరణాలద్వారానే మీదికి వెళ్తున్నాడని అనే అర్థం చెప్పుకోవాలి. ఎందుకంటే, *"ఏతైరేవ రశ్మిభిః; ఊర్ధ్వమాక్రమతే"* (ఈసూర్యకిరణాలద్వారానే మీదకి వెళ్తున్నాడు) అని ఈవాక్యంలో ఏవకారంతో సూర్యకిరణాలద్వారా వెళ్తున్నాడని చెప్పడంవల్ల అన్నికాలాల్లోనూ సూర్యకిరణాలద్వారానే వెళ్తున్నాడనే చెప్పుకోవాలి. పగలుమాత్రమే ఆమార్గంద్వారా వెళ్తున్నట్టుగా చెప్పుకుంటే ఏవకారం అర్థంలేకుండా పోతుంది. "రాత్రివేళలో సూర్యకిరణాలులేవు" అని చెప్పడం సరిగాదు. ఆవేళలోకూడా సూర్యకిరణం కంటికి తంలియకుండా ఉన్నది అన్నది - వేసంకాలంలో రాత్రికూడా వేడి కనబడతుండడంవల్ల తెలుస్తోంది. 'శీతకాలంలో వేడి తెలియడంలేదుగదా!" అంటే ఆకాలంలో మంచు ఎక్కువగా ఉండడంవల్ల వేడి తెలియకుండా అణిగి ఉన్నదనే చెప్పుకోవాలి. కనుక, రాత్రివేళప్పుడు మరణించినజ్ఞానికూడా సూర్యకిరణాలద్వారానే మీదికి వెళ్తున్నాడని వెనక చెప్పిన వేదవాక్యంవల్ల తెలుస్తోంది.రాత్రివేళలో ఉపాసకుడు వేరుమార్గంలో వెళ్తాడని ఏవాక్యంలోనూ చెప్పబడలేదుగనుక, ఇదే నిర్ధారింపబడుతోంది. "నాడులుకూడా సూర్యకిరణాలూ ఎప్పుడూ ఒకదానితోనొకటి (అనుసరిస్తున్నాయని) సంబంధాన్ని కలిగిఉన్నాయి" అని ఒక వాక్యం చెప్పడం రాత్రిలో సూర్యకిరణాలున్నాయని చూపిస్తోంది. ఏవాక్యం అలా చూపుతోందంటే, *"తద్యథా మహాపథ ఆతతః ఉభౌ గ్రామౌ గచ్ఛతి ఇమం చ అముంచ, ఏవమేవైతం ఆదిత్యస్య రశ్మయ ఉభౌ లోకౌ గచ్ఛన్తి ఇమంచ అముంచ; అముష్మాదాదిత్యాత్ ప్రతాయన్తే, తాః ఆసు నాడీషు సృప్తాః ఆభ్యో నాడీభ్యః ప్రతాయన్తే తేఽముష్మిన్ ఆదిత్యే సృప్తాః"* (ఛాం. 8-6-2) (రెండు గ్రామాలనీ జోడించే మహాపథం ఎలా ***<u>రెండు చివరలనీ మునైల్లోనూ?</u>*** ఉన్న రెండుగ్రామాలకీ వెళ్తోందో, అదేవిధంగా సూర్యకిరణాలు ఈలోకం, ఆలోకం అయిన రెండు లోకాలకీ వెళ్తున్నాయి. ఆకిరణాలు ఆసూర్యుడిదగ్గరనుంచి వ్యాపించి ఈనాడుల్లో ప్రవేశిస్తున్నాయి. ఈనాడుల్లోంచి వ్యాపించి ఆసూర్యుడిలో ప్రవేశిస్తున్నాయి) అనే వాక్యమే అది. ఇలాగ, రాత్రికూడా సూర్యకిరణాలు ఉండడంవల్లనూ రాత్రి పగలు అనే తేడా లేకుండా ఎప్పుడు మరణించినా బ్రహ్మజ్ఞాని శరీరాన్ని వదిలి బయలుదేరినతర్వాత సూర్యకిరణాలద్వారానే మీదికి వెళ్ళి పరమాత్మని పొందుతున్నాడని

స్పష్టమౌతోంది.

*రశ్మ్యధికరణం సంపూర్ణం.*

## ॥ నిశాధికరణమ్ ॥ (4-2-10)

**సి.సూ. ॥ నిశి నేతి చేన్న సమ్బన్ధస్య యావద్దేహభావిత్వాద్దర్శయతి చ ॥ (4-2-18) (506)**

**నిశి న** = రాత్రి (మరణంచెందినవానికి మోక్షం) లేదు, **ఇతి చేత్** = అన్నట్టలైతే, **న** = అది సరిగాదు. **సమ్బన్ధస్య** = (జ్ఞానికి కర్మతోనున్న) సంబంధం, **యావద్దేహభావిత్వాత్** = దేహం ఉన్నంతవరకే గనుక, (రాత్రి మరణించిన జ్ఞానికికూడా మోక్షం ఉన్నది); **దర్శయతి చ** = (దేహసంబంధం పోగానే జ్ఞాని బ్రహ్మన్ని పొందుతున్నాడని) వేదవాక్యంకూడా చెప్తోంది.

**170. రాత్రౌ మృతస్య విదుషో బ్రహ్మసంప్రాప్తిరస్తి కిమ్।*

*170. **అవతారిక.** రాత్రి మరణించిన జ్ఞానిసూర్యకిరణాలద్వారా వెళ్తున్నాడా? లేదా? అని పరిశీలించి వెనకటి అధికరణంలో సూర్యకిరణాలద్వారానే వెళ్తున్నాడు అని నిర్ణయించబడింది. ఈఅధికరణంలో "రాత్రి మరణించినవానికి నీచగతే లభిస్తుంది" అనే మాటతో మోక్షంలేదు అనే ఆక్షేపంవచ్చినప్పుడు అతనికి కూడా మోక్షం ఉన్నది అని నిర్ణించబడుతోంది.

*పూ.170*. ఉత నేత్యత్ర చిన్తాయాం "దివా చే"త్యాదినా స్మృతౌ॥*
*171. నిశామృతేర్గర్హితత్వాత్ హేతుత్వాచ్చాప్యథోగతేః।*
*రాత్రౌ మృతస్యాస్య నైవ బ్రహ్మాప్తిరితి చేన్న తత్॥*

170*- 171. **పూర్వపక్షం.** రాత్రి మరణం పొందడం అథోగతిని కలిగిస్తుందిగనుక తక్కువదేననిన్నీ, పగటిపూట మరణించడం ఉచ్చగతిని కలిగిస్తుందిగనుక, విశిష్టమైనదనిన్నీ *"దివా చ శుక్లపక్షశ్చ ఉత్తరాయణమేవ చ। ముమూర్షతాం ప్రశస్తాని విపరీతం తు గర్హితమ్॥"* (?)(మరణించేవాళ్ళకి పగలూ, శుక్లపక్షమూ, ఉత్తరాయణమూ (ఉచ్చగతిని కలిగించడంవల్ల) విశిష్టమైనవి; వీటికి బదులుగా రాత్రి, బహుళపక్షం, దక్షిణాయనంలోమరణించడం (అథోగతిని కలిగిస్తుందిగనుక) నీచమైనది) అనే ప్రమాణంలో చెప్పబడడంవల్లఅత్యుత్తమమైన బ్రహ్మప్రాప్తి రాత్రి మరణించినవాడికి సిద్ధించడమే సాధ్యంగాదు.

*సి.172. కర్మసమ్బన్ధస్య యావద్దేహభావిత్వతో஽స్య చ।*
*సిద్ధైవ బ్రహ్మసంపత్తిః, విద్యాపూర్వక కర్మణామ్॥*
*173. విద్యారమ్భేణ నష్టత్వాత్ అశ్లేషాదుత్తరైనసామ్।*
*అన్యదేహావధిత్వాచ్చారబ్ధకార్యస్య కర్మణః॥*
*174. బన్ధహేతోరభావేన బ్రహ్మప్రాప్తౌ న సంశయః।*
*"తావదేవ చిరం యావన్న విమోక్ష్య" ఇతి శ్రుతిః॥*
*175. దర్శయత్యముమర్థం హి "దివా చే"త్యాదికం వచః।*
*అవిద్వత్పరమేవేతి సర్వమత్ర సుసఙ్గతమ్॥*

*॥ ఇతి నిశాధికరణమ్ ॥*

171*- 175. **సిద్ధాంతం.** ఈపూర్వపక్షం తప్పు. మోక్షాన్నిపొందే జ్ఞానికి దేహం ఉన్నంత వరకే కర్మతో సంబంధం ఉండడంవల్ల దేహానికి కారణమైన ప్రారబ్ధకర్మం రాత్రి పూర్తవడంవల్ల రాత్రి మరణం పొందేవాళ్ళకి, అప్పుడే మోక్షం కలగడానికి ఆటంకంలేదు. అంటే, ప్రారబ్ధకర్మలు

మరణించేటప్పుడు నశించిపోతున్నాయి. అధోగతికి కారణమైన కర్మలలోనున్న సమస్త సంచితకర్మలున్నూ విద్యాప్రాప్తికలగగానే నశిస్తున్నాయి. విద్యాప్రాప్తి తరవాత కలిగే కర్మలు అంటకుండా పోతున్నాయి. ఈవిధంగా అన్నికర్మలూ నశించడంవల్ల ఇతనికి దేహసంబంధానికి కారణమే లేనందున, రాత్రి మరణించినవాడికి కూడాబ్రహ్మప్రాప్తి కలిగే తీరుతుంది. ఈవిషయాన్ని *"తస్య తావదేవ చిరం యావన్న విమోక్ష్యే అథ సంపత్స్యే"* (ఛాం. 6-14-2) (బ్రహ్మజ్ఞానికి, శరీరంవదిలిపోయేదాకానే ఆలస్యం. శరీరావసానం వెంటనే బ్రహ్మను పొందుతున్నాడు) అనే వేదవాక్యంకూడా చూపిస్తోంది. *"దివా చ శుక్లపక్షశ్చ"* (?)అని మొదలయ్యే పూర్వపక్షంలో ఎత్తుకోబడ్డ వచనం అజ్ఞానులనిగురించినది. కనుక, రాత్రి మరణించిన జ్ఞానికూడా మోక్షాన్ని పొందడానికి ఆటంకాలులేవని తేలింది.

*నిశాధికరణం సంపూర్ణం.*

## *|| దక్షిణాయనాధికరణమ్ || (4-2-11)*

### *సి.సూ. || అతశ్చాయనేపి దక్షిణే || (4-2-19) (507)*

***అతః =*** అందుచేతనే, ***దక్షిణే అయనే అపి =*** సూర్యుడు దక్షిణాయనములో కూడ (మరణించిన వాడికి బ్రహ్మప్రాప్తి గలదు)

*176. దక్షిణాయన ఉత్క్రాన్తవిదుషః ప్రాప్తిరీశితుః।*

**176. అవతారిక.* వెనకటి అధికరణంలో రాత్రి మరణించినబ్రహ్మోపాసకుడికి కూడా బ్రహ్మప్రాప్తి ఉంటుందని నిర్ణయించబడింది. ఈఅధికరణంలో రాత్రి మరణించినట్లుగానే దక్షిణాయనమరణంకూడా ***ఇగప్పట్టి?*** ఉండడంవల్లనూ, మరికొన్ని కారణాలవల్లనూ, దక్షిణాయనంలో ఉపాసకుడు మరణంపొందితే వానికి బ్రహ్మప్రాప్తి ఉందా లేదా అనే సందేహం వస్తే, పూర్వపక్షసిద్ధాంతాలు ఈక్రిందివిధంగా ఉన్నాయి.

*పూ.176*. అస్తి నేతి విచారేఽ"థ యో దక్షిణ" ఇతి శ్రుతౌ॥*
*177. పరేఽయనే మృతస్యాస్య చన్ద్రసాయుజ్యభాషణాత్।*
*తత్ప్రాప్తస్యై"తమేవే"తి పునరావృత్తి దర్శనాత్॥*
*178. భీష్మాదీనాముదక్సప్రతీక్షాదర్శనాదపి।*
*పరేఽయనే మృతస్యాస్య బ్రహ్మప్తిర్నేతి చేన్న తత్॥*

**176-178.* పూర్వపక్షం. *"అథ యో దక్షిణే ప్రమీయతే పితౄణామేవ మహిమానం గత్వా చన్ద్రమసస్సాయుజ్యం గచ్ఛతి"* (త్రై.నా. 52)(ఈపురుషవిద్యానిష్ఠుడు దక్షిణాయనంలో మరణించినట్లైతే చంద్రుడిని పొంది పితృదేవతల భోగాన్ని పొందుతున్నాడు) అనే వేదవాక్యంలో దక్షిణాయనంలో మరణించినవాడికి చంద్రప్రాప్తి చెప్పబడింది. చంద్రుడిని పొందినవాడికి *"అథ ఏతమేవ అధ్వానం పునర్నివర్తన్తే"* (ఛాం. 5-10-5) (ఈసంసారమండలానికే తిరిగి వస్తున్నారు) అని పునరావృత్తి (సంసారానికి తిరిగిరావడం) చెప్పబడ్డది. పైగా, బ్రహ్మజ్ఞానియైన భీష్ముడు దక్షిణాయనంలో మరణం పొందడాన్ని తప్పించుకొని, ఉత్తరాయణాన్ని ఎదురుచూస్తూ ఉన్నారని మహాభారతంలో కనబడుతోంది. ఈకారణాలవల్ల దక్షిణాయనంలో మరణించిన ఉపాసకుడికి బ్రహ్మప్రాప్తి లేదని తేల్తోంది.

*సి.179. యతో హేతోర్నిశి మృతస్యాప్యుక్తా ప్రాప్తిరీశితుః।*
*తత ఏవైతస్య బన్ధహేత్వభావాత్పరేఽయనే॥*
*180. మృతస్యాపి పరబ్రహ్మప్రాప్తిర్భవతి తత్క్షణాత్।*

చన్ద్రసాయుజ్యోక్తిరస్య విశ్రమస్థాన తత్పరా॥

181. ఉక్తమావృత్తివచనమవిద్వద్విషయం భవేత్।

బ్రహ్మణో మహిమాప్తిశ్చ వాక్యశేషేస్య కథ్యతే।

182. భీష్మాదీనాముదజ్మాసప్రతీక్షా యోగభూమతః।

స్వేచ్ఛామృతీనాం తత్కాలప్రాశస్త్యోద్బోధనాయవై॥

*183. ధర్మప్రవర్తనార్థం చ తస్మాదుక్తార్థసజ్గతిః।

**179-*183. సిద్ధాంతం. ఈ పూర్వపక్షం** తప్పు. వెనకటి అధికరణంలో రాత్రి మరణించినవాడికిన్నీ, సంసారబంధానికి కారణమైన కర్మసంబంధం నశించిపోయినందువల్ల మరణించగానే బ్రహ్మప్రాప్తి ఉంటుందని చెప్పినట్లుగానే, దక్షిణాయనంలో మరణించినవాడికి కూడా, అదేకారణంవల్లనే మరణించిన క్షణంలోనే బ్రహ్మప్రాప్తి కలుగుతోంది. "దక్షిణాయనంలో మరణించినవాడికి చంద్రసాయుజ్యం చెప్పబడడం వల్ల పునరావృత్తి ఉన్నది" అని చెప్పడంకూడా సరిగాదు. వాడికి చంద్రప్రాప్తిని చెప్పే ఆ తైత్తిరీయవాక్యం చివర *"తస్మాత్ బ్రహ్మణో మహిమానమాప్నోతి"* అని ఉత్తరాయణంలో మరణించిన జ్ఞానులకిలాగే, వీడికికూడా బ్రహ్మప్రాప్తి స్పష్టంగా చెప్పబడింది. కనుక చంద్రుడిని పొందడం కొంతసేపు ఉండి ఉపచారాలని పొంది వెళ్ళడానికే అనే చెప్పుకోవాలి. ఛాందోగ్యవచనం(5-10-5)లో చంద్రుడిని పొందినవాడికి పునరావృత్తిని చెప్పడం బ్రహ్మజ్ఞానం లేనివాడిని గురించినది అని తీసుకోవాలి. భీష్ముడు యోగమాహాత్మ్యంచేతనున్నూ, తామిష్టపడ్డకాలంలో మరణం పొందవచ్చని తండ్రిగారినుండి వరం పొందినందువల్లనూ, ధర్మాలని నడిపించడంకోసమని ఉత్తరాయణమరణానికి విశిష్టత ఉన్నదని చూపడానికే మరణానికి ఉత్తరాయణాన్నిఎదురుచూసేరుగనుకనే దానితో అందరు జ్ఞానులూ మోక్షంకోసం ఉత్తరాయణంలోనే మరణం పొందాలని నిర్ణయించడానికి వీలుగాదు. కనుక, దక్షిణాయనంలో మరణించినజ్ఞానికికూడా బ్రహ్మప్రాప్తి ఉండడానికి ఆటంకం ఏమీ లేదు.

(శ్రుతివాక్యం దక్షిణాయనంలో మరణించినవాడు చంద్రుడిని పొందడాన్ని చెప్పే శ్రుతివాక్యం, తరువాత అతను బ్రహ్మప్రాప్తిని పొందుతాడని చెప్పింది. అంచేత బ్రహ్మవిద్యోపాసకుడు దక్షిణాయనంలో మరణిస్తే బ్రహ్మప్రాప్తికి వెళ్లే మార్గంలో చంద్రుడిదగ్గర గౌరవించబడ్డాడని దీని అర్థం. ఇది అటువంటివాడిని ఉత్తరాయణంలో మరణించినవాడినుంచి వేరుచేసి చూపిస్తుంది. పాండవులకీ కౌరవులకీ పితామహుడైన భీష్ముడు దక్షిణాయనంలో యుద్ధంలో గాయపడ్డాడు. జ్ఞానియైనప్పటికీ ఆయన ఉత్తరాయణంవచ్చేదాకా ఆగడం, ఆయనకి ఇచ్ఛామరణం పొందేటట్టు వరం ఉండడంవల్లనే.)

183*. "యత్రకాలే త్వనావృత్తిమావృత్తి"మితి చ స్మృతౌ॥

184. ముమూర్షూన్ ప్రతి వై కాలవిశేషః ప్రతిపాద్యతే।

అతోఽప్యుక్తార్థసాజ్గత్యం కథమిత్యత్ర కథ్యతే॥

**183*-184. అవతారిక.** ఇక వెనకటి సూత్రంమీద ఒక ఆక్షేపం వస్తోంది. అది ఏమిటంటే,

*యత్రకాలే త్వనావృత్తిం ఆవృత్తించైవ యోగినః। ప్రయాతా యాన్తి తం కాలం వక్ష్యామిభరతర్షభ॥*

*అగ్నిర్జ్యోతిరహశ్శుక్లః షణ్మాసా ఉత్తరాయణం। తత్ర ప్రయాతా గచ్ఛన్తి బ్రహ్మబ్రహ్మవిదో జనాః॥*

*ధూమోరాత్రిః తథా కృష్ణః షణ్మాసా దక్షిణాయనం। తత్ర చాన్ద్రమసం జ్యోతిఃయోగీ ప్రాప్య నివర్తతే॥*

*శుక్లకృష్ణే గతీహ్యేతేజగతశ్శాశ్వతే మతే। ఏకయా యాత్యనావృత్తిం అన్యయాఽఽవర్తతేపునః॥*

(భ.గీ. 8-23.26)

అనే గీతాశ్లోకాల్లో "యోగిఅయినవాడు ఎలాంటప్పుడు మరణిస్తే తిరిగి సంసారంలోకి రావడం లేదో, ఎలాంటప్పుడు మరణిస్తే తిరిగి వస్తున్నాడో, అలాంటిసమయాన్ని చెప్తున్నాను విను, అగ్నికున్న జ్యోతిస్సు లాంటి పగలు, శుక్లపక్షం, ఉత్తరాయణమైన ఆరుమాసాల సమయంలో మరణించిన బ్రహ్మజ్ఞానులు బ్రహ్మన్ని పొందుతున్నారు. పొగలాంటి రాత్రి, కృష్ణపక్షం, దక్షిణాయనమైన ఆరుమాసాలైన సమయంలో మరణంపొందిన యోగి చంద్రుడిని పొంది, తిరిగివస్తున్నాడు. శుక్లం, కృష్ణం అనే రెండు మరణకాలగతులు ఉపనిషత్తుల్లో యోగులకి ఎల్లప్పుడూ చెప్పబడుతున్నాయి. శుక్లగతిలో మరణించినవాడు తిరిగిరాడు. కృష్ణగతిలో మరణించినవాడు తిరిగి వస్తాడు" అనే అర్థం చెప్పబడుతోంది దీనివల్ల మరణించినవాడికి బ్రహ్మన్ని పొందడానికి పగలు, శుక్లపక్షం, ఉత్తరాయణమున్నూ, బ్రహ్మన్ని పొందకుండా తిరిగి రావడానికి రాత్రి, కృష్ణపక్షం, దక్షిణాయనం ఏర్పడ్డాయని స్పష్టంగా తెలుస్తోంది, కనుక, వెనకటి సూత్రంలో చెప్పిన అర్థం ఎలా కుదురుతుంది? అన్నది ఈఆక్షేపం. దీనికి సమాధానం తరువాతి సూత్రం చెప్తోంది.

*సి.సూ. ॥ యోగినః ప్రతి స్మర్యతే స్మార్తే చైతే ॥ (4-2-20) (508)*

***యోగినః ప్రతి*** = యోగులనిగురించి, ***స్మార్తే*** = (వారివల్ల) అనుసంధింపబడవలసిన, ***ఏతే చ*** = దేవయానం, పితృయానం అనే రెండు మార్గాలూ, ***స్మర్యతే*** = (యోగానికి అంగంగా ప్రతిరోజూ స్మరించడానికి) చెప్పబడుతున్నాయి.

***185.*** *దేవయానగతిర్యా చ పితృయాణగతిశ్చ యా।*
*యోగాఙ్గత్వేనానుదినం స్మర్తవ్యే తే ఉభే గతీ॥*
***186.*** *ఉద్దిశ్య యోగనిష్ఠాన్ వై స్మర్యతే న మృతేరిహ।*
*ముమూర్షోః స్మర్యతే కాలవిశేషోఽధో హి శఙ్కితః॥*

***185-189. సిద్ధాంతం.*** ఈఆక్షేపం సరిగాదు. ఈశ్లోకాల్లో "బ్రహ్మజ్ఞానులు వెళ్ళవలసిన దేవయానగతీ, ఐశ్వర్యార్థులైన యోగులు వెళ్ళవలసిన పితృయానగతి అనే ఈరెండు మార్గాలూ యోగాంగంగా ప్రతిదినమూ అనుసంధించతగినవి" అని ఆయాయోగులనిగురించి స్మరించబడుతోంది. అవతారికలో సందేహించినట్లుగా మరణించేటప్పుడు మరణమనేది ఉత్తరాయణకాలంలో జరుగుతోందా, దక్షిణాయనకాలంలో జరుగుతోందా అన్నదాన్నిబట్టి విచారింపబడలేదు. ఈగీతాశ్లోకాలననుసరించిఉన్న *"నైతే సృతీ పార్థ జానన్ యోగీ ముహ్యతి కశ్చన। తస్మాత్ సర్వేషు యోగయుక్తో భవార్జున॥"* (భ.గీత. 8-27) (అర్జునా, ఈఅర్చిరాది, ధూమాదిమార్గాలు రెండింటినీ తెలుసుకున్న ఏజ్ఞానీ భ్రమించడు. కనుక, ప్రతిరోజూ అర్చిరాదిగతిని చింతించడం అనే యోగంతోబాటు కూడినవాడిగా ఉండు.) అనే నిశ్చయం శ్లోకంలో ఇక్కడ చెప్పబడేది మార్గాలే తప్ప కాలాలుగావని "సృతి" శబ్దంవల్ల స్పష్టీకరించబడింది.

*"**అగ్నిర్జ్యోతిః**" "**ధూమః**'* అనే కాలాలని చెప్పలేని పదాలుకూడా ఇక్కడ ఉన్నాయి. **అవి అర్చి**రాదిమార్గాన్నీ, ధూమాదిమార్గాన్నీ జ్ఞాపకానికి తెచ్చేవిగాకూడా ఉన్నాయి. కనుక, వీటిని క్రమంగా అహస్సుకీ, రాత్రికీ విశేషణంగా తీసుకోవడం తప్పు. *"యత్ర కాలే తు"* అన్న శ్లోకంలోనున్న కాలశబ్దం కాలానికి అభిమానిదేవతలైన ఆతివాహికులని చెప్తోంది. సామాన్యమైన ఆతివాహికులు కాలాభిమానులవడం వల్ల *"యత్ర కాలే"* అని చెప్పబడ్డట్టుగా తీసుకోవాలి. అగ్నిధూమాలనికూడా కలిపి చెప్పడంవల్ల ఇక్కడున్న అన్నిపదాలూ ఆయావస్తువులకి అభిమానిదేవతలని చెప్తున్నాయనే తీసుకోవాలి. కనుక, దక్షిణాయనంలోనో, రాత్రివేళలోనో మరణించే బ్రహ్మవిద్యానిష్ఠుడుకూడా బ్రహ్మరంధ్రంద్వారా

బహిర్గతుడై సూర్యకిరణాల మూలంగా మీదికి వెళ్ళి, బ్రహ్మాన్ని పొందుతున్నాడని తేలింది.

*దక్షిణాయనాధికరణం సంపూర్ణం.*

*నాలుగో అధ్యాయంలో రెండవపాదం సంపూర్ణం.*

# // చతుర్థాధ్యాయమ్ //

## //తృతీయపాదమ్//

### // అర్చిరాద్యధికరణమ్ // (4-3-1)

*సి.సూ. //అర్చిరాదినా తత్ప్రథితేః // (4-3-1) (509)*

**అర్చిరాదినా** = అర్చిరాదిమార్గంలోనే (బ్రహ్మజ్ఞాని మోక్షానికి వెళ్తున్నాడు); **తత్ప్రథితేః** = (అన్ని ఉపనిషత్తుల్లోనూ) దానికే ప్రసిద్ధి ఉండడంవల్ల.

*అవ. 189. హార్దానుగ్రహతో నాడీవిశేషాత్ స్థూలదేహగాత్।*
*ఉత్క్రాన్తస్య బ్రహ్మవిదః ప్రాక్ ప్రోక్తో గత్యుపక్రమః॥*
*190. గచ్ఛతస్తస్య విదుషో మార్గో నిర్ణీయతేఽధునా।*
*సర్వశ్రుతిష్వేక ఏవ మార్గోఽర్చిర్ముఖ ఉచ్యతే॥*
*191. తేనైవ విద్వాన్ కిం బ్రహ్మ యాత్యుతానేన వేతరైః।*
*అన్యత్రోక్తాధ్వభిర్వాఽతోఽనియమోఽత్రేతి సంశయే॥*

***189-191. అవతారిక.*** "హృదయంలో వేంచేసిఉండే అంతర్యామి అనుగ్రహంవల్ల స్థూలదేహంలో ఉండే సుషుమ్నానాడిద్వారా బ్రహ్మజ్ఞాని బహిర్గతమౌతున్నాడు" అని వెనకటి పాదంలో గతిప్రారంభం చెప్పబడింది. ఆజ్ఞాని శరీరాన్ని వదిలి బయలుదేరినతర్వాత, అతను వెళ్ళే మార్గం ఈపాదంలో నిర్ణయించబడుతోంది. ఎన్నో ఉపనిషద్వాక్యాల్లో చెప్పబడే మార్గం ఆఅర్చిరాదిగతి అనేది ఒకటే అనిన్నీ, దానిద్వారానే జ్ఞాని వెళ్తున్నాడనిన్నీ తీసుకోవడమా, లేక ఎన్నో ఉపనిషద్వాక్యాల్లో అనేకవిధాలుగా చెప్పబడే మార్గం వేరువేరనీ, అందువల్ల అతను ఒక సూచింపబడ్డమార్గంలోనే వెళ్తున్నాడని చెప్పసాధ్యంగాదు అని తీసుకోవాలా అని సందేహం వచ్చినప్పుడు పూర్వపక్షసిద్ధాంతాలు ఈక్రిందివిధంగా ఉంటున్నాయి.

*పూ. *192. మార్గాణాం నైకరూపత్వాత్ నైరపేక్ష్యాన్మిథస్తథా।*

***192. పూర్వపక్షం.*** ఛాందోగ్యోపనిషత్తు నాలుగవ ప్రపాఠకంలో బ్రహ్మవిద్యని ఉపదేశించినతర్వాత *"అథ యదు చైవాస్మిన్ స్వయం కుర్వన్తి యదు చ న అర్చిషమేవాభిసంభవన్తి అర్చిషోఽహః అహ్న ఆపూర్యమాణపక్షం ఆపూర్యమాణపక్షాత్ యాన్ షడుదఙ్జేతి మాసాంస్తాన్ మాసేభ్యః సంవత్సరం సంవత్సరాత్ ఆదిత్యం ఆదిత్యాత్ చన్ద్రమసం చన్ద్రమసో విద్యుతం తత్ పురుషోఽమానవః స ఏనాన్ బ్రహ్మ గమయతి ఏష దేవపథో బ్రహ్మపథః ఏతేన ప్రతిపద్యమానా ఇమం మానవమావర్తం నావర్తన్తే"* (ఛాం. 4-15-5) (ఈబ్రహ్మజ్ఞానులకి అపరక్రియలని పుత్రుడు మొదలైనవారు చేసినా, చెయ్యకపోయినా వీళ్ళు అర్చిరాదిగతిలోనే వెళ్తున్నారు. 1. అర్చిస్సు (అగ్ని), అహస్సు (పగలు), 3. శుక్లపక్షం (వృద్ధి చంద్రుడు), 4. ఉత్తరాయణం, 5. సంవత్సరం, 6. సూర్యుడు, 7. చంద్రుడు, 8. విద్యుత్ (మెరుపు) అన్నవాటిని పొందినతర్వాత, ఆవిద్యుత్పురుషుడైన అమానవుడు వీరిని బ్రహ్మాన్ని చేరుస్తాడు. ఇదే

దేవమార్గం. ఇదే బ్రహ్మమార్గం, ఈమార్గంలో వెళ్ళినవాళ్ళు ఈజీవలోకానికి తిరిగిరారు.) అని అర్చిరాదిమార్గం చెప్పబడింది. ఆఉపనిషత్తులోనే ఎనిమిదో ప్రపాఠకంలో *"అథ ఏతైరేవ రశ్మిభిః ఊర్ధ్వమాక్రమతే"* (8-6-5)(ఈసూర్య కిరణాలమూలంగానే జ్ఞాని మీదికి వెళ్తున్నాడు) అని మాత్రం చెప్పబడుతోంది. కౌషీతకీ ఉపనిషత్తులో *" స ఏతం దేవయానం పన్థానమాపద్య అగ్నిలోకం ఆగచ్ఛతి స వాయులోకం స వరుణలోకం, స ఆదిత్యలోకం, స ఇంద్రలోకం, స ప్రజాపతిలోకం, స బ్రహ్మలోకం"* (1-29) అని మోక్షంపొందే జ్ఞానికి తగిన దేవమార్గంలో వెళ్ళే టప్పుడు 1. అగ్నిలోకం, 2. వాయులోకం, 3. వరుణలోకం, 4. ఆదిత్యలోకం, 5. ఇంద్రలోకం, 6. ప్రజాపతిలోకం, అనే ఆరులోకాలకివెళ్లినతర్వాత బ్రహ్మలోకానికి వెళ్తాడని చెప్పబడుతోంది. బృహదారణ్యకోపనిషత్తులో *"య ఏవమేతద్విదుః యే చేమే అరణ్యే శ్రద్ధాం సత్యముపాసతే, తే అర్చిషమభి సంభవన్తి అర్చిషోఽహః అహ్న ఆపూర్యమాణపక్షం ఆపూర్యమాణపక్షాత్ యాన్ షణ్మాసాన్ ఉదఙ్జాదిత్య ఏతి మాసేభ్యో దేవలోకం దేవలోకాత్ ఆదిత్యం ఆదిత్యాత్ వైద్యుతం వైద్యుతాత్ పురుషో మానసః స ఏత్యబ్రహ్మలోకాన్ గమయతి"* (8-2-15) అని బ్రహ్మాత్మకంగా తమ ఆత్మని ఉపాసించినవాళ్ళకికూడా అర్చిరాదిమార్గంలో వెళ్ళేటప్పుడు 1. అర్చిస్సు, 2. అహస్సు, 3. శుక్లపక్షం, 4. ఉత్తరాయణం, 5. దేవలోకం, 6. ఆదిత్యుడు, 7. వైద్యుతుడు అని మార్గంగా చెప్పి వైద్యుతపురుషుడు బ్రహ్మలోకాన్ని పొందించడాన్ని చెప్పబడింది. బృహదారణ్యకంలో మరోచోట మరోవిధంగా చెప్పబడుతోంది. (ఇది తరువాతి అధికరణంలో ఎెత్తుకోబడి విచారింపబడుతుంది) ఈవిధంగామోక్షమార్గం అనేకవిధాలుగా చెప్పబడడంవల్ల ఆవి ఎన్నో అనేచెప్పుకోవాలి. ఈమార్గాలు ఒకదానితోనొకటి సంబంధంలేకుండా ఉన్నాయి. కనుక, ఒక సూచించబడ్డ మార్గంద్వారానే జ్ఞాని వెళ్తున్నాడని చెప్పడం సాధ్యంగాదు. ఈమార్గాల్లో ఏదోఒకదాన్ని మార్గంగా వెళ్తున్నాడనే చెప్పుకోవాలి.

*192*.* *అత్రానియమ ఏవేతి వచనం నైవ యుక్తిమత్॥*

*193.* *ఏక ఏవార్చిరాదిస్స మార్గస్సర్వత్ర కథ్యతే।*
*తత ఏకేనైవ తేన పథా గచ్ఛతి, తస్య వై॥*

*194.* *సర్వత్ర ప్రత్యభిజ్ఞానాత్ శ్రుతిష్వద్వైక ఏవ సః।*
*న్యూనాధికతయా సర్వశ్రుతిషు ప్రతిపాద్యతే॥*

*195.* *విద్యాగుణోపసంహారోయథా తద్వదిహాపి చ।*
*కార్యైకత్ర శ్రుతానాం చ తదన్యత్రోపసంహృతిః॥*

*196.* *తతస్సర్వోపనిషది శ్రుతస్యైకత్వతోఽధ్వనః।*
*తేనైవ సర్వే విద్వాంసో గన్తవ్యా ఇతి సుస్థితమ్॥*

*॥ ఇత్యర్చిరాద్యధికరణమ్ ॥*

***192*-196. సిద్ధాంతం.*** ఈపూర్వపక్షం తప్పు. అన్ని ఉపనిషద్వాక్యాల్లోనూ అర్చిరాదిమార్గం ఒక్కటే మోక్షమార్గంగా చెప్పబడుతోంది. అందుచేత బ్రహ్మజ్ఞాని అర్చిరాదిమార్గంలోనే మోక్షానికి వెళ్తున్నాడు. వేరైనవిగా తోచే అన్ని ఉపనిషద్వాక్యాల్లోనూ ఆఅర్చిరాదిమార్గమే తలచబడడంవల్ల అదే మోక్షమార్గం అవుతుంది. ఎలా తలచబడుతోంది? అంటే, అన్ని ఉపనిషద్వాక్యాల్లోనూ, అర్చిస్సనే అగ్ని, సూర్యుడూ చెప్పబడిఉండడంవల్ల ఆమార్గమే తలంచబడుతోంది. కొన్ని ఉపనిషత్తుల్లో కొన్నింటిని చెప్పకుండా వదిలేయడమున్నా, కొన్ని ఉపనిషత్తుల్లో కొన్నింటిని అధికంగా చేర్చి చెప్పడం ఏమిటి

చెప్తుంది? అంటే మూడవఅధ్యాయంలో మూడోపాదమైన గుణోపసంహారపాదంలో ఒక ఉపనిషద్వాక్యంలో కొన్ని గుణాలు చెప్పకుండా వదలివేయబడడంవల్ల, మరో ఉపనిషద్వాక్యంలో అధికంగా చెప్పబడ్డ అదే విద్యతాలూకు గుణాలని, చెప్పకుండా వదిలివేయబడ్డదానితో చేర్చిచెప్పుకోవాలని చెప్పినట్లుగా అర్చిరాది మార్గంలోకూడా ఒకచోట ఎక్కువగా చెప్పబడ్డవాటిని తక్కువగా చెప్పబడ్డదానితో చేర్చుకోవాలి. ఇలా అన్ని ఉపనిషద్వాక్యాల్లోనూ చెప్పబడ్డ మోక్షమార్గం అర్చిరాదిమార్గమే అవడంవల్ల ఆమార్గంలోనే బ్రహ్మజ్ఞానులు అందరూ పిలవబడి వెళ్తున్నారని స్థిరపరచబడింది.

<u>*అర్చిరాద్యధికరణం సంపూర్ణం.*</u>

## *// వాయ్వధికరణమ్ // (4-3-2)*

### *సి.సూ. // వాయుమబ్దాదవిశేషవిశేషాభ్యామ్ //*

**వాయుమ్** = వాయువును, **అబ్దాత్** = సంవత్సరానికి తరువాతిదిగా (జ్ఞాని పొందగలడు) (ఎందుకంటే) **అవిశేషవిశేషాభ్యామ్** = సామాన్యంగానూ, ముఖ్యంగానూ (వాయువునే) చెప్పిఉండడంవల్ల.

*197. అర్చిరాదిప్రకరణే సామ్ని సంవత్సరాత్పరమ్।*
*ఆదిత్యః శ్రూయతేఽన్యత్ర దేవలోకశ్చ మారుతః॥*
**198. తయోర్మధ్యే శ్రుతావేతౌ భిన్నార్థావథవా మరుత్।*

***197-*198. అవతారిక.*** అర్చిరాదిగతిని చెప్పేటప్పుడు సామవేదానికి చెందిన ఛాందోగ్యంలో సంవత్సరానికి తరువాత ఆదిత్యుడు చెప్పబడుతున్నాడు. బృహదారణ్యకంలో దేవలోకం చెప్పబడుతోంది. కౌషీతకిలో అగ్నికి తరువాతవాయువు చెప్పబడుతోంది. సంవత్సరానికీ ఆదిత్యుడికీ మధ్యని చెప్పబడే ఈదేవలోకమూ, వాయువూ వేరువేరైనవా లేక వాయువుఒక్కటేనా? అనే సందేహంవచ్చినప్పుడు పూర్వపక్షసిద్ధాంతాలు క్రిందిప్రకారం ఉన్నాయి.

*పూ.198*. ఏక ఏవేతి విశయే, భిన్నార్థే శబ్దభేదతః॥*
*199. భిన్నార్థత్వే చోర్ధ్వశబ్దాత్ పఞ్చమ్యా చ తయోర్ద్వయోః।*
*సంవత్సరాదిత్యమధ్యే ప్రాప్తత్వాత్ శ్రుతిరీతితః॥*
*200. విశేషాభావతశ్చాసౌ విద్వాన్ గచ్ఛేత్ స్వకేచ్ఛయా।*

***198*-*200. పూర్వపక్షం.*** అర్చిరాదిగతిని చెప్పేటప్పుడు ఛాందోగ్యోపనిషత్తులో *"మాసేభ్య స్సంవత్సరం సంవత్సరాత్ ఆదిత్యమ్"* (ఛాం. 4-15-5) అని మాసానికీ ఆదిత్యుడికీ మధ్యని సంవత్సరం చెప్పబడుతోంది. బృహదారణ్యకంలో *"మాసేభ్యో దేవలోకం దేవలోకాదాదిత్యం"* (బృహ. 8-2-15) అని మాసానికీ ఆదిత్యుడికీ మధ్యన దేవలోకం చెప్పబడుతోంది. ఈవిధంగా, ఉన్నప్పటికీ, రెండింట్లోనూ చెప్పబడేది అర్చిరాదిగతే గనుక, ఒకదానిలో లేనిదాన్ని మరోదాంట్లో చేర్చుకోవాలి. కనుక, మాసానికీ ఆదిత్యుడికీ మధ్యని సంవత్సరాన్నీ, దేవలోకాన్నీ,చేర్చుకోవాలి. వీటిలో ఏది మొదట అనే ప్రశ్న వస్తోంది. వెనక చెప్పిన ఛాందోగ్యవాక్యంలో అర్చిస్సునించి అహస్సు, అహస్సునించి శుక్లపక్షం, శుక్లపక్షంనించి ఉత్తరాయణం అని మీదిమీది కాలాలని ఎక్కువచేస్తూ వెళ్ళింది. కనుక, ఉత్తరాయణానికి తరువాతిదిగా అధికకాలమైన సంవత్సరాన్నే పెట్టాలనీ, దాని తర్వాతే దేవలోకాన్ని పెట్టుకోవాలనీ తెలుస్తోంది. బృహదారణ్యకంలోనే మరోచోట *"యదా వై పురుషోఽస్మాత్ లోకాత్ ప్రైతి స వాయుమాగచ్ఛతి తస్మై స తత్రవిజిహీతే, యథా రథచక్రస్య ఖం తేన స ఊర్ధ్వమాక్రమతే, స ఆదిత్యమాగచ్ఛతి"* (బృహ. 7-10-1)

(ఈబ్రహ్మజ్ఞాని ఈలోకంనించి బయలుదేరుతున్నప్పుడు వాయువుని పొందుటున్నాడు. వాయువు రథచక్రంలో ఉన్న ఒక ద్వారాన్ని వీడు వెళ్ళడంకోసం తనవద్ద కల్పించుకుంటోంది. దానిమూలంగా వీడు మీదికి వెళ్ళి ఆదిత్యుడిని పొదుతున్నాడు) అని ఆదిత్యుడికి ముందు వాయువుని చెప్పియున్నది. కౌషీతకిలో *"స ఏతం దేవయానం మన్థానమాపద్య అగ్నిలోకమాగచ్ఛతి స వాయులోకం"* (కౌషీ. 1-3) అని అగ్నిలోకం అని చెప్పబడే అర్చిస్సుకి మీదని వాయులోకం చెప్పబడుతోంది. ఇలా ఉన్నప్పటికీ, ముందు ఎత్తుకున్న బృహదారణ్యకంలో *"తేన స ఊర్ధ్వమాక్రమతే స ఆదిత్యమాగచ్ఛతి"* అని వాయువుకి మీదుగా ఆదిత్యుడిని చెప్పిఉండడంవల్ల ఆదిత్యుడికి ముందుగానే వాయువుని చేర్చుకోవాలి. కనుక, సంవత్సరానికి తరువాత దేవలోకాన్నీవాయువునీ చేర్చాలని తేల్తోంది. ఈదేవలోకమూ, వాయువూ ఒక్కటేనా, వేరా? అని పరిశీలిస్తే, దేవలోకం వాయువు అన్నపదాలు వేరువేరుగా ఉండడంవల్ల ఈరెండూ వేరువేరనే నిర్ణయించాల్సిఉన్నది. ఇక వీటిలో ఏది ముందర, ఏది తరువాత ఉంచడం అనే ప్రశ్న వస్తోంది. ముందు ఎత్తుకున్న బృహదారణ్యకవాక్యంలో నున్న ఊర్ధ్వశబ్దంలోంచి వాయువుకి తరువాతిది ఆదిత్యుడిని పొందుతున్నట్టుగా తెలుస్తోంది. బ్రహదారణ్యకంలో *"దేవలోకాత్ ఆదిత్యం"* అని పంచమీవిభక్తివల్ల దేవలోకం తర్వాత ఆదిత్యుడిని పొందాలి అని తెలుస్తోంది. ఈవిధంగా వాయు, దేవలోకమనే రెండింటినీ ఆదిత్యుడికి ముందర చెప్పి ఉండడంవల్ల వీటిలో ఒకదాన్ని ముందరా, ఒకదాన్ని తర్వాతా చెప్పడం కుదరదు. ఇవన్నీ అర్చిరాదిగతిని చెప్పే వాక్యాలు. కనుక, సంవత్సరానికి తర్వాత బ్రహ్మజ్ఞాని దేవలోకం, వాయువు అనే రెండింటిలో ఏదోఒకదాన్ని తనిష్టంప్రకారంగా పొంది ఆతర్వాత ాదిత్యుడిని చేరుతున్నాడనే తీసుకోవాలి.

*సి.200*.* *నైవ సంవత్సరాదూర్ధ్వం వాయుం గచ్ఛేదసౌ పుమాన్॥*

*201.* *అవిశేషవిశేషాభ్యాం వాయోరేవేరితత్వతః।*
*దేవలోకపదం త్వత్ర దేవానాం లోక ఇత్యతః॥*

*202.* *సామాన్యేనాహ వాయుం తం "స వాయుమభిగచ్ఛతి"।*
*ఇతి వాయుపదం త్వత్ర తం విశేషేణ వక్తి చ॥*

*203.* *అతస్తాభ్యాం చ శబ్దాభ్యాం వాయురేవాభిధీయతే।*
*అతస్సంవత్సరాదూర్ధ్వం గచ్ఛేత్తం వాయుమేవ సః॥*

*204.* *ఆవాసభూతో దేవానాం వాయురిత్యుచ్యతే శ్రుతౌ।*
*"యోऽయం పవత' ఇత్యత్ర తస్మాదుక్తార్థసఙ్గతిః॥*

*॥ ఇతి వాయ్వధికరణమ్ ॥*

***200*-204. సిద్ధాంతం.*** ఈపూర్వపక్షం తప్పు. బ్రహ్మజ్ఞాని సంవత్సరానికి తర్వాత వాయువునే పొంది, ఆతర్వాత ఆదిత్యుడిని పొందుతున్నాడు అనే తీసుకోవాలి. ఎందుకంటే, *"దేవానాం లోకః"* అనే వ్యుత్పత్తివల్ల సామాన్యంగా దేవలోకశబ్దం వాయువునే చెప్తుంది. *"స వాయుమాగచ్ఛతి"* అనే బృహదారణ్యక వాక్యం ముఖ్యంగా రూఢిచేత వాయువుని చెప్తోంది. కౌషీతకిలో *"వాయులోకం"* అన్నది వాయువనే లోకం అని వాయువునే ముఖ్యంగా చెప్తోంది. ఇలా దేవలోకశబ్దంవల్లనూ, వాయుశబ్దంవల్లనూ క్రమంగా సామాన్యంగానూ, ముఖ్యంగానూ, వాయువు చెప్పబడడంవల్ల "సంవత్సరం తర్వాత వాయువు, ఆతర్వాత ఆదిత్యుడు" అనే అర్చిరాదిగతి క్రమం (వరస) తీసుకోతగినది. *"యోऽయం పవతే ఏష దేవానాం*

గృహాః" (జైమినీయ ఉపనిషద్బ్రాహ్మణం 3-1) (వీచేగాలి దేవతలకి స్థానమౌతుంది) అని మరో వేదవాక్యం దేవతలకి స్థానంగా వాయువుని చెప్పడం దీన్ని బలపరుస్తోంది. కనుక, దేవలోకం, వాయువూ ఒకటే అనీ, దాన్ని అర్చిరాదిగతిలో సంవత్సరానికీ ఆదిత్యుడికీమధ్యని తీసుకోవాలనీ స్పష్టమౌతోంది.

వాయ్వధికరణం సంపూర్ణం.

## // వరుణాధికరణమ్ // (4-3-3)

### సి.సూ. //తటితోఽధివరుణస్సమ్బన్ధాత్ // (4-3-3) (511)

***తటితః అధి*** = మెరుపుకిమీదుగా, ***వరుణః*** = వరుణుడు (అర్చిరాదిగతిలో అమర్చబడాలి); ***సంబన్ధాత్*** = (మెరుపుకీ, వరుణుడికీ మేఘంతో ఉండడం అనే) సంబంధం ఉన్నదిగనుక.

*205.* *ఛాన్దోగ్యాదిష్వర్చిరాదేరధ్వనః క్రమ ఈరితః।*
*తత్ర సంవత్సరాదూర్ధ్వం సిద్ధం వాయోర్నివేశనమ్॥*

*206.* *వాయోరూర్ధ్వం యథాపాఠం కిమేతే వరుణాదయః।*
*నివేశ్యా ఉత సర్వాన్తే తటితోఽధీతి చిన్తనే॥*

***205-206. అవతారిక.*** ఛాందోగ్యం బృహదారణ్యకం కౌషీతకి అనే మూడు ఉపనిషత్తుల్లో అర్చిరాదిమార్గంతాలూకు వరసక్రమం చెప్పబడిఉన్నది. అందులో ఇంతవరకూ అర్చిస్సనబడే అగ్ని, పగలు, శుక్లపక్షం, ఉత్తరాయణం, సంవత్సరం, వాయువు అనే క్రమం నిర్ణయించబడింది. కౌషీతకీ ఉపనిషత్తులో *"స ఏతం దేవయానం పన్థానం ఆపద్య అగ్నిలోకమాగచ్ఛతి, స వాయులోకం, స వరుణలోకం, స ఆదిత్యలోకం, స ఇన్ద్రలోకం, స ప్రజాపతిలోకం, స బ్రహ్మలోకం"* (ఆముక్తాత్మ అర్చిరాదిగతిలో అగ్నిలోకాన్నీ, వాయులోకాన్నీ, వరుణలోకాన్నీ, ఆదిత్యలోకాన్నీ, ఇంద్రలోకాన్నీ, ప్రజాపతిలోకాన్నీ, బ్రహ్మ(ప్రజాపతి)యొక్క లోకాన్నీ, బ్రహ్మలోకాన్నీ పొందుతున్నాడు) అని చెప్పబడిఉన్నది. వాయువుకి మీద ఇందులో చెప్పబడ్డ వరుణుడు మొదలైనవాళ్ళని అమర్చడమా, లేక బృహదారణ్యకంలోనూ ఛాందోగ్యంలోనూ చివరిదిగా కనబడే మెరుపుకిమీద వరుణుడు, ఇంద్రుడు, ప్రజాపతి అనేవాళ్ళని అమర్చడమా? అనే ప్రశ్న వచ్చినప్పుడు పూర్వపక్షసిద్ధాంతాలు ఈవిధంగా ఉంటాయి.

*పూ.207.* *కౌషీతక్యనుసారేణ వాయోరూర్ధ్వం ప్రచేతసః।*
*నివేశోఽతశ్చ వాయ్వర్కక్రమబాధాన్మరుత్వతః॥*

**208.* *ప్రజాపతేశ్చ తత్రైవ ప్రవేశ ఇతి చేన్న తత్।*

***207-*208. పూర్వపక్షం.*** అర్చిస్సుమొదలుకొని మెరుపువరకూ బృహదారణ్యకంలోనూ ఛాందోగ్యంలోనూ క్రమం చెప్పబడింది. ఆతర్వాత *:"తత్పురుషః అమానవః స ఏనాన్ బ్రహ్మ గమయతి"* అని విద్యుత్తనబడే మెరుపుకి చెందిన పురుషుడనే అమానవుడు బ్రహ్మంవద్దకు పిలుచుకొని వెళ్తున్నాడు అని చెప్పబడుతోంది. కనుక, మెరుపుకి తర్వాత వరుణుడు మొదలైనవాళ్ళని చేర్చడం కుదరదు. అందువల్ల కౌషీతకిలో చెప్పబడినట్టుగా వాయువుకి తర్వాతే వరుణుడిని చేర్చాలి. రెండుచోట్లా క్రమాన్ని మార్చడం న్యాయంగాదుగనుక కౌషీతకిలో ఆదిత్యుడికి తర్వాత చెప్పబడ్డ ఇంద్రప్రజాపతులనీ ఆదిత్యుడికి ముందు వరుణుడినమసరించి చేర్చాలి.

*సి. 208*.* *మేఘవర్తిత్వసమ్బన్ధాత్ విద్యుద్వరుణయోర్మిథః॥*

209. *విద్యుతోఽధి నివేశోఽస్య వరుణస్యోపపద్యతే।*
*తతః పశ్చాదిన్ద్రధాత్రోః నివేశో వరుణాదధి॥*
210. *పఠనాదాగన్తుకానామన్తే స్థాగ్యత్వతోఽపి చ।*
*ఏవం చాయం క్రమస్సిద్ధః ఆతివాహికసన్తతేః॥*
211. *అర్చిర్దినాద్యపక్షోదగయనాబ్దసమీరణాః।*
*సూర్యచన్ద్రతటిత్పాశిశక్రాబ్జప్రభవా ఇతి॥*

*॥ ఇతి వరుణాధికరణమ్ ॥*

***208*-211. సిద్ధాంతం. ఈపూర్వపక్షం తప్పు. మెరుపుకితరువాతే వరుణుడు మొదలైనవాళ్ళని చేర్చాలి. ఎందుకంటే,*** మెరుపూ, వరుణుడికి సంబంధించిన జలమూ, మేఘంలో ఉండడమనే సంబంధమున్నవని ప్రసిద్ధంగనుక కంటికి తెలిసే మెరుపుకి తర్వాత కంటికి తెలియని జలానికి అధిదేవతైన వరుణుడిని పెట్టుకోవాలి. ఆవరుణుడికి తర్వాత ఇంద్రుడినీ, బ్రహ్మనీ పెట్టుకోవడం ఉచితం. దాంతోబాటు *"ఆగన్తుకానాం అంతే నివేశః"* (చివరని వచ్చినవాళ్ళని చివరనే నిల్పోబెట్టాలి) అనే న్యాయంప్రకారం వరుణుడికి తర్వాత చెప్పబడ్డ దేవతలనాయకుడైన ఇంద్రుడినీ, అతనికి నాయకుడైన బ్రహ్మనీ, వరుణుడికి మీద చివరగా ఉంచడమే తగినది. పాఠక్రమంకంటే, అర్థక్రమం బలిష్ఠంగనుక ఇలాగే చెప్పుకోవాలి. అమానవుడు విద్యుత్పురుషుడైనప్పటికీ, అతనికీ బ్రహ్మనికీమధ్యలో ఇంద్రప్రజాపతులు రావడం ఈఅర్థక్రమాన్ని గమనించి పెట్టుకోవాలి. ఇలాగ, ఆతివాహికుల క్రమం క్రిందిప్రకారం ఏర్పడుతోంది. 1. అర్చిస్సు, 2. పగలు. 3. శుక్లపక్షం, 4. ఉత్తరాయణం, 5. సంవత్సరం, 6. వాయువు, 7. సూర్యుడు, 8. చంద్రుడు, 9. మెరుపు, 10. వరుణుడు, 11. ఇంద్రుడు, 12. బ్రహ్మ అనే గమనించవలెను.

*వరుణాధికరణం సంపూర్ణం.*

## ॥ ఆతివాహికాధికరణమ్ ॥ (4-3-4)

### సి.సూ. ॥ ఆతివాహికాస్తల్లిఙ్గాత్ ॥ (4-3-4) (512)

***ఆతివాహికాః*** = (అర్చిస్సు మొదలైనవాళ్లు బ్రహ్మజ్ఞానిని) పిలిచి తీసుకువెళ్ళే దేవతలే, ***తల్లిఙ్గాత్*** = పిలిచి తీసుకువెళ్ళేవాళ్లకి తగిన చిహ్నాలుండడంవల్ల.

212. *కిమర్చిరాదయో మార్గచిహ్నభూతా ఇమేఽథవా।*
*భోగభూమయ ఏతే కిం విదుషామాతివాహికాః॥*

***212. అవతారిక.*** అర్చిస్సు మొదలైనవి దారికి చిహ్నాలైనవా, లేక భోగాన్ని అనుభవించే స్థానాలా, లేక బ్రహ్మజ్ఞానిని బ్రహ్మందగ్గరకి పిలుచుకొని తీసుకువెళ్ళే దేవతలా అనే సందేహం వస్తే పూర్వపక్ష సిద్ధాంతాలు ఈక్రిందివిధంగా అమిరి ఉన్నాయి.

పూ.213. *చిన్తాయాం చిహ్నభూతాస్తే గ్రామాదీన్ప్రతి లౌకికః।*
*మార్గోపదేశ ఏవం హి దృశ్యతే కాలవాచినామ్॥*
214. *ఏతేషాం చిహ్నబావస్యాఽయోగాత్ స్యుర్భోగభూమయః।*
*అహరాదేరేత ఏవేత్యత్ర లోకత్వసంశ్రుతేః॥*
*215. *లోకశబ్దేనార్చిరాదీన్ పఠన్త్యేకే చ శాఖినః।*

213-*215. పూర్వపక్షం. (1) అర్చిస్సు మొదలైనవి మార్గానికి చిహ్నాలుగానున్నవే. "అర్చిస్సునించి అహస్సు, అహస్సునించి శుక్లపక్షం" అనే క్రమంలో బ్రహ్మజ్ఞాని వెళ్తున్నాడని ఉపదేశించడాన్ని చూస్తే ఇవి బ్రహ్మజ్ఞానివెళ్ళే దారికి చిహ్నాలేనని తెలుస్తోంది. లోకంలో తానువెళ్ళే ఊరికి మార్గం తెలియనివాడికి, దారి తెలిసినవాడు "ఇక్కడినుంచి బయలుదేరి, ఆచెట్టున్నచోటికీ, అక్కడినించి ఆనదిఉన్నచోటికీ, అక్కణ్ణించి దాన్ని దాటి వెళ్ళిన తర్వాత నువ్వు వెళ్ళవలసిన ఊరున్నది" అని దారిచూపడంలాటిదిగాదా ఈఉపదేశం ఉన్నది. (2) కాలవిశేషాలుగా ప్రసిద్ధిచెందిన పగలు, శుక్లపక్షం, మొదలైనవి వెళ్ళే మార్గంతాలూకు చిహ్నాలుగా ఉండడం కుదరదుగనుకనూ, వరుణుడు మొదలైనవాళ్ళని చిహ్నాలుగా చెప్పడం సాధ్యంగాదుగనుకనూ, అర్చిరాదులని భోగభూములనే తీసుకోవచ్చు. *"ఏత ఏవ లోకాః యదహోరాత్రాణి అర్ధమాసా మాసా ఋతవ స్సంవత్సరాః"* (రాత్రి, పగలు, పక్షాలు, మాసాలు, ఋతువులు, సంవత్సరాలు అనేవి లోకాలే అవుతాయి) అని వీటిని లోకాలుగా చెప్పబడిఉన్నాయిగదా. పైగా కౌషీతకిలో *"అగ్నిలోకమాగచ్ఛతి స వాయులోకం స వరుణలోకం"* (1-3) అని అగ్ని మొదలైనవాటిని లోకాలుగా చెప్పడాన్నీ చూస్తున్నాం. కనుక, ఇవి భోగభూములనే చెప్పుకోవచ్చు.

*సి.215*. నైవం మార్గాతివోఢారో నియుక్తాః పరమాత్మనా॥*

*216. గన్తుర్గమయితృత్వాత్మలిఙ్గతో విదుషోఽధ్వని।*
*"అమానవస్స ఏనాని"త్యుపసంహారవాక్యతః॥*

*217. వైద్యుతస్యాతివోఢృత్వదర్శనాత్ పూర్వవర్తినామ్।*
*ఇతరేషాం చావిశేషనిర్దిష్టానాం స ఏవ చ॥*

*218. అతివోఢృత్వసమ్బన్ధ ఇతి నిశ్చీయతే తతః।*
*భోగాభావాన్మార్గమధ్యే మార్గవోఢృత్వ ఏవ హి॥*

*219. లోకశబ్దో యుజ్యతేఽత్ర శబ్దాస్త్వేతేఽర్చిరాదయః।*
*తదాత్మభూతాశ్శంసన్తి దేవతా అభిమానినీః॥*

*215*-219. సిద్ధాంతం. ఈపూర్వపక్షాలు తప్పు.* అర్చిస్సు (అగ్ని) మొదలైనవాళ్లు పరమాత్మచేత నియమింపబడి బ్రహ్మజ్ఞానిని పిల్చుకొని వెళ్ళే (ఆతివాహికులు అనబడే) దేవతలనే తీసుకోవాలి. మార్గంలో నడిచే బ్రహ్మజ్ఞానిని ఆమార్గంలో పిలుచుకువెళ్ళే చిహ్నం ఇక్కడ తెలుస్తోందిగదా. ఎలా అంటే, *"తత్పురుషోఽమానవః స ఏనాన్ బ్రహ్మ గమయతి"* అని వెనక ఎత్తుకోబడ్డ ఉపనిషద్వాక్యంలో విద్యుత్పురుషుడైన అమానవుడు వీరిని బ్రహ్మాన్ని చేరుస్తున్నాడు అని చివరని చెప్పబడడంవల్ల, ముందర చెప్పబడ్డవాళ్ళనికూడా ఆన్యాయంప్రకారం ఆతివాహికులుగానే తీసుకోవాలి. *"సన్దిగ్ధేతు వాక్యశేషాత్"* (సందేహం ఉన్నప్పుడు వాక్యశేషంతో అర్థనిర్ణయం చెయ్యాలి) అనే పూర్వమీమాంసాన్యాయంకూడా దీన్నే బలపరుస్తోంది. పగలు, మొదలైన కాలాలనీ, వరుణుడు మొదలైన దేవతలనీ వెళ్ళేదారిగుర్తులుగా చెప్పసాధ్యంకానట్లే, భోగభూములనీ ఎప్పుడూ చెప్పడానికి వీల్లేదు. మధ్యలో బ్రహ్మజ్ఞానికి ఏభోగమూ ఉన్నట్టుగా తెలియలేదుగదా! అంచేత ఇక్కడ లోకశబ్దం మార్గంలో వెళ్ళేవాళ్లని చెప్తున్నట్లుగానే తీసుకోవాలి. అర్చిరాదులని దేవతలుగా ఎలా చెప్పవచ్చంటే, *"తం పృథివ్యబ్రవీత్"* (యజు 5-2) ( అతనిని భూమి అని చెప్పెను.) మొదలైనచోట్ల భూమిమొదలైన శబ్దాలు భూమిమొదలైనవాటిఅభిమానిదేవతలని చెప్పినట్లుగానే ఇక్కడ అర్చిరాది శబ్దాలు అగ్ని మొదలైనవాటికి

ఆత్మయైన అభిమానిదేవతలని సూచించినట్లుగా తీసుకోవాలి.

" *అవ.220.* *వైద్యుతస్యైవ పుంసోఽత్ర బ్రహ్మావాపకతాశ్రుతేః।*
*పరేషాం వరుణాదీనాం ఆతివాహికతా కథమ్॥*

***220. అవతారిక.*** విద్యుత్పురుషుడైన అమానవుడినే బ్రహ్మవద్దకి పిల్చుకొనివెళ్ళేవాడిగా ఉపనిషద్వాక్యం చెప్పడంవల్ల అతనికి తర్వాత చెప్పబడ్డ వరుణుడు, ఇంద్రుడు, బ్రహ్మ అనే ముగ్గురూ ఎలా ఆతివాహికులుగా అవడం సాధ్యం? అనే ప్రశ్నకి తరువాతి సూత్రం సమాధానాన్ని ఇస్తోంది.

*సి.సూ. ॥ వైద్యుతేనైవ తతస్తచ్ఛ్రుతేః॥ (4-3-5) (513)*

***తతః*** = మెరుపుతర్వాత ***వైద్యుతేన ఏవ*** = విద్యుత్పురుషుడైన అమానవునితోకూడానే (బ్రహ్మజ్ఞాని బ్రహ్మంవద్దకి వెళ్తున్నాడు) ***తచ్ఛ్రుతేః*** = బ్రహ్మవద్దకి పిలుచుకువెళ్ళేవాడిగా అమానవుడినే శ్రుతి చెప్పడంవల్ల.

*221.* *విద్యుతశ్చోర్ధ్వమేతేషాం గమనం వైద్యుతేన వై।*
*"స ఏనా"నితి తస్యైవ బ్రహ్మప్రాప్యకతాశ్రుతేః॥*

*222.* *అమానవస్య తస్యైవ పాశ్యాద్యాస్సహకారిణః।*
*తతోఽర్చిరాదయస్సర్వే విదుషామాతివాహికాః॥*

*॥ ఇత్యాతివాహికాధికరణమ్ ॥*

***221-222. సిద్ధాంతం.*** మెరుపుకి పైగా వైద్యుతపురుషుడితో కూడా బ్రహ్మాన్ని పొందేవరకూ జ్ఞాని వెళ్తున్నాడని *"స ఏనాన్ బ్రహ్మ గమయతి"*అనే వాక్యం చెప్పడంవల్ల, వరుణుడు మొదలైనవాళ్ళుకూడా ఆఅమానవపురుషుడితో కూడానే బ్రహ్మజ్ఞానిని తమతమ ఎల్లలవరకూ పిలుచుకొని వెళ్తున్నారని తీసుకోవాలి. ఆఅమానవపురుషుడికి వరుణుడు మొదలైనవాళ్ళు బ్రహ్మజ్ఞానిని పిలుచుకు వెళ్ళడంలో సహాయపడుతున్నారు. అందుచేత, అర్చిస్సు మొదలైన అందరూ బ్రహ్మజ్ఞానిని పిలుచుకువెళ్ళే ఆతివాహికులే అవుతారు.

*ఆతివాహికాధికరణం సంపూర్ణం.*

## *॥ కార్యాధికరణమ్ ॥ (4-3-5)*

*పూ.సూ. ॥ కార్యం బాదరిరస్య గత్యుపపత్తేః ॥ (4-3-6) (514)*

***బాదరిః*** = 'బాదరి" అనే ఆచార్యుడు, ***కార్యం*** = కార్యబ్రహ్మమైన బ్రహ్మను (ఉపాసించేవాడిని ఆతివాహికగణం పిలుచుకు వెళ్తున్నది అని భావిస్తున్నారు), ***అస్య*** = ఈ బ్రహ్మని ఉపాసించేవాడికే ***గత్యుపపత్తేః*** = (తాను ప్రాప్యాన్ని పొందడానికి) గమనం (వెళ్ళడం) తగియుండడంవల్ల.

*223.* *పూర్వం గమయితారస్తే ప్రోక్తా అర్చిర్ముఖాధ్వని।*
*నిరూప్యన్తేఽత్ర గన్తారః నిరస్య చ మతాన్తరమ్॥*

*224.* *అర్చిరాదిగణః కార్యముపాసీనాన్ చతుర్ముఖమ్।*
*కి నయత్యథవా బ్రహ్మధ్యాతౄ ా నేవోత తానపి॥*

**225.* *జీవం బ్రహ్మాత్మకత్వేనోపాసీనాం శ్చేతి సంశయే।*

***223-*225. అవతారిక.*** అర్చిరాదిగతిలో ఉపాసకుడిని పిల్చుకొని వెళ్లేవాళ్లనిగురించి వెనకటి

మూడు అధికరణాల్లో విచారింపబడింది. ఈఅధికరణంలో ఈఅర్చిరాదిగతిలో వెళ్ళేవారు ఎవరు? అనే విషయంలో తప్పుభావాలు పోగొట్టబడి, సరైన అర్థం నిర్ణయింపబడుతోంది. అర్చిరాదులనే ఆతివాహికగణం కార్యబ్రహ్మమైన చతుర్ముఖుడిని ప్రాప్యముగా ఉపాసించినవాళ్ళని తీసుకువెళ్తోందా, లేక బ్రహ్మాన్ని ప్రాప్యంగా ఉపాసించినవాళ్ళని మాత్రం తీసుకువెళ్తోందా, లేక వాళ్ళనీ, బ్రహ్మాన్ని అంతర్యామిగా గల జీవాత్మని ప్రాప్యంగా ఉపాసించినవాళ్ళనీ తీసుకువెళ్తోందా అనే సందేహం కలిగినప్పుడు రెండు పూర్వపక్షాలూ, సిద్ధాంతం ఈక్రిందివిధంగా ఉన్నాయి.

*పూ.225*. ఉపాసీనానేవ కార్యం నయతీత్యాహ బాదరిః॥*

*226. హిరణ్యగర్భోపాసీనస్యైవ గత్యుపపత్తితః।*
*సర్వత్రపూర్ణం తద్బ్రహ్మోపాసీనస్య తదాప్తయే॥*

*227. దేశాన్తరగతిర్నైవ యుక్తా ప్రాప్తత్వతస్సదా।*
*పరవిద్యా కార్యమత్రాऽవిద్యానాశనమేవ హి॥*

*228. పరిచ్ఛిన్నప్రదేశస్థప్రాప్తయే హి గతిర్మతా।*
*అతః కార్యోపాసితారం నయత్యర్చిర్ముఖో గణః॥*

***225*-228. బాదరి పూర్వపక్షం.*** 'కార్యబ్రహ్మమైన చతుర్ముఖుడిని ప్రాప్యంగా ఉపాసించినవాళ్ళనే ఆతివాహికగణం తీసుకువెళ్తోంది" అని "బాదరి" అనే ఆచార్యుడు భావిస్తున్నారు. ఎందుకంటే, హిరణ్య గర్భుడైన బ్రహ్మని ఉపాసించినవాళ్ళకే అతనిని పొందడానికి ఆతని లోకానికి వెళ్ళవలసిఉండడంచేత, గమనం తగినదౌతోంది. అంతటా నిండినటువంటి బ్రహ్మని ఉపాసించేవాడికి ఆబ్రహ్మమే తానుండేచోటనే పొందబడడంవల్ల ఆబ్రహ్మాన్ని పొందడానికి ఒకలోకానికి వెళ్ళవలసిన అవసరం లేదు. ఎప్పుడూ పొందబడే బ్రహ్మనిగురించిన అజ్ఞానాన్ని పోగొట్టడాన్నేగదా పరవిద్య సాధిస్తున్నది! ఒక పరిచ్ఛిన్నమైన లోకంలో ఉండే ఒకనిని పొందడానికిగదా గమనం అవసరమౌతోంది! అందుచేత అర్చిరాదిగణం కార్యబ్రహ్మమైన బ్రహ్మని ప్రాప్యంగా ఉపాసించినవాళ్ళనే తీసుకువెళ్తోంది అని తీసుకోవాలి.

### *పూ.సూ. ॥ విశేషితత్వాచ్చ ॥ (4-3-7) (515)*

***విశేషితత్వాత్ చ =*** (లోకసంబంధంచేతనూ, బహుత్వంచేతనూ, ఒకలోకంలో ఉండే బ్రహ్మవద్దకే తీసుకుపోతుందని) విశేషించబడి ఉండడంవల్లనూ.

*పూ.229. పురుషో మానసో బ్రహ్మలోకానితి బహూక్తితః।*
*లోకశబ్దాచ్చ ధాతారముపాసీనమమానవః॥*

*230. నయతీతి జ్ఞాప్యతేऽథ గతోऽర్చిర్ముఖమార్గతః।*
*ప్రజాపతేస్సభాం వేశ్మేత్యభిసన్ధత్త ఆత్మనః॥*

**231. వేధోన్తికగతిం తస్మాదర్చిరాదిర్నయత్యముమ్।*

***229-*231. బాదరి పూర్వపక్షం.*** *"పురుషో మానస ఏత్య బ్రహ్మలోకాన్ గమయతి"* (బృహ 8-2-15) అని అమానవుడు ఉపాసకుడిని తీసుకువెళ్ళడాన్ని చెప్పే వాక్యంలో 'లోక"శబ్దం ఉండడంవల్లనూ, 'లోకాన్' అని బహుత్వం ఉండడంవల్లనూ సత్యలోకంలో ఉండే బ్రహ్మని ఉపాసించేవాళ్ళనే అమానవుడు తీసుకువెళ్తున్నాడని తెలియజేస్తోంది. లోకశబ్దం ఒకలోకాన్నే ముఖ్యంగా

చెప్తుందిగదా! *"బ్రహ్మైవ లోకః బ్రహ్మలోకః"* అనే వ్యుత్పత్తిచేత తెలియబడే బ్రహ్మనే బ్రహ్మలోకం అని చెప్పి ఉండవచ్చు అని చూస్తే, "లోకాన్" అన్న బహువచనం కుదరదు. పైగా, సూత్రంలోనున్న చకారం మరొకహేతువునికూడా చూపుతోంది. *"ప్రజాపతేః సభాం వేశ్మ ప్రపద్యే"* (ఛాం. 8-14-1) అని ప్రజాపతియైన బ్రహ్మయొక్క రాజభవనాన్నీ, సభనీ వీడు పొందాలని అనుసంధించడాన్ని చెప్పడంవల్ల, ప్రజాపతిశబ్దంతో ప్రసిద్ధిపొందిన బ్రహ్మతాలూకు లోకానికే వీడిని అర్చిరాదిగణం తీసుకువెళ్తోంది అని తెలుస్తోంది.

***అవ.231*.*** ***నిశ్చితే సత్యేవమేనాన్ బ్రహ్మేత్యబ్జభువః కథమ్।***
***232.*** ***ఉక్తిర్నపుంసకబ్రహ్మశబ్దేనేత్యత్ర కథ్యతే।***

***231*-*232. అవతారిక.*** *"స ఏనాన్ బ్రహ్మ గమయతి"* అని అమానవుడు బ్రహ్మన్ని పొందించడాన్ని చెప్పే వేదవాక్యంలో బ్రహ్మని వస్తువుగా తీసుకుంటే నపుంసకలింగమైన బ్రహ్మశబ్దం కుదరదు. "బ్రహ్మణం గమయతి" అనిగదా ఉండాలి - అనే ప్రశ్నకి సమాధానం ఇస్తోంది తరువాత వచచే సూత్రం.

***పూ.సూ. ॥ సామీప్యాత్తు తద్వ్యపదేశః ॥ (4-3-8) (516)***

***సామీప్యాత్ తు = (బ్రహ్మ*** బ్రహ్మంనుండి మొదట పుట్టినవాడై, దానివల్లనే బ్రహ్మనికి) సమీపంలోనున్నవాడవడంవల్ల, ***తద్వ్యపదేశః =*** (అతడిని) బ్రహ్మం అనే (శ్రుతి చెప్తోంది)

***పూ.232*.*** ***విదాతుర్బ్రహ్మశబ్దోక్తిర్బ్రహ్మసామీప్యతో భవేత్॥***
****233.*** ***అస్య ప్రథమజత్వేన తత్సామీప్యం హి విద్యతే।***

***232*-*233. బాదరి పూర్వపక్షం.*** చతుర్ముఖబ్రహ్మని "బ్రహ్మ" అనే పదంతో వేదవాక్యం సూచించడం అతను బ్రహ్మనికిసమీపంలో ఉన్నవాడుగనుక అనిచెప్పుకోవాలి. బ్రహ్మమైన నారాయణుడి నుండి బ్రహ్మ మొదట పుట్టినవాడుగనుక అతను బ్రహ్మనికి సమీపంలోనున్నవాడుగదా!

***అవ.233*.*** ***ఆబ్రహ్మభువనాదిత్యాద్యుక్త్యా ప్రాప్తస్య వేధసమ్॥***
****234.*** ***అత్యాజ్యా పునరావృత్తిరిత్యత్రోత్తరముచ్యతే।***

***233*-*234. అవతారిక.*** *"ఆబ్రహ్మభువనాల్లోకాః పునరావృత్తినో ఽర్జున"* (గీత. 8-16) (అర్జునా! బ్రహ్మలోకం వరకూనున్న సంస్తలోకాలూ పునరావృత్తి(మళ్ళీ పుట్టడం) గలవే ్వుతాయి) అని బ్రహ్మయొక్కలోకానికి వెళ్లినవాళ్ళు మళ్ళీ పుట్టుకపొందుతారని చెప్పబడింది. కాని, *"ఏష దేవపథో బ్రహ్మపథః ఏతేన ప్రతిపద్యమానాః ఇమం మానవమావర్తం నావర్తన్తే"* (ఛాం. 4-15-6) ( ిది దేవమార్గం. బ్రహ్మమార్గం. ఈఅర్చిరాదిమార్గంద్వారా బ్రహ్మన్ని పొందేవాళ్ళు ఈలోకంలో మళ్ళీ పుట్టరు.) *"తయోర్ధ్వమాయన్ అమృతత్వమేతి"* (కఠ. 2-6-16) (ఆ అర్చిరాదిగతివల్ల మీదికి వెళ్ళేవాడు మోక్షాన్ని పొందుతున్నాడు) అనే వేదవాక్యాల్లో అర్చిరాదిగతిలో వెళ్ళినవాడికి తిరిగిరావడం లేదని చెప్పబడింది. కనుక, అర్చిరాదిగతిద్వారా వెళ్ళి పొందబడేవాడు బ్రహ్మనని చెప్పుకుంటే, వాడికి అపునరావృత్తిని చెప్పే వేదవాక్యాలు కుదరకుండా పోతున్నాయే అనే ఆక్షేపానికి సమాధానం చెప్తోంది తరువాత వచ్చే సూత్రం.

***పూ.సూ. ॥ కార్యాత్యయే తదధ్యక్షేణ సహాతః పరమభిధానాత్ ॥ (4-3-9) (517)***

***కార్యాత్యయే = కార్యమైన చతుర్ముఖబ్రహ్మలోకపు నాశం కలిగినప్పుడు, తదధ్యక్షేణ సహ =*** దాని నాయకుడైన బ్రహ్మతోబాటు ***అతః =*** ఆకార్యబ్రహ్మలోకంనించి ***పరం అభిధానాత్ =*** పరబ్రహ్మన్ని

(అక్కడున్న ఉపాసకుడు పొందుతున్నాడని) వేదవాక్యం చెప్పడంవల్ల (అర్చిరాదిగతిద్వారా వెళ్ళినవాడికి అపునరావృత్తి కుదురుతుంది).

పూ.234*. హిరణ్యగర్భప్రాప్తావప్యనావృత్తిశ్చ యుజ్యతే॥
235. కార్యవేధోలోకనాశే తదధ్యక్షేణ వేధసా।
విదుషోఽస్యాపి "తే బ్రహ్మ"త్యత్ర బ్రహ్మపిభాషణాత్॥

**234*-235. బాదరి పూర్వపక్షం.** అర్చిరాదిగతిలో బ్రహ్మని పొందినప్పటికీ, ఆగతికి చెప్పబడినటువంటి అపునరావృత్తి కుదురుతుంది. కార్యబ్రహ్మమైన బ్రహ్మ లోకాలు నశించేటప్పుడు ఆలోకాలకి నాయకుడైన బ్రహ్మతో అక్కడ బ్రహ్మోపాసనంచేసే బ్రహ్మవిద్యానిష్ఠుడు బ్రహ్మని పొందుతున్నాడుగనుక. " తే బ్రహ్మలోకే తు పరాన్తకాలే పరామృతాత్ పరిముచ్యన్తి సర్వే" (తై. నా. 10-22) (బ్రహ్మలోకంలో ఉన్న ఆపరబ్రహ్మోపాసకులు అందరూ బ్రహ్మయొక్క "పరం" అనే ఆయుష్కాలాంతంలో ఉపాసనబలంచేత బ్రహ్మలాగనే ముక్తిపొందుతున్నారు) అని ఈవిషయం వేదవాక్యంలోనూ చెప్పబడుతోంది. కనుక, అర్చిరాదిగతిలో బ్రహ్మని పొందినప్పటికీ, వాడికి అపునరావృత్తి చెప్పబడడం కుదురుతుంది.

(ఈసూత్రవ్యాఖ్యానంలో ఉదహరించబడిన శ్రుతివాక్యం ముండకోపనిషత్తులో(3-2-6)నూ, మ.నారా. లోనూ కూడా ఉన్నది. ఇక్కడ జైమిని ప్రకారం ఉటంకించబడింది. రామానుజులు ఈవాక్యానికి అర్థాన్ని ఇలా తీసుకున్నారు. "వాక్యపూర్వభాగంలో చెప్పబడిన బ్రహ్మని ఉపాసించేఉపాసకులు, బ్రహ్మ అనే లోకంలో ఉంటూ, అంతంలో పరమాత్మ కటాక్షంచేత ముక్తులై అమృతత్వాన్ని పొందుతున్నారు(వేదాంత దీపం-4-3-15) )

పూ.సూ. ॥ స్మృతేశ్చ ॥ (4-3-10) (518)

**స్మృతేః చ** = స్మృతినుండికూడా (ఈఅర్థం తెలుస్తోంది).

పూ.236. బ్రహ్మణా సహ తే సర్వే సంప్రాప్తే ప్రతిసఞ్చరే।
పరస్యాన్తే కృతాత్మానః ప్రవిశన్తి పరం పదమ్॥
237. ఇతి స్మృతిశ్చాయమర్థో జ్ఞాయతేతోఽర్చిరాదికః।
కార్యధ్యాత్రృగానేవ నయత్యేవం వదతి బాదరిః॥

**236-237. బాదరి పూర్వపక్షం.** **స్మృతినుండికూడా** ఈఅర్థం తేల్తోంది. అంటే, "బ్రహ్మణా సహ తే సర్వే సమ్ప్రాప్తే ప్రతిసఞ్చరే। పరస్యాన్తే కృతాత్మానః ప్రవిశన్తి పరం పదమ్॥"(కూర్మపురాణం 12-269) (బ్రహ్మలోకంలోనున్న ఆపరబ్రహ్మనిష్ఠులు అందరూ పరకాలం పూర్తైనప్పుడు మహాప్రళయం వచ్చినప్పుడు బ్రహ్మవిద్యపూర్తైనవాళ్ళై, బ్రహ్మతోకూడా పరమపదాన్ని పొందుతున్నారు) అనే కూర్మపురాణవచనంకూడా వెనకటి సూత్రంలో చెప్పిన అర్థాన్ని బలపరుస్తున్నది. కనక, ఇంతవరకూ "బాదరి" అనే ఆచార్యులు కార్యబ్రహ్మమైన బ్రహ్మను ప్రాప్యంగా ఉపాసించినవాళ్ళనే అర్చిరాదిగణం తీసుకువెళ్తోందని చెప్పినట్టైంది.

అవ. *238. అత్ర సూత్రత్రయేణాహ సిద్ధాన్తం జైమినిః స్వకమ్।

***238. అవతారిక.** ఇక జైమినిమహర్షి మూడు సూత్రాలతో తమ నిర్ణయాన్ని చెప్తున్నారు. (బాదరాయణులు దీన్నికూడా కొంతమట్టుకు ఖండించి, తరువాత తమ సిద్ధాంతాన్ని చెప్పడంచేత ఈజైమినిపక్షం రెండవ పూర్వపక్షంగా ఉన్నది)

### *పూ.సూ.// పరం జైమినిర్ముఖ్యత్వాత్// (4-3-11) (519)*

***పరం*** = పరబ్రహ్మాన్ని ఉపాసించేవాళ్ళనే అర్చిస్సు మొదలైన ఆతివాహికులు తీసుకువెళ్తున్నారు) అని ***జైమినిః*** = ***జైమిని మహర్షి (భావిస్తున్నారు), ముఖ్యత్వాత్*** = (బ్రహ్మశబ్దం పరమాత్మవిషయంలోనే) ముఖ్యమైనదిగనుక.

*238*.* *అర్చిరాదిః పరంబ్రహ్మధ్యాతౄనేవ నయత్యసౌ//*

*239.* *బ్రహ్మశబ్దస్య ముఖ్యత్వాత్ స ఏనానితి తత్ర వై।*
*గమనానుపపత్తిర్న పరస్య బ్రహ్మణస్సదా//*

*240.* *సర్వగత్వేపి విదుషో విశిష్టస్థానగస్య వై।*
*సర్వావిద్యానాశపూర్వబ్రహ్మప్తిపరశాస్త్రతః//*

***238*-243. జైమిని పూర్వపక్షం.*** అర్చిస్సు మొదలైన ఆతివాహికగణం పరబ్రహ్మాన్ని ఉపాసించేవాళ్ళనే తీసుకువెళ్తున్నది. *"స ఏనాన్ బ్రహ్మ గమయతి"* (ఛాం. 4-15-6)అని (ఆఅమానవుడు బ్రహ్మవిద్యానిష్ఠులని బ్రహ్మవద్దకు తీసుకువెళ్తున్నాడు) అనేవేదవాక్యంలోనున్న నపుంసకలింగమైన బ్రహ్మశబ్దం పరమాత్మనే ముఖ్యమైనదిగా చెప్తోందిగదా! "బ్రహ్మం అంతటా ఉన్నదిగనుక, దానిని పొందడానికి ఒకదేశవిశేషానికి వెళ్ళడం అవసరంలేదనే కారణంవల్ల ఇక్కడ బ్రహ్మశబ్దానికి ముఖ్యార్థాన్ని వదిలి 'బ్రహ్మ' అని అముఖ్యార్థాన్ని తీసుకుంటున్నాం" అని చెప్పడంకూడా కుదరదు. బ్రహ్మం అంతటా నిండిఉన్నప్పటికీ, అప్రాకృతమైన దివ్యదేశానికి జ్ఞాని వెళ్ళినతర్వాతనే వాడి కర్మలు నశించి బ్రహ్మనుభవం కలుగుతోంది అని శాస్త్రాలు చెప్పడంవల్ల బ్రహ్మజ్ఞాని బ్రహ్మాన్ని పొండానికి ఒకదేశవిశేషానికి వెళ్ళడంలో కుదరకపోవడం అంటూ ఏమీలేదు. కౌషీతకి, ఛాందోగ్యం మొదలైన ఎన్నో ఉపనిషత్తులు బ్రహ్మజ్ఞాని కర్మలు నశించినవెంటనే, ఒకదేశవిశేషానికి వెళ్తున్నట్లుగానూ, అక్కడినించి ఈలోకాలకి తిరిగిరావడం లేదనీఎన్నోచోట్ల చెప్తున్నాయిగదా! జ్ఞానికి తానున్నచోటుని వదిలి వెళ్ళడం లభించదనిన్నీ, తానున్నచోటనే అతను బ్రహ్మాన్ని పొందుతున్నాడనిన్నీ వచ్చే ఆక్షేపాలకి పరిహారం ఆసృత్యుపక్రమాధికరణంలో (4-2-5) ముందే చెప్పబడింది. 4-3-7 సూత్రంలో *"బ్రహ్మలోకాన్ గమయతి"* (బృహ. 8-2-15)అని అమానవుడు ఉపాసకుడిని తీసుకువెళ్ళడాన్ని చెప్పే వాక్యంలో లోకశబ్దం ఉండడంవల్లనూ, 'లోకాన్" అని బహువచనం ఉండడంవల్లనూ సత్యలోకంలో ఉండే బ్రహ్మని ఉపాసించేవాళ్ళనే అమానవుడు తీసుకువెళ్తున్నాడని తెలియజేస్తోందని చెప్పడం కుదరదు. '**నిషాదస్థపతి న్యాయం**"అనే పూర్వమీమాంసాన్యాయాన్ననుసరించి చూసినప్పుడు "బ్రహ్మలోకాన్" అన్నదానికి 'బ్రహ్మయొక్క లోకములు" అని షష్ఠీతత్పురుషసమాసం చెప్పుకోవడంకంటే, 'బ్రహ్మైవ లోకః - బ్రహ్మలోకః' (బ్రహ్మమనే లోకం బ్రహ్మలోకం) అని కర్మధారయసమాసం చెప్పుకోవడమే తగినది అని తెలుస్తోంది. బ్రహ్మం ఒక్కటే అని నిశ్చయమైనప్పుడు 'లోకాన్" అన్నప్పుడున్న బహువచనాన్ని "***అదితిః పాశాన్" (పూ.మీ. 9-3-5) అన్నప్పటిలాగే*** అర్థం ఉన్నది అని చెప్పుకోవాలి. పైగా "*బ్రహ్మలోకాన్*" అని బ్రహ్మయొక్క లోకాలనే చెప్పినప్పటికీ దాంతో చతుర్ముఖుడినే చెప్తున్నట్లుగా తీసుకోవాల్సిన అవసరం లేదు. పరిపూర్ణమై, అంతటా నిండినదై, అప్రతిహతసంకల్పం గల బ్రహ్మనికిన్నీ తన సంకల్పంచేతనే ఎప్పుడూ ఉండేటటువంటి అప్రాకృతలోకాలు ఉన్నాయి అనడానికి ***"అనుత్తమేషు ఉత్తమేషు లోకేషు"*** (ఛాం.) మొదలైన ప్రమాణాలున్నాయిగదా.

పూ.సూ. ॥ దర్శనాచ్చ ॥ (4-3-12) (520)

**దర్శనాత్ చ** = (అర్చిరాదిమార్గంలో వెళ్ళినవాడికి పరబ్రహ్మప్రాప్తిని) శ్రుతి చెప్పడంవల్లనూ (ఆతివాహికగణం బ్రహ్మోపాసకులనే తీసుకు వెళ్తోంది)

**244.** అస్మాచ్ఛరీరాదిత్యాదిశ్రుతిరర్చిర్ముఖాధ్వనా।
గతస్య పరబ్రహ్మప్రాప్తి దర్శయతి స్ఫుటమ్॥

**244. జైమిని పూర్వపక్షం.** *"ఏష సంప్రసాదః అస్మాత్ శరీరాత్ సముత్థాయ పరం జ్యోతిరుపసంపద్య - స్వేనరూపేణ అభినిష్పద్యతే"* (ఛాం. 8-3-4) (ఈజీవుడు ఈశరీరంలోంచి బయలుదేరి (అర్చిరాది మార్గంలో) పరమాత్మవస్తువుని పొంది తనస్వరూపం ప్రకాశించడాన్ని పొందుతున్నాడు) అని సుషుమ్నానాడిద్వారా బైటికి బయలుదేరి అర్చిరాదిగతిలో వెళ్ళేవాడు పరమాత్మని పొందుతున్నాడు అని స్పష్టంగా వేదవాక్యం చెప్పడంచేత, అతను చతుర్ముఖుడినే పొందుతున్నాడు అని బాదరి చెప్పడం తప్పే అవుతుంది.

పూ.సూ. ॥ న చ కార్యే ప్రత్యభిసన్ధిః ॥ (4-3-13) (521)

**ప్రత్యభిసన్ధిః చ** = (ప్రజాపతియొక్క సభని పొందుతున్నాను)అనే అనుసంధానంకూడా, **న కార్యే** = కార్యబ్రహ్మమైన చతుర్ముఖుడి విషయమైనదిగాదు.

**245.** 'ప్రజాపతేస్సభాం వేశ్మేతీయం ప్రత్యభిసన్ధివాక్"।
హిరణ్యగర్భే కార్యే న, "ధూత్వే"త్యాదిశ్రుతౌ స్ఫుటమ్॥

**246.** అభిసంభావ్యలోకస్యాకృతకత్వాభిధానతః।
"యశోహ"మితి సర్వాత్మత్వాభిసన్ధానతోऽస్య చ॥

245-**247. జైమిని పూర్వపక్షం.** 4-3-7వసూత్రంలో *"ప్రజాపతేః సభాం వేశ్మ ప్రపద్యే"* (ఛాం. 8-14-1) అనే వేదవాక్యంలో 'ప్రజాపతియైన బ్రహ్మయొక్కరాజగృహాన్నీ, సభనీ పొందుతున్నాను" అని ఉపాసకుడు అనుసంధించడంవల్ల ఆతివాహికులు బ్రహ్మలోకానికే వాడిని తీసుకువెళ్తున్నారని చెప్పడమూ తప్పే. ఇక్కడ 'ప్రజాపతి" అన్నది బ్రహ్మన్నే అవుతుంది కార్యబ్రహ్మమైన బ్రహ్మనిగాదు. *"అశ్వ ఇవ రోమాణి విధూయ పాపం చంద్ర ఇవ రాహోర్ముఖాత్ ప్రముచ్య। ధూత్వా శరీరమకృతం కృతాత్మా బ్రహ్మలోక మభిసంభవామి॥* (ఛాం. 8-13-1) (గుఱ్ఱం వెంట్రుకలను దులుపుకున్నట్లును, చంద్రుడు రాహువునోట్లోంచి విడిపించుకున్నట్లున్నూ, శరీరాన్ని విదల్చుకొని కృతార్థుడినై, నిత్యమైన బ్రహ్మలోకాన్ని పొందుతున్నాను.) అన్న పొందబోయేలోకం నిత్యమైన బ్రహ్మయొక్క లోకం అని చెప్పిఉండడంవల్ల నశించేదైన చతుర్ముఖబ్రహ్మయొక్క లోకాన్ని వీడు పొందలేదు. అన్నిపాపాలనుంచీ శరీరంనించీ విముక్తుడయినట్లుగా స్వష్టంగా చెప్పిఉండడంవల్లనూ పరమాత్మని ఉపాసించేవాళ్ళనే అర్చిరాదిగణాలు తీసుకువెళ్తున్నాయి అని తేల్తోంది. *"ప్రజాపతిశ్చరతి గర్భే అన్తః"* (పు.సూ) (సమస్తజీవులకీ పతియైన నారాయణుడు జీవుల హృదయంలో వేంచేసియున్నాడు)అని నారాయణానువాకంలో "ప్రజాపతి"శబ్దం పరమపురుషుడివిషయంలో వ్యవహరించబడడాన్ని చూడవచ్చు. *"పతిం విశ్వస్యాత్మేశ్వరమ్'* (తై.నా. 11) అని తనకితానే ఈశ్వరుడై, సమస్తలోకానికీ పతిగానున్నవాడు నారాయణుడే అని ఘంటాపథంగా చెప్పబడుతోందిగదా! పైగా *"ప్రజాపతేః సభాం వేశ్మ ప్రపద్యే"* (ఛాం. 8-14-1)అనే వాక్యానికి తరువాతిదిగా *"యశోహం భవామి బ్రాహ్మణానాం యశో రాజ్ఞాం యశో విశాం యశోహం అనుప్రాపత్తి*

సహాఽహం యశసాం యశః"(ఛాం. 8-14-1) (నేను బ్రాహ్మణులకీ, క్షత్రియులకీ, వైశ్యులకీ ఆత్మగానున్నాను. ఇది ఎలాగ అంటే, నేను యశస్సే రూపుదాల్చిన పరమాత్మ నాకు ఆత్మగా సాక్షాత్కరించి ఉన్నాను. కనుక, పరమాత్మరూపుడినైన యశస్సు అనబడే జీవాత్మలకి ఆత్మగా ఉన్నాను) అని ఉపాసకుడుతనని సర్వాత్మగా అనుసంధించడంవల్లనూ, బ్రహ్మన్నే ఉపాసించినవాళ్ళనే అర్చిరాదిగణాలు తీసుకువెళ్తున్నాయని నిర్ధారణ అని జైమిని మహర్షి భావిస్తున్నారు.

*248. అత్ర స్వసిద్ధాన్తమాహ భగవాన్ బాదరాయణః।

*248. **అవతారిక.** ఇక సూత్రకారులైన భగవాన్ బాదరాయణులు ఈవిషయంలో తమసిద్ధాంతాన్ని రెండు సూత్రాల్లో చూపుతున్నారు.

సి.సూ. ॥ అప్రతీకాలమ్బనాన్నయతీతి బాదరాయణః, ఉభయథాచ దోషాత్ తత్క్రతుశ్చ ॥

(4-3-14) (522)

**అప్రతీకాలమ్బనాత్** = బ్రహ్మంతాలూకు అవయవమైన చిదచిత్తులని ప్రాప్యంగా ఉపాసించని వాళ్ళని (అంటే, బ్రహ్మన్ని ప్రాప్యంగా ఉపాసించేవాళ్ళనీ, బ్రహ్మన్ని అంతర్యామిగాగల తమ ఆత్మని ప్రాప్యంగా ఉపాసించేవాళ్ళైన పంచాగ్నివిద్యానిష్ఠులనీ), **నయతి ఇతి** = (అర్చిరాదిగణాలు ) తీసుకువెళ్తున్నాయనిన్నీ **బాదరాయణః** = బాదరాయణులు (భావిస్తున్నారు) **ఉభయథా చ దోషాత్** = (ఈవిధంగా తీసుకోని) బాదరిపక్షం, జైమిని పక్షం అనే రెండు పక్షాల్లోనూ దోషాలుండడంవల్ల , **తత్క్రతుః చ** = "ఉపాసించినవిధంగానే ఫలం" అని చెప్పే తత్క్రతున్యాయంకూడా (దీనినే బలపరుస్తోంది)

249. ఇత్యేవం భగవానార్యో మన్యతే బాదరాయణః।
బ్రహ్మదృష్ట్యాఽథవాతత్ద్రూపేణోపాసతేఽఖలమ్॥

250. చిదచిద్వస్తుజాతం యే ప్రతీకాలమ్బనా ఇమే।
ధ్యాయన్తి యే పరం బ్రహ్మ యే చాత్మానముపాసతే॥

251. బ్రహ్మాత్మకం వినిర్ముక్తం ప్రకృత్యా ద్వివిధా ఇమే।
అప్రతీకాలమ్బనాఖ్యాః ఇమానుభయథాస్థితాన్॥

252. నయత్యర్చిముఖస్తాన్న ప్రతీకాలమ్బనాన్ క్వచిత్।
కార్యపక్షే "పరం జ్యోతి"రిత్యాదిశ్రుత్యసఙ్గతిః॥

253. పరమేవేతి నియమే "తట్య ఇత్థ"మితి శ్రుతిః।
కుప్యేత్ పక్షద్వయే దోషో నయతి ద్వివిధాన్ తతః॥

254. అత్రాయమర్థస్సిద్ధస్స్యాత్ తత్క్రతున్యాయతోఽపి చ।
ఉపాస్తౌ యాదృశం రూపం ప్రాప్యం తాదృశమేవ హి॥

255. పఞ్చాగ్నివిద్యానిష్ఠాస్తే స్వరూపం శుద్ధమాత్మనః।
"యఆత్మనీ"త్యవగతబ్రహ్మాత్మకముపాసతే॥

256. యతస్తేషామర్చిరాదిగమనం శ్రూయతే శ్రుతౌ।
గతస్య తేన బ్రహ్మప్తిరనావృత్తిశ్చ కథ్యతే॥

257. ప్రతీకాలమ్బనానాం తు ద్వివిధోపాస్త్యభావతః।

*అచిన్మిశ్రోపాసనాచ్చ తత్క్రతున్యాయతో నహి॥*

*258.* *అర్చిరాదిగతిర్బ్రహ్మసంప్రాప్తిరత ఏవ చ।*
*ఉక్తన్యాయాదేవ తేషామవర్జ్యా పునరాగతిః॥*

*259.* *పఞ్చాగ్న్యుపాసనే జీవో విశేష్యో యత ఏవహి।*
*తన్నిష్ఠానాం మార్గమధ్యే కైవల్యప్రాప్తిరిష్యతే॥*

*260.* *యథాకాలం చ తత్స్థానాత్ ఊర్ధ్వమర్చిర్ముఖా గతిః।*
*బ్రహ్మప్రాప్తిరనావృత్తిస్సిధ్యత్యేషాం ప్రమాణతః॥*

***249-260.*** ***సిద్ధాంతం.*** "అర్చిస్సు' మొదలైన ఆతివాహికగణం ప్రతీకాలని ప్రాప్యంగా ఉపాసించనివాళ్ళని తీసుకువెళ్తోంది అని బాదరాయణులనే ఆచార్యులు భావిస్తున్నారు. ప్రతీకమంటే - అవయవం. బ్రహ్మంతాలూకు అవయవమైన చిత్తు, అచిత్తూ ప్రతీకాలవుతున్నాయి. వాటిని ఉపాసించినవాళ్ళు ఎన్నో రకాలున్నారు. ఛాందోగ్యంలో భూమవిద్యాప్రకరణంలో నామంతో మొదలుబెట్టి, ఆశవరకూనున్నఅచిద్వస్తువులనీ, "ప్రాణం' అనబడే చిద్వస్తువునీ ప్రాప్యంగా ఉపాసించినవాళ్లుగా చెప్పబడ్డవాళ్లే ప్రతీకోపాసకులైనవాళ్ళు. వీళ్ళున్నూ "సింహో దేవదత్తః" అని దేవదత్తుడిని సింహంగా భావించి ఉపాసించడంలాగ ఈనామం మొదలు ప్రాణంవరకూ ఉన్న చిదచిద్వస్తువులని బ్రహ్మం అని బావించి (బ్రహ్మదృష్టితో) ఉపాసించేవాళ్లు అనీ, ఈవస్తువులని అలా బ్రహ్మంగా భావించకుండా సాక్షాత్తూ ప్రాప్యంగా ఉపాసించేవాళ్ళనీ రెండురకాలుగాఉన్నారు. 'నామం"మొదలు ఆశవరకూ ఉన్న అచిద్వస్తువులని ఈవిధంగా రెండురకాల్లోనూ ఉపాసించేవారికీ, అచిత్తైన దేహంతో చేరిన ప్రాణం అనబడే జీవుడిని ఈవిధంగా రెండురకాలుగానూ ఉపాసించేవాళ్ళకీ ఉపనిషత్తుల్లో అల్పాస్థిరఫలాలే చెప్పబడ్డాయి. ప్రకృతినించి వదిలిపెట్టబడిన ప్రాణం అనే జీవుడిని బ్రహ్మం అని భావించి ఉపాసించేవాడికిన్నీ, ఇలా భావించి ఉపాసించినవాళ్ళకితగిన అల్పాస్థిరఫలమే లభిస్తోంది. "ప్రాణం " అనబడే ప్రకృతినించి విడివడ్డ ఈకేవలాత్మని బ్రహ్మదృష్టిలేకుండా సాక్షాత్తూ ప్రాప్యంగా ఉపాసించినవాడే కేవలాత్మోపాసకుడు లేదా కైవల్యనిష్ఠుడు అనబడుతున్నాడు. వాడికి నిత్యమైఉన్నప్పటికీ, బ్రహ్మానుభవంకంటే తక్కువదైన స్వాత్మానుభవమే ప్రకృతిమండలాన్నిదాటి విరజకి ఆవలి ఒడ్డుననున్న ఒకచోట లభిస్తోందని శ్రుతిస్మృతులు చెప్తున్నాయి. వీళ్ళందరూ బ్రహ్మయొక్క అవయవమైన చిదచిత్తుల్లో ఒకదాన్ని ప్రాప్యంగా ఉపాసించే వాళ్ళవడంవల్ల ప్రతీకాలంబనులు అనబడుతున్నారు. వీళ్ళకి బ్రహ్మప్రాప్తీ, అర్చిరాదిగతీ లభించవు. "*తద్య ఇత్థం విదుః యే చేమేఽరణ్యే శ్రద్ధా తప ఇత్యుపాసతే. తేఽర్చిషమభిసమ్భవన్తి*" (ఛాం. 5-10-1) అనే వేదవాక్యంలో బ్రహ్మన్ని అంతర్యామిగా గల తమఆత్మని ప్రాప్యంగా ఉపాసించే పంచాగ్నివిద్యానిష్ఠులైన బ్రహ్మాత్మక స్వాత్మోపాసకులకీ అర్చిరాదిగతి ఉన్నదని చెప్పబడుతోంది. "*స ఏనాన్ బ్రహ్మ గమయతి*"అనే వాక్యంలో వీళ్ళకి బ్రహ్మప్రాప్తి ఉన్నదనిన్నీ చెప్పబడుతోంది. బ్రహ్మమైన అవయవిని తమ ఉపాసనలో విశేషణంగా తీసుకున్నవాళ్ళు పంచాగ్నివిద్యానిష్ఠులు. బ్రహ్మమనే అవయవిని తమ ఉపాసనంలో విశేష్యంగా తీసుకున్నవాళ్ళు బ్రహ్మనిష్ఠులు ఈఇద్దరూ బ్రహ్మంతాలూకు ్వయవమాత్రమైన ప్రతీకాలని ప్రాప్యంగా ఉపాసించకుండా అవయవియైన పరిపూర్ణబ్రహ్మన్నే ముఖభేదేన ప్రాప్యంగా ఉపాసించే వాళ్లవడంవల్ల అప్రతీకాలంబనులు అనబడుతున్నారు. ఈరెండురకాలవాళ్ళనీ అర్చిరాదిగణం బ్రహ్మవద్దకి తీసుకుపోతుంది అన్నది బాదరాయణుల సిద్ధాంతం.

ఇలా తీసుకోని బాదరిపక్షంలోనూ, జైమిని పక్షంలోనూ దోషాలున్నాయి. హిరణ్యగర్భుడిని ఉపాసించేవాళ్ళనే అర్చిరాదిగణం తీసుకువెళ్తోంది అనే బాదరిపక్షాన్ని అంగీకరించినట్లైతే ***"అస్మాచ్ఛరీరాత్ సముత్థాయ పరంజ్యోతిరుపసంపద్య స్వేన రూపేణాభినిష్పద్యతే"*** (ఛాం.8-3-4) [ఈజీవుడు ఈశరీరంలోంచి వెలువడి పరంజ్యోతియైన పరమాత్మని పొంది తన స్వస్వరూపప్రకాశాన్ని పొందుతాడు.] అని వీడికి పరబ్రహ్మప్రాప్తిని చెప్పే ఇటువంటి ఎన్నో వేదవాక్యాలు విరోధిస్తాయి. పరబ్రహ్మన్ని ఉపాసించేవాళ్ళనిమాత్రం అర్చిరాదిగణం తీసుకువెళ్తోంది అనే జైమినిపక్షాన్ని అంగీకరించినట్లైతే, ***"తద్య ఇత్థం విదుః యే చేమేఽరణ్యే శ్రద్ధా తప ఇత్యుపాసతే. తేఽర్చిషమభిసమ్భవన్తి"*** (ఛాం. 5-10-1) (జీవాత్మస్వరూపాన్ని ఈపంచాగ్నివిద్యలో చెప్పినప్రకారం ఎవరు ఉపాసిస్తున్నారో వాళ్ళున్నూ, వాళ్ళకంటే శ్రద్ధగా తపశ్శబ్దంతో చెప్పబడ్డ బ్రహ్మన్ని ఉపాసిస్తున్నారో, వాళ్ళున్నూ, అర్చిరాదిగతిని పొందుతున్నారు) అని పంచాగ్నివిద్యానిష్ఠులనీ బ్రహ్మోపాసకులనీ అర్చిరాదిగణం తీసుకు వెళ్తోందనిచెప్పే వేదవాక్యం విరోధిస్తుంది. కనుక, బాదరి, జైమిని అనేఇద్దరిపక్షాల్లోనూ దోషాలున్నాయి. ఇలా "సకలకల్యాణగుణోపేతుడైన పరమాత్మకి శరీరమైనది ఈఆత్మ" అని బ్రహ్మన్ని అంతర్యామిగాగల తన ఆత్మని ప్రాప్యంగా ఉపాసించే పంచాగ్నివిద్యానిష్ఠులు, 'నాఆత్మకి అంతర్యామిగాఉన్నవాడు సకలకల్యాణగుణోపేతుడైన పరమాత్మ' అని బ్రహ్మన్ని ప్రాప్యంగా ఉపాసించే బ్రహ్మనిష్ఠులూ అనే రెండువిధాలైన ఉపాసకులనీ అర్చిరాదిగణం తీసుకువెళ్తోంది అని తీసుకోవాలి.

ఇక "జీవాత్మని ఉపాసించేవాళ్ళకి అర్చిరాదిగతీ, పరబ్రహ్మప్రాప్తీ ఎలా లభిస్తాయి" అనే ప్రశ్న వస్తోంది. ఇక్కడ పంచాగ్నివిద్యానిష్ఠులు ***"తద్య ఇత్థం విదుః"*** అనిజీవాత్మని ఉపాసించేవాళ్ళుగా చెప్పబడ్డప్పటికీ వాళ్ళకి అర్చిరాదిగతినీ, దానికే చెందిన బ్రహ్మప్రాప్తినీ సంసారానికి తిరిగిరాకపోవడమున్నూ వేదవాక్యంలోనే చెప్పబడిఉన్నది. ***"యథా క్రతురస్మిన్ లోకే పురుషో భవతి తథా ఇతః ప్రేత్య భవతి"*** (ఛాం. 3-14-1) (ఈలోకంలో మనుష్యుడు ఎలా ఉపాసిస్తున్నాడో అలాగే ఈలోకంనించి మరణించినతర్వాత అతను ఫలాన్నిపొందుతున్నాడు) అనే తత్క్రతున్యాయంవల్ల ఈపంచాగ్నివిద్యానిష్ఠుడికి ఇలా బ్రహ్మప్రాప్తిచెప్పబడి ఉండడంవల్ల వీడు బ్రహ్మన్ని అంతర్యామిగాగల తన ఆత్మనే ప్రాప్యంగా ఉపాసిస్తున్నాడని నిర్ణయిస్తున్నాం. ***"య ఆత్మని తిష్ఠన్ ఆత్మనోఽన్తరః, యమాత్మా న వేద, యస్య ఆత్మా శరీరం య ఆత్మానమన్తరో యమయతి"*** (బృహ. 5-7-2) (ఎవడు ఆత్మకి బైట, లోపల వ్యాపించి ఉన్నాడో, ఎవనిని ఆత్మతెలుసుకోలేదో, ఎవనికి ఆత్మ శరీరమో, ఎవడు ఆత్మని లోపలప్రవేశించి నియమిస్తున్నాడో) అని ఆత్మస్వరూపం పరమాత్మని అంతర్యామిగా గలదిగా వేదవాక్యాల్లో చెప్పబడడంవల్ల ప్రకృతినించి విడిపడి, జీవాత్మని యథాతథంగా ఉపాసించే పంచాగ్నివిద్యానిష్ఠుడు పరమాత్మని అంతర్యామిగా గలదిగానే తన ఆత్మని ఉపాసిస్తున్నాడని తేల్తోంది. ప్రతీకాలంబనులు ఆరువిధాలుగా ఉన్నవాళ్ళు. వాళ్ళు 1. భూమాధికరణవిషయవాక్యంలో ఎత్తుకోబడ్డ నామం మొదలుగా ఆశాపర్యంతంగా ఉన్న అచేతనం ఒకదాన్ని ప్రాప్యంగా ఉపాసించేవాళ్ళు. 2. ఆవాక్యంలోనున్న ప్రాణం అనబడే కేవలాత్మని ప్రాప్యంగా ఉపాసించేవాళ్ళు, 3. అచిత్తుతో చేరిన ఆత్మని ప్రాప్యంగా ఉపాసించేవాళ్ళు. 4, 5, 6. వెనక చెప్పిన అచేతనాన్నీ, కేవలాత్మనీ "బ్రహ్మం" అనే భావన తెచ్చిపెట్టుకొని ఉపాసించేవాళ్ళు. (4,5,6) ఉపాసకులు బ్రహ్మంకానిదాన్ని బ్రహ్మంగా భావించి ఉపాసిస్తున్నారుగనుక, వాళ్ళకి అస్థిరమై, అత్యల్పమైన ఫలాలే లభిస్తాయి. మొదటి ఉపాసకుడైన అచేతనాన్ని ఉపాసించేవాడికీ, మూడోవాడైన అచిత్సంసృష్ట జీవోపాసకుడికిన్నీ, అచేతనం అస్థిరమూ,

అల్పమూ అయినందువల్ల అస్థిరమూ, అల్పమూ అయిన ఫలాలే లభిస్తాయి. రెండోరకమైన ఉపాసకులు నిత్యమైన కేవలాత్మని ఉపాసించడంచేత నిత్యమైన ఫలం లభించినప్పటికీ, అణువైన తనఆత్మని ప్రాప్యంగా ఉపాసించడంవల్ల, బ్రహ్మానుభవంకంటే అల్పమైన కేవలాత్మానుభవమే లభిస్తుంది. ఈవిషయాలన్నీ "ఉపాసించినప్రకారమే ఫలం" అని చెప్పే 'తత్క్రతు" న్యాయంవల్ల సిద్ధిస్తోంది. ప్రకృతినించి విడివడ్డ కేవలాత్మ నిత్యమైనదిగనుక, దాన్ని ఉపాసించే కైవల్యనిష్ఠులు మరోగతిలో విరజని దాటి నిత్యవిభూతిని పొంది, బ్రహ్మనిష్ఠులు మహానందాన్నిపొందే పరమపదానికి బైటనే విరజాతీరంలో తమ కేవలాత్మస్వరూపాన్ని నిత్యంగా అనుభవిస్తూంటారనిన్నీ, వాళ్ళకి బ్రహ్మనిష్ఠులకితగిన బ్రహ్మానుభవమో, ఐశ్వర్యార్థులకి తగిన అచిదనుభవమో, తరువాత వచ్చే అనంతకాలంలోనూ లభించదనిన్నీ దివ్యప్రబంధవ్యాఖ్యాతలైన పూర్వాచార్యులందరూ భావించేరు. వీరు ప్రీతితో భావించిన ఈపక్షం, శ్రుతులకీ, గీతకీ, గీతాభాష్యానికీ, దివ్యప్రబంధాలకీ వాటికి పిళ్ళాన్ మొదలైన వారు సాయించిన వ్యాఖ్యానాలకీ స్మృతి, ఇతిహాస, పురాణ వచనాలకీ ఆగమాలకీ బ్రహ్మసూత్ర శ్రీభాష్య దీప సారాలకీ, యుక్తులకీ, మిగతా అనేకపూర్వాచార్యశ్రీసూక్తులకీ, అత్యనుగుణమైనది అనే విషయం మన (ఎనిమిదోఅధ్యాయవ్యాఖ్యానంలోనూ, యతీంద్రమతదీపికావివరణంలోనూ జోడింపబడ్డ) కైవల్య సిద్ధాంజనంలో వివరంగా నిరూపించబడింది. అది ఇక్కడ అనుసంధానించతగినది. శ్రీవేదాంతదేశికులు "ప్రాణం'అనబడే కేవలజీవుడిని ఉపాసించేవాడికి ప్రకృతిమండలంలోపలనే కేవలాత్మానుభవం కలుగుతుంది అని చెప్పేరు. బ్రహ్మాత్మకమైన తన ఆత్మని ఉపాసించే పంచాగ్నివిద్యానిష్ఠుడు జీవుడిని విశేష్యంగా తీసుకొని ఉపాసించడంవల్ల వాడికి ప్రకృతిమండలంలోగాని, అర్చిరాదిమార్గమధ్యంలోగాని కేవలాత్మా నుభవం కొంచెం కాలం కలుగుతోందనిన్నీ, అది పూర్తైనతర్వాత అతను అర్చిరాదిగతిలో మళ్లీవెళ్లి పరమ పదంలో పరబ్రహ్మాన్ని నిత్యంగా అనుభవిస్తున్నాడని కల్పించేరు. ఈపక్షమే శారీరకకారికావళి గ్రంధకర్తైన మూలకారుల భావం. విరజని దాటినప్పుడే నశించిపోయే సూక్ష్మశరీరం ప్రకృతిమండలంలోపల నశించ కూడదుగనుక సూక్ష్మశరీరం నశించినతరువాతనే కలగసాధ్యమైన కైవల్యానుభవం ప్రకృతిమండలంలో లభించదుగనుక, విరజని దాటినతర్వాత లభించే నిత్యమోక్షమే అది అన్నది దివ్యప్రబంధవ్యాఖ్యాతల భావం. దేశికులపక్షంప్రకారం, చిదచిత్తులని ఉపాసించే ప్రతీకాలంబనులందరికీ పునరావృత్తి ఉన్నది. దివ్యప్రబంధవ్యాఖ్యాతలపక్షంప్రకారం ప్రాణం అనబడే కేవలాత్మని ఉపాసించే కైవల్యనిష్ఠుడికి ఆఅనుభవం సూక్ష్మశరీరం నశించినతర్వాత నిత్యవిభూతిలోనే కలగడంవల్ల పునరావృత్తి ఉండదు. మిగతా ప్రతీకాలంబను లకే పునరావృత్తిఉంటుంది. దేశికుల అభిప్రాయంప్రకారం, బ్రహ్మనిష్ఠుడికి పంచాగ్నివిద్యా నిష్ఠుడికీ, పరమ పదంలో ఒకేవిధమైన బ్రహ్మానుభవమే ఉంటుంది. దివ్యప్రబంధవ్యాఖ్యాతల ప్రకారం తత్క్రతున్యాయ ప్రకారం పరమపదంలో బ్రహ్మనిష్ఠుడికి బ్రహ్మానుభవమున్నూ, పంచాగ్నివిద్యానిష్ఠుడికి బ్రహ్మాత్మకస్వాత్మా నుభవమున్నూ నిత్యంగా కలుగుతున్నాయి. ఇద్దరికీ బ్రహ్మానుభవం సమమైనందువల్ల ఆనందంలో హెచ్చు తగ్గులు లేవు.

సి.సూ. ॥ విశేషం చ దర్శయతి ॥ (4-3-15) (523)

**విశేషం చ =** ప్రతీకాన్ని ఉపాసించేవాళ్ళకి అర్చిరాదిగతి లేకనే) అల్పఫలవిశేషాన్నే **దర్శయతి =** (వేదవాక్యం) చెప్తోంది.

**261.** యావన్నామ్నోగతమితి శ్రుతిర్దర్శయతి స్ఫుటమ్।
ప్రతీకధ్యాయినాం తేషామర్చిరాద్యనపేక్షణమ్॥

262. స్వల్పం ఫలవిశేషం చ, తస్మాదుక్తార్థసఙ్గతిః।
"బ్రహ్మణా సహ తే సర్వే" ఇత్యుక్తిః పుణ్యకర్మణా॥

263. హిరణ్యగర్భ తదుపర్యపినీతితః।
తత్రైవాభ్యస్తవిద్యానాం బ్రహ్మసంప్రాప్తిసూచికా॥

264. తదప్రతీకధ్యాతృ[illegible]ాన్ వై ప్రాగుక్తాన్ ద్వివిధానపి।
నయత్యర్చిర్ముఖగణః ఇతి సర్వం సమఞ్జసమ్॥

// ఇతి కార్యాధికరణమ్ //

// ఇతి చతుర్థాధ్యాయే తృతీయః పాదః //

261-264. **సిద్ధాంతం.** ఛాందోగ్యోపనిషత్తులో ఏడో ప్రపాఠకంలో సనత్కుమార నారదసంవాదం ఉన్నది. సనత్కుమారులన్న ఆచార్యులని నారదులనే శిష్యులు ఆత్మనిగురించి ఉపదేశంకోసం వచ్చి చేరేరు. వారికి సనత్కుమారులు మొదటిఖండంనించి పధ్నాలుగోఖండంవరకూ క్రమంగా ఒకదానికంటే మరొకటి మీదదిగానున్న 1. నామ, 2. వాక్, 3, మనస్సు, 4.సంకల్పం, 5 చిత్తం, 6. ధ్యానం, 7. విజ్ఞానం, 8. బలం, 9. అన్నం, 10, అప్పులు (జలం) 11. తేదస్సు (అగ్ని), 12. ఆకాశం, 13. స్మరః (తల్చుకోవడం), 14. ఆశ (ఫలంలో కోరిక) అనేవాటిని బ్రహ్మంగా ఉపాసించేవిధాన్ని ఉపదేశించేరు. 'ఆఆశకి మీదిది ఉన్నదా?" అని (వెనకటి ఖండాల్లాగ) అడిగిన నారదులకి, పదిహేనవ ఖండంలో "ప్రాణం" అని చెప్పబడ్డ జీవాత్మని ఉపాసించేవిధం ఉపదేశించి, "ఆజీవాత్మి [illegible]పాసించేవాడికి అతివాదిగానుండే గొప్పతనం ఉంటుంది" అని చెప్తున్నారు సనత్కుమారులు. స్థిరతలేని నామం మొదలు ఆశవరకూ ఉన్న అచేతనపదార్థాలని ఉపాసించేవాళ్ళకి అస్థిరమైన ఈలోకఫలాలే లభిస్తున్నాయి అనిన్నీ, నిత్యమైన ఆత్మని ఉపాసించేవాళ్ళకి నిత్యమైన ఆత్మానుభవం లభిస్తోందనిన్నీ వాడిని అతివాదిగా ప్రశంసిడంవల్ల తెలుస్తోంది. ఈవిధంగా అతివాదిగా ప్రశంసించడం వదిలేస్తే జీవాత్మకి మీద ఒక్కటీ లేదు అని చెప్పకుండా, ఉన్న నారదుడికి సనత్కుమారులు తామే పదహారో ఖండంలో 'సత్యం అనబడే పరమాత్మని ఉపాసించేవాడే యథార్థమైన అతివాది ఔతున్నాడు" అని ఉపదేశించడంద్వారా పరిచ్ఛిన్నమైన జీవాత్మానుభవంకంటే, అపరిచ్ఛిన్నమైన పరమాత్మానుభవమే విశేషమైనది అని చూపిస్తున్నారు సనత్కుమారులు. ఇలా *"యావన్నామ్నో గతమ్"* (7-1) అని మొదలుబెట్టి మొదటి 14 ఖండాలలో చెప్పబడే ఈవేదవాక్యాల్లోంచి నామం మొదలుగా ప్రాణం అనబడే జీవుడివరకూ ఉన్న ప్రతీకాలని (బ్రహ్మయొక్క అవయవాలని) ప్రాప్యంగా ఉపాసించేవాళ్ళకి పరిచ్ఛిన్నమైన ఫలములే లభిస్తున్నాయనిన్నీ, వాళ్ళకి అర్చిరాదిగతిగాని, అపరిచ్ఛిన్నమైన బ్రహ్మను భవంగాని లభించవనిన్నీ చెప్పబడిందని తెలుస్తోంది. ఈకారణంవల్లనూ ప్రతీకోపాసకులుకాని బ్రహ్మోపాసకులకిన్నీ, బ్రహ్మాత్మకంగా తమ ఆత్మని ఉపాసించే పంచాగ్నివిద్యానిష్ఠులకిన్నీ మాత్రమే అర్చిరాదిగతిన్నీ, బ్రహ్మప్రాప్తిన్నీ ఉంటాయని స్పష్టమౌతోంది. అర్చిరాదిగతీ, బ్రహ్మప్రాప్తీ లేని ప్రతీకోపాసకులు 1. నామం మొదలు ఆశవరకూ ఉన్న అచిద్వస్తువులని ప్రాప్యంగా ఉపాసించేవాళ్ళు, 2. అచిద్వస్తువులతోకూడిన జీవాత్మని ప్రాప్యంగా ఉపాసించేవాళ్ళూ, 3. అచిత్తునించి వేరైపోయిన కేవలాత్మని ప్రాప్యంగా ఉపాసించేవాళ్ళు, 4,5,6 వెనక చెప్పిన కేవల అచిత్తునీ, అచిత్తుతోకూడిన జీవాత్మనీ, అచిత్తునించి విడిపోయిన కేవలాత్మనీ బ్రహ్మం అనేదృష్టితో (భావాన్ని తెచ్చిపెట్టుకొని) ఉపాసించేవాళ్ళు అని ఆరువిధాలైనవాళ్ళున్నదాన్ని ముందరే చెప్పేం. వీళ్ళలో 1, 2, 4,5,6 ఉపాసకులు అస్థిరమైన ఐహికఫలాలనే పొందుతున్నారనిన్నీ,

మూడోవాడైన కేవలాత్మోపాసకుడు స్థిరమైనదైనప్పటికీ బ్రహ్మానుభవంకంటే అల్పమైనదైన కైవల్యమోక్షాన్ని పొందుతున్నాడనిన్నీ అక్కడే చూపేం. వీళ్ళకంటే వేరైన అప్రతీకాలంబనులైన (అవయవంగాని అవయవియైన బ్రహ్మన్నే ఉపాసించేవాళ్ళైన) బ్రహ్మోపాసకులకీ, బ్రహ్మన్ని అంతర్యామిగానున్న తమ ఆత్మని ఉపాసించే పంచాగ్నివిద్యానిష్ఠులకీ మాత్రమే అర్చిరాదిగతీ, బ్రహ్మప్రాప్తీ ఉంటాయని ఈఅధికరణసారాంశం. 4-3-9 సూత్రంలో ***"తే బ్రహ్మలోకేతు పరాన్తకాలే పరామృతాత్ పరిముచ్యన్తి సర్వే"*** (తై.నా. 10-22) అనే మంత్రానికి "బ్రహ్మయొక్క లోకంలో ఉండే పరబ్రహ్మోపాసకులందరూ బ్రహ్మయొక్క 'పరం' అనే ఆయుష్కాలం అయిపోయేటప్పుడు ఉపాసనబలంచేత బ్రహ్మలాగనే ముక్తి పొందుతున్నారు" అని పూర్వపక్షంలో అర్థం చెప్పడం సరిగాదు. 'బ్రహ్మమైన లోకాన్ని (ప్రాప్యాన్ని) ఉపాసిస్తున్నవాళ్ళు అందరూ, చివరి దేహం నశించగానే ఉపాసనచేత ప్రీతిచెందిన పరమాత్మవల్ల ముక్తి పొందుతున్నారు" అన్నదే దాని సరియైన అర్థం అనే విషయం ***"న కర్మణా"*** అని ప్రారంభమయ్యే వెనకటి మంత్రాన్నీ, ***"బ్రహ్మణా సహ తే సర్వే"*** అని మొదలయ్యే కూర్మపురాణవచనమూ - పుణ్యకర్మంచేత బ్రహ్మయొక్క లోకాన్ని పొందినవాళ్ళుకూడా ***"తదుపర్యపి బాదరాయణః"*** (1-3-25) అనే సూత్రంలో చెప్పిన న్యాయంప్రకారం బ్రహ్మలోకంలో ఉంటూండి పరమాత్మని ఉపాసించి ఆఉపాసనం పూర్తవగానే ఉపాసనబలంచేతనే బ్రహ్మతోకూడానే ముక్తి పొందుతున్నారు - అనే భావంగలదిగనుక ఏవిరోధమూ లేదు. కనుక, అప్రతీకోపాసకులైన వెనకచెప్పిన రెండురకాలవాళ్ళనే అర్చిరాదిగణం తీసుకువెళ్తుందని స్పష్టమౌతోంది.

*కార్యాధికరణం సంపూర్ణం*

*నాలుగవ అధ్యాయంలో మూడవ పాదం సంపూర్ణం.*

## *॥ చతుర్థాధ్యాయే చతుర్థః పాదః ॥*

### *॥ సంపద్యావిర్భావాధికరణమ్ ॥ (4-4-1)*

*సి.సూ. ॥ సంపద్యావిర్భావః స్వేన శబ్దాత్ ॥ (4-4-1) (524)*

***సంపద్య*** = (పరంజ్యోతిని) పొంది, (పొందదగినదిగా చెప్పబడే అభినిష్పత్తి), ***ఆవిర్భావః*** = (స్వరూపంతాలూకు) ఆవిర్భావరూపమే, ***స్వేన శబ్దాత్*** = "స్వేన"అనే (రూపశబ్దానికి విశేషణమైన) శబ్దంవల్ల.

***265.*** *పూర్వపాదే ప్రస్థితస్య విదుషోఽర్చిర్ముఖాధ్వనా।*
*సూరిణాఽమానవాఖ్యేన బ్రహ్మప్రాపణమీరితమ్॥*

***266.*** *చతుర్థపాదేనైతేన ముక్తైశ్వర్యం నిరూప్యతే।*
*"ఏవమేవైష" ఇత్యాదివాక్యం యత సామని శ్రుతమ్॥*

***267.*** *కిమనేన స్వరూపావిర్భావో జీవస్య కథ్యతే।*
*ఉత బ్రహ్మోపసంపత్త్యా సాధ్యాకారపరిగ్రహః॥*

***265-267. అవతారిక.*** శరీరంలోంచి బయలుదేరిన బ్రహ్మజ్ఞానిని అమానవుడు అనే

నిత్యసూరియైన వాడు బ్రహ్మంవద్దకి తీసుకువెళ్తున్నాడని గత (మూడవ)పాదంలో చెప్పబడింది. ఈనాలుగోపాదంవల్ల పరమపదానికి వెళ్ళిన ముక్తాత్మ పొందే సంపద ఎటువంటిది అన్నదాన్ని నిరూపించబడుతోంది. *"ఏవమేవైష సంప్రసాదోఽస్మాత్ శరీరాత్ సముత్థాయ పరం జ్యోతిరుపసంపద్య స్వేన రూపేణాభినిష్పద్యతే"* (ఛాం. 8-12-2) (వెనక చెప్పినప్రకారం ఉపాసనం చేసిన ఈజీవుడు ఈశరీరంలోంచి బైటికిబయలుదేరి (పరమపదంలో అర్చిరాదిగతిద్వారా) పరమాత్మని పొంది (సంసారిస్థితిని పోగొట్టుకొని) తన సహజమైన స్వరూపం ప్రకాశించడం పొందుతున్నాడు; (సిద్ధాంతంలో అర్థం ఇది)) అని సామవేదానికి చెందిన ఛాందోగ్యోపనిషత్తులో చెప్పబడుతోంది. ఈవాక్యంలో బ్రహ్మాన్ని పొందిన జీవుడికి తన సహజమైన స్వరూపావిర్భావం (ప్రకాశం లభించడం) చెప్పబడుతోందా, లేక స్వర్గాదిలోకాల్లో దేవతలు మొదలైన రూపాలని పొందినట్లుగా బ్రహ్మాన్ని పొందగానే కొత్తదైన ఒక రూపం కలుగుతోందని చెప్పబడుతోందా అని సందేహం కలిగినప్పుడు పూర్వపక్షసిద్ధాంతాలు ఈక్రిందివిధంగా ఉన్నాయి.

*పూ.268.* *ఇతి ప్రాప్తే స్వరూపస్య నిరానన్దదర్శనాత్।*
*సుషుప్త్యాదౌ, తస్య నిత్యమావిర్భూతత్వతోఽపి చ॥*
*269.* *సుఖైకాన్తాపూర్వరూపసమ్బన్ధో ఽనేన కథ్యతే।*
*"అభినిష్పద్యత" ఇతి వచోఽతస్సఙ్గతం భవేత్॥*
**270.* *"రసం హ్యేవాయ"మిత్యస్య సుఖానన్త్యమతశ్శ్రుతమ్।*

***268-*270. పూర్వపక్షం.*** *"స్వేన రూపేణాభినిష్పద్యతే"* అని కొత్తగా ఒక రూపం సృష్టించబడుతోంది అని చెప్పబడుతోందనే తీసుకోవాలి. నిద్ర మొదలైన కొన్ని స్థితుల్లో దేహం ఇంద్రియాలు మొదలైనవి క్రియలేకుండా ఉన్నప్పుడు, ప్రత్యేకమైన ఆత్మస్వరూపం ఆనందంగలదిగా కనబడలేదు. దీన్ని మనం ప్రతిరోజూ చూస్తూవచ్చేం. కనుక, ముక్తావస్థలో జీవుడు ఎప్పుడూ తనస్వరూపావిర్భావాన్ని పొందుతున్నాడని చెప్పడం కోరదగిన పురుషార్థంకాదు. "దుఃఖం పోగొట్టేదే పురుషార్థం అవుతుందే" అంటే, *"రసం హ్యేవాయం లబ్ధ్వాఽఽనన్దీ భవతి"* (తై. ఆన. 7-1) (రసస్వరూపుడైన పరమాత్మని పొంది జీవుడు ఆనందంగలవాడౌతున్నాడు) వంటి వేదవాక్యాల్లో ముక్తావస్థలో జీవుడు అనంతమైన ఆనందంగలవాడు కూడా అవుతున్నాడనిగదా చెప్పబడుతోంది. కనుక, ఇంద్రుడు మొదలైన దేవతలైనప్పుడు అనన్తానందాన్ని కలిగించే శరీరం జీవుడికి ఉన్నట్లుగానే, ముక్తావస్థలోకూడా అనన్తానందాన్ని ఇచ్చే ఒక శరీరం కొత్తదిగా ముక్తుడికి కలుగుతోంది అని ఆవేదవాక్యంలో చెప్పబడినట్టుగానే తీసుకోవాలి. ఆవాక్యంలో *"అభినిష్పద్యతే"* అని "స్వరూపం కలుగుతోంది(వస్తోంది)" అని చెప్పడంకూడా ఇలా తీసుకుంటేనే ముఖ్యం అవుతోంది. ఎప్పుడూ ఉన్న స్వరూపాన్ని "కలుగుతోంది" అని చెప్పడం సాధ్యంగాదుగదా! కనుక, ముక్తస్థితిలో ముక్తజీవుడికి అనన్తమైన ఆనందాన్ని కలిగించే కొత్తదొక రూపం కలుగుతోంది (వస్తోంది) అనే తీసుకోవాలి.

*సి.270*.* *ఇతి చేన్న పరం జ్యోతిరుపసంపద్యైతస్య కథ్యతే॥*
*271.* *స్వరూపావిర్భావ ఏవ "స్వేనే"త్యత్ర విశేషణాత్।*
*ఆగన్తుకాకారయోగే వ్యర్థం తద్ధి విశేషణమ్॥*
**272.* *తదభావేఽపి తస్యాత్ర స్వీయరూపత్వసిద్ధితః।*

***270*-*272. సిద్ధాంతం.*** జీవుడు పరంజ్యోతియైన పరమాత్మని అర్చిరాదిగతిద్వారా వెళ్ళి

పొందగానే, వాడికి తన స్వరూపంతాలూకు ఆవిర్భావం కలుగుతోంది అనే *"స్వేన రూపేణాభినిష్పద్యతే"* అనే వేదవాక్యంలో చెప్పబడుతోంది అనే తీసుకోవాలి; కొత్తదిగా ఒకరూపం సృష్టించబడడం మాత్రం ఈవాక్యం చెప్పలేదు. ఆవాక్యంలో *"స్వేన రూపేణ"* అని రూపశబ్దం "స్వ"శబ్దంతో విశేషింపబడడంనించి ఇది స్పష్టంగా తెలుస్తోంది. ఎలా అంటే, *"పరం జ్యోతిరుపసంపద్య రూపేణాభినిష్పద్యతే"* అని చెప్పబడి ఉంటే, ముక్తుడు తనకి అంటూ ఒక కొత్తరూపాన్ని పొందుతున్నాడు అని తేలి ఉండేది. కాని *"స్వేన రూపేణ"* అని దీనికోసం విశేషించనక్కరలేదు. కనుక, కొత్తదొక రూపాన్ని పొందుతున్నాడని ఈవాక్యానికి అర్థం చెప్పుకుంటే, "స్వేన" అనే శబ్దం అర్థరహితమై ఉండేది. అది అర్థంకలిగినదిగా ఉండాలంటే, పరమాత్మని పొందినవెంటనే, సంసారి స్థిరమైన జ్ఞానసూక్ష్మస్థితిపోయి, జ్ఞానవిస్తారస్థితియైన స్వరూపావిర్భావాన్ని పొందుతున్నాడు అనే తీసుకోవాలి.

*అవ.272*. యదుక్తం స్వస్వరూపస్య నిత్యప్రాప్తత్వతో వచః॥*
**273. "అభినిష్పద్యత" ఇతి వ్యర్థమిత్యత్ర కథ్యతే।*

***272*-*273. అవతారిక.*** ఎప్పుడూ ఉన్న స్వరూపం ఆవిర్భావం పొందినట్లైతే, *"అభినిష్పద్యతే"* (సృష్టింపబడుతున్నది) అనే పదం అర్థం లేనిదైపోతుంది అని పూర్వపక్షంలో చెప్పినదానికి తరువాతి సూత్రం సమాధానం ఇస్తోంది.

**సి.సూ. ॥ ముక్తః ప్రతిజ్ఞానాత్ ॥ (4-4-2) (525)**

***ముక్తః*** = (కర్మం దానివల్ల కలిగిన దేహం మొదలైనవాటినించి) విడివడ్డ సహజమైన స్వరూపంతాలూకు ఉదయమే ("అభినిష్పద్యతే" అని చెప్పబడుతోంది) ***ప్రతిజ్ఞానాత్*** = (దాన్నే వేదవాక్యం) ప్రతిజ్ఞ చేయడంవల్ల.

*273*. కర్మతత్కృతదేహాదిముక్తః స్వాభావికాకృతిః॥*
*274. "అభినిష్పద్యత" ఇతి శ్రుత్యాత్ర ప్రతిపాద్యతే।*
*అతో నిత్యం స్వరూపస్య ప్రాప్తస్యాపి హ్యవిద్యయా॥*
*275. తిరోహితస్య తన్ముక్తిరభినిష్పత్తిరుచ్యతే।*
*తస్యా ఏవ ప్రతిజ్ఞానాత్ ప్రతిపాద్యతయా శ్రుతౌ॥*
*276. త్యక్తకర్మజదేహస్య త్యక్తావస్థాత్రయస్య చ।*
*అత్ర జీవస్వరూపస్య వక్ష్యవ్యత్వేన చాసకృత్॥*
**277. "ఏతం త్వేవే"త్యాదివాక్యే ప్రతిజ్ఞా హ్యత్ర దృశ్యతే।*

***273*-*277. సిద్ధాంతం.*** "కర్మం, దానివల్ల కలిగిన దేహం, ఇంద్రియాలు మొదలైన సాంసారికసంబంధాలనించి విడివడ్డవాడై, దానివల్ల జ్ఞానసూక్ష్మతకూడా తొలగిపోయి జ్ఞానవైశద్యం అనే సహజమైన ఆకారాన్ని ముక్తుడు పొందుతున్నాడు" అనే విషయమే ఇక్కడ "అభినిష్పద్యతే" అనే శబ్దంచేత చెప్పబడుతోంది. ఇలా స్వరూపం ఎప్పుడూ ఉండేదే అయినా, కర్మసంబంధంవల్ల కప్పబడిపోయి ఉన్నటువంటి అది బైటకి రావడమే ఇక్కడ "అభినిష్పద్యతే" అనే శబ్దంవల్ల చెప్పబడుతోంది అనే తీసుకోవాలి. ఎందుకు ఇలా తీసుకోవాలి అంటే, ఈస్వరూపావిర్భావాన్ని గురించే ఇక్కడ వేదవాక్యాలు ప్రతిజ్ఞ చేసియుండడంచేత అలాగే తీసుకోవాలి. దీన్ని ఇక వివరిస్తున్నాం. ఛాందోగ్య ఉపనిషత్తులో ఎనిమిదో ప్రపాఠకం ఏడోఖండంలో *"య ఆత్మా అపహతపాప్మా విజరో విమృత్యుః విశోకో విజిఘత్సో*

*సపిపాసః సత్యకామః సత్యసఙ్కల్పః సోऽన్వేష్టవ్యః*" (ఛాం. 8-7-1-) (ఏ ఆత్మకి స్వరూపమైనది పాపం, ముసలితనం, మరణం, దుఃఖం, ఆకలి, దాహం, అనేవి లేనిదై, అప్రతిహతమైన కోరికలనీ, సంకల్పాన్నీ గలిగినదై ఉన్నదో, అది వెతకదగినది.) అని జీవాత్మస్వరూపం వెతకదగినది అని ప్రజాపతి(బ్రహ్మ) చెప్పినట్టుగా ఒకవాక్యం ఉన్నది. దాన్ని వివరించడానికని ఒక ఇతిహాసం చెప్పబడుతోంది. అదేమిటంటే, ఆఆత్మస్వరూపాన్ని తెలుసుకుందికి రాక్షసుల్లో విరోచనుడూ, దేవతల్లో ఇంద్రుడూ శిష్యులుగా బ్రహ్మని సమీపించేరు. మొదట బ్రహ్మ నీటిలో వాళ్ళని చూసినప్పుడు, తెలిసే ప్రతిబింబమే ఆత్మ అని చెప్పి వాళ్ళని పంపించేసేడు. విరోచనుడు దానితోటే తృప్తిచెంది, "పడిపోయే స్థితిలోనున్న దేహమే ఆత్మ" అని రాక్షసులకి ఉపదేశించేడు. ఇంద్రుడు దానితో తృప్తిచెందక, మరోసారి బ్రహ్మని చేరేడు. బ్రహ్మ వాడికి "*ఏతం త్వేవ తే భూయోऽనువ్యాఖ్యాస్యామి*" ఛాం. 8-9-3)((వెనకచెప్పిన దోషంలేనటువంటి) ఆఆత్మని నీకు మళ్ళీ ఉపదేశిస్తున్నాను) అని మొదలుబెట్టి, "స్వప్నం చూసినవాడే ఆత్మ" అని ఉపదేశించేడు. ఇంద్రుడు అందువల్లకూడా తృప్తిచెందక, మళ్ళీ బ్రహ్మని చేరేడు. ్ప్పుడు బ్రహ్మ వెనకటిలాగనే, "*ఏతం త్వేవ తే భూయోऽనువ్యాఖ్యాస్యామి*" (ఛాం. 8-10-4) అని వెనకచెప్పిన స్వప్నావస్థలోనున్న జీవుడి లో కనబడే దోషాలు లేని ఆత్మని ఉపదేశిస్తున్నానని మొదలుబెట్టి, "నిద్రిస్తున్నవాడే ఆత్మ" అని ఉపదేశించేడు. ఇంద్రుడు దీనికీ తృప్తిచెందక మళ్ళీ బ్రహ్మని సమీపించేడు. బ్రహ్మ అప్పుడుకూడా "*ఏతం త్వేవ తే*" (ఛాం. 8-11-3) అని మొదలుబెట్టి, నిద్రించే జీవుడిలో ఉన్న దోషాలులేని ఆత్మని ఉపదేశిస్తున్నానని ప్రారంభించి "శరీరం ఉన్నంతవరకూ సుఖదుఃఖాలు తొలగవు; శరీరంపోయినతరువాతనే యథార్థస్వరూపం ప్రకాశిస్తుంది" అని జీవాత్మస్వరూపాన్ని ఉపదేశించేడు. ఈవిధంగా, కర్మవల్ల కలిగిన దేహం నశించినట్లైతే, జాగ్రదావస్థ, స్వప్నావస్థ, సుషుప్త్యవస్థ అనే మూడు అవస్థల్లోంచి విముక్తుడైన జీవస్వరూపమే ఇక్కడ ఉపదేశింపబడ్డట్టుగా "*ఏతం త్వేవ*" అనే వాక్యంవల్ల మళ్ళీ మళ్ళీ ిక్కడ ప్రతిజ్ఞ చెయ్యబడుతోందిగదా! "*య ఆత్మా*" అని ప్రారంభంలో చెప్పబడ్డ ఆత్మే "*ఏతం త్వేవ*" అన మళ్ళీ మళ్ళీ చెప్పబడి, "*ఏవమేవ ఏష సంప్రసాదః ... స్వేన రూపేణ అభినిష్పద్యతే*" అనే వాక్యంలో శరీరం పోయిన తరువాత మొదట్లో చెప్పబడ్డఎనిమిది గుణాల ఆవిర్భావం గలదిగా అవుతోందని చెప్పబడ్డట్టుగా తెలుస్తోంది. కనుక, ఇక్కడ "అభినిష్పద్యతే" అన్నది సహజమైన ఆత్మస్వరూపప్రకాశమే అవుతుంది.

*అవ.277* స్వరూపమాత్రావిర్భావః పురుషార్థః కథం భవేత్।।*

***277* అవతారిక.*** "సుషుప్తి మొదలైన అవస్థల్లో వేరైన ఆత్మస్వరూపం ఆనందమయమైనదిగా కనబడకపోవడంవల్ల 'ముక్తావస్థలో దీవుడు తనస్వరూపవికాసాన్నే నిత్యంగా పొందుతున్నాడు' అని చెప్పడం కోరదగిన పురుషార్థం కాదు" అని పూర్వపక్షంలో చెప్పినదానికి తరువాతి సూత్రం సమాధానం ఇస్తోంది.

### *సి.సూ. ।। ఆత్మా ప్రకరణాత్ ।। (4-4-34) (526)*

***ఆత్మా*** = (సహజంగా) జీవాత్మ (అపహతపాప్మత్వం మొదలైన అష్టగుణాలు గలదిగా), ***ప్రకరణాత్*** = ఆప్రకరణంనించి (తెలియబడుతోంది)

*278. స్వరూపేణైవాయమాత్మా గుణాష్టకవిభూషితః।*
*ఇతి ప్రకరణాదేవ జ్ఞాయతే ప్రాగుదీరితమ్।।*

***278-281. సిద్ధాంతం.*** ఇక్కడ చెప్పబడే ఆత్మ సహజంగా అపహతపాప్మత్వం మొదలుగా సత్యసంకల్పంవరకూ ఉన్న ఎనిమిది గుణాలతో కూడినవాడిగా ఆప్రకరణప్రారంభంలోనే (8-7-1)

బ్రహ్మచేత చెప్పబడ్డది. ఈప్రకరణం జీవాత్మవిషయమైనది అని *"ఉత్తరాచ్చేదావిర్భూతస్వరూపస్తు"* (బ్ర.సూ. 1-3-18) అనే సూత్రాన్ని వ్యాఖ్యానించేటప్పుడు విస్తారంగా నిరూపించబడిందిగనుక, ఇక్కడ "ఆత్మ" అనబడేవాడు జీవాత్మే తప్ప పరమాత్మ కాదు. కనుక, ఈఅష్టగుణాలూ జీవుడికి స్వరూప సిద్ధమైనవేగనుక, సంసారిస్థితిలో దేహంవల్ల కప్పబడిపోయి, బ్రహ్మాన్ని పొందగానే ఆవిర్భవిస్తున్నాయి అనే ఇక్కడ చెప్పబడ్డట్టుగా తీసుకోవాలి. కొత్తగా ఇక్కడ ఏమీ సృష్టింపబడలేదు. ఆవిషయాన్ని ఋషియైన శ్రీశౌనకభగవానుకూడా శ్రీవిష్ణుధర్మంలో

*"యథా న క్రియతే జ్యోత్స్నా మనప్రక్షాళనాన్మణేః।దోషప్రహాణాన్ న జ్ఞానమాత్మనః క్రియతే తథా॥*
*యథోదపానకాణాత్క్రియతే న జలామ్బరమ్। సదేవ నీయతే వ్యక్తిం అసతః సమ్భవః కుతః॥*
*తథా హేయగుణధ్వంసాదవబోధాదయో గుణాః। ప్రకాశ్యన్తే న జన్మన్తే నిత్యా ఏవాత్మనో హి తే॥*

(104-55,56,57)

((వజ్రంమొదలైన)రత్నాల్లో కుళ్ళుని (కడిగేయడం)ఎత్తివేయడంవల్ల కాంతి కొత్తదిగా సృష్టింపబడడంలేదు. అలాగే శరీరసంబంధంచేత కలిగిన దోషం పోవడంవల్ల ఆత్మకి జ్ఞానం కొత్తదిగా సృష్టింపబడడంలేదు. చెరువు, నుయ్యి మొదలైనవి తవ్వినప్పుడు, (మట్టిని తవ్వి తీసినప్పుడు అడుగునఉన్న నీటిని బైటపరుస్తున్నారే తప్ప) కొత్తగా నీరు సృష్టింపబడడం లేదు. కప్పబడిపోయి ఉన్న నీరే బైటపడుతోంది. లేనిది ఎలా సృష్టింపబడుతుంది? అలాగే హేయగుణాలు( ముక్తావస్థలో) పోయినవెంటనే, జ్ఞానం మొదలైన గుణాలు ఆత్మవద్ద బహిర్గతం అవుతున్నాయి. కొత్తగా సృష్టించబడడంలేదు. అవి ఆత్మవద్ద ఎప్పుడూ ఉన్నవేగదా) అని చాలా స్పష్టంగాచెప్పేరుగదా. కనుక, కర్మవల్లనూ, దానివల్ల వచ్చిన దేహసంబంధం వల్లనూ, కుంచించుకుపోయిఉన్న వెనకచెప్పిన ఎనిమిది గుణాలున్నూ, జీవుడు పరమాత్మని పొంది కర్మం నశించినవెంటనే వికసించడమనే ఆవిర్భావం పొందుతున్నాయిగనుక, బ్రహ్మాన్ని పొందగానే జీవుడు స్వరూపావిర్భావం పొందుతున్నాడనే చెప్పుకోవాలి.

*సంపద్యావిర్భావాధికరణం సంపూర్ణం.*

## *॥ అవిభాగేన దృష్టత్వాధికరణమ్ ॥ (4-4-2)*

### *సి.సూ. ॥ అవిభాగేన దృష్టత్వాత్ ॥ (4-4-4) (527)*

***అవిభాగేన*** = (ముక్తుడు తన ఆత్మని పరమాత్మతో) వేరుచేయకనే (అనుభవిస్తున్నాడు) ***దృష్టత్వాత్*** = (ముక్తుడిచేత తన ఆత్మ యథార్థంగా ఉన్నదున్నట్టు) చూడబడడంవల్ల.

***282.*** *ఆవిర్భూతస్వరూపస్య జీవస్య స్థాన ఉత్తమే।*
*పరిపూర్ణేశానుభవప్రకారోఽత్ర విచిన్త్యతే॥*

***283.*** *కిం ముక్తః పృథగ్భూతం బ్రహ్మణోఽనుభవత్యుత।*
*తత్ప్రకారత్వేన తదవిభక్తమితి సంశయే॥*

***282-283. అవతారిక. వెనకటి అధికరణంలో*** చెప్పినట్లుగా, స్వరూపావిర్భావం పొందిన ముక్తజీవుడు పరమపదంలో పరిపూర్ణమైన బ్రహ్మాన్ని అనుభవించే ప్రకారం ఈఅధికరణంలో విచారించబడుతోంది. ముక్తాత్మ తనని బ్రహ్మంకంటే వేరైనదిగా అనుభవిస్తున్నాడా లేక బ్రహ్మకి ప్రకారమై బ్రహ్మంకంటే వేరుకానివాడై అనుభవిస్తున్నాడా అనే సందేహం వచ్చినప్పుడు, పూర్వపక్షసిద్ధాంతాలు ఈక్రిందివిధంగా ఉంటాయి.

*పూ.284.* *"సోఽశ్నుతేఽథ యదా పశ్య"ఇత్యాద్యుపనిషత్సు చ ।*
*స్మృతౌచే"దం జ్ఞాన"మితి ముక్తస్య పరమాత్మనా॥*
*285.* *"సాహిత్య-సామ్య-సాధర్మ్య-వ్యపదేశాత్తదీశితుః।*
*వంస్ పృథగ్భూతమేవానుభవతీతి వచో న సత్॥*

*284-285.* **పూర్వపక్షం.** *"సోఽశ్నుతే సర్వాన్ కామాన్ సహ బ్రహ్మణా విపశ్చితేతి"* (తై.ఆన.1) [ ఆ ముక్తాత్మ సర్వజ్ఞుడైన బ్రహ్మంతో కూడా అన్ని కల్యాణగుణాలనీ అనుభవిస్తున్నాడు.] *"యదా పశ్యః పశ్యతే రుక్మవర్ణం కర్తారం ఈశం పురుషం బ్రహ్మయోనిం। తదా విద్వాన్ పుణ్యపాపే విధూయ నిరఞ్జనః పరమం సామ్యముపైతి॥"* (ముండక 3-1-3) (ముక్తాత్మయైనవాడు బంగారంలాంటి సుందరమైన విగ్రహం గలవాడై, లోకకర్తయై, నియమించేవాడై, పురుషుడు అనబడేవాడై, లోకానికి ఉపాదానకారణమైయున్న పరమాత్మని ఎప్పుడు చూస్తాడో, అప్పుడు అతను పుణ్యపాపాలని వదిలి ఎటువంటి దోషమూలేనివాడై, అపహతపాప్మత్వం మొదలైన ఎనిమిది గుణాల ఆవిర్భావాన్నీపొందిబ్రహ్మంతో ఉత్తమమైనసామ్యతని పొందుతున్నాడు) అని వేదవాక్యాల్లోనూ, *"ఇదం జ్ఞానముపాశ్రిత్య మమసాధర్మ్యమాగతాః। సర్గేపి నోపజాయన్తే ప్రళయే న వ్యథన్తిచ॥* (భ.గీ.14-2) [ఈజ్ఞానంపొందినవాళ్ళు నాతోసమానమైన గుణాలని పొందుతున్నారు. వాళ్ళు సృష్టికాలంలోనూ జన్మపొందరు, ప్రళయంలో లయంపొంది దుఃఖాన్ని పొందడం ఉండదు.]అని స్మృతిలో కూడా ముక్తుడు పరమాత్మతో కలిసే ఉంటాడనిన్నీ, సామ్యతని పొందుతున్నాడనిన్నీ సమానమైన గుణాలుగలవాడౌతున్నాడనీ చెప్పడంవల్ల అతను పరమపదంలో పరమాత్మకంటేకూడా తనని వేరైనవాడిగానే అనుభవిస్తున్నాడని తేలుతోంది.

*286.* *స్వాత్మానమవిభాగేన బ్రహ్మణోఽనుభవత్యసౌ।*
*యాథాతథ్యేన దృష్టత్వాత్ ముక్తోపాధేర్నిజాత్మనః॥*
*287.* *"తత్త్వమస్యయమాత్మాఽథ చైతదాత్మ్యమిదం" తథా।*
*'య ఆత్మనీ"త్యాదివాక్యైః పరమాత్మాత్మకం సదా॥*
*288.* *తచ్ఛరీరతయా తస్య ప్రకారః ప్రత్యగాత్మనః।*
*స్వరూపమితి పూర్వత్ర బహుశః ప్రతిపాదితమ్॥*
*289.* *అతస్మాదహం బ్రహ్మాస్మీత్యేవానుభవతీశ్వరమ్।*
*సామ్యసాధర్మ్యవచనం ముక్తస్య ప్రత్యగాత్మనః॥*
*290.* *స్వరూపం బ్రహ్మసమమిత్యేవ వక్తి తథైవ చ।*
*సహశ్రుతిశ్చ ముక్తస్య ప్రకారి బ్రహ్మణా సహ॥*
*291.* *తద్గుణానుభవం వక్తీత్యత్ర బాధో న కశ్చన।*
*అతో బ్రహ్మాపృథక్సిద్ధం స్వం ముక్తోఽనుభవత్యసౌ॥*

*॥ ఇత్యవిభాగేన దృష్టత్వాధికరణమ్॥*

*286-291.* **సిద్ధాంతం.** ఈపూర్వపక్షం తప్పు. ముక్తాత్మ తన ఆత్మని బ్రహ్మాన్ని వదిలి వేరుగా ఉండనివాడిగానే అనుభవిస్తున్నాడు. ఎందుచేతనంటే, పరబ్రహ్మాన్ని పొందినవెంటనే, అతని స్వరూపాన్ని కప్పియుంచే కర్మలు నశించి పోవడంవల్ల, ముక్తాత్మ తన ఆత్మస్వరూపాన్ని యథాతథంగా

చూస్తున్నాడుగదా. జీవాత్మ అనేది *"తత్ త్వమసి"* (ఛాం. 6-8-7) (ఆపరమాత్మవస్తువు నీవుగా అయినావు) *"అయమాత్మా బ్రహ్మ"* (బృహ 4-5-19) (ఈఆత్మ బ్రహ్మమే అగును) *"ఐతదాత్మ్యమిదం సర్వం"* (ఛాం. 3-14-1) (ఈలోకంఅంతా పరమాత్మని ఆత్మగా గలది; ఇదంతా బ్రహ్మమే) మొదలైన వేదవాక్యాల్లో, బ్రహ్మంతో ఒకే స్థితిలో చెప్పబడుతోంది. దీనికి కారణాన్ని తెలియజెయ్యడానికి ప్రారంభించి *"య ఆత్మని తిష్ఠన్ ఆత్మనోఽన్తరః, యమాత్మా న వేద, యస్య ఆత్మా శరీరం య ఆత్మానమన్తరో యమయతి, స త ఆత్మా అన్తర్యామ్యమృతః"* (బృహ. మాధ్యందిన 6-7) (ఎవడు ఆత్మకి బైట, లోపల వ్యాపించి ఉన్నాడో, ఎవనిని ఆత్మతెలుసుకోలేదో, ఎవనికి ఆత్మ శరీరమో, ఎవడు ఆత్మని లోపలప్రవేశించి నియమిస్తున్నాడో, నాశం లేనివాడైన అతనే నీకు ఆత్మగానుండే అంతర్యామి.) **"అంతఃప్రవిష్టః శాస్తా జనానాం సర్వాత్మా"** (యజు. ఆరణ్య. 3-11) [అందరికీ ఆత్మయైన పరమాత్మ అన్ని జీవాత్మలనీ లోపల ప్రవేశించి నియమిస్తున్నాడు]వంటి వేదవాక్యాలు జీవాత్మస్వరూపం పరమాత్మకి శరీరమై, ఆయనని అంతర్యామిగా గలదై, ఆయనకి ప్రకారంగా ఉన్నదని చెప్తున్నాయి. ఈవిషయం ముందరే బ్రహ్మసూత్రంలోకూడా *"అవస్థితేరితి కాశకృత్స్నః" (1-4-22)* వంటి చాలాచోట్ల నిరూపించబడింది. కనుక, ముక్తాత్మ 'నేను బ్రహ్మంగానే ఉన్నాను' (నేను బ్రహ్మాన్ని వదిలిఉండలేని ప్రకారమై ఉన్నాను) అనే ఎప్పుడూ అనుభవిస్తున్నాడు. బ్రహ్మంతో సామ్యాన్నీ సాధర్మ్యాన్నీ (ఒకేరకమైన గుణములని కలిగి ఉండడం) చెప్పే శ్రుతిస్మృతులు జీవాత్మతాలూకు స్వరూపం గుణాల్లో బ్రహ్మంలాగే ఉంటుందని అనే చెప్తున్నాయి. *"సోఽశ్నుతే"* అని మొదలయ్యే వేదవాక్యం ముక్తాత్మ తనకి ప్రకారిగా ఉండే బ్రహ్మంతోకూడి బ్రహ్మగుణాలని అనుభవిస్తున్నది అనే చెప్తోంది. కనుక, ఏలోటూ లేదు. అందువల్ల, బ్రహ్మాన్ని విడిచి వేరుగా ఉండలేనివాడిగానే ముక్తుడు తనని అనుభవిస్తున్నాడని తేలుతోంది.

*అవిభాగేన దృష్టత్వాధికరణం సంపూర్ణం.*

## *॥ బ్రాహ్మాధికరణమ్ ॥ (4-4-3)*

### *॥ పూ.సూ. ॥బ్రాహ్మేణ జైమినిరుపన్యాసాదిభ్యః ॥ (4-4-5) (528)*

***బ్రాహ్మేణ = బ్రహ్మకి***ఉన్న గుణాలైన అపతపాప్మత్వం మొదలైనవాటివల్ల (ముక్తాత్మ ప్రకాసం పొందుతున్నాడు) ***ఉపన్యాసాదిభ్యః*** = (ఛాందోగ్యంలోనున్న ప్రజాపతివాక్యంలో ముక్తుడికి ఈగుణాల)ఉపన్యాసం మొదలైనవి కనబడడంవల్ల. (ఇతి) ***జైమినిః*** = అని జైమినిమహర్షి భావిస్తున్నారు.

*అవ.292.* *స్వరూపావిర్భావ ఉక్తః తత్స్వరూపం విచార్యతే।*
*జీవాత్మనః స్వరూప కిం గుణాష్టకయుతం కిము॥*

**293.* *చైతన్యమాత్రమథవోభయం తదితి సంశయే।*

***292-*293. అవతారిక.*** ఈపాదం మొదటి అధికరణంలో ముక్తిపొందిన జీవుడికి స్వరూపావిర్భావం చెప్పబడింది. ఆస్వరూపం ఎటువంటిదిఅని ఈఅధికరణంలో విచారించబడుతోంది. జీవాత్మయొక్క ఆస్వరూపం అపహతపాప్మత్వం మొదలైన ఎనిమిది గుణాలతోటీ ఉన్నదా, జ్ఞానమాత్రమై ఉన్నదా, లేక రెండువిధాలుగానూ ఉన్నదా అనే సందేహం వచ్చినప్పుడు పూర్వపక్షసిద్ధాంతాలు ఈక్రిందివిధంగా ఉంటున్నాయి.

*పూ.293*.* *బ్రహ్మసంబన్ధ్యపహతపాప్మత్వాదియుతం తథా॥*

*294.* *ఆవిర్భావత్యుపన్యాసాదిభ్య, ఇత్యాహ జైమినిః।*

దహ్రవాక్యే గుణా యే హి బ్రహ్మయోగితయా శ్రుతాః॥

295. ఉపన్యస్యన్త ఏతేఽస్మిన్ జీవే వాక్యే ప్రజాపతేః।

ఆదినాత్ర "స తత్రే"తిజక్షణాద్యుక్తిరుచ్యతే॥

*296. తస్మాత్ జ్ఞానస్వరూపత్వం న జీవస్యేతి తన్మతమ్।

**293*-*296. జైమిని పూర్వపక్షం.** జీవుడు ముక్తి పొందేటప్పుడు బ్రహ్మానికి ఉన్న అపహతపాప్మత్వం మొదలైన ఎనిమిది గుణాలున్నూ తనకికూడా ప్రకాశించడాన్ని పొందడం అనేది స్వరూపావిర్భావాన్ని పొందుతున్నాడన్నది జైమిని మహర్షి అభిప్రాయం. ఇది ఎలా తెలిసింది అంటే, ఛాందోగ్యంలో ఉన్న ప్రజాపతివాక్యం లో *"య ఆత్మా అపహతపాప్మా విజరో విమృత్యుః విశోకః విజిఘత్సః అపిపాసః సత్యకామః సత్యసంకల్పః"* (ఛాం. 8-7-1) (ఈజీవాత్మ పాపంలేనివాడు, ముసలితనం లేనివాడు, మరణంలోనివాడు, దుఃఖంలేనివాడు, ఆకలిలేనివాడు, దాహం లేనివాడు, అప్రతిహతమైన కామములు గలవాడు(కల్యాణగుణాలు), వ్యర్థంగాని సంకల్పాలుగలవాడు అని ముక్తి పొందే జీవుడికి ఎనిమిదిగుణాలు ఉపన్యాసం చెయ్యబడుతున్నాయి. దహరవిద్యావాక్యంలో పరమాత్మకి చెప్పబడే గుణాలే ఇవి.ఇలా ఎనిమిది గుణాలని చెప్పడమే కాకుండా *"స తత్ర పర్యేతి జక్షన్ క్రీడన్ రమమాణః"* (ఛాం. 8-12-3) అనే వాక్యం ముక్తాత్మ తన అప్రతిహతమైన సంకల్పంవల్ల అన్ని విధాల ఆనందాలనీ అనుభవిస్తున్నాడని ఉపనిషత్తు చెప్పింది. (సూత్రంలో ఆదిశబ్దానికి ఇదే అభిప్రాయం) ఇలా వేదవాక్యం ఎనిమిది గుణాలని ముక్తాత్మలకి ఉన్నట్లుగా చెప్పడంవల్లనూ, సత్యసంకల్పంచేత అన్నివిధాలైన ఆనందాలనీ పొందుతున్నదని చెప్పడంవల్లనూ, ముక్తాత్మస్వరూపం వెనక చెప్పిన ఎనిమిదిగుణాలూ గలదేతప్ప జ్ఞానమాత్రంగా ఉండడంగాదు అన్నది జైమిని మహర్షి అభిప్రాయం.

**పూ.సూ.॥ చితి తన్మాత్రేణ తదాత్మకత్వాదిత్యౌడులోమిః (4-4-6) (529)**

**చితితన్మాత్రేణ** = జ్ఞానమాత్రమైఉండే స్వరూపంవల్ల (ముక్తుడు ప్రకాశాన్ని పొందుతున్నాడు); **తదాత్మకత్వాత్** = (గుణాలులేని) జ్ఞానమాత్రంగా (జీవాత్మస్వరూపం చెప్పబడడంవల్ల), **ఇతి** = అని, **ఔడులోమిః** = ఔడులోమి అనే మహర్షి (భావిస్తున్నారు.)

296*. చైతన్యమేవాస్య రూపం తేనైవావిర్భవత్యసౌ॥

297. తావన్మాత్రాత్మకత్వాదిత్యౌడులోమిశ్చ మన్యతే।

"స తథా సైన్ధవే"త్యాదిబృహదారణ్యకశ్రుతౌ॥

**296*-*299. ఔడులోమి పూర్వపక్షం.** "ఈజీవాత్మస్వరూపం జ్ఞానమే రూపుదాల్చినది.. ముక్తాత్మ ఆస్వరూపప్రకాశాన్నే పొందుతున్నాడు. జ్ఞానాన్నే రూపంగాగలదిగనే జీవాత్మస్వరూపాన్ని ఉపనిషత్తులు చెప్పడంచేత" అని ఔడులోమి అనే మహర్షి భావిస్తున్నారు. *"స యథా సైన్ధవఘనోఽనన్తరోఽబాహ్యః కృత్స్నో రసఘన ఏవ, ఏవం వా అరే అయమాత్మాఽనన్తరోఽబాహ్యః కృత్స్నః ప్రజ్ఞానఘన ఏవ"*(బృహ. 6-5-13) (ఉప్పుగడ్డ అనేది లోపలా బైటా మధ్యనీ అంతటా ఉప్పగానే ఉన్నట్లుగా, ఈఆత్మ అనేది లోపలా, బైటా, మధ్యనీ అంతటా జ్ఞానస్వరూపంగానే ఉన్నది.) అనిన్నీ, *"విజ్ఞాన ఘన ఏవ"* (బృహ. 4-4-12) (జీవాత్మ పూర్తిగా జ్ఞానస్వరూపంగానే ఉన్నది) అనిన్నీ వేదవాక్యాల్లో జీవాత్మ స్వరూపం జ్ఞానమాత్రంగానే ఉన్నది అని "ఏ"వకారంతో చెప్పబడడంచేత, జీవాత్మస్వరూపం జ్ఞానంఒక్కటే రూపంగాగలది అని తెలుస్తోంది. ఆజ్ఞానం మరోజ్ఞానానికి స్థానంకాకూడదుగనుకనూ, "ఏ"వకారంవల్ల

గుణాలులేవని చెప్పడంవల్లనూ, ముక్తావస్థలో అష్టగుణాలూగలవాడని జైమిని చెప్పడం కుదరదు. 'ప్రజాపతివాక్యంలో ఆగుణాలు చెప్పబడిఉన్నవే" అంటే, ఆవాక్యం సంసారావస్థలో ఉన్న అన్నివిధాల వికారాలూ ముక్తావస్థలో జీవుడికి ఉండవనే అర్థంగలదే తప్ప, అతనికి అష్టగుణాలున్నాయని చెప్పేదికాదు. ఆఎనిమిది పదాలవల్లా క్రమంగా వికారం, ముసరితనం, మరణం, శోకం, ఆకలి, దాహం, అనిత్యసుఖంలేకపోవడం, ఉపేక్షలేకపోవడం అనే ఎనిమిది దోషాలు ముక్తాత్మకి లేవని చెప్పబడుతోందే తప్ప ఎనిమిదిగుణాలున్నాయని చెప్పబడడంలేదు. దోషంలేకపోవడం అనే అభావం అధికరణమైన స్వరూపమే అవుతుందిగనుక, "అపహతపాప్మా" అని మొదలయ్యే శ్రుతివల్ల ప్రత్యేకమైన గుణం ఏదీ చెప్పబడలేదన్నది ఔడులోమి అభిప్రాయం.

***అవ.299*.     స్వసిద్ధాంతం వదత్యత్ర భగవాన్ బాదరాయణః॥***

***299*. అవతారిక.*** ఇక తరువాతి సూత్రంలో సూత్రకారులైన భగవాన్ బాదరాయణులు తమ సిద్ధాంతాన్ని చెప్తున్నారు.

*సి.సూ. ॥ఏవమప్యుపన్యాసాత్పూర్వభావాదవిరోధం బాదరాయణః ॥ (4-4-7) (530).*

**ఏవం అపి = ఔడులోమి చెప్పినట్లుగా** జీవుడు జ్ఞానమాత్రమై ఉన్నాడు అని అంగీకరించినా, **అవిరోధం =** (సత్యకామత్వం మొదలైన గుణాలు జీవుడికి ఉన్నట్టుగా చెప్పకోవడంలో)వైరుధ్యం లేకపోడాన్ని , ***బాదరాయణః =*** సూత్రకారులైన బాదరాయణులు (భావిస్తున్నారు.) ***ఉపన్యాసాత్ =*** (*"య ఆత్మా అపహతపాప్మా"* అని మొదలయ్యే ప్రజాపతివాక్యంలో ఈఎనిమిది గుణాలూ జీవుడికి ఉన్నట్టుగా) ఉపన్యసించబడిఉండడంవల్ల, ***పూర్వభావాత్ =*** వెనుక (జైమిని) చెప్పిన అష్టగుణాలూ డీవుడికి ఉండడంవల్ల.

*300. చైతన్యరూపత్వేప్యస్య గుణాష్టకవచోబలాత్।*
*గుణాష్టకస్య సద్భావావశ్యకత్వాత్తయోర్మిథః॥*
*301. బాధో న ధీస్వరూపత్వగుణాష్టకయుతత్వయోః।*
*తుల్యప్రమాణకానాం హి మిథో బాధో న యుజ్యతే॥*
*302. 'విజ్ఞానఘన ఏవే"తి శ్రుతౌ తత్రావధారణమ్।*
*కృత్స్నస్యాత్మాజడాన్నిత్యం వ్యావృత్తః స్వప్రకాశకః॥*
*303. అన్యాయత్తప్రకాశోఽస్య స్వల్పదేశోఽపి నేత్యముమ్।*
*అర్థం వక్త్యత్ర దృష్టాన్తవాక్యాదేవం ప్రతీయతే॥*
*304. జ్ఞాతే లవణఖణ్డేహి జిహ్వాయైకరసేఽపి న।*
*చక్షురాదిజ్ఞాతరూపకాఠిన్యాది విరుధ్యతే॥*
*305. యథా చ రసభేదేఽపి ఫలాదౌ స్థలభేదతః।*
*తస్మిన్స్తు సైన్ధవఘనే సర్వత్రైకరసాఢ్యతా॥*
*306. తథాఽఽత్మనోఽపి సర్వత్ర జ్ఞానమాత్రస్వరూపతా।*
*తస్మాదుభయరూపేణైవార్భావ ఇతి స్థితమ్॥*

*॥ ఇతి బ్రాహ్మాధికరణమ్ ॥*

***300-306.*** సిద్ధాంతం. ఔడులోమి చెప్పినట్లుగా జ్ఞానమే రూపంగా ఉండడం జీవస్వరూపం అని అంగీకరించినా, *"య ఆత్మా అపహతపాప్మా"* అని మొదలై, *"సత్యసంకల్పః"* అన్నది చివరగా (ఛాం. 8-7-1) ఉన్న ప్రజాపతివాక్యంలో పాపంలేకపోవడం మొదలుగా సత్యసంకల్పత్వం (అప్రతిహతమైన సంకల్పంగల వాడై ఉండడం) వరకూ చెప్పబడ్డ ఎనిమిది గుణాలు జీవాత్మకి చెప్పబడిఉండడంచేత ఈఅష్టగుణాలూ జీవుడికి ఉన్నాయి అని అంగీకరించాల్సి ఉన్నది. కనుక, జ్ఞానమే రూపంగాకలిగి ఉండడం, అష్టగుణాలు గలవాడవడం అనే రెండింటినీ జీవుడికి అంగీకరించడంలో వైరుధ్యం లేదు. జ్ఞానమే రూపంగా కలిగి ఉండడం, ఎనిమిదిగుణాలనీ కలిగుండడం అనే రెండూ సమమైన బలంగల వేదవాక్యాలనే ప్రమాణంవల్ల జీవుడికి ఉన్నాయని తేలడంవల్ల, ఆరెండే జీవుడికి ఉండడంలో (చీకటీ వెలుగూ ఒకచోట కలిసి ఉండలేవు అని చెప్పడంలో ఉన్నటువంటి) ఎటువంటి విరోధమూ లేదు. *"విజ్ఞాన ఘన ఏవ"* (బృహ. 4-4-12), *"ప్రజ్ఞాన ఘన ఏవ"* (బృహ. 6-5-13) అనే వాక్యాల్లో "జీవస్వరూపం జ్ఞానమాత్రంగానే ఉన్నది" అని ఏవకారంతో చెప్పడం గుణాష్టకం ఉండడాన్ని విరోధిస్తోంది అని ఔడులోమి చెప్పడంకూడా కుదరదు. ఆఏవకారం "ఆత్మ సంపూర్ణంగాజడపదార్థాలకంటే ఎప్పుడూ వేరైనదై తానే ప్రకాశించేదిగా ఉన్నది, ఈఆత్మతాలూకు ఏభాగంకూడా వేరొకదానివల్ల ప్రకాశింపబడడంలేదు" అనే అర్థాన్నే చూపుతోంది. (6-5-13)వాక్యంలో చూపించబడ్డ దృష్టాంతంవల్లనే ఇది తెలుస్తోంది. *"స యథా సైన్ధవఘనోఽనన్తరోఽపాస్యః కృత్స్నో రసఘన ఏవ, ఏవం వా అరే అయమాత్మాఽనన్తరోఽబాహ్యః కృత్స్నః ప్రజ్ఞానఘన ఏవ"*(బృహ. 6-5-13) అన్న వాక్యంలో 'ఉప్పుగడ్డ అనేది లోపలా బైటా మధ్యనీ అంతటా ఉప్పుగానే ఉన్నట్టుగా ఆత్మకూడా లోపసా బైటా, అంతటాకూడా జ్ఞానస్వరూపంగానే ఉన్నది" అనిగదా దృష్టాంతం ఉన్నది. ఉప్పుగడ్డ అనేది లోపలా బైటా ఉప్పుదనపు రుచిమయంగానే ఉన్నదిగా మనం నాలుకతో తెలుసుకున్నా, ఆజ్ఞానం - ఆఉప్పుగడ్డని కంటితోచూసి తెల్లగా ఉన్నదనీ, స్పర్శవల్ల కఠినంగా ఉన్నదనీ మనం తెలుసుకోవడాన్నీ అడ్డుకోలేదుగదా! మామిడి పండు మొదలైనవాట్లో ఒకచోట పుల్లగానూ, మరోచోట తియ్యగానూ ఉండడం చూస్తున్నాం. అలాకాకుండా, ఉప్పుగడ్డ అంతటాకూడా ఉప్పుగానే ఉన్నట్టుగా, ఆత్మకూడా పూర్తిగా జ్ఞానమేగా ఉన్నదని *"ప్రజ్ఞాన ఘన ఏవ"* *"విజ్ఞాన ఘన ఏవ"* అన్నచోట్ల ఉన్న ఏవకారం తెలియజేస్తోందే తప్ప, గుణాష్టకం ఉండడాన్ని విరోధించలేదు అన్నదాన్ని దీనివల్ల తెలుసుకుంటున్నాం. కనుక, జీవుడు జ్ఞానమే రూపంగా ఉండడం, పాపంలేకపోవడం మొదలైన గుణాష్టకాలున్నవాడుగా ఉండడం అనే రెండువిధాలుగానూ ముక్తావస్థలో ఆవిర్భావాన్ని పొందుతున్నాడని తేలుతోంది.

(ఇందులో చెప్పిన వస్తువిరోధం అజ్ఞానానికీ, అపహతపాప్మత్వంవంటి గుణాలకీ మధ్యని ఉన్నది. రెండూకూడా జ్ఞానానికి సంబంధించినవే. జ్ఞానస్వభావమూ, జ్ఞానాశ్రయమూ ఒకటి కాలేవు.. (కాని, జ్ఞానం గుణంగా ఉండడం, జ్ఞానం స్వభావంగా ఉన్నదానికంటే భిన్నమైనది. ఇక్కడ చెప్పబడేది గుణమైన జ్ఞానం, జ్ఞానాశ్రయంకాదు. కాని జ్ఞానస్వరూపం జ్ఞాతృత్వంవల్ల విశిష్టమౌతుంది. ఇక్కడి maxim (వేదవాక్యం?) రెండు సమానమైన బలంగల వాక్యాలు ఒకదానితో మరొకచి విరోధించినప్పుడు ఏదో ఒకదానిని అంగీకరించడం న్యాయం అని చెప్తోంది. ఇక్కడ ఆత్మ జ్ఞానమాత్రమే అయినప్పుడు మనం ఆత్మకి అష్టగుణాలూ ఉన్నాయని ఎందుకు అంగీకరించకపోవాలి అన్నది ప్రశ్న)

*బ్రాహ్మాధికరణం సంపూర్ణం.*

## *// సఙ్కల్పాధికరణమ్ // (4-4-4)*

### *సి.సూ. // సఙ్కల్పాదేవ తచ్ఛ్రుతేః // (4-4-8) (531)*

**సఙ్కల్పాత్ ఏవ** = (ముక్తుడికి)సంకల్పంచేతనే (కోరినవన్నీ లభిస్తున్నాయి) **తచ్ఛ్రుతేః** = "స

యది పితృలోకకామో భవతి సఙ్కల్పాదేవాస్య పితరః సముత్తిష్ఠన్తి"అని వేదవాక్యం సంకల్పంచేతనే వీడి కోరిక నెరవేరుతున్నట్లుగానే చెప్పడంవల్ల.

307. గుణాష్టకావిర్భావః ప్రాక్ ముక్తస్యోక్తోஉత్ర చాన్తిమమ్॥
సత్యసఙ్కల్పత్వగుణమధికృత్యాஉత్ర చిన్త్యతే॥

308. "స తత్ర పర్యేతీ"త్యాది ముక్తముద్దిశ్య పఠ్యతే।
తత్ర జ్ఞాత్యాద్యాప్తిరుక్తా కిం ప్రయత్నాన్తరాన్వితా॥

*309. ఉత సఙ్కల్పమాత్రేణ పరస్యేవేతి సంశయే।

**307-*309. అవతారిక.** వెనకటి అధికరణంలో జీవుడికి ముక్తావస్థలో సత్యసంకల్పంచివరగానున్న అష్టగుణాలూ ఆవిర్భవిస్తున్నాయని నిర్ణయించబడింది. ఆఎనిమిది గుణాల్లోనూ చివరిగుణమైన సత్యమైన (వ్యర్థంగాని)సంకల్పం ఉన్నవాడినిగురించి ఈఅధికరణంలో విచారించబడుతోంది. "స తత్ర పర్యేతి జక్షన్ క్రీడన్ రమమాణః స్త్రీభిర్వా యానైర్వా జ్ఞాతిభిర్వా" (ఛాం. 8-12-3) అని ప్రజాపతివిద్యాప్రకరణంలో ముక్తుడు జ్ఞాతి మొదలైనవాళ్ళతో చేరుతాడని చెప్పడం పరమాత్మసంకల్పంలాగే సంకల్పమాత్రంవల్లనేనా, లేక వేరుప్రయత్నాలతోనున్న సంకల్పంవల్లనా అనే సందేహం వచ్చినప్పుడు పూర్వపక్షసిద్ధాంతాలు ఈక్రిందివిధంగా ఉంటున్నాయి.

పూ.309*. రాజ్ఞామపీష్టసంప్రాప్తౌ సత్యేచ్ఛత్వప్రథాజుషామ్॥

*310. ప్రయత్నదర్శనాల్లోకే ముక్తస్యాపి తథేతి చేత్।

**309*-*310.** పూర్వపక్షం. లోకంలో తల్చినదాన్ని తల్చినట్టుగా నజిపించగలిగిన సత్యసంకల్పంగలవాళ్ళని ప్రశంసించబడిన రాజులందరూ , కార్యాలని చేసేటప్పుడు వాళ్ళ సంకల్పంతో వేరు ప్రయత్నాలనికూడా చేసేవాళ్ళుగా మనం చూస్తున్నాం. అలాగే ముక్తుడుకూడా సత్యసంకల్పుడుగా ఉన్నప్పటికీ, కార్యంచేసేటప్పుడు వేరు ప్రయత్నాలని ఎదురుచూస్తున్నాడనే చెప్పుకోవాలి. "సఙ్కల్పాదేవ" (సంకల్పంచేతనే) అనే ఏవకారం వెనకటి అధికరణంలో "విజ్ఞానఘన ఏవ" అన్నప్పటిలాగనే అయోగ వ్యవచ్ఛేద పరమే తప్ప అన్యయోగవ్యవచ్ఛేదపరంగాదనే చెప్పుకోవాలి. (అంటే, ముక్తుడు సంకల్పంవల్ల కార్యం చెయ్యడంలేదు అనే వాదాన్ని నిరసిస్తోందేతప్ప సంకల్పం తప్పిస్తే వేరు ప్రయత్నంకూడా ముక్తుడు కార్యం చేసేటప్పుడు అవసరమైఉన్నది అనేదాన్ని నిరసించడంలేదు అని భావం)

సి.310*. మైవమేతస్య తత్ప్రాప్తిః సఙ్కల్పాదేవ సిద్ధ్యతి॥

311. "స యదీ"త్యత్ర "సఙ్కల్పాదేవాస్యే"త్యాదివాక్యతః।
అత్రావధారణాన్నాన్యాపేక్షత్వం ఖలు సిద్ధ్యతి॥

**310*-312. సిద్ధాంతం.** ఈపూర్వపక్షం తప్పు. వేరు ప్రయత్నాన్నే ఏదురుచూడకుండా సంకల్పంవల్ల మాత్రమే ముక్తుడు కార్యం చేస్తున్నాడు. వెనకటి అధికరణంలో, "విజ్ఞానఘన ఏవ" అని జీవస్వరూపం పూర్తిగా జ్ఞానమేనని చెప్పే వేదవాక్యం ఉన్నట్టుగా, "అపహతపాప్మా" అని జీవుడు అష్టగణాలని సహజంగా గలవాడుగా ఉన్నాడనిచెప్పే మరొక వాక్యంకూడా ఉంటే, అక్కడ మొదటి వాక్యంలోనున్న ఏవకారం అయోగవ్యవచ్ఛేదం చేస్తోందేతప్ప అన్యయోగవ్యవచ్ఛేదం చెయ్యడంలేదని తీసుకోబడింది. ఇక్కడైతే, "స యది పితృలోకకామో భవతి" (ఛాం. 8-2-1) అని మొదలుబెట్టి

*"సఙ్కల్పాదేవాస్య పితరః సముత్తిష్ఠన్తి"*అని "ముక్తుడు పితృదేవతలని చూడాలని కోరుకున్నట్లైతే అతని సంకల్పంవల్లనే పితృలు సృష్టింపబడుతున్నారు" అని చెప్పే వాక్యం ఉన్నట్టుగా ముక్తుడు ఇటువంటి కార్యాలని చేసేటప్పుడు వేరు ప్రయత్నాలనికూడా ఎదురుచూస్తున్నాడు అని చెప్పే వాక్యం ఏదీలేదు. కనుక, ఇక్కడ ఏవకారం అక్కడిలా అయోగవ్యవచ్ఛేదమాత్రమే చెయ్యడంలేదు. "ముక్తుడు కార్యం చేసేటప్పుడు వేరు ఎటువంటి ప్రయత్నమున్నూ ఎదురుచూడడంలేదు" అని అన్యయోగవ్యవచ్ఛేదమే చేస్తోంది అనే తీసుకోవాలని తెలుస్తోంది.

### *సి.సూ. // అత ఏవ చానన్యాధిపతిః // (4-4-9) (532)*

***అతః ఏవ*** = ఈవిధంగాముక్తుడు సత్యసంకల్పుడుగా ఉండడంవల్లనే ***అనన్యాధిపతిః చ*** = (అతను) సర్వేశ్వరుడు తప్ప వేరుదేనికీ (కర్మ మొదలైనవాటికి) వశపడ్డవాడుగాడు. (అనికూడా తెలుస్తోంది)

*313.* *అమోఘేచ్ఛో యతో ముక్తోఽనన్యాధిపతిరప్యతః।*
*అనన్యాధిపతిత్వం చ భవేత్ కర్మానధీనతా॥*

*314.* *తత ఏవాస్య ముక్తస్య "స స్వరాడ్భవతీ"తి చ।*
*అకర్మవశ్యతారూపస్వరాట్త్వమపి పఠ్యతే॥*

*// ఇతి సఙ్కల్పాధికరణమ్ //*

**313-314. సిద్ధాంతం.***"జక్షత్ క్రీడన్"* అనే వేదవాక్యంలో స్త్రీలతో ఆటలాడడం మొదలైనవాటిని చెప్పడాన్ని చూస్తే, ముక్తుడికి కర్మసంబంధం ఉన్నట్టుగా తోస్తోంది అనే సందేహాన్ని నిరసిస్తోంది ఈసూత్రం. వెనకటి సూత్రంలో ముక్తుడు సత్యసంకల్పుడని చెప్పబడడంవల్లఇతను పరమాత్మతప్ప వేరు ఎవరికీ దేనికీ వశపడినవాడుకాడని అని తెలుస్తోంది. అనన్యాధిపతియై ఉండడం అంటే, - విధినిషేధాలకి అర్హతలేనివాడే అయియుండడమే అవుతుంది. విధినిషేధాలకి అర్హతగలవాడైతే, వాడి సంకల్పం ప్రతిహతమే అవుతుంది. కనుక, సత్యసంకల్పుడు అని చెప్పే వేదవాక్యంవల్ల వాడు కర్మ మొదలైనదేనికీ వశపడ్డవాడు కాడు అన్నమాట. అందువల్లనే ఈముక్తుడిని గురించి *"స స్వరాట్ భవతి"* (ఛాం. 7-15-2) (ఆ ముక్తుడు కర్మవశుడుకానివాడైనాడు.) అని వేదవాక్యం చెప్తోంది. ఇలా స్త్రీలతో ఆడుకోవడం మొదలైనకార్యాలని చేసినా, ఇతను కర్మవశుడు కాడు అని తేలింది.

*సంకల్పాధికరణం సమాప్తం.*

## *// అభావాధికరణమ్ // (4-4-5)*

### *పూ.సూ. // అభావం బాదరిరాహ హ్యేవమ్ //(4-4-10) (533)*

***బాదరిః*** = బాదరి మహర్షి ***అభావం*** = (ముక్తుడికి శరీరం, ఇంద్రియాలు మొదలైనవి) లేవు అని (భావిస్తున్నారు.) ***ఏవం హి ఆహ*** = (వేదవాక్యం) ఇలాగేగదా చెప్తోంది.

*315.* *సఙ్కల్పాదేవ పిత్రాదిసృష్టిర్ముక్తస్య భాషితా।*
*తస్య తస్మింశ్చ సఙ్కల్పే విశేషోఽత్ర నిరూప్యతే॥*

*316.* *ముక్తస్య దేహేన్ద్రియాది కిమస్త్యుత న తత్ కిము।*
*యథేచ్ఛమస్తి తన్నాస్తి చేతి ప్రాప్తేఽత్ర సంశయే॥*

***315-316.*** ***అవతారిక.*** ముందరి అధికరణంలో ముక్తుడు తన సంకల్పంచేతనే పిత్రాదులని సృష్టిస్తున్నాడని చెప్పబడింది. ముక్తుడి ఆసంకల్పం శరీరంతో కూడియుండేనా చెయ్యవచ్చు,

శరీరంలేకపోయినా చెయ్యవచ్చు అనే విశిష్టత ఈఅధికరణంలో చెప్పబడుతోంది. ముక్తుడు దేహం ఇంద్రియం మొదలైన వాటితో కూడియున్నాడా లేక అవిలేనివాడైఉన్నాడా లేక కోరినప్పుడు శరీరేంద్రియాలని ఎత్తుకొనీ, ఇచ్ఛలేకపోతే అవిలేనివాడుగా ఉన్నాడా అనే సందేహం వచ్చినప్పుడు పూర్వపక్షసిద్ధాంతాలు ఈక్రిందివిధంగా ఉంటాయి.

*317.* *దేహాద్యభావం ముక్తస్య మన్యతే బాదరిర్గురుః।*

*'నహ వై సశరీరస్య సత" ఇత్యాదికా శ్రుతిః॥*

*318.* *శరీరయోగే దుఃఖస్యావర్జ్యతామభిధాయ చ।*

*"అస్మాచ్ఛరీరా"దితి చ ముక్తస్యాహ హ్యదేహతామ్॥*

***317-318. పూర్వపక్షం.*** ముక్తుడికి శరీరం మొదలైనవి ఉండవు అని బాదరిమహర్షి భావిస్తున్నారు. ఎందుకంటే, *"న హ వై సశరీరస్య సతః ప్రియాప్రియయోః అపహతిరస్తి। అశరీరం వావ సన్తం న ప్రియాప్రి యే స్పృశతః"* (ఛాం. 8-12-1,2) (ఒకడు శరీరంతో ఉన్నట్లైతే, వాడికి (ప్రాకృతమైన) సుఖదుఃఖాలు తొలగిపోలేవు. శరీరంలేనివాడినే సుఖదుఃఖాలు అనుసరించకుండా ఉంటాయి.) అనే ఉపనిషద్వాక్యం శరీరం ఉంటే దుఃఖం పోగొట్టడానికి సాధ్యంగాదని చెప్పింది. *"అస్మాచ్ఛరీరాత్ సముత్థాయ పరంజ్యోతిరుప సమ్పద్య స్వేన రూపేణాభినిష్పద్యతే"* (ఈశరీరంనించి బయలుదేరి (ముక్తాత్మ) పరంజ్యోతియైన పరమ పురుషుడిని పొంది తనస్వరూపప్రకాశాన్ని పొందుతున్నాడు.)అని అక్కడే ముక్తుడు శరీరంలోంచి విడిపించబడినవాడౌతున్నాడనిన్నీ చెప్పబడింది. కనుక, ముక్తాత్మకి శరీరం లేదనేగదా చెప్పుకోవాలి అన్నది బాదరియొక్క భావం.

*పూ.సూ. ॥ భావం జైమినిర్వికల్పామననాత్॥ (4-4-11) (534)*

***జైమినిః = జైమిని మహర్షి, భావం*** = (ముక్తుడికి శరీరం ఇంద్రియాలు మొదలైనవి) ఉంటాయి అని (భావిస్తున్నారు) ***వికల్పామననాత్*** = (ముక్తుడు) అనేకవిధాలుగా అవుతున్నాడు అని శ్రుతి చెప్తున్నదిగనుక.

*319.* *శరీరేన్ద్రియసద్భావం మన్యతే జైమినిర్గురుః।*

*వికల్పామననాదేతస్యై"కధా భవతి త్రిధా॥*

319-321. ***పూర్వపక్షం.*** జైమిని అనే ఆచార్యులు ముక్తుడికి శరీరం, ఇంద్రియాలు మొదలైనవి ఉంటాయని భావిస్తున్నారు. ఎందుకంటే వేదవాక్యం అతడికి వికల్పాన్ని చెప్తోంది.*"వివిధః కల్పః వికల్పః"* అని వ్యుత్పత్తి. అనేకములుగా అవడం అని అర్థం. ముక్తుడు అనేకాలుగా అవుతాడని ఏవేదవాక్యంలో చెప్ప బడుతోంది అంటే, *"స ఏకధా భవతి త్రిధా భవతి పఞ్చధా సప్తధా"* (ఛాం.7-16-2) (ఆముక్తాత్మ ఒకటిగా అవుతున్నాడు, మూడు(శరీరాలుగా) అవుతున్నాడు, ఐదువిధాలుగా అవుతున్నాడు, ఏడుగా అవుతున్నాడు) అని మొదలయ్యే వాక్యంలో ముక్తుడు అనేకవిధాలుగా అవుతాడని చెప్పబడింది. ఎన్నోభాగాలుగా విడదీయడానికి సాధ్యంగాని జీవాత్మస్వరూపం అనేకరూపాలుగా అవడం సాధ్యంగాదు. కనుక, ముక్తాత్మ అనేకదేహాలని ఎత్తుకోవడమే ఇక్కడ అనేకాలుగా అవడం అని చెప్పబడుతోందనే చెప్పుకోవాలి. ముక్తుడికి శరీరంలేదనడానికి ప్రమాణంగా బాదరిచేత ఎత్తుకోబడ్డ వేదవాక్యాలు కర్మవల్ల కలిగే శరీరం ముక్తుడికి లేదని చెప్తున్నవేతప్ప ఇచ్ఛచేత కలిగే శరీరం ముక్తుడికి ఉండడాన్ని అడ్డుకోలేదు. 'ముక్తుడికి కొన్నిసమయాల్లో శరీరం ఉంటుంది. కొన్ని సమయాల్లో లేదు" అనిచెప్పుకోవడానికీ ప్రమాణం

లేదు. అందుచేత ముక్తాత్మ ఎప్పుడూ (కర్మవల్ల ఏర్పడని)శరీరంతో ఉన్నాడనే చెప్పుకోవాలని జైమిని మహర్షి భావిస్తున్నారు.

*సి.సూ. ।। ద్వాదశాహవదుభయవిధం బాదరాయణోऽతః ।। (4-4-12) (535)*

అతః = సంకల్పంచేత ఉభయవిధం = (కొన్ని సమయాల్లో) శరీరంగలవాడిగానూ, (కొన్ని సమయాల్లో)శరీరం లేనివాడిగానూ (ముక్తుడు ఉంటాడు) అని బాదరాయణః = భగవాన్ బాదరాయణులు (భావిస్తున్నారు) ద్వాదశాహవత్ = (రెండువిధాలైన వేదవాక్యాలవల్ల)ద్వాదశాహం అనే ఒకేయాగం (సత్రం, అహీనం అని రెండువిధాలుగా అవుతున్నట్లుగా)

***322.*** *సఙ్కల్పాదేవ ముక్తం తం సదేహం చాశరీరిణమ్।*
*మన్యతే ద్వాదశాహాఖ్యక్రతువత్ బాదరాయణః॥*

***323.*** *స యథోపైతి - యజతి - చోదనాభ్యాం ద్విధా భవేత్।*
*సఙ్కల్పాభిదయా సత్రమహీనం చ, తథాऽత్ర చ॥*

***322-323. సిద్ధాంతం.*** ద్వాదశాహం అనే ఒకే యాగం విధివాక్యభేదంవల్ల రెండువిధాలుగా అయినట్లుగా సంకల్పభేదంవల్ల ముక్తుడు శరీరంగలవాడు శరీరంలేనివాడు అనే రెండు విధాలుగానూ రెండువేరువేరు సమయాల్లో ఉండవచ్చని భగవాన్ బాదరాయణులైన సూత్రకారులు నిర్ణయం చేస్తున్నారు. ఇలా తీసుకుంటే, ముక్తుడికి శరీరం ఉన్నదనిచెప్పే వేదవాక్యం, లేదనిచెప్పే వేదవాక్యం కుదురుతున్నాయన్నది వారి భావం. ఇక్కడ దృష్టాంతంగా ఎత్తుకోబడ్డది ద్వాదశాహం అనే యాగం. *"ద్వాదశాహంఋద్ధికామా ఉపేయుః"* [సమృద్ధిని కోరేవారు ద్వాదశాహయాగాన్ని చెయ్యాలి] *"ద్వాదశాహేన ప్రజాకామం యాజయేత్"* [పిల్లని కోరుకున్నవాడికి ద్వాదశాహయాగాన్ని చేయించాలి] అనే రెండు వాక్యాల్లో "(ఋద్ధికామా) ఉపేయుః" "(ప్రజాకామం) యాజయేత్" అనే విధిభేదంతో సంకల్పభేదంవల్ల మొదటివాక్యంలో ఎంతోమంది యజమానులు చేసే సత్రయాగరూపంగానూ, రెండోవాక్యంలో ఒక యజమానుడు చేసే అహీనయాగరూపంగానూ ఒకే ద్వాదశాహయాగం అవుతోంది అని అంగీకరించబడుతోన్నట్లుగా, ఇక్కడకూడా సంకల్పభేదంవల్ల ముక్తుడు వెనకచెప్పినట్లుగా రెండువిధాలుగానూకూడా ఉండవచ్చు అన్నది సూత్రకారుల అభిప్రాయం.

***అవ.324.*** *యదా దేహాదిసామగ్రీ తదా సృష్టాऽऽత్మనైవ సా।*
*ఇత్యేవం నియమో నాస్తీత్యుత్తరే సూత్ర ఉచ్యతే॥*

***324. అవతారిక.*** ముక్తుడు శరీరం ఇంద్రియం మొదలైనవాటితో ఉన్నాడన్నదాన్లో ఎలా నియమంలేదని ముందరి సూత్రంలో చెప్పబడ్డదో, అలాగే శరీరాదులని తానే సృష్టిస్తున్నాడన్నదాంట్లో కూడా నియమంలేదని తరువాతి సూత్రంలో చెప్పబడుతోంది. అంటే, ముక్తుడు శరీరం మొదలైనవాటిని ఎత్తుకోవాలని ఎప్పుడు తల్చేడో, అప్పుడు వాటిని తానే సృష్టిస్తున్నాడనే నియమం లేదన్నమాట.

*సి.సూ. ।। తన్వభావే సన్ధ్యావదుపపత్తేః ।। (4-4-13) (536)*

***తన్వభావే*** = (ముక్తుడికి తనవల్ల సృష్టింపబడ్డ) శరీరం లేకపోతే, ***సన్ధ్యవత్*** = స్వప్నావస్థలోలాగ ***ఉపపత్తేః*** = (పరమపురుషుడిచేత సృష్టింపబడ్డ శరీరం మొదలైనవాటితో భగవదనుభవం) కుదురుతుంది గనుక.

*325. స్వేనైవ సృష్టదేహాదేరభావే పరమాత్మనా।*
*సృష్టేన తేన భోగోపపత్తేర్న సృజతి స్వయమ్॥*

*326. సత్యసఙ్కల్పోప్యపి, యథా స్వప్నే చ పరమాత్మనా ।*
*సృష్టైః "అథా లథా"నిత్యాద్యుక్తైర్భోగసాధనైః॥*

*327. బద్ధో భుఙ్క్తే తథా ముక్తోపీశసృష్టైః స్వలీలయా।*
*పితృలోకాదిభిస్తైస్తైః భుఙ్క్తే లీలారసం స్వయమ్॥*

325-327. సిద్ధాంతం. పరమాత్మానుభవాన్నే ఫలంగాగల ముక్తుడు సత్యసంకల్పుడైనా, తనఅనుభవంకోసం దేహం మొదలైనవాటిని తాను సృష్టించడంలో అతనికి ఇచ్ఛఉండదే అంటే, అలా అనుకున్నప్పటికీ, పరమాత్మచేత సృష్టింపబడిన దేహం ఇంద్రియం మొదలైనవాటితో అతనికి అనుభవం కలగడంలో తప్పులేదు.ఈవిషయంలో ఒక ఉదాహరణం చూపించబడుతోంది - *"అథ రథాన్ రథయోగాన్ పథః సృజతే"* (బృహ 6-3-10) [(స్వప్నావస్థలో) రథాలు, వాటికి పూన్చబడిన గుఱ్ఱాలు, అవివెళ్ళే మార్గాలు మొదలైనవాటిని (పరమాత్మ)సృష్టిస్తున్నాడు] అని ప్రారంభించి *"అథ వేశాన్తాన్ పుష్కరిణ్యః స్రవన్త్యః సృజతే। సహికర్తా"* (గుడ్డలనీ, చెరువులనీ నదులనీ (పరమపురుషుడు సృష్టిస్తున్నాడు, సృష్టించేవాడు అతనేగదా!] అని చివరగా, పరమాత్మవల్ల సృష్టించబడ్డ భోగసాధనాలైన రథం మొదలైన వాటివల్ల స్వప్నంలో బద్ధజీవుడు అనుభవిస్తున్నాడని చెప్పబడింది. అదేవిధంగా ముక్తుడుకూడా తనలీల కోసం సహాయకారిగా సర్వేశ్వరుడివల్ల సృష్టించబడ్డ పితృసమూహం మొదలైన భోగస్థానాలవల్లనే తాను లీలారసాన్ని అనుభవిస్తున్నాడని చెప్పుకోవచ్చు. కనుక, తప్పులేదు.

*సి.సూ. ॥ భావే జాగ్రద్వత్ ॥ (4-4-14) (537)*

***భావే*** **=** (ముక్తుడికి తనసంకల్పంవల్ల సృష్టించబడ్డ) శరీరం ఉన్నట్లైతే, ***జాగ్రద్వత్*** **=** జాగ్రదావస్థలో ఉండే జీవుడిలాగనే (ముక్తుడుకూడా లీలారసాన్ని అనుభవిస్తున్నాడు).

*328. పద్భావే నిజసఙ్కల్పసృష్టతన్వాదివస్తునః।*
*జాగ్రత్పుంభోగవన్ముక్తో భుఙ్క్తే లీలారసం స్వయమ్॥*

*329. యథేశ్వరః స్వయం భుఙ్క్తే సృష్ట్వా దశరథాదికమ్।*
*తద్వత్ సృజతి ముక్తానాం పిత్రాదీన్ లీలయా క్వచిత్॥*

*330. ముక్తా ఏవ కదాచిత్తే సత్యేచ్ఛత్వాత్స్వయం ప్రభోః।*
*లీలాన్తర్భూతాత్మపితృలోకాదీంశ్చ సృజన్తి హి॥*

***328-330. సిద్ధాంతం.*** ముక్తుడికి తన సంకల్పంవల్లనే సృష్టింపబడ్డ శరీరం మొదలుగా పితృసమూహపర్యన్తమైన ఉపకరణాలు ఉండినట్లైతే, జాగ్రదవస్థలో బద్ధజీవుడు తనవలనసృష్టింపబడ్డ ఉపకరణాలతో భోగాన్ని అనుభవించడంలాగ, ముక్తుడు కూడా ఈఉపకరణాలతో లీలారసాన్ని తాను అనుభవిస్తున్నాడని చెప్పుకోవాల్సి ఉంటుంది. "ముక్తుడు పిత్రాదులని సృష్టించి అనుభవించుతాడని అనుకుంటే, బ్రహ్మన్ని తప్ప మిగతావిషయాల్లోకూడా ప్రవృత్తిఉన్నదిగనుక, బ్రహ్మవిషయంలో భోగ్యతాబుద్ధికి దోషం కలుగుతుందే, పిత్రాదులని ఇచ్ఛించడం కర్మవశుడుకాని వాడికి కుదరదే, అంటే, లీలారసాన్ని అనుభవించడంకోసమని రామకృష్ణాద్యవతారాలని ఏర్పాటు చేసిన పరమపురుషుడు "దశరథుడు వసుదేవుడు మొదలైన పితృసమూహం మొదలైనవాటిని సృష్టించి వాటితో

మనుష్యధర్మలీలా రసాన్ని అనుభవించడం చూస్తున్నాం. అలాగే సర్వేశ్వరుడు తనలీలకోసం ముక్తులకికూడా ఎన్నో సమయాల్లో పితృసమూహం మొదలైనవాటిని తానే సృష్టిస్తున్నాడు. కొన్ని సమయాల్లో ముక్తులుకూడా సత్యసంకల్పులుగా (అడ్డులేని సంకల్పంగలవాళ్ళుగా) ఉండడంవల్ల, పరమపురుషుడి లీలారసంలో అంతర్గతమైన తమ పితృసమూహాలు మొదలైనవాటిని తామే సృష్టిస్తున్నారు కనుక, రెండూ కుదురుతాయి.

*331. కథమాత్మాభిమానోఽణుజీవస్యానేకవర్ష్మసు।

*331. **అవతారిక.** "ఆత్మ అణుపరిమాణమైనదని ప్రమాణాల్లో చెప్పబడింది, ముక్తుడు ఎన్నో శరీరాలని ఎత్తుకొన్నట్లైతే, అణువైన ఒక ఆత్మకి అనేకశరీరాల్లో ఆత్మాభిమానం ఎలా ఉండడానికి సాధ్యం?" అనే ప్రశ్నకి తరువాతి సూత్రం సమాధానాన్ని ఇస్తోంది.

సి.సూ. ।। ప్రదీపవదావేశస్తథాహి దర్శయతి ।। (4-4-15) (538)

**ప్రదీపవత్** = దీపం ఒకస్థలంలో ఉన్నప్పటికీ, తన కాంతిచేత అంతటా ఎన్నో చోట్ల వ్యాపించడం) లాగనే, **ఆవేశః** = (ఒకచోట ఉన్న జీవాత్మకూడా తనకాంతి అనే ధర్మభూతజ్ఞానంవల్ల అన్ని శరీరాల్లోనూ) వ్యాపించవచ్చు. **తథా** = ఆవిధంగా, **దర్శయతి హి** = వేదవాక్యం చూపిస్తోందిగదా!

331*. యథా ప్రదీపస్యైకత్ర స్థితస్య స్వప్రభాగుణాత్।।

332. అనేకదేశావేశః స్యాత్ తథైకత్ర స్థితాత్మనః।

స్వప్రభాభూత(రూప)చైతన్యాదావేశః సర్వవర్ష్మసు।।

333. యథా చైకశరీరేఽపి హృద్దేశస్థస్య చాత్మనః।

జ్ఞానవ్యాప్త్యాఽఽత్మాభిమానః సర్వాఙ్గేష్వపి దృశ్యతే।।

*334. తథైవ దర్శయత్యేషా "వాలాగ్రే"త్యాదికా శ్రుతిః।

331*-*334. **సిద్ధాంతం.** దీపం ఒకే చోట ఉన్నప్పటికీ తన కాంతిఅనే గుణంమూలంగా ఎన్నోచోట్లలో వ్యాపించడం చూస్తున్నాం. అదేవిధంగా, అణువైన జీవాత్మఒకశరీరంలో ఉన్నప్పటికీ, తనకాంతియైన (ధర్మభూత)జ్ఞానంమూలంగా అన్ని దేహాల్లోనూ వ్యాపించవచ్చు. బద్ధావస్థలోకూడా ఒకశరీరంలో హృదయంలో ఉండే ఆత్మ తనజ్ఞానంచేత అన్నింటికీ తనని ఆత్మగా అభిమానించడం చూస్తున్నాం. అలాగే సౌభరి మొదలైన తపోబలిష్ఠులైన మునులుకూడా ముక్తజీవుడున్నూ ఒక శరీరంలో ఉన్నప్పటికీ, తమజ్ఞానంచేత ఎన్నో శరీరాల్లో వ్యాపించి వాటిని శరీరాలుగా గ్రహించి అనుభవించడంలో దోషంలేదు. *"వాలాగ్రశతభాగస్య శతధా కల్పితస్య చ భాగో జీవః స విజ్ఞేయః స చానన్త్యాయ కల్పతే।।"* (శ్వే. 5-9) (ధాన్యపు చివరను నూరుగా విభజించి, అందులో ఒకభాగపు పరిమాణంగలవాడు జీవుడు. ఈవిధంగా అణుపరిమాణమైన జీవుడు మోక్షంలో తనజ్ఞానంచేతనే అంతటాకూడా వ్యాపించేవాడవుతున్నాడు) అని ఈవిషయాన్ని ఉపనిషద్వాక్యంకూడా చూపుతోందిగదా.

334*. శ్రుతిః "ప్రాజ్ఞేనాత్మనే"తి బాహ్యాన్తర్జ్ఞానశూన్యతామ్।।

*335. ముక్తస్యాఽఽహాస్య సార్వజ్ఞ్యం కథమిత్యత్ర కథ్యతే।

334*-*335. **అవతారిక.** *"ప్రాజ్ఞేనాత్మనా సంపరిష్వక్తో న బాహ్యం కిఞ్చన వేదనాన్తరమ్"* (బృహ. 6-3-21) (సర్వజ్ఞుడైన పరమాత్మతో చేరియున్నవాడు బాహ్యంగాఉన్నదాన్నీ, ఆంతరంగా ఉన్నదాన్నీకూడా దేన్నీ తెలుసుకోలేదు.) అని ఉపనిషద్వాక్యమైనది ముక్తిలో పరమాత్మని చేరిన

ముక్తాత్మకి అంతర్జ్ఞానంగాని బాహ్యజ్ఞానంగాని ఏదీ లేదని చెప్పినప్పుడు ముక్తుడు ఒకే సమయంలో అనేకమైన శరీరాలనికూడా వ్యాపించి సమస్తాన్నీ తెలుసుకొని నడిపిస్తున్నాడు అని ఇక్కడ చెపపడం ఎలా కుదురుతుంది? అనే ప్రశ్నకి సమాధానం తరువాతి సూత్రం చెప్తోంది.

*సి.సూ.॥ స్వాప్యయసంపత్త్యోరన్యతరాపేక్షమావిష్కృతం హి ॥ (4-4-16) (539)*

**స్వాప్యయసమ్పత్త్యోరన్యతరాపేక్షం** = (ప్రాజ్ఞేనాఽఽత్మనా" అని మొదలయ్యే వాక్యం)నిద్రావస్థ లేదా మరణావస్థ అనే రెండింట్లో ఒకదాన్ని చెప్తోంది. **ఆవిష్కృతం హి** = (ఈవిషయం) ఉపనిషద్వాక్యాల్లోనే బైటపెట్టబడిందిగదా!

*335*. సుషుప్తిమృత్యోరన్యతరాపేక్షం తద్వచనం, న తు॥*

*336. ముక్తాత్మవిషయం శ్రుత్యైవావిష్కృతమిదం ఖలు।*
*"నాహ ఖల్వథ చైతేభ్యో భూతేభ్య" ఇతి చ శ్రుతీ॥*

*337. సుప్తిమృత్యోరస్య నిస్సంబోధత్వం వదతః క్రమాత్।*
*"సర్వం హ పశ్య"ఇత్యాదిః మోక్షే సార్వజ్ఞ్యమాహ హి॥*

*338. అతః ప్రాజ్ఞేనేతివాక్యం న ముక్తవిషయం భవేత్।*
*తస్మాన్ముక్తస్స దేహస్స్యాదేహోఽపి కదాచన॥*

*॥ ఇత్యభావాధికరణమ్ ॥*

***335*-338. సిద్ధాంతం.*** *"ప్రాజ్ఞేనాత్మనా"* అని మొదలయ్యే ఆఉపనిషద్వాక్యం ముక్తాత్మనిగురించి నదిగాదు. నిద్ర లేక మరణం అనే రెండింట్లో ఒక అవస్థనిగురించే ఈవాక్యం చెప్తోంది. ఆరెండవస్థల్లోనూ పరమాత్మని పొందడం, జ్ఞానంలేకపోవడం కలుగుతున్నాయనిన్నీ, ముక్తావస్థలో ముక్తాత్మ సర్వజ్ఞుడౌతున్నాడనిన్నీ ఉపనిషద్వాక్యాల్లో చెప్పబడిందిగదా! ఎక్కడ అంటే, *"స్వం అపీతో భవతి"* (ఛాం. 6-8-1) అని నిద్రావస్థలో జీవుడికి పరమాత్మప్రాప్తి చెప్పబడింది. *"నాహ ఖల్వయమేవం సంప్రత్యాత్మానం జానాతి అయమహమస్మీతి। నో ఏవేమాని భూతాని వినాశమేవాపీతో భవతి॥"* (ఛాం. 8-12-5) (నిద్రిస్తున్న ఈజీవుడు నిద్రిస్తున్నప్పుడు 'నేను ఉన్నాను" అని తనని తెలుసుకోవడం లేదు. తనని తప్ప మిగతాపదార్థాలనీ తెలుసుకోవడం లేదు. ఆస్థితిలో మరణించినవాడిలాగ ఉన్నాడు.) అని నిద్రావస్థలో జ్ఞానశూన్యుడౌతున్నాడని చెప్పి, అక్కడే ముక్తాత్మనిగురించి, *"స వా ఏష దివ్యేన చక్షుషా మనసైతాన్ కామాన్ పశ్యన్ రమతే యేతే బ్రహ్మలోకే"* (ఈముక్తాత్మ (కర్మకారణంగా కలిగిన శరీరేంద్రియాలని వదిలి) "మనస్సు" అనబడే దివ్యమైన సహజమైన కంటితో బ్రహ్మలోకంలోనున్న ఈసమస్తకామాలనీ అనుభవించి ఆనందంపొందుతున్నాడు) అని మోక్షావస్థలో సర్వజ్ఞత్వాన్ని చెప్పి, *"సావం హ పశ్యః పశ్యతి సర్వమాప్నోతి సర్వశః"* (ఛాం. 7-26-2) (అన్నింటినీ తెలిసిన ముక్తుడు సమస్తాన్నీ చూస్తున్నాడు. సమస్తాన్నీ అన్నివిధాలుగానూ పొందుతున్నాడు. ) అని మరో వాక్యంకూడా ముక్తావస్థలో సర్వజ్ఞుడవడాన్ని అతిస్పష్టంగా చెప్పింది. ఇలాగే మరణావస్థలోకూడా *"వాఙ్మనసి సంపద్యతే"* (ఛాం. 6-8-6) అని మొదలుబెట్టి, *"తేజః పరస్యామ్ దేవతాయామ్"* అని జీవుడికి పరమాత్మప్రాప్తి చెప్పబడింది. *"ఏతేభ్యో భూతేభ్యః సముత్థాయతాన్యేవాను వినశ్యతి"* (బృహ. 4-4-12) ( ఈభూతాలనించి బయలుదేరి, వాటినివేటినీ తెలుసుకోలేదు.) అని జీవుడు జ్ఞానశూన్యుడౌతున్నాడని ఉపనిషద్వాక్యం చెప్పింది. కనుక, పరమాత్మ ప్రాప్తినీ, జ్ఞానశూన్యస్థితినీ చెప్పే *"ప్రాజ్ఞేనాత్మనా"* (బృహ. 6-7-21) అని మొదలయ్యే వాక్యం

సుషుప్త్యవస్థ, మరణావస్థ అనేవాటిలో ఏదో ఒకదాన్నిగురించినదేతప్ప ముక్తావస్థనిగురించినది కాదు. కనుక, ముక్తుడు కొంతసమయం దేహంలేకుండానూ ఉండవచ్చు అని తేలింది.

<u>అభావాధికరణం సమాప్తం.</u>

## // జగద్వ్యాపారవర్జాధికరణమ్ // (4-4-6)

### సి.సూ. // జగద్వ్యాపారవర్జం ప్రకరణాదసన్నిహితత్వాచ్చ (4-4-17) (540)

**జగ్వ్యాపారవర్జం =** (ముక్తుడి ఐశ్వర్యం) లోకాలని సృష్టించడం మొదలైన (పరమాత్మవస్తువుకే చెందిన) వ్యాపారాలని తప్పించినదే. ***ప్రకరణాత్*** = (బ్రహ్మలక్షణాన్ని చెప్పే)ప్రకరణంనించి(ఇది తెలుస్తోంది), **అసన్నిహితత్వాత్ చ** = (లోకాలని నియమించడాన్ని చెప్పేచోట్ల ముక్తుడికి) సన్నిధి లేకపోవడంవల్లనూ (ఇది తేలుతోంది)

*339.* *పరబ్రహ్మనుభూత్యన్తర్గతదేహాదిసర్జనమ్।*
*సఙ్కల్పాదేవ ముక్తస్య కథితం పూర్వమత్ర తు॥*
*340.* *సత్యేచ్ఛత్వేప్యస్య జగత్స్రష్టృత్వం నేతి కథ్యతే।*
*సర్వేశ్వరత్వమప్యత్ర ముక్తైశ్వర్యం కిముచ్యతే॥*
**341.* *అథవా పరమాత్మానుభవ ఏవేతి సంశయే।*

***339-*341. అవతారిక.*** పరబ్రహ్మనుభవంలో ఉన్నటువంటి దేహాదిసృష్టి ముక్తాత్మకి తనసంకల్పం వల్లనే కుదురుతోంది అని వెనకటి అధికరణంలో చెప్పబడింది. ఈఅధికరణంలోనైతే, సత్యసంకల్పుడైనప్పటికీ ముక్తుడికి జగత్సృష్టి మొదలైన పరమాత్మకేచెందిన క్రియలు లేవు అని చెప్పబడుతోంది. సమస్తాన్నీ నియమించడం అనే సర్వేశ్వరత్వమున్నా ముక్తుడికి వేదాంతాల్లో చెప్పబడుతోందా, లేక పరమాత్మానుభవం మాత్రమే చెప్పబడుతోందా అనే సందేహం వచ్చినప్పుడు పూర్వపక్ష సిద్ధాంతాలు ఈక్రిందివిధంగా ఉన్నాయి.

*పూ.341*.* *శ్రుతౌ పరమసామ్యోక్తేర్ముక్తస్య పరమాత్మనా॥*
*342.* *సత్యసఙ్కల్పోక్తేశ్చ జగదీశ్వరతాపి చ।*
*ముక్తైశ్వర్యం నచేదేవం శ్రుత్యర్థో నోపపద్యతే॥*

***341*-342. పూర్వపక్షం.*** ముక్తుడికి సర్వేశ్వరత్వా ఉన్నది. ఎందువల్లంటే, "నిరఞ్జనః పరమం సామ్యముపైతి" (ముండక. 3-1-3) (దోషాలు తొలగిపోయినవాడై (పరమాత్మతో) ఉత్తమమైన సామ్యాన్ని (ముక్తుడు) పొందుతున్నాడు. ) అని వేదవాక్యం ముక్తుడికి పరమాత్మతో ఉత్తమమైన సామ్యం ఉన్నదని చెప్తోంది. దాంతో ముక్తుడికి సత్యసంకల్పత్వంకూడా ఉన్నదని వేదవాక్యాలు చెప్పడం ముందరే చూపబడింది. కనుక, ముక్తుడికి లోకాలని నియమించడం అనే సర్వేశ్వరత్వంకూడా ఉన్నదనే చెప్పుకోవాలి. ఇలా అంగీకరించకపోతే, వెనక చెప్పిన వాక్యాలు అర్థంలేనివే అవుతాయి.

*సి.343.* *మైవం ముక్తైశ్వర్యమేతత్ జగద్వ్యాపారవర్జితమ్।*
*పరం ప్రకృత్యైవ జగత్సృష్ట్యాదేరభిధానతః॥*
*344.* *జీవస్యాప్రస్తుతత్వాచ్చ సృష్ట్యాద్యుక్తిస్థలేఽఖిలే।*
*యతో భూతాని జాయన్తే, సదేవ, బ్రహ్మ వా ఇదమ్॥*

***343-*349. సిద్ధాంతం.*** ఈపూర్వపక్షం తప్పు. ముక్తుడి ఐశ్వర్యం లోకాన్ని సృష్టించడం, నియమించడం మొదలైన క్రియలని లేనిదే. ఎందుకంటే, జగత్కారణప్రకరణాలు పరమాత్మవస్తువుకే జగత్సృష్టి మొదలైన క్రియలు చెందినవి అని చెప్పడంవల్లనూ, లోకాలని సృష్టించడం మొదలైనవాటిని చెప్పే అన్నిచోట్లా జీవుడికి అవి చెప్పబడకపోవడంవల్లనూ ఇలాగే చెప్పుకోవాలి. అంటే, *"యతో వా ఇమాని భూతాని జాయన్తే యేన జాతాని జీవన్తి, యత్ప్రయన్త్యభిసంవిశన్తి తద్విజిజ్ఞాసస్వ తద్బ్రహ్మేతి"* (తై.భృ.1) ( ఏపరమాత్మవస్తువు ఎవనినుంచి ఈభూతాలు సృష్టింపబడ్డాయో, సృష్టింపబడినవి దేనివలన జీవిస్తున్నాయో, ప్రళయకాలంలో దేనివద్ద లయంపొందుతున్నాయో అదే పరబ్రహ్మం, దానిని తెలిసికొనుము.) *"సదేవ సోమ్య ఇదమగ్ర ఆసీత్ ఏకమేవ అద్వితీయమ్, తదైక్షత బహుస్యాం ప్రజాయేయేతి, తత్ తేజోఽసృజత"*(ఛాం. 6-2-1) (అబ్బాయీ! ఈలోకం మొదట సత్ అనబడే బ్రహ్మంగానే ఉండెను. ఒక్కటిగానే ఉండెను, రెండవది లేకనే ఉండెను. అది "నేనే అనేకములుగా అగుదునుగాక, దానికొసం జన్మింతునుగాక:" అని సంకల్పించింది. అది తేజస్సుని సృష్టించింది) *"బ్రహ్మ వా ఇదమేకమేవాగ్ర ఆసీత్ తదేకం సన్న వ్యభవత్। తచ్ఛ్రేయోరూపమత్యసృజతక్షత్రమ్॥'* (బృహ 3-4-11) (బ్రహ్మం ఒకటిగానే ఈలోకం ప్రళయకాలంలో ఉండెను.ఆబ్రహ్మం ఒక్కటిగా ఉండి గొప్పతనాన్ని పొందలేదు, ్ది గొప్పదైన క్షత్రియజాతిని సృష్టించింది.), *"ఆత్మవా ఇదమేక ఏవాగ్ర ఆసీత్ నాన్యత్ కిఞ్చన మిషత్। స ఈక్షత లోకాన్ను సృజా ఇతి। స ఇమాన్ లోకానసృజత॥"* (ఐతరేయ 1-1) [ప్రళయకాలంలో ఈలోకం (నామరూపంలేని) ఆత్మఒక్కటిగానే ఉండెను.నామరూపమున్న వేరైనది ఏదీ లేదు, అది "లోకాలని సృష్టించగలను" అని సంకల్పించింది, అది ఈలోకాలని సృష్టించింది], అనియు, *"తమోవా ఇదమేకమాస। నాసదాసీన్నో సదాసీత్తదానీం తమ ఆసీత్। ప్రజాపతిర్వా ఇదమేక ఆసీత్। నాహరాసీత్ నరాత్రిరాసీత్। సోఽస్మిన్ అన్ధే తమసి ప్రాసర్పత్॥"* [మొదట తమస్సు ఒక్కటేయుండెను. తమస్సు శరీరంగాగల ప్రజాపతి ఒక్కరే ఉండేవారు. పగలూ లేదు రాత్రీ లేదు. ఆయన ఈ అంధతమస్సులో మెల్లిగ కదులుతూఉండెను.] "ఏకో హవై నారాయణ ఆసీత్ న బ్రహ్మ నేశానః ... స ఏకాకీ న రమేత। తస్యధ్యానాన్తస్తస్య ... దశేన్ద్రియాణి" అ(నారాయణుడు ఒక్కడే (ప్రళయకాలంలో ) ఉండెను, బ్రహ్మ, శివుడు మొదలైన చేతనాచేతనాలు ఏవీలేవు. అతడు ఒక్కడుగానుండి ప్రీతిని చెందలేదు. ్తను సంకల్పించిన తర్వాతఇంద్రియాలు మొదలైన సమస్తమూ సృష్టింపబడ్డాయి.) *"యః పృథివ్యాం తిష్ఠన్ పృథివ్యా అంతరః ... "*(బృహ.5-7-3) [ఎవడు భూమి మొదలైన సమస్తపదార్థాల్లోనూ, బైటా ఉటూండి, వాటిని నియమిస్తూంటాడో] వంటి జగత్కారణాన్ని చెప్పే అనేక వేదవాక్యాల్లో బ్రహ్మనికే జగత్సృష్టి, నియమనం మొదలైన పనులు ఉన్నవని చెప్పబడుతోంద. అటువంటి జగత్కారణవస్తువుని చెప్పే వాక్యాలు వేట్లోనూ ముక్తుడికి స్థానం లేదు. అందుచేత ముక్తుడి ఐశ్వర్యం లోకాలని సృష్టించడం, నియమించడం మొదలైన కార్యాలు లేనిదనే చెప్పుకోవాలి.

### *సి.సూ. ॥ ప్రత్యక్షోపదేశాదితి చేన్నాధికారికమణ్డలస్థోక్తేః ॥ (4-4-18) (541)*

***ప్రత్యక్షోపదేశాత్ ఇతి చేత్*** = శ్రుతిలోనే (ముక్తుడికి జగద్వ్యాపారం) ఉపదేశింపబడిఉండడంవల్ల (ముక్తుడి ఐశ్వర్యంలో జగద్వ్యాపారాన్ని తప్పించకూడదు) అంటే, **న** = ఇది సరిగాదు. **ఆధికారికమణ్డలస్థోక్తేః** = ***(ఆవాక్యాల్లో)*** సృష్టిమొదలైన వాటిలో అధికారమున్న బ్రహ్మ మొదలైన పురుషుల లోకాలలోనున్న భోగాలే (ముక్తుడికి) చెప్పబడడంవల్ల.

***347.*** *"స స్వరాడ్భవతీ"త్యాదిశ్రుత్యాతస్యోపదిశ్యతే।*

*జగద్వ్యాపార ఇతి చేత్ న ధాత్రాద్యధికారిణామ్॥*

348. *లోకేషు స్థితభోగోక్తేః శాసనం నాత్ర హి శ్రుతమ్।*

*ఆధికారికలోకస్థాన్ సర్వాన్ భోగాన్ పరాత్మనః॥*

*349. *విబూతిభూతాన్ భుజ్క్తేఽసావిత్యర్థః తచ్ఛ్రుతేఃఖలు।*

**347-*349. సిద్ధాంతం.** *"స స్వరాట్ భవతి తస్య సర్వేషు లోకేషు కామచారో భవతి"* (ఛాం. 7-25-2) (ఆముక్తుడు (కర్మ)పారతంత్ర్యం లేనివాడౌతున్నాడు. వాడికి అన్నిలోకాల్లోనూ ఇష్టప్రకారం సంచారం ఉన్నది) *"ఇమాన్ లోకాన్ కామాన్నీకామరూప్యనుసంచరన్"* (త్తై. భృగు. 10-5) (కోరుకున్న రూపంతో కావలసినదాన్ని అనుభవించేవాడై, ఈలోకాల్లో సంచరిస్తూన్నాడు (ముక్తుడు)) అని "ప్రత్యక్షం" అనబడే వేదవాక్యాల్లోనే ముక్తుడికి జగద్వ్యాపారం ఉపదేశించబడి ఉండడంవల్ల ముక్తుడిఐశ్వర్యంలో జగద్వ్యాపారం లేదనడం తప్పు" అని పూర్వపక్షం వచ్చినట్లైతే, అది సరిగాదు. ఆవాక్యాల్లో బ్రహ్మ మొదలైన జగత్సృష్టి మొదలైనవాటిలో సర్వేశ్వరుడివల్ల నియమింపబడ్డ అధికారిపురుషుల లోకాల్లోనున్న భోగాలే ముక్తుడికి చెప్పబడ్డాయిగనుక, ఆవాక్యాలనించి ముక్తుడికి జగద్వ్యాపారం ఉన్నట్టుగా తేలదు. (కర్మకి కట్టుబడ్డ) ఈలోకాలఅనుభవం కర్మవశ్యుడుగాని ముక్తుడికి తగునా? అంటే, బ్రహ్మ మొదలైనఅదికారిపురుషులలోకాలు అన్నింటినీ సర్వేశ్వరుడి విభూతిగానే (ఐశ్వర్యంగా) ముక్తాత్మ అనుభవిస్తున్నాడుగనుక, అది క్రమకారణంగా కలిగే బద్ధజీవుడి అనుభవంలాగ వాడిని కట్టిపడేసేదిగాదు. అందుచేత అది వాడికి తగినదే అని వెనక చెప్పిన వేదవాక్యాల భావం.

349*. *వికారాన్తర్వర్తిభోగాన్ భుజ్క్తేఽసౌ బద్ధవత్ యది॥*

*350. *తర్హ్యల్పమన్తవచ్చ స్యాత్ భోగ్యమిత్యత్ర కథ్యతే।*

**349*-*350. అవతారిక.** "వికారంచెందే ఈప్రాకృతలోకాలని ముక్తుడు అనుభవిస్తున్నాడని చెప్పుకుంటే, వాటిని అనుభవించే బద్ధజీవుడి భోగాలలాగే ముక్తుడి భోగంకూడా అల్పంగానూ, అస్థిరంగానూ కావలసివస్తుందే" అనే ప్రశ్నకి సమాధానం తరువాతి సూత్రంలో చెప్పబడుతోంది.

*సి.సూ. ॥ వికారావర్తి చ తథా హి స్థితిమాహ ॥ (4-4-19) (542)*

వికారావర్తి చ = సమస్తవికారాలూ లేని బ్రహ్మాన్నికూడా (ముక్తుడు అనుభవిస్తున్నాడు), ***తథా స్థితిం ఆహ హి*** = ఆవిధంగానే వికారంలేని బ్రహ్మవద్ద (దాన్ని అనుభవించేవాడిగా ఈముక్తుడికి) స్థితినిశ్రుతి చెప్తోందిగదా!

350*. *ధ్వస్తాఖిలవికారం తత్ బ్రహ్మాఖిలవిభూతికమ్॥*

351. *శుభైకతానం ముక్తోఽనుభవత్యేషాం పరాత్మనః।*

*విభూత్యన్తర్గతత్వేన లోకానాం ముక్తభోగ్యతా॥*

352. *నిర్వికారే పరే బ్రహ్మణ్యస్య భోక్తృతయా స్థితిమ్।*

*"యదా హ్యేవైష ఏతస్మిన్" ఇత్యాదిశ్రుతిరాహ హి॥*

**350*-352. సిద్ధాంతం.** అన్నివిధాలైన వికారాలూ లేనిదీన్నీ, అప్రాకృతవిభూతి, ప్రాకృతవిబూతి అనే రెండు విబూతులతోనూ కూడియున్నది, కల్యాణగుణాలకి ఏకైకమైన స్థానమైన బ్రహ్మాన్నే ముక్తుడు అనుభవిస్తున్నాడు. అది అనుభవించేటప్పుడు ఈలోకాలనీ, ఆబ్రహ్మాంతాలూకు ఐశ్వర్యంలోనే ఉన్నవిగా

అనుభవిస్తున్నాడు. కనుక, వాడికి ఈలోకాలని అనుభవించేటప్పుడు వికారమనే జన్మమరణాలతో కుదరని అనుభవం సిద్ధిస్తోంది. వికారంలేని పరబ్రహ్మాన్ని అనుభవించేవాడిగానే ముక్తాత్మ స్తితిని నిలిపే వేదం తరువాతి వాక్యాల్లో చెప్తోంది. *"యదా హ్యేవైష ఏతస్మిన్ అదృశ్యేऽనాత్మ్యేऽనిరుక్తేऽనిలయనేऽభయం ప్రతిష్ఠాం విన్దతే, అథ సోऽభయంగతో భవతి"* (తై. ఆనం. 7-2) (ఎప్పుడు ఈఉపాసకుడు కళ్ళారా కనబడనిదీ, శరీరంలేనిదీ, జాతి, గుణం మొదలైనవాటితో దేవాదిశబ్దాలవల్ల వర్ణించసాధ్యంగానిదీ, ఆధారం లేనిదీ అయిన ఈ పరమాత్మవస్తువువద్ద భయంలేకుండా ఉండడంకోసం ధ్యానాన్ని పొందుతున్నాడో, అప్పుడు వాడు భయంలేనివాడుగా అవుతున్నాడు) *"రసోవైసః। రసంహ్యేవాయం లబ్ధ్వాऽऽనన్దీ భవతి"* (తై.ఆన.7-1) [ఆపరమాత్మ రసంగానే ఉన్నవాడుగదా! ఈరసస్వరూపినిపొంది ఈజీవుడుకూడా, ఆనందముగలవాడౌతున్నాడు] మొదలైన వేదవాక్యాల్లో ఈవిషయం స్పష్టమౌతోంది. పరమాత్మతాలూకు ఐశ్వర్యమైన లోకం ఆయనలోనే ఇమిడి ఉన్నదనే విషయం కూడా *"తస్మిన్ లోకాః శ్రితాః సర్వే తదునాత్యేతి కశ్చన"* (ఆపరమాత్మవద్దనే లోకాలన్నీ ఒదిగిఉన్నాయి. ఏవస్తువైనా దానినుండి దూరంగా ఉండదు.) అని వేదవాక్యంలో చెప్పబడింది. కనుక, ముక్తుడికి అన్ని లోకాల్లోనూ యథేచ్ఛగా సంచరించడాన్ని చెప్పే ఛాందోగ్యవాక్యం (7-15-2) విభూతితోబాటు ఉన్న బ్రహ్మాన్ని ముక్తుడు అనుభవించేటప్పుడు ఆవిభూతిలోనున్న సమస్తలోకాలనీ అనుభవిస్తాడని చెప్తోందే తప్ప ముక్తుడికి జగద్వ్యాపారాన్ని చెప్పలేదని స్పష్టమౌతోంది.

### సి.సూ. ॥ దర్శయతశ్చైవం ప్రత్యక్షానుమానే ॥ (4-4-20) (543)

**ప్రత్యక్షానుమానే = శ్రుతిస్మృతులు ఏవమ్ చ** = జగద్వ్యాపారం పరమపురుషుడికే చెందినదిఅని **దర్శయతః** = చూపుతున్నాయి.

*353. పరస్యైవాఖిలజగత్సృష్టిస్థిత్యాదిశాసనమ్।*
*ముక్తస్య త పరాత్మానుభూతిః కేవలమిత్యపి॥*

*354. శ్రుతిస్మృతీ దర్శయతో "భీషాస్మాద్వాత" ఇత్యథ।*
*"ఏతస్య వా అక్షరస్యే"త్యాదిశ్రుతిరథ స్మృతిః॥*

*355. "విష్టభ్యాహమిదం కృత్స్న'మేవమాదిస్తథాऽత్ర చ।*
*ముక్తస్యానన్దహేతుస్స పర ఏవేతి చాహతుః॥*

*356. "ఏష హ్యేవానన్దయాతి", "మాం చే"తి స్ఫుటమేవ తే।*
*అతః పరమసామ్యం చ సత్యసఙ్కల్పతాపి చ॥*

**357. జగద్వ్యాపారవర్జం వై ముక్తాత్మన ఇతి స్థితమ్।*

**353-*357. సిద్ధాంతం.** లోకం అంతటినీ సృష్టించడం, రక్షించడం, సంహారం చెయ్యడం మొదలైన జగద్వ్యాపారం పరమపురుషుడికే అనిన్నీ, ముక్తుడికి ఉన్నది ఆపరమపురుషుడి అనుభవమేననిన్నీ శ్రుతిస్మృతులు చూపుతున్నాయి. ఎక్కడంటే, *"భీషాస్మాద్వాతః పవతే భీషోదేతి సూర్యః। భీషాస్మాదగ్నిశ్చేన్ద్రశ్చ మృత్యుర్ధావతి పఞ్చమః॥* (తై.ఆనం.8-1) (ఈపరమాత్మకిభయపడి గాలివీస్తోంది. ఇతనంటేభయంచేత సూర్యుడు ఉదయిస్తున్నాడు, అగ్ని, ఇంద్రుడు, పంచముడైన యముడు మొదలైన దేవతలున్నూ ఇతనిభయంవల్లనే తమతమ కార్యాలని చేస్తున్నారు.), *"ఏతస్య వా అక్షరస్య ప్రశాసనే గార్గి సూర్యాచంద్రమసౌ విధృతౌ తిష్ఠతః"* (బృహ 5-8-9) (గార్గీ, నాశములేనివాడైన ఈపరమాత్మ ఆజ్ఞచేతనే

సూర్యచంద్రులు ధరింపబడి ఉన్నారు) అనే శ్రుతి *"విష్టభ్యాహమిదం కృత్స్నం ఏకాంశేన స్థితో జగత్" (గీత 10-42)* ( ఈసమస్తలోకాన్నీ నేను నా సంకల్పంలోని ఒక చిన్నభాగం (అంశ)చేత ధరించి ఉన్నాను)*"మయాధ్యక్షేణ ప్రకృతిః సూయతే సచరాచరమ్"* (గీత 9-10) (నావల్ల నిలపబడిన ప్రకృతి చరాలు అచరాలు అయిన అనేక వస్తువులుగా పరిణామాన్ని పొందుతోంది.) మొదలైన స్మృతులుకూడా జగద్వ్యాపారం పరమపురుషుడికేనని చూపుతున్నాయి. ముక్తుడు అనుభవించే ఆనందానికి కూడా పరమాత్మే కారణం అన్నదాన్నికూడా *"ఏష హ్యేవానన్దయాతి"* (తై.ఆన. 7-21) (ఈపరమపురుషుడే (ముక్తుడిని) ఆనందంపొందేటట్టు చేసేతున్నాడు.) మొదలైన శ్రుతులన్నూ,

*"మాఞ్చ యోఽవ్యభిచారేణ భక్తియోగేన సేవతే। స గుణాన్ సమతీత్యైతాన్ బ్రహ్మభూయాయ కల్పతే॥*

(గీత 14-10)

( ఎవరు నన్ను ఇతరదైవాలనీ ఫలాలనీ భావించకుండా ఉన్న భక్తియోగంచేతనూ, (దానికి అంగమైనా) ఆరాధిస్తున్నాడో, వాడు (సత్వం మొదలైన) ఈమూడు గుణాలనీ దాటి, బ్రహ్మంతో సమమై ఉండే స్వభావాన్నిపొందతగినవాడౌతున్నాడు)

*"బ్రహ్మణో హి ప్రతిష్ఠాహమమృతస్యావ్యయస్య చ। శాశ్వతస్య చ ధర్మస్య సుఖస్యైకాన్తికస్య చ॥*

(గీత 14-27)

(ఎందుకంటే, నేను మరణంలేని, నాశములేని జీవాత్మస్వరూపాన్ని పొందడానికి ఉపాయమైనాను. శాశ్వత ధర్మమైన భక్తియోగంవల్ల సాధించబడే అతివిశిష్టమైన ఐశ్వర్యాన్ని పొందడానికికూడా ఉపాయ మౌతున్నాను. జ్ఞానివలన పొందబడే మహానందానికీ ఉపాయమౌతున్నాను.) మొదలైన స్మృతులున్నూ చూపుతున్నాయి. ఈకారణంవల్లనే ముక్తుడికి చెప్పబడే పరమసామ్యంకూడా (పరమాత్మతో ఉత్తమమైన సామ్యాన్ని) సత్యసంకల్పాన్ని గలిగిఉండడాన్నీ, సహజమైనప్పటికిన్నీ, పరమపురుషుడిచేత సర్వదా ఉండేవే అవుతున్నాయి. కనుక, ఈరెండూ, జగద్వ్యాపారం తప్పించిన గొప్పతనాలనే తాము కలిగిఉంటున్నారనే తేల్తోంది.

*సి.సూ. ॥ భోగమాత్రసామ్యలిఙ్గాచ్చ ॥ (4-4-21)*

***భోగమాత్రసామ్యలిఙ్గాచ్చ*** = (బ్రహ్మానుభవమనే) భోగమాత్రంచేత, (ముక్తుడికి బ్రహ్మంతో) సామ్యాన్ని చెప్పే కారణంచేతనూ, (జగద్వ్యాపారంలేనిదే ముక్తుడి ఐశ్వర్యం)

*357*. ముక్తస్య "సోఽశ్నుతే సర్వాన్కామా"నితి యజుశ్శ్రుతౌ॥*

*358. బ్రహ్మానుభూత్యాఖ్యభోగమాత్రే తత్సామ్యభాషణాత్।*
*లిఙ్గాచ్చ, తత్కార్యవర్జం ముక్తైశ్వర్యం ప్రతీయతే॥*

***357*-358. సిద్ధాంతం.*** *"సోఽశ్నుతే సర్వాన్ కామాన్ సహ బ్రహ్మణా విపశ్చితా"* (తై.ఆన.1-2) [ఆ ముక్తుడు సర్వజ్ఞుడైన బ్రహ్మంతో కూడా అన్ని కల్యాణగుణాలనీ అనుభవిస్తున్నాడు.]అనే తైత్తిరీయ వేద వాక్యం బ్రహ్మన్ని యథాతథంగా అనుభవించడం అనే విషయంలోనే బ్రహ్మంతో సామ్యాన్ని ముక్తుడికి చెప్తున్న కాణంచేత ముక్తుడి ఐశ్వర్యం జగద్వ్యాపారం తప్పించబడినదే అని తెలుస్తోంది.

*అవ.359. ముక్తైశ్వర్యం పరాయత్తం యది, తర్హి పరః పుమాన్।*
*స్వతన్త్రః స్వేచ్ఛయా ముక్త పునరావర్తయేదపి॥*

**360. కదాచిదితి శఙ్కాయాస్సమాధానమిహోచ్యతే।*

***359-*360. అవతారిక.*** 'ఇంతవరకూ చెప్పినదానిలాగే ముక్తుడి ఐశ్వర్యం పరమాత్మవల్ల వచ్చినదైతే, స్వతంత్రుడైన ఆపరమపురుషుడు ఒకప్పుడు తనసంకల్పంచేత ఆముక్తపురుషుడిని సంసారానికి తిరిగి పంపిచేయవచ్చుగదా" అనే సందేహానికి సమాధానం తరువాతవచ్చే సూత్రంలో చెప్పబడుతోంది.

*సి.సూ. // అనావృత్తిశ్శబ్దాదనావృత్తిశ్శబ్దాత్ // (4-4-22) (545)*

***అనావృత్తిః = (***ముక్తుడు సంసారానికి) తిరిగి రావడమనేది లేదు. ***శబ్దాత్ =*** వేదవాక్యం ఆవిధంగా చెప్పడంవల్ల.

*360*.* *ముక్తస్యాపునరావృత్తిః శబ్దాదేవావగమ్యతే//*

*361.* *యథా సర్వగుణోపేతో జగజ్జన్మాదికారణమ్/*
*పరమాత్మాఽస్తీతి శబ్దప్రమాణేనావగమ్యతే//*

*362.* *తథోపాసనసంప్రీత ఉపాసీనానపి స్వయమ్/*
*అవిద్యాం వినివర్త్యాఽథానన్దం స్వానుభవాత్మకమ్//*

*363.* *ప్రాప్య నావర్తయతీత్యేవం తేనైవ బోధ్యతే/*
*"స ఖల్వేవం వర్తయన్ని"త్యాదిశ్శబ్దస్తథైవ చ//*

*364.* *"మాముపేత్య- పునర్జన్మ నే"త్యాది భగవద్వచః/*
*నిర్గతాతిశయానన్దం బ్రహ్మానుభవతోఽస్య చ//*

*365.* *ఉచ్ఛిన్నకర్మబన్ధస్యాఽఽవృత్తిర్న స్వేచ్ఛయా భవేత్/*
*పరశ్చ సత్యసఙ్కల్పో హ్యాత్యర్థప్రియమాత్మనః//*

*366.* *విముక్తం జ్ఞానినం లబ్ధ్వా జాతు నావర్తయిష్యతి/*
*శ్రీగీతాయాం "స చ మమ ప్రియ" ఇత్యాహ హి స్వయమ్//*

*367.* *తస్మాత్ సర్వప్రకారేణ నాస్యాఽఽవృత్తిరితి స్థితమ్/*
*సూత్రాభ్యాసో ద్యోతయతి శాస్త్రస్య పరిపూర్ణతామ్//*

***360*-367. సిద్ధాంతం.*** ముక్తుడు సంసారానికి తిరిగి రావడంలేదనే వేదవాక్యంవల్ల తెలుస్తోంది. సమస్తకల్యాణగుణపూర్ణుడూ, "ఎవరైనా ఒక చేతనుడు తనని పొందడా" అనే ఆశచేత లోకాన్ని మళ్ళీ మళ్ళీ సృష్టించడం, రక్షించడం మొదలైనవాటిని చేసేవాడైన పరమాత్మ ఉన్నాడన్నది వేదవాక్యాల్లోంచే తెలుస్తోంది. ఆవేదవాక్యాలనే ప్రమాణాలే ఆపరమాత్మ తనని ఉపాసించే ఉపాసకుల భక్తిచేత ప్రీతి చెందినవాడై వాళ్ల అజ్ఞానం మొదలైన ఆటంకాలని పోగొట్టి తనని అనుభవించడం అనే బ్రహ్మానందాన్ని వాళ్ళకి కలుగజేసి, వాళ్ళని ఎప్పుడూ సంసారానికి తిరిగి పంపకుండానే తాను ఆనందిస్తున్నాడని ఘోషిస్తున్నాయి. అవి ఏవి అంటే, *"స ఖల్వేవం వర్తయన్ యావదాయుషం బ్రహ్మలోకమభిసమ్పద్యతే న చ పునరావర్తతే న చ పునరావర్తతే"* (ఛాం. 8-15-1) (అతను ఈవిధంగా వర్ణాశ్రమధర్మాలనీ తన ఆయుస్సు పూర్తయ్యే వరకూ అనుష్ఠించి బ్రహ్మలోకాన్ని పొందుతున్నాడు. (అక్కడినుంచి) అతను తిరిగి రావడం లేదు.) *"తేషాం న పునరావృత్తిః"* (బృహ. 8-2-15) (ముక్తిపొందనవాళ్ళకి సంసారానికి తిరిగి రావడం లేదు) అనే వేదవాక్యాలని గమనించవచ్చు. ఈవేదవాక్యాలని గీతలో శ్రీకృష్ణుడుకూడా

*"మామువేత్య పునర్జన్మ దుఃఖాలయమశాశ్వతమ్। నాప్నువన్తి మహాత్మానః సంసిద్ధిం పరమాం గతాః॥"* (ఉత్తమమైన సంసిద్ధిరూపమైన నన్ను పొందినవాళ్ళైన మహాత్ములైన జ్ఞానులు నన్ను పొందినతరువాత సమస్తదుఃఖాలకీ స్థానమైన అస్థిరమైన దేహాన్ని తిరిగీ పొందడం లేదు) *"ఆబ్రహ్మభువనాల్లోకాః పునరావృత్తినోఽర్జున। మామువేత్యతు కౌన్తేయ పునర్జన్మ న విద్యతే॥"* (అర్జునా! (బ్రహ్మాండంలో ఉండే) బ్రహ్మలోకంవరకూ ఉన్న సమస్తలోకాలూ నాశం ఉన్నవే, కుంతీపుత్రా! నన్ను పొందన తర్వాతనైతే, పునర్జన్మ లేదు) అని వివరించేడు. అపరిమితానందంగల బ్రహ్మాన్ని అనుభవించేవాడై కర్మసంబంధం పోగొట్టుకున్న ముక్తుడు మరొక విషయాన్ని కోరి పరమపురుషుడివద్దనించి దూరంగా పోవడానికి అవకాశమే లేదు. కనుక, ముక్తుడు తన ఇచ్ఛచేత సంసారానికి తిరిగివెళ్ళడు. పరమాత్మకూడా తనకి అత్యంతప్రియమైనవాడై, తననే సమస్తంగా భావించే జ్ఞానియై, తనవలన దుర్లభమైన మోక్షాన్ని పొందిన ముక్తుడిని పొందినతర్వాత, వాడిని సంసారానికి తిరిగి వెళ్ళేటట్టు ఒకనాడుకూడా సంకల్పించడు. భగవద్గీతలోకూడా, *"తేషాం జ్ఞానీ నిత్యయుక్తః ఏకభక్తిర్విశిష్యతే। ప్రియో హి జ్ఞానినోత్యర్థమహం స చ మమ ప్రియః॥"* (ఆనలుగురిలోనూ, నాతో ఎప్పుడూ చేరి ఉండేవాడై, నాఒక్కడియందే అభినివేశంగలవాడైఉన్న జ్ఞాని విశిష్టుడౌతున్నాడు. నేను జ్ఞానికి చెప్పలేనంత ప్రీతిమంతుడిని, అతనుకూడా నాకు ప్రీతిపాత్రుడు) *"ఉదారాస్సర్వ ఏవైతే జ్ఞానీత్వాత్మైవ మే మతమ్। ఆస్థిత స్సహి యుక్తాత్మా మామేవానుత్తమాం గతిమ్॥"* (వీరందరునూ చాలా ఉదారులు. జ్ఞాని (నాకు) ధారకుడిగానే ఉండేవాడు (అని) నా సిద్ధాంతం. నాతో చేరగోరినవాడు నన్నే సాటిలేని ప్రాప్యంగా భావించినవాడుగదా) *"బహూనాం జన్మనామన్తే జ్ఞానవాన్ మాం ప్రపద్యతే। వాసుదేవస్సర్వమితి స మహాత్మా సుదుర్లభః"* (ఉఅనేకమైన పుణ్యజన్మలు గడిచిన తర్వాత తెలివి బాగాముదిరిన జ్ఞానియైనవాడు "వాసుదేవుడే నాకు పరమప్రాప్యంగానూ, ప్రాపకుడుగానూ, ధారకం, పోషకం, భోగ్యం మొదలైన అన్నింటిగానూ ఉన్నాడు" అని తలంచి, నన్ను శరణుపొందుతున్నాడు. వాడు విశాలమైన హృదయంగలవాడైనాడు. (ఈలోకంలో నాకూ) చాలా దొరకడానికి కష్టమైనవాడు (దుర్లభుడు)) అని కృష్ణుడు సాయించేడుగదా. కనుక, ఏవిధంగానూ ముక్తాత్మ సంసారానికి తిరిగి రాడని తేలింది. ఈశారీరకమీమాంసాశాస్త్రం సంపూర్ణమైనదని తెలియచెప్పడానికి ఈసూత్రం రెండుసార్లు చెప్పబడింది.

*జగద్వ్యాపారవర్జాధికరణం సమ్పూర్ణం.*

**368.** ***ఇత్థమాచార్యోపదిష్టానర్థానలిఖమాదరాత్।***
***శబ్దార్థదోషాన్ విబుధాః క్షమన్తాం సాహసం చ మే॥***

*॥ ఇతి చతుర్థాధ్యాయే చతుర్థః పాదః ॥*

*॥ ఇతి చతుర్థాధ్యాయః ॥*

*॥ శాస్త్రం చ పరిసమాప్తమ్ ॥*

***368. సమాప్తి.*** ఈవిధంగా ఆచార్యులచేత ఉపదేశింపబడ్డ అర్థాలని భక్తి(ఆదరం)తో ఈగ్రంథంగా దాసుడు వ్రాసేడు. విబుధులు ఈనాసాహసాన్నీ, (గ్రంథంలోనున్న) శబ్దార్థదోషాలనీ క్షమించి కటాక్షించుదురుగాక.

*నాలుగో అధ్యాయంలో నాలుగవ పాదం సంపూర్ణం.*

*శారీరకమీమాంసాశాస్త్రం సంపూర్ణం.*

*శ్రీకృష్ణస్వామిదాసుడు రచించిన శారీరకకారికావళీవివరణం*

*శ్రీనివాసరామానుజదాసుడు చేసిన ఆంధ్రానువాదంలో*

*నాలుగవ అధ్యాయం సంపూర్ణం.*

## <u>నిగమనశ్లోకాః</u>

369. శ్రీమానఖిలజగదజ్ఞోయమనఘః
హితం భక్తిర్న్యాసః ఫలమపి చ తత్ప్రాప్తిరితి యః।
మతం నైజం సూత్రైర్వ్యవృణుత మహాభారతగిరాఽ
ప్యసౌ విష్ణుర్వ్యాసో మమ మనసి నిత్యం నివసతాత్॥

370. దేవేభ్యశ్చిరభోగసాధన సుధాదానేన పూర్వం హరిః
యోషిద్రూపము పేత్య చేతసి సముద్భూతామతృప్తిం క్షిపన్।
భూత్వా యద్గురురుత్తమాశ్రమమవాప్యామ్నాయసిన్ధూద్ధృతాం
ముక్త్యై భాష్యసుధామదాత్ క్షితిసురేభ్యస్తం యతీన్ద్రం భజే॥

371. విద్యాం న్యాసపదేరితాం రఘుయదుశ్రేష్ఠాదృతాం వైదికీం
దైత్యేన వ్యథితాముదీక్ష్య కలినా తచ్ఛేష్ఠయుగ్మాకృతిః।
భూత్వా యత్గురురాట్ ద్విపాద్రినిలయః గ్రన్థైః శరైరద్భుతైః
జిత్వా తం భువి తాం రరక్ష తమహం శ్రుత్యన్తసూరిం శ్రయే॥

372. బహువిధదురితాబ్ధిమాం దృషత్కల్పమజ్ఞం
పదకమలరజస్సంస్పర్శదానాత్ దయాలుః।
విగతదురితమగ్ర్యశ్రేయసోహం వితేనే
రఘుపతిమపరం తం రాఘువార్యం భజేహమ్॥

373. గతర్తుబాణఖశరే కలౌ మన్మథహాయనే।
కృతైషా శ్రీవాసకృతిః జీయాదాచన్ద్రతారకమ్॥

॥ ఇతి శ్రీశారీరకకారికావళీ సమాప్తా ॥

॥ శ్రీమతే రాఘువార్యమహాదేశికాయ నమః ॥

॥ శ్రీమతే శ్రీవేదాన్తరామానుజమహాదేశికాయ నమః ॥

॥ శ్రీ రఙ్గరామానుజ మహాదేశికాయ నమః ॥

॥ అస్మద్గురుపరమ్పరాయై నమః ॥

॥ శ్రీ మహాదేవీ - నాయికాసమేత - శ్రీదేవాధిరాజపరబ్రహ్మణే నమః ॥

॥ శ్రీరస్తు ॥

369. "శ్రియఃపతియైన నారాయణుడే పరమాత్మవస్తువు. జగత్తునంతటినీ శరీరంగాగలవాడాయన.

హేయతలేవీ లేనివాడాయన. భక్తీ, ప్రపత్తీ ఆయనని పొందడానికి మార్గాలు. ఆయనని పొందడమే మోక్షఫలమౌతుంది." అనే తమసిద్ధాంతాన్ని ఎవరు బ్రహ్మసూత్రాలవల్లనూ మహాభారతశ్లోకాలవల్లనూ తెలియజేసినారో, ఆ విష్ణువుయొక్క అంశావతారమైన వ్యాసులవారు నా మనస్సులో ఎప్పుడూ ఉందురుగాక.

370. పూర్వం క్షీరాబ్ధిని తరిచి అమృతాన్ని తీసిన సమయంలో బహుకాలం జీవించడానికి ఉపకరణమైన అమృతాన్ని మోహినీ అవతారం ెత్తి, దేవతలకి ఇచ్చినందువల్ల తనమనస్సులో కలిగిన అతృప్తిని పోగొట్టడానికి సన్యాసాశ్రమాన్ని స్వీకరించి ఒక ఆచార్యశ్రేష్ఠులైయుండి, వేదసాగరంలోంచి మధించబడిన శ్రీభాష్యమనే అమృతాన్ని ముక్తిపొందడానికి భూసురులకోసం ఇచ్చేరో, ఆ యతిరాజులని ఆశ్రయిస్తున్నాను.

371. రఘుకులంలో అవతరించిన రాముడివలననూ, యదుకులతిలకుడైన శ్రీకృష్ణుడిచేతనూ తమ చరమశ్లోకాల్లో ఆదరింపబడినదీ, వేదంలో స్థాపించబడినదీ అయిన న్యాసవిద్య అనే ప్రపత్తిమార్గం (అద్వైతులు మొదలైనవారిగా రూపందాల్చిన) కలిపురుషుడిచేత కలతపెట్టబడినప్పుడు ఆరెండు అవతారాల సముదాయంగా అవతరించిన ఏఆచార్యులు హస్తిగిరిలో జీవించి తమ ్ద్భుతమైన గ్రంథాలనే బాణాలతో ఆకలిపురుషుడిని జయించి, ఈలోకంలో ఆప్రపత్తిమార్గాన్ని రక్షించేరో, ఆవేదాంతదేశికులని దాసుడు ఆశ్రయిస్తున్నాడు.

372. అనేకవిధాలైన పాపాలకి ఒకసముద్రంలా ఉన్నవాడై, దృషకల్పమైన అజ్ఞుడనైన నన్ను తమ తామరలవంటి శ్రీపాదాల సంబంధంచేత కరుణాసముద్రుడైనవారు ఎవరో, హేయతలులేనివాడై, విశిష్టతలకి తగిన వాడినిగా చేసేరో, మరొక రామప్రభువువంటివారును, (దాసుడి తండ్రిగారైన) ఆ రాఘవాచార్యుల వారిని ఆశ్రయిస్తున్నాను.

373. కలి అవతరించి *5056 సంవత్సరాలు గడిచినతర్వాత మన్మథసంవత్సరంలో ఈశారీరకకారికావళి అనే గ్రంథం శ్రీనివాసదాసుడిచేత రచించబడినది. ఇది ఆచంద్రతారకంగా నిలచుగాక.

*<u>శారీరకకారికావళీవివరణం సమాప్తం.</u>*

* ఋతువులు 6, (మన్మధుడి)బాణాలు 5, "ఖం" ఆకాశం శూన్యం -0, బాణాలు 5, వీటిని తిరగవేస్తే, 5056 వస్తోంది.